"దారాకూడ నట్టులే బాసచేసి యున్నాఁడు. మన పాదుషా జీవించియుండునంత కాలమాతఁడు సింహాసనారోహణమునకుఁ గడంగు వాఁడుగాఁడు. అనంతరము నిన్నె యువరాజాసనమున ప్రతిష్ఠింపఁ గలఁడు.

"రెండవది?"

"జహానారా ముఖ్యముగఁ బ్రసన్నచిత్తురాలు కావలయు. ఆమెకి బాధకరముగ నుండు కార్యము దారా చేయఁజాలఁడు."

"ఇది చిక్కే. ఆసోదరి నమ్మనగించును. అది మా దురదృష్టము. ఏమి చేయఁ గలము;"

"గతవృత్తాంతము గుఱించి విచారించుట నిరర్థకము. ఎట్లైనను ఆమె హృదయము నాకర్షింపవలయును."

"ఆ కార్యము సాధించుటెట్లో నీవే యోచింపవలయు. నీ వెట్లు పంచిన నట్లుచేయుదును."

యశవంతుఁడు మందహాస మొనరించి యిట్టులనెను—

"ఆ వివాహము గుఱించి చింతించువాఁడను."

“మహారాజా! ఏమాజ్ఞ! నీ యభిప్రాయ మేమి? బాగు సేయుదము. సర్వస్వ మొసంగెదము. విషయ మేమో తెలుపుచుట మాని నీ విట్లు నిరుత్సాహముగ సంభాషించుటేల?”

“నా యభిప్రాయము నీకొక్కరికే తెలిసిన యంశము. నాయొక్క యాలోచనాసమయమున కౌరంగజేబు నీతో సంప్రతించిన విషయమేగాని, వేఱొకటి కాదు. జహనారా కొమార్తెయగు బాలికను నను ప్రాణసముల్యతోఁ బ్రేమించుచున్నది. ఆ బాలికను నీవు వివాహమాడితివేని, నా మతి సుఖముగాఁ జక్కఁబడును.”

“తాతా! ఔరంగజేబు కూడ నిట్లే యుపదేశించెను. ఆ మహానీయుని పలుకుల ననుసరించినచో సార్వభౌమునకు సంతోషమునుండి యుండెను. కాని, పాపిష్ఠ మనస్సీవిధముగ నుండెను! నా ప్రతిష్ఠను పాలించుటకు మారుగ, నాపై నిందనములు పెంచెను. నా కింత యుగ్రాపకారమా? ఆ బాలికను ఆ బందీని భార్యగా నడచుకొనుట నా సగ్గుడఁ గాదా? యుద్ధమెంత యశస్కరమైనది! జనుల కెంత హీనమైనది! అందు ముఖ్యముగా సార్వభౌముఁడు నావంకఁ జూచినట్టి సంగతులు నా చిత్త మెంతమాత్రము ఓరనీయదు. నా ప్రయత్నసంపాదనమునకై నా చిత్తము తత్తరపడుచున్నది. ఇది నీ సమరనష్టమునంతయు నేల యని ప్రశ్నింతువేమో? సుందరాంగియగు నా బాలికను వివాహమాడుటకే. నా మనమున మదాశయము సిద్ధింపదేని యుద్ధము తప్పదు.”

“మహారాజా! నీ యభిప్రాయము కేవల యుద్ధాభిలాషరహితమని తెలియుగుడు. జగత్ప్రఖ్యాతినొందిన సార్వభౌముని పుత్రుఁడవు. నీ యంతవాఁ డొక బాలికను వివాహమాడఁ జూచునపుడు ఎవ్వరు కాదనఁగలరు? ఏల కాదనవలెను? అటుగాక, మహాభాగ్యమని సంతసింతురు. కాని ఒక్క వైపరీత్యము సంభవించుటచే విషయమిట్లు అసందర్భముగాఁ బరిణ

యుండెను. నీసందేశ వాహకముండగే షూజాలిక యాకస్మికముగా సంభవించిన వార్తయెను. నాటంగోలె నాచిన్నది యెంత వెదకించినను గానరాకున్నది."

"అయ్యో! గుల్బదనును సేదదీర్చి యుంటివని షాజహా యను మానించునా యేమి?"

"తన దస్తూరీతో నున్నట్టి సాక్షిపత్రముగా సంభవించినందునే, ఆహా నా యభిమానాభిమతములన్నియు గ్రుంగిపోయెను. ఆహా యట్టి దుఃఖవివశయై యున్న నాయందుమున నీసందేశ మరుదెంచెను. నమయు నరాతెప్పించగునా బ్రతికియుండగా నుండుటచే, నీవే యట్టి యోగ్యుడ కొనసాగించి యుంటివని వారు సహజముగా ననుమానించియుందురు. దాన నింత గంద్రగోళము, ఇంత కలవరమును బుట్టెను. అట్టి దురభిప్రాయమున కింక నవకాశము లేదు: కాన, నీవివాహమున కింక నభ్యంతర ముండ నేరదు. అహా! యాస్థానమంగళము. తన కారణమున రణమగుట సహించదలంచి, తన కారణమున సామ్రాజ్యమంతయు దారుణరుధిర ప్రవాహమగుట సహించలేకయే, గుల్బదను నిన్ను వివాహమాడుట కొప్పుకొన్నది. కాన, పాదుషావారి చిత్తము సహితము శాంతించును."

"కాని, అసుండగ యెందున్నదో తెలియదే."

"తాత్కాలిక మిత్రా! ఆవిషయము గురించి యనంతరము ముచ్చటించెదము. నీవు సింహాసన మారోహించుట జహానారా కెంతయు నానందదాయకముగా నుండును."

"నాకట్టు లుపదేశించినవాడు ఔరంగజేబే సుమా."

"అతని తెలివితేటలు నిరుపమానములని నేనెరుంగనా? ఆతనితో మన కావ్యరము సరిరాదు. కావున, నాతడట్టు లుపదేశించుట సహజము."

"రాజా! నే నానుచ్ఛినంటి జెప్పినట్లుటకు సిద్ధముగా నున్నవా డను. కాని, యిపుడేది యెంచియున్నవో?"

"అదృష్టవశమున నే నారోగ్యము పొందియున్నను."

"ఏమంటివి మహా? ధన్యోస్మి! ధన్యోస్మి! [illegible] రంగమహలును నామె యరుదెంచి యుండును?"

"లేదు, లేదు. [illegible] నారీయము [illegible] [illegible] [illegible] తెలియంగరు. ఆమె రంగమహలు ప్రవేశించి దో, తప్పించుకొనుటయును ద్వారా [illegible] [illegible] యుండును."

"ఇక, నా జాడి యెటులున్నది?"

"నా రాజధానియగు మోక్షపురము క్షేమముగ నున్నది."

మురాదు సహజముగా నిట్టూర్పు విడిచి [illegible] డాయెను—

"నిరాశ్రయుని మోక్షపురము గాదా?"

యశవంతుడు సాశ్రుపూర్ణనయనుడై యిట్లనె—

"రాజకుమారా! నేను ప్రాణముతోనున్నంత వరకు నీకు [illegible]. ఉన్నంతవరకు, రణరంగమునందు [illegible] [illegible] నిలిచెదను. ఎట్టి కష్టము వాటిల్లకుండ నన్నుకొంటి నా ప్రాణములర్పింతునని ధనసమన్వితు నోరణింప [illegible] నీ వెఱుంగుదువుగదా."

"రాజా! అపారమగు నిశ్శ్రేష్ఠసామర్థ్యము [illegible] [illegible]? నీ సహజోదారహృదయము [illegible] [illegible]. [illegible]! నీవు నిరీక్షింపుము, ఆప్రకారి మాచరింప సంసిద్ధుడను."

మురాదు అట్లు వినయావిష్టస్వాంతుడై పలుకగ, యశవంతుం డిట్టులనెను.

"నీవిప్పుడు మోక్షపురమునకు పోవలయును. మురాదు సన్నొరపడి "మోక్షపురమునకా?" యని యడుగ, యశవంతుం డిట్టులనెను—

"రాజకుమారా! నీపాదధూళిచే మానగరము పావనము కాలేదా! నాకిట్టి భాగ్యమేల కలుగరాదు?"

"రాజా! నీవన్యథా తలంపవలదు. నాకిఁక నభ్యంతరమేమి? నీరాజధానికి నవశ్యము వచ్చెదను. అంతకంటెఁ జూ సంతోషకరమగు విషయము నాకింకొకటి లేదు."

"రాజకుమారా! ధన్యుఁడను. చిరకాలము నుండియు మదీయ హృదయాంతరాళమున నణఁగియున్న యాశయమింతకాలమునకు ఫలింపఁ గలదు. నా ననుచరిత్రంబగు నీకుఁ జెప్పఁ—పాండవాభినీము—"పాండ హాను" అను సుప్రసిద్ధ బిరుదమును మేనాయనందు ధరించెనని నీ వెఱింగియుందువు."

"ఎఱుంగకేమి? పరాక్రమవంతులగు ఐదుపుత్రుల సాహాయ్యమునఁనే, మాతాతగారు సింహాసనమునారోహింపఁ జాలెనని చెప్పుకొందురు."

"నేటికి మా మహారాజ్యము దేవునకు సంతోషము వచ్చినది. మా రాజధాని యందు నీ వివాహము జరుగవలయును. అనంతరము, నీ సార్వభౌమత్వమును గూడ నచటనే ప్రకటింపవలయును"

"నాకేమియు నభ్యంతరము లేదు."

"సార్వభౌముని, దారాను, జహనారాను, తదితరుల నందఱిం గూడ వశపఱచికొంటిని సుమా."

"ఆహా! ఏమి నీ ప్రభావము! నీవు మొగలాయీ సామ్రాజ్యమున కాధారభూతుఁడవు. అట్టి నీవు సాధింపనేరని దేముండును?"

"అట్లైన, నే చెప్పిన యొప్పిదము నాచరించుటకై నీవు తప్పక యోధపురమునకే వెళ్ళుదువుగదా?"

"ఇంకను సందేహమా! యిప్పటికి సంసిద్ధుఁడను."

"కావున, మనమింకఁ జాగుసేయరాదు. ఈ శిబిరమును వెంటనే

ఎత్తివేయవలయును. మనము మార్వారునకు సత్వరము ప్రయాణము కావలయును. నేను పాదుషావారిని గూర్చి నాశ్వసించియుంటిని. మనము తలపెట్టిన శుభకార్యమునకు వారిరాక యెంతయు సుప్రసన్నముగా నుండునుగదా. కాని, వారు వ్యాధిపీడితులగుటచే రాజాలరు. పాదుషావారిని అట్టి స్థితియందు విడిచివచ్చుట నాకు న్యాయమును బాడికాదు."

"కాని, రాజా! గుల్బహారు రంగమహాలువీడి, యుంగాస్వసనున్న మోహపురమున కెట్లుపోగలిగెను?"

"అదియొక పెద్దగాథ. తద్విషయము నామొగమే నీకు సవిస్తరముగా నెఱింగించును—అనన్యసామాన్యసౌందర్యవైభవసమున్నయై యుండునదగు నీ రాకకై యాకన్నెమిన్న దీప్తిమంతుఁడగు దినకరుని పరిష్వంగమునకై వేచియుండు పద్మినివలె నిరీక్షించుచున్నది. మఱియు ననేక సంగతుల నా సుందరి సాంగత్యమున నెఱిఁగికొని ప్రస్తుతము కాంక్షించు స్వతంత్రుండవు కాఁగలవు. అంబరు, మేవారు, కోటాబూంది, బికనీరు, జస ల్మీరు మొదలగు రసపుత్ర రాజకంఠీరవులను నీవిషయమున నొప్పించి యుంటిని. ఇకపై మనము రాజపుత్రోన్నాభిముఖులము కావలయును. యుద్ధమిక ననవసరము కదా. కావున, మన మిచట నడయుటనుచితము. మఱియు, మన ప్రయాణమునకు పాదుషావారి యనుజ్ఞ వడసియే యుంటిని.

"రాజా! మోహపురముఁ జేరవలయునని నామనం బెంతయుఁ దత్తరపడుచున్నది. నేఁడే ప్రయాణ మొనరింతము."

"రాజకుమారా! నీవివేకము కడు ప్రశంసనీయము. ఆలసించిన, అమృతము విషమగునని పెద్దలు చెప్పుదురు. కావున, బుద్ధిమంతుఁ డెన్నఁడు కార్యాచరణమున నాలసింపఁడు. ఔరంగజేబున కీవృత్తాంతము విపులముగా వ్రాసి పంపితిని. నా రాయబారి నేఁడే తిరిగి

వచ్చెను. సర్వసంగపరిత్యాగి యైయుండిన యా సాధుజనుండు పూర్తిగా నామోదించెను. అట్టి పరమానందముననున్న మునీంద్రు కన్నను, రక్తపాతమునన్నను సహింపనేరకుంటిని! ఇప్పుడు నా దేహమును దేశమునకు ప్రాణదానమాయెను.”

“ నా సోదరుండు కూడ నా వెంట వచ్చెను. రాజా! ఇంక జాగేల ?

“జాగేల ? నాకింక సెలవొసంగుము.”

యశోవంతుండు లేచినంతనే, మురారాయుడు కూడ నిలువబడి, యా రాజ పుంగవుని డాసి, వినమ్రుడై యిట్లు పలికెను——

“రాజోత్తమా! నాపై వాత్సల్యముంచుము. అమేయబలపరాక్రమ సంపన్నుండవు. నీ సాహాయ్యభాగ్యమునం గాదె, సేతుశీతనగ మధ్యస్థ విశాలధరణీ సామ్రాజ్యాధిపత్యము వహింపనున్నాడను. సార్వభౌమ పదవి నాదైనను, సత్కార్యభారవహుడవు నీవే, మీ రసహ్యాత్ర పిల్చినగనే వహింపవలయును.”

“ సందేహమేమి ? కుమారా! భీతిం దక్కియుండుము.” అని పలికి, యా నృపచంద్రుండు ప్రేమాశ్రుపరిప్లుతముఖుడై మురారాయుని గాఢాలింగన మొనరించి, శోణ నే యశ్వరాజముపై నధిష్ఠించెను. మురారాయుని మంత్రులిర్వు రచటనే యుండి యాసంభాషణ మాలించిరి. లోకేశ్వరుడు సహిత మచటనే యుండెనుగాని, మౌనము వహించెను.

తన యనుచరు లిర్వురును వెంట నరుదేర, యశోవంతుండు ఉత్తమ తురంగారూఢుండై నడిచి పోవుచుండెను. వెనుక నరుదెంచు యోధులలో నొకడు పట్టజాలక పక్కున నవ్వెను. యశోవంతుడు రయమున వెనుదిరిగి, యిట్లు ప్రశ్నించెను——

“ నగరమల్లా! ఏమా అట్టహాసము!”

“ మహారాజా! ఎంతకాలము సహించి యుండుదును? మహాయావి

యగు నౌరంగజేబునకుఁ జిక్కని మోసము జరిగినది. అబ్బా! తమ బుద్ధికౌశల మెంతయపారము! ఎంత శ్లాఘనీయము! ఔరంగజేబు మీయాచరణపక్షమున నైనను సరిరాక పోయెనే!"

రెండవ వీరుఁ డిట్టు లనెను—

"మహారాజా! క్షమింపుడు. మీరా తెఱంగున సత్యము పాటింపఁగ లేక యనృతములాడుట నాకుఁ గడు దుస్సహముగ నుండెను."

యశవంతుఁడు భళ్లున నవ్వి యిట్లు లనెను—

"శూరుఁడా! సమయానుకూలముగా వర్తించువాఁడే వివేకవంతుఁడు. దుష్టులతోడ వ్యవహరించునప్పుడు తదనుగుణముగ నే మెలంగవలయును. పురాణాది ప్రమాణగ్రంథము లియ్యది ధర్మవిహితమని యుద్ఘోషించుచున్నవి. ఔరంగజేబు దుష్టాత్ముఁ డగుటచే, నాతని నడచియుంచుట కనృతమే శరణ్యము."

"మహారాజా! ఏమేమో సెలవిచ్చెదవు. మురాదు మునుపు వచించిన వాక్యములలో నొక్కటైనను సత్యమా? ధర్మపరుఁడగు రజపుత్రున కట్టి మాయాప్రవర్తనము తగునా?"

"ఓయీ! నీవు వట్టి వెఱ్ఱివి. వైరిజనసమూహముల మస్తకములఁ ద్రుంపమన్న, తోఁటమాలి ఫలములు గోయు చందమున, ద్రుంపఁ జాలుదువుగాని, నీవిట్టి రాజకీయ మర్మములను గ్రహింపఁజాలవు: ఊరకుండుము."

మందహాస మొనరించుచు, యశవంతుఁ డిట్లు పలుక, నగరమల్లి యిట్లు లనెను—

"మహారాజా! నీపలుకులను విశ్వసించి మురాదు యోధపురమున కరుదెంచుననియే తోఁచుచున్నది. అనంతరము మీ రేమి చేయుదురు?"

"ఔరంగజేబుయొక్క కోఱల నూడఁబెఱుకువఱకును మురాదును మన దుర్గమున బంధింపవలయును."

యశవంతుఁడిట్లు అనుచర సమేతుఁడై యరుగుచుండెను. మహారాజు మాటననుసరించి, యాసరదారు లిర్వురు నాతనితో సరిగా నిటునటు బోసాగిరి. రెండవ సర్దారుఁడగు లక్ష్మణసింగు నుద్దేశించి, యశవంత సింహుఁడిట్లాలనెను——

"వీరుఁడా! నాపలుకులు నీకు రుచింపవు. రాజకీయము లట్టివి. కాని పరిస్థితు లెటులున్నవి? ఔరంగజేబుయొక్క పన్నుగడ యతి దారుణముగానున్నది. మందుఁడగు మురాదునకు మహాసామ్రాజ్యము నాసవెట్టి తన కృత్రిమప్రవర్తనము మఱుగువెట్టి, యాతని సైన్య సాహాయ్యము వడసి, జనకుఁడగు సార్వభౌముని, యువరాజగు దారాను ద్రోసిపుచ్చి, సింహాసన మారోహింపవలయునని ఔరంగజేబు సమ కట్టియున్నవాఁడు. దాన నెంతటి యుపద్రవము సంభవించును? దానా నలకీలాభీలంబగు సంగర ముదయించును. శాంతియుతమై సౌఖ్యప్రదమై సస్యశ్యామలశోభితమైయున్న యీ ప్రదేశమంతయు భస్మీ భూతమైపోవును. ఇట్టి తఱి మనకు గర్తవ్యమెద్ది? ప్రభుభక్తి పరాయ ణులమగు మనము మన పాదుషా వారిక్షేమమరసి, యుక్తాయుక్తము లరయక యుద్ధసన్నద్ధులగు దురాత్ముల పీచమడంప వలయును. కాని, లక్ష్మణా! సార్వభౌముని మొగలాయీ సైనికులను నేను విశ్వ సింపఁజాలనుసుమా."

"మహారాజా! అట్టి యవిశ్వాసమున కాధారమేమైనఁ గలదా?"

"ఓయీ! సైనికులననేల, వృద్ధసైన్యాధిపతియగు హుస్సేనుఖాను సహితము విశ్వసనీయుఁడుగాఁడనియే యనుమానింతును."

“అసంభవము ! దేవా ! కలుగని సంబంధమునుజేయు సన్న్యా సముని యత్నము లెగసిన ప్రతాపసింహుని, స్వామిభక్తి పరాయణుండైన నతిక్రమించిన యీ స్వార్థపరుఁడు విశ్వాసపాత్రుఁ డగునా ? ధాత్రీపతులకుఁ గలుగునా ?”

“సుమతిప్రాయులు సరసులైనను, యేనాడొకనికి ... బానిసకు నీసాక్షముగ బోనేల ?”

సభవారు లేచిన విస్మయమునందుండి “సత్యమేనా ? మీకెట్లు తెలిసెను ?” అని చిత్తవిహారుఁడు ప్రశ్నించెను. యశవంతుఁడు మంద హాస మొనరించి, యిట్లనెను—

“సాక్షాత్కార లెంతప్రమాణములగునో చెప్పలేను ? మనమిప్పుడు కర్తవ్యము విచారింతము. మొఘలాయి ... జేయుటకు నిలువరాదు. వారిని నిరోధించుటకు మిక్కిలియవసరము. ఉపాయములలో మన కిప్పుడు మిత్రభేద మవసరమాయెను. కావున, మొఘలాయి ... కంపవలెను. అంతఃపురమునకు తన మందిరమునందే ప్రముఖుగా నుండ గలడు.”

“హిందూసామ్రాజ్య సౌఖ్యము నందిరాయము లేకుండుగాక ! ఐనను, ఇంతలోఁ జేగదా ?”

యశవంతుఁడు దరహాసితవదనుఁడై యిట్లనెను.

“ఒకవిధముగా సార్వభౌముఁడు జీవించి యుండునంతకాలము మనము మార్వారు దేశమును విడువవలయును.”

“మహారాజా ! మీరిట్లు లాచరించుటవలన గొప్ప యుపద్రవము సంభవించును. మనము కష్టముల నేల కొనితెచ్చుకొనవలయును ?”

“సగరమల్లూ ! ఇట్లు లాచరించిన తీరదు. సార్వభౌమునిలక్షణముఁ దిను మన మెన్నికష్టములనైన సహించి, వారిక్షేమ మరయవలదా ?”

యశవంతుని పలుకులు మిక్కిలి సమంజసముగ నుండెనని

యూసరిఖాను లిద్దఱు గ్రహించిరి. అంత నాతఁడు మఱల నిట్లనెను:—

"సరదారులారా! మున్నాను ముంగలి నాదు పలుకు లన్నియు ప్రస్తుతము అసత్యవిషయములుగ గోచరించినను, సత్యములగును సుఁడీ."

"మహారాజా! ఎట్లు?" అని వారిరువురు నేకకంఠముగ ప్రశ్నింప, యశోవంతుఁ డిట్లనెను:—

"ఇప్పటి పరిస్థితులంబట్టి, నా పలుకు లసత్యములుగఁ దోఁచెడిని. కాని, అట్టులే యగును."

"మహారాజా! మాకింకను అగమ్యముగ నున్నది."

"బాగు, బాగు! ఆ పాటి గ్రహింపఁజాలరా? నా పలుకు లమోఘములని యెఱుంగుఁడు. సత్యాసత్యములు మీకే విశదము కాఁగలవు. మఱియొకటి: ఔరంగజేబునంటి యసాధారణ మనుజుని వారించుట సులభసాధ్యము కాదు. మహోపాయ మావశ్యకము."

"మాకది సర్వమగమ్యము."

"వినుఁడు. గుల్బహారును వివాహమాడవలయునని చలము వహించి గదా, మురాదు యుద్ధసన్నద్ధుఁడాయెను. నేను తలంచిన, వివాహము కాఁగలదు; లేకున్న, కాఁజాలదు."

"మహారాజా! ఆ బాలిక యెందున్నదో మీరు నిక్కముగ నెఱుంగుదురా? ముందుగ నా విషయ మెఱుంగవలయునని మేము మిక్కిలి తత్తరపడువారము."

"అయ్యది యసాధ్యమా?"

"పాదుషా పుత్రిక నెంత గాలించి వెదకించినను ఆకన్నియ కానరాకుండెనని వినియుంటిమే!"

"ఔరంగాజే పాదుషా పుత్రిక యరయఁజాలకున్న నేమి? ఆమెను మించిన వారుండరాదా?"

"ఔను మహారాజా! కాని, వివాహమగునంతనే మరాఠులు సంతోషించి యన్యథా ప్రవర్తింపకుందురని భావింతురా?"

"ముఖ్యులందరువ్వేరు వర్తించెదరుగనుక. ఏమన, నా ప్రధానామాత్యుని సఖ్యమును మరాఠా వారించుటలేదు. అంతేకాదు, శాంబాజీ మహారాజునకే నాయం బద్ధ్యములు. మోహిన్పురమున కాతని యొక్క ప్రచారమగునని చెప్పగలను. అతని బంధించుట నాకు యుద్ధమవసరమే లేదు. మన మాతనిని వశపరచికొనవలెను, మరాఠా కులములందునా సులోభ దగును. కావుననే, ఈ వివాహము నేనతని నాతనిని పిలిపించి మన రాజధానికి గొంపోవుచున్నాను. నా సైన్యములు పోషించినందున సంత కాలము, ఆతని కుమారులు రణమునకు పోకుండ మనము కనిపెట్ట వలయును."

"మన యుద్ధమునందుకూడ నాకు శక్తిపై నమ్మకము తగ్గుచున్నదని వ్యక్తమగుచున్నది."

"ఔను. ప్రయాణసన్నాహము నాకు సన్నిహితమైనది, మనయుద్ధమును ముగిరించుకొనవలయును."

అట్లు పలుకు యశవంతుని ముఖభావమును నెంతస్వాగతమును గమనింప, గుల్బహారునకు సంబంధించిన విషయముల పైన నాతడేమీ తెలిపినదియు దమకు తెలియించుట కిచ్చగింపకుండెనని సర్దారులు గుర్తించిరి. ఐనను, వారేమియు మాటాడక, తమ యజమానుని వెంట బోవుచుండిరి. యశవంతుడాలోచనాపరుడై పయనము ధరించెను.

యశవంతుడు వెడలినంతనే శిబిరము నెత్తివేయవలయునని మురాదాజ్ఞాపించెను. సైన్యాధిపతి యగు ఖాన్‌ఖానను లందరకు సమ్మతింపకుండెను. మురాదు మోముచిట్లించి యిట్లనెను.

"సైన్యాధిపా! నీయభిప్రాయమేమి? ఊరక నా సౌఖ్యమున కంతరాయము కల్పింతువేల?"

"రాజకుమారా! క్షమింపుము. యశవంతుని విశ్వసింపరాదు?"

"ఏల?"

"రజపుత్రులందఱు దారాపక్షపాతులు. కావున మనకు విరోధులు. విరోధివాక్యములను విశ్వసింపఁదగునా? నీ విప్పుడు తీవ్రవేగమున మోహనపురమునకేగుటచే ప్రమాదము సంభవింపవచ్చును. మఱియు తానే తెలుపునవఱకు నీవిచటనే నిలువవలయుననియే ఔరంగజేబు నభిప్రాయము. ఆమహానీయుఁ డటువంటివాఁడుగా నగపడఁడు. అంతవఱకు మనమిందే యుండవలయునని నాయభిప్రాయము."

"కాని గుల్బహారును వివాహ మాడవలయునని యాతఁడును జెప్పెగదా."

"ఔను, యశవంతుని మాత్రము నమ్మరాదు."

"రజపుత్రు లావరాభిప్రాయులు. అట్టివారిని విశ్వసింప రాదనుట యసంబద్ధము."

కాఁగాక. యశవంతుఁ డితరులవంటివాఁడు గాఁడు."

"ఐన, నీయభిప్రాయమేమి?

"ఔరంగజేబు అరుదెంచువఱకును, నీవు కాలుకదపరాదు."

"ఛీ! అట్లైన, యుద్ధము తప్పదు."

"యుద్ధము నాకెంతయు నసహ్యాకరము. యశవంతుని హితోపదేశమే నాకు మిక్కిలి యనుకూలముగా నున్నది."

"ధన్యుఁడను. ఇదె, రాయబారి యరుదెంచెను."

ఆముహూర్తమునందే, ఒకరౌతు వాయువేగమున నరుదెంచెను. నీటిలో స్నానమొనరించిన వానిచందమున వానిమేనంతయు ఘర్మజలముతో నిండియుండెను. కమ్మరివాని కొలిమితిత్తులవలె వానిప్రక్కలధికాయాసముచే నతిరయమున నెగురుచుండెను. వాని యశ్వము గూడ నట్లనే మిక్కిలి యలసి ఫేనరాసులబోలిన నురగలను వెడల

గ్రక్కుచుండెను. మురాదును జూచినంతనే యాకూతు గొబ్బున బుడమికి లంఘించి, సవినయముగా వంగివంగి సలాములొనరించి, తాఁ దెచ్చిన జాబునందిచ్చెను. మురాదిట్లు చదువుకొనెను.

"ఎవ్వరినైనను విశ్వసింపకుము. నీవున్నస్థలమునుండి యొక్కయడుగైనను కదలరాదు. నేను శీఘ్రముగ నిన్ను గలసికొందును.

ఔరంగజేబు."

తనకుఁ బెన్నిధి యబ్బినట్లు యాకూతుఖాను మిక్కిలి సంతసించి యిట్లులనెను.—

"రాజకుమారా! చెప్పితిఁగదా యౌరంగజేబు సదభిప్రాయమిట్టిదని"

కాని మురాదున కయ్యది కష్టముగను నసహ్యముగనుండెను—

"ఆహా! మీరందరు గలసి నావివాహమును జెడగొట్టినారే! మీ కతమున నా యుత్సాహమంతయు మంచువలెఁ గరగిపోయినది. భగవంతుఁడు సూక్ష్మోపాయము నుపదేశించెను. వివాహమట్లు జరిగెనేని యుద్ధాదికష్టములుండవే. క్రమముగా సుఖముగా సార్వభౌముఁడ నగుదునే. ఛీ! నా సౌఖ్యము భగ్నమాయెను..."

౭

ప్రాతమిత్రులు

ఉపాయధురీణుఁడగు యశవంతసింహుఁడు డాకెటింగున మురాదుతో ముచ్చటించుచుండిన సమయమున నవీనగృహాంతర్గతుండై యుండిన శాలీషరాయుని దర్శించుటకై హింగనుఖాను పోయెను. వృద్ధసేవకుఁడు గంగారాముఁడు వసారాయందు సుఖముగ నాసీనుఁడై తంబాకు

సేవించుచుండెను. ఖానుఁ డిట్లు ప్రశ్నించెను—

"బాబూసాహెబెక్కడ?"

రాముఁడు బదులాడక మిన్నకుండెను. బదులాడకుండుటయేగాక వాఁడాఖానునిఁ గాంచనైనను గాంచఁడాయెను. హింగను సహజముగా నాగ్రహపరవశుఁడై మఱల బిగ్గరగ, ప్రశ్నించెను. రాముఁడంత వానివంక నవలోకించి చేతులెత్తి చెవులుచూపుకొని శిరఃకంపముచేఁ దన యజమాని యింటలేఁడని తెలియఁజేసెను.

రాముఁడు బధిరుఁడని యెంచి హింగను వానిఁ జేరి మఱింత బిగ్గరగ నిట్లు ప్రశ్నించెను—

"బాబూసాహెబు ఎందున్నవాఁడు?"

రాముఁడు తొంటి యట్టులె బదులాడెను. తదభిప్రాయము ఖానుఁ గుర్తింపనేరక మఱింత సమీపించి మఱింత బిగ్గరగ ప్రశ్నించెను. ఖానుఁడు కాలమేఘమువలె గర్జించినను రాముఁ డించుకేనియుఁ జీరికిం గొనక, మగుడ నట్టులే తల నూపెను.

"ఈ దౌర్భాగ్యుఁడు పూర్తిగఁ జెవిటివాఁడు గావలయు. రాయుఁ డింటలేఁడని భావింపవలయును. గృహమున నుండునేని నా కేకలు విని యైన రాకుండునా? ఏమిదురవస్థ! కాని రాయుఁడు లేకున్న నేమి? అమితోత్సాహజనకంబగు మధురసం బొకింత త్రావినగాని నా చిత్తము నిలువనేరదు. లోనికేగి కృతకృత్యుఁడ నగుదును."

ఖానుఁడట్లు చింతించి యా సదనముఁ బ్రవేశింపఁ గడంగెను. అంత దనుక మొద్దువలె సద్దుసేయక వేఱుప్రపంచమున నుండిన తెఱంగున నుండిన రాముఁడు దిగ్గున లేచి అడ్డునిలిచి ఖానును వారించెను. ఖానుఁడు విస్మయవ్యాకులమనస్కుఁడై యిట్లనెను—

"ఏమీ యవస్థ! పిలిచిన మాటాడఁడు. లోనికిఁ బోనీయఁడు! ఈ పశుప్రాయుని యభిప్రాయ మేమై యుండును? ఏమైనను రాయుఁ

డేతెంచువఱకు వేచియుండుట తప్ప గత్యంతరము కానరాదు.”

రాముఁ డంత మెల్లగ నిట్టు లనెను—

“అయ్యా! లోనికిఁ బోరాదు. అంతఃపురమునందు అంగనాజన మున్నది.”

“అంగనాజనమా? అంగన లెట్లు ఏతెంచిరి? శాలీషరాయుఁ డవివాహితుఁడే!” ఖానుఁ డట్లు సాశ్చర్యముగ డెందమునఁ జింతించి రాము నుద్దేశించి యిట్లు ప్రశ్నించెను—

“రాయుఁడు వివాహ మాడెనా? ఎంతటి యదృష్టము! ఉన్నతో ద్యోగముతోఁ బాటు భార్యయు లభించెగా!—”

వాఁ డట్లు రాయుని యదృష్టము నగ్గలించుచుండ వెనుకనుండి పండేజీ యిట్లులనెను—

“ఖానుసాహేబా! వనము వీడిన సింగమువలె నీ వట్లు గర్జించుటకుఁ గతం బెద్ది?”

“మిత్రమా! ఏతెంచితివా? నే నెంత యఱచినను ఈ చెవిటి జంతువు పలుకకున్నాఁడు.”

“అట్టి వానితో నీకుఁ బనియేమి? చెవిటిముందు శంఖమును నాగొత్తి నెఱుంగవా? శాలీషబాబు యింట లేఁడని స్పష్టమగు చున్నది. పవనమునందునేని ఘణఘణానినాద మొనరించు యమునా స్రవంతి కావలివరి నుండినను నాకు శ్రవణగోచరమైన నీదు కంఠరవము మన మిత్రుని శ్రవణపుటముల నీసరికి ప్రయ్యలోనరింపకుండునా? కావున, నీ వకారణముగ నీ కంఠమును శోషిల్లఁజేయకుము. రాయుఁ డరుదేరువఱకు వేచియుందము.”

“నేనును ఇందు వేచియుండవలయుననియే యెంచితిని. కాని, ఈ వృద్ధమూర్ఖుఁడు నన్ను వారించెను. ఇందు రాయుని జనానా యున్న—”

జనానా యనినంతనే సంజీవి విస్మయభ్రాంతచిత్తుఁ డాయెను-
"జనానా ?"

"అవును. నాఁడట్టులే యనెను."

వివాహము, ఉద్యోగము నొక్క-సారిగా !"

"రాయఁడు గృహస్థుఁడైన కారణమున, నొక నెల కూలినిఁ గూడఁ దెచ్చియే యుండును."

"మఱియును మంచిది. మనము మనస్సైనంతవఱకు హాయిగాఁ గాలముఁ గడుపవచ్చును."

"ఒక వేయి సైన్యమునకు వీఁడిప్పుడు నాయకుఁడై యున్నవాఁడు. వీని భాగ్యమునకు నేనెగదా కారణము. పాదుషాపుత్రిక నావచనము లాలించుటచేతనేగదా, వీని కింతటి దశపట్టుట !"

"మనకుఁ బాలొసంగువఱకు వీనిని విడువరాదు."

"వీఁడు మనకు న్యాయముగా వంతియ్యఁడేని, పీడనిని పట్టువడుము."

"మూర్ఖుఁడా ! నోరుమూయుము. ఎలుగెత్తి మాటాడరాదు."

"ఏమిభయము ? ఆఁబోతువలె ఱంకెలు వైచినను, ఈ ముసలిపీనుఁగు వినఁజాలఁడుగదా !"

"కాని, వీని పనిపట్టుట యెట్లు ?"

"వీని సంతరింపజేయుమనేని, పాజాడీ మనపై సువర్ణవృష్టిఁ గురిపించును."

"ఏల ? వీని కీయుద్యోగ మొసంగిన దామెయేగదా ?"

"అదియే చోద్యము. పాజాడీ మనోవికారముల నెవ్వఁడు గుర్తింపఁ గలఁడు ? మన కాగొడవయేల ? నీవు సాహాయ్య మొనరింతువేని, మన దారిద్ర్యము తీఱఁగలదు."

"నాసాహాయ్య మేల ? నీవా పాటి చేయఁజాలవా ?"

"నేనా ! నాకంత చాకచక్యము చాలదు. ఇట్టి కార్యములలో

నిన్ను మించినవాఁ డుండరు. కావున, నీవన్యథా తలంపకుము. ఆబాధ నిప్పుడు మనము పంచికొందము."

"సులభసాధ్యము కాదు. మన కేమిత్తురు?"

"లక్ష కాసులు."

"అబ్బో! ఈకార్యమున కంతే బహుమానమా!"

"మందమతీ! ఇదియొక యబ్బురమా? ఖాజీసాహేబును బరివేష్టించియుండు సంగరక్షకానీకమున కెల్ల నాఁ డధినాయకుఁడనుగా. మొదట మంచిమాటలచే వానిని మంచిదెస మరల్పఁ బ్రయత్నించెదము. సాధింపఁజాలుదుమా, సంతోషము. లేదా, సమయము చూచి, వానిఁ జంపు మాపవలయు. అనంతరము, తండ్రీకుమారుల నిద్దరను గూడఁ గడతేర్పవలయును."

"చాల కష్టము. కాని, నోరుమూయుము. వచ్చుచున్నాఁడు—"

రాయుఁ డేరాలోఁ బ్రవేశించెను. తోడనే, సింగను పండితులు దిగ్గున లేచి సగౌరవముగా సలాము లొనరించిరి.

వారి కంఠధ్వని నాలించినంతనే, రాయుఁ డొకింత కలవరపడియుండె, తోడనే సహజగాంభీర్యముఁ దాల్చి, పాపాత్ములగు నావంచకుల నెటుల శీఘ్రముగాఁ జంపివేయనగునా యని చింతింప దొడంగెను.

రాయుఁ డాకారణమున నేమియుఁ బలుకకుండుటచే, పండిజీ నవ్వుచు నిట్లనెను—

"శాలివ బాబూ! మామిత్రభావ మెంత యుత్కృష్టమైనదో, ఎంత యమోఘమైనదో యోచించితివా? అమూల్యమగు సింగను ఖాను సాహాయ్యము లేకున్న, నీ కింతటి యుద్యోగము లభింపదు గదా."

నిశ్చలస్వరమున రాయుఁ డిట్లు బదులాడెను—

"ఖాను సాహాయ్యముచే నా కీయుద్యోగము లభింపలేదు."

హేంగిన ఖాను విస్మయపరాభవాక్రాంతచిత్తుఁడై యిట్టు లనెను—

"ఏమి కలికాలమహిమ? కానిమ్ము. నీ వాక్కులను గాదను వారము గాము. నీకీ మహోద్యోగము లభించినందులకై నీమిత్రు లిదె యభినందించుచున్నవారు."

"ఏకాకివై యిందందు దిరుగాడు మన మిత్రుఁడు జనానా సమేతుఁడై యున్నందులకు మఱియు నభినందించువారము."

పండితు లిట్టు లనినంతనే, రాయుఁడు విస్మయవిస్ఫారితనయన యుగళుఁడై తదనుగుణస్వరంబున నిట్టు లనెను—

"జనానా?"

హింగను నవ్వి యిట్లు బదులాడెను—

"మిత్రమా! మమ్ముఁ గాంచిన నీ కింత బెదు రేల? నీభాగ్యమును హరించెదమా? సంతోషకరంబులగు నిట్టి విషయములను మాబోటి మిత్రుల కెఱింగింపకుండుట పాడిగాదు."

రాయుని విస్మయము ద్విగుణీకృత మాయెను—

"మీకీ విషయము నెవరు చెప్పిరి."

"ఎవరా! నీ సేవకుఁడే! ఆ చెవిటివాఁడే!"

రాయుని విస్మయము అధికతరమాయెను.—

"నా చెవిటి సేవకుఁడా? వాఁ డెవఁడు?"

హింగను విసుగుఁజెంది యిట్టులనెను.—

"అఱచి యఱచి నాగొంతు బ్రద్దలుచేసికొంటిని. పొట్టపగిలినది. ఎంత చెముఁడు!"

రాయుఁడచటనే యుండెను. రాయుఁడు వాని వదనముఁ దిలకించెను. కాని అయ్యది శిలాప్రతిమవలెఁ జేతనావిహీనమై యుండెను. రాయునకు విషయమపుడు వ్యక్తమాయెను. ఆదురాత్ముల నా టెఱం

[illegible] సేనాధిపతిగా [illegible] రాయలు [illegible] గ్రహించెను. లోలోన సంతోషము సంతసించెను. [illegible] జరిగియుండి యామ్లేచ్ఛ సేనకుం దాళించిన దారుణాలోచనను రాయలకు [illegible]. వారిని శీఘ్రముగ వెడలనంపుటకై యాజ్ఞ [illegible]—

"నాకిప్పుడు చాల పనియున్నది. [illegible] మున్ముందుగ బోవలయును."

కాని, [illegible] విడవవు. [illegible] రాయుని సమీపించి, [illegible]—

"ఒక [illegible] కానుకలు—"

రాయుడు [illegible], "[illegible] గ్రహింపుడు." అని పలికెను.

హింగను [illegible] నవ్వి, యిట్లు పలికెను—

"ఆహా! [illegible]! [illegible]? [illegible] తమము కష్టపడినను, [illegible] సంపాదింపగలుగుదువా? [illegible] పుము. [illegible]."

[illegible] నుండెను. కాన నాతడు [illegible]—

"క్షమింపుడు. [illegible]."

తోడనే హింగను [illegible]. హింగను [illegible] రించెను. శరీరము కంపింప [illegible] చింత నిప్పులవలె [illegible]—

"ఏమి [illegible]! [illegible] లభించెగదా యని నీవు [illegible]. [illegible] నుండి నన్ను నీ వెంట [illegible] కార్యసిద్ధిం గాంచిన

పిమ్మట నధికారగర్వాతిరేకంబున మంచిచెడ్డ లరయక నన్ను విడనాడ జూచెదవా? నామహిమ నెఱుంగవు. మిత్రద్రోహులను విశ్వాసఘాతుకులను ఎందఱినో గాంచియుంటిని గాని నీవంటి యధమాత్ముని మాత్రము గాంచి యెఱుంగను."

రాయుడు దురవగాహక్రోధవివశుఁ డాయెను. ఆ సాహసికులకు బుద్ధి యలవడునట్లు పాదతాడనము గావించి యా నెఱుకుల నావలకు గెంటివేయవలయునని తొలుత మనంబున యోచించెను. కాని అట్లు లొనరించుట యోగ్యము కాదనియు ఘనసంగతమనియు నెంచి వారితో మాటాడక రాయుఁడు నిగ్రహింపఁ గడంగెను. అంతలో పండేశ్ దిగ్గున లేచి మార్గము నిరోధించెను. రాయుఁడిట్లు ప్రశ్నించెను.

"నీ కేమి కావలయు?"

"నీవు భాగ్యవంతుఁడ వైతివి. నా ప్రతిఫలము?"

"ప్రతిఫలమా? ఎందులకు?"

"నీ కొఱకు నేను పడిన శ్రమకు. నే నొనరించిన సాహాయ్యము నకు."

"మీ సాహాయ్యము చేతనే నాకీ యుద్యోగము చేకూరెనా?"

"నీవే యెఱుంగవలయు."

సైతానువలె దాపరించిన పండేశ్ దుస్స్వభావము వ్యక్తమాయెను. కాని రాయుఁడు తొంటివలె నిర్భాగ్యుఁడుగాఁడు. మిత్రరహితుఁడు గాఁడు. అనామధేయుఁడుగాఁడు. రాయుఁ డిప్పుడు సహస్రసంఖ్యాయుత సైనికానీకమున కధినాథుఁడై పాదుషా పౌత్రుని యపార ప్రేమాభిమానములకుఁ బాత్రుఁడై యుండెను. కావున వారిని సరకుఁ జేయ నవసరములేదు. ఐనను రాయుఁడు నిశ్చలహృదయుఁడై నిశ్చల స్వరంబున సమయోచితంబుగ నిట్లనెను—

"ఇప్పుడు నా వద్ద నొక పైసయైనను లేదు. ధనము నా యధీన

మున నుండునపుడు నన్నుఁ గాంచుచు: నా శక్తికొలది మిమ్ము సంతోష పెట్టువాఁడను. అంత ననుక పాపపంకిసంకలితములగు మీ వదనములను గాంచఁజాలను."

పండేజీ యిట్లు లెక్కసక్కేము లాడెను—

"పాపపూరితమగు ఈ వదనమే యొకప్పుడు నీ కన్నుల కప్రాయముగా నుండెను గదా. కానిమ్ము. అధికారగర్వముచే నీ వెంత త్రుళ్లిపడుచున్నను మావారినుండి తప్పించుకొనఁజాలవని యెఱుంగుము. ధనము నీ వార్జింపనేల?"

"ఆ పని మే మొనరింపఁజాలుదుము. మేము చెప్పిన చొప్పున మాత్రము నీవు మెలంగవలయు?"

డెంగమునఁ బొంగు నాగ్రహము నెట్టులెట్టులో యడంచికొని రాయుఁ డిట్లు ప్రశ్నించెను.—

"మీరు కోరున దేమి?"

"గమనింపుము. మే మిరువురము వలలను బట్టి యున్నవారము. వలవైచినంతనే సువర్ణటంకములు సముద్రమునందలి మత్స్యములవలె లెక్కకు మీఱి చిక్కఁగలవు."

పండేజీ యట్లు సగర్వముగ దర్ప మొప్పబలుక రాయుఁ డిట్లు ప్రశ్నించెను.—

"మీ పలుకు లొక సమస్యవలె నున్నవి. నాకు గ్రాహ్యము కాకున్నది. మీ యభిప్రాయ మేమి?"

"అవును. నీకు దుస్సాహ్యమే యగు. గమనింపుము. ...హానారా మెంపుడు పట్టి కానరాకున్నదని యెఱింగి యుందువు?"

"ఎఱుంగుదును. ఐననేమి?"

"ఆ కన్నియ జాడ నెఱింగించువానికి పాదుషాపుత్రిక విశేష బహుమాన మొసంగును."

"ఔను. నే నా సమాచార మెఱుంగుదును."

"నే నా రహస్య మెఱింగింపఁగలసమర్థుఁడను. నా కెంతటి బహుమానము లభించును?"

"నేను సరిగా నిర్ధారింపఁజాలను గాని అసంఖ్యాకముగ నుండునని మాత్రము చెప్పఁగలను."

"నీ కందుఁ బాలు వలయునా?"

"ఒక్క పైసయైనను వలదు. కాని, బాగుసేయుటకు ఆ దౌర్భాగ్యురా లెందున్నదో సత్వర మెఱింగింపుఁడు."

రాయుని హృదయావస్థ యెట్టులుండెనో గమనింపవలయును. వీరిని గాంచినంతనే యమితక్రోధాసహ్యాపసన్నుఁడై యెట్టులైన వారిని సాగనంపవలయునని తత్తరపడుచుండెనో అట్టి పాపాత్ములనే నిలిపి వారినుండి తన ప్రేమైకనిధానమగు గుల్బహారు సమాచార మరయవలయునని రాయుఁడు తత్తరపడుచుండెను. రాయుని హృదయాందోళనమును గుర్తించి వికవిక నవ్వి పండేజీ యిట్టులనెను.

"చూచితివా! మా ప్రభావము?"

రాయుఁడు దుష్టాత్ముని యుపాలంభనాలాపంబులం జెవికిం గొనక యిట్లు ప్రశ్నించెను.—

"ఆ బాలిక యెందున్నదో నీవు నిక్కముగా నెఱుంగుదువా?"

"పండేజీ యసంబద్ధముగఁ బ్రలాపించువాఁడు గాఁడని యెఱుంగుదుము." అని వాఁడు బింకముగాఁ బలికెను.

"మీ రకారణముగా మాటలచేఁ గాలహరణ మొనరింపక ఆ కన్నియ యున్న ప్రదేశ మెఱింగింపుఁడు; అమితమగు ధనరాశి మీ యధీన మగును."

"ఎంత విపరీతము! ధనము మా చేతఁ బడకుండ మా రహస్యము నెఱింగించుటకు మే మంత బేలలమా?"

"అక్బరుగారి యాజ్ఞాపత్రము ద్వారా ఈ సమాచారమును జహా నారాకు నివేదించెదను."

"లోకానుభవములు కలిగిన ఆపాదు గమనించినారా? దాని నాకు గాఢాపృహనావసరము ప్రాప్తమగును."

"నీ విద్యా సంశయింతువేని, స్వాబాహీ సహాయముగల నన్ను నడపగలవు?"

"మహాప్రభో! అందులకే నీ సాహాయ్యము కావలసియున్నది."

"నా సాహాయ్యమా! ఏల?"

"ఆ ధనము నీవు కొనుపట్ల సంగ్రహింపవలయును. నా నమ్మకము తెలుపరాదు. ధనము నీయొద్ద నుగుటంతనే, నేను రహస్యము సంగ్రహింపగలను. ఈ వ్యవహారము ముగియుడు, మఱియొక వ్యాపారభాగము వహించి యగుదెంచి యున్నవాడను."

ఖానుడంత రాయునిజూచి, చెవిలో నద్దియో చెప్పుచుండెను. వాండేమి చెప్పెనోగాని, రాయుడు దద్దరిల్లి దిగ్గున లేచి, గోపవికారము తాల్పుచు, యామనరాగ్యమున జానగొట్టి నేలగొట్టెను. కాని, యంతలో, తన మనోహారిణియగు గుల్బహారు సుందరవదనబింబము రాయుని హృదయమున దోచెను. ఆ దుష్టునంతు గాలుగా ఆ దురాత్ములకు జిక్కియుండవచ్చును. కావున, తొందరపడినచో, గుల్బహారు స్థితి మఱింత యుపద్రవకరము కానోపు. కావున, నాగ్రహమునేతో దుస్సహముగా నుండినను సహించుకొని, కాలోచితముగా మిన్నకుండెను. పండ్లు గొఱ్ఱున నవ్వి, యిట్లనెను.—

"చూచితివా, మిత్రమా! మిత్రపాశములు సులభముగా దెగునవి కావని యెఱుంగుము. మనమైత్రి యామోఘము. తొందరపడుట బుద్ధిమంతులకు దగదు. నీవు కపటహృదయుడవైన సావధానముగనుండి యాలోచింపుము. రేపు మఱల నీకెంచువారము."

౭ ప్రకరణము

హింగను పండేజీలు నమ్మచుఁగొనుచు నడచెను. పాపము రాయుని యవస్థ నతిదీనము శిక్షింపఁగను సర్వస్వముగా నుండెను. పోవను దారుసు న్నైతీ వీసి యున్నదే ప్రమాదస్థితియుండెను. గుల్బర్గాలో సంపన్నుఁ డిలంబకోలది రాయుని ప్రాణమును రక్షింపఁజాలకపోయెను. ఆ సౌభాగ్యములు మానవు నేమి చేయఁగలవు నారకయ్యసులకుఁ జిక్కినవారలు! దయారహితులగు నా ముష్కరు లెంతటి యకార్యమునైన నొనరింపఁగలరు. కావున నే, రాయుఁడు భయవిహ్వలుఁ డాయెను. కాని, ఆ మహాత్ముల కత్యంత ప్రియతమమగు పదార్థమెద్ది? ధనముగదా. కావున, ధనాశాపీడితులగు నా ముష్కరులు ఆ మచ్చికంటె కష్టియుపాయమును దాఁచియుసు. దుర్భర నిరాశాంధకారబంధురమై యుండిన రాయుని హృదయమునకు ఆ కారణమును నొకింత కాంతివంతమాయెను. చిత్తమా తెలుఁగున గుల్బర్గాపట్టణ లగ్నమై యుండిన కతంబున హింగను చెప్పిన దాసుని విషయము గురించి రాయుఁడు తలంపఁడాయెను.

కాని, రాయుని యవస్థ కడు సంకష్టముగా నుండెను. హింగను పండేజీల యుదంతము రాజ్ఞికి ఎఱుకంగింపనలయునా? ఎఱుకఁగించినంత నే యది రాజకుమారుఁడు రక్కసుఁడగు పండేజీని బట్టి బంధించునా. మనుఁ బ్రయోజనమేమి? ఆ కంటకుఁడు తానేమియు నెఱుంగనని సులభముగా బొంకివేయఁగలఁడు. అప్పుడు రాయుని మాట పొల్లు వోవును. దాన రాజ్ఞికిఁ గల గౌరవవిశ్వాసములు తొలంగును. రాజోద్యోగమహాసౌధాంతభాగము నలంకరింపవలసిన రాయునకుఁ బ్రథమ సోపానమునందే విఘాతము కల్గునేని అతని యాశలన్నియు నాకాశ

సాహసములకును. నేను ఈ పాపాత్ములను విశ్వసించి మిన్నకుండుట యును భావ్యముకాదు. ఉపేక్షించినచో గిల్చుపోయిన కత్తి సంకటము ప్రాపించునో యెఱుంగరాదు. ఆ దుబలను సాధ్యమగునంత శీఘ్రముగ నా సాహసముల బారినుండి రక్షించుటయే శ్రేయస్కరము: వాంఛనీయము.

రాయుడు ఈ క్షణమున నేమి చేయవలయునో నిర్ణయింపలేనక డోలాయమానమనస్కుడై తల్లడిల్లుచుండ గంగారాముడు మెల్లగ సమీపించి యిట్లనెను—

“అయ్యా! లోనికి దయచేయుడు.”

వారిట్లు లోనికరిగిరి. లోనికేగినంతనే రాముడు భద్రముగ తలుపు బిగించి హ్రస్వస్వరంబున నిట్లనెను—

“ఇటువంటి ఈ దొంగలను రానీయరాదు. వారితో మాటాడ నైనను మాటాడవలదు.”

రాయుని యభిప్రాయముగూడ నట్టిదే యుండెను. ఐనను సేవకు నుద్దేశించి యాతం డిట్లు ప్రశ్నించెను—

“గంగారామా! కారణమేమి?”

“రాజకుమారా! గమనింపుము. ఆ సుల్తానుతో మా టక్కరివాండ్రు మని యా బద్మాషులు గర్వించి నేను బధిరుడనని భ్రమించి నా ముందనే రహస్యములను ముచ్చటించిరి.”

“ఏమి రహస్యములు?”

“ఏమి రహస్యములా? తెలిపినంతమాత్రమున దేహము దద్దరిల్లు చున్నది. నిన్నంతరింపజేసినచో నెవ్వరో వారికి గొప్ప బహుమాన మొసంగెదరట.”

రాయుడు బ్రాఁపుడి యిట్లు ప్రశ్నించెను—

“నన్నా?”

“ఔను, రాజా! నిక్కము. నేను స్పష్టముగా వినియుంటిని. సందేహము లేదు.”

“కారణ మేమై యుండును?”

“అది నాకుఁ దెలియదు. కాని వారా పిశాచమును గుఱించి నా యెదుటఁ బ్రసంగించిరి.”

రాయుఁ డంతఁ జానా పూసవాక్యముల వలన కొంకెగిన సమాచారమును నిజసేవకుని శిక్షించుట పాడియగునా కాదా, యని యొక్క నిమిషమాత్ర మాలోచించి రాము నూఱడించుటకై యాతఁ డిట్లు పలికెను.—

“రామా! భయ మొందకుము. నేనప్రమత్తుఁడనై యుందును.”

“రాజా! నేను నీయందున్నంతకాల మా బద్మాషులేమియు హాని చేయఁజాలరు. కాని, నేను సర్వకాలములందును నీవెంటనుండఁజాలఁ గదా యని విచారించుచున్నాఁడను.”

“విచారింపకుము. నేను మిక్కిలి మెలకువగా నుందును.”

“అంతలో హయరింఖానినాదములు డమడమ వినవచ్చెను. అశ్వములు రాయుని హర్మ్యముచెంతనే నిలిచెను. కాన, నాతఁడు శరవేగమున నావలికేగి పరికింప, సైనికవస్త్రవిభూషితాంగులైన వీరులిద్దరు గోచరించిరి. రాయుఁడరుదేరుసరికి వారు తురంగములను డిగ్గుచుండిరి. అందొకఁడు పాదుషా పౌత్రుఁడగు లాల్జీయని రాయుఁడు చూచినంతనే గుర్తించెను. రెండవయువకుఁ డెవ్వఁడో మాత్ర మాతఁ డరయఁజాలకుండెను.

విశాలధరణీ మండలమును శాసించు పాదుషాగారి ముద్దుల పౌత్రుఁడు తనకై సమయముకాని సమయమున నరుదెంచుటగాంచి శాలీవహరాయలు విస్మయభ్రాంతచిత్తుఁ డాయెను. రాజపుత్రుని రాక కెద్దియో గొప్పకారణ ముండవలయును. ఎద్దియో యత్యంతతీవ్రకార్య

మించినగాని లాహోర్ స్వయముగా సందర్శించినా? అట్టి సందియములు తెలుపమున నడిపిని సమాగమించుచుండు, భక్తి గౌరవములు ఉట్టిపడ సలాము లాచరించుచు రాయుఁడు లాహోర్ సమీపించెను. పాదుషా ప్రసన్నుడు మందహాస మొనరించి యిట్లనెను.

"రాయుఁడా! విద్యాసంపన్నుడు మాన్యుడు నగు నీవు మాసమీపమున నుండి తరచు గుణములచే గౌరవింపబడుచున్నావు. ఇకపై స్థానమున నుండి మనము మిత్రులవలె మెలంగుదము గాక."

"రాజకుమారా! దయాళువగు మహారాజు. నీచేత ప్రశంసింపబడుట నాకు స్వయముగా చాలును! ఎప్పుడు మీరు గౌరవింపు మహాత్మ్యమును నేను పరిగణించుచు నేర్చుకొని యున్నాను."

"ఒకానొక అపండిత కార్యమునందు నీ నేత్రంబు వినాఁడను. కాని, ఈవ్యక్తి యెవ్వరో గుర్తింపఁగలవా?"

రాయుఁడెంత పరికించినను, ఆవ్యక్తి యెవ్వరో తెలిసికొనఁజాల కుండెను. అతని యసమర్థతను గాంచి బాద్షా మందహాస మొనరించి యిట్లనెను——

"గుప్త తెలియకుండుటయే మంచిది. నన్నెరిఁగిన కార్యము నీకు నెరిఁగింపఁ గోరెదను. అభ్యంతర మందిరమునకుఁ బోదము రమ్ము."

శాలివరాయి యంతఃపురమునఁ బిలిచి, ఎవ్వరును లోనికి రాదని ఆజ్ఞాపించెను. వారంతట లోనికిఁ బోయిరి. జాలిమరాయుని మాటలను వినుటకు నిర్మలమైన నొకచిన్న గదియందు మహాభాగ్యమును పిడం బించు తల్పమొకటి యమరి యుండెను. బాద్షా యందు సుఖాసీనుఁడై రాయునిఁ గూడ నాహ్వానించెను. అనంతరము మహాత్ముఁడు సుందరమందహాస విలసిత వదనుఁడై యిట్లనెను.——

"సైన్యాధిపా! మన మీప్రదేశమునఁ గూడ నిర్భయముగ నుండఁ

జాలము గదా! మేము సర్వదా ఆయుధపాణులమై యుండవలసి యున్నది, ఇచట నున్నను, శత్రువు లేక్షణమున నేమూలనుండి పైఁబడుదురో యెఱుంగరాదు.”

షాలీమరాయి మిక్కిలి విస్మయమునొంది యిట్లు ప్రశ్నించెను.

“అంతటి యుపద్రవ మేమున్నది?”

“ఏమున్నదా? మా ప్రాణములొక్క క్షణమైనను సురక్షితముగా నుండఁ జాలవు. కొన్నాళ్ళనాఁటినుండి మాయదృష్ట మట్టిది. ఒక దినము నేను మృత్యువదనగహ్వరముఁ జొచ్చియు, కేవల మదృష్టమునఁ బ్రాణములతో నెలువడితిని. కావుననే మేము సర్వకాల సర్వావస్థలయందును అప్రమత్తులమై యుండవలయును. రాయుఁడా! ప్రసంగవశమునఁ బ్రొద్దుపుచ్చుచుంటిని. నీవు తత్క్షణము యోధపురమునకుఁ బోవలయును.”

“యోధపుంగవా! ఏల? కార్యమేమి? ఇట్టి మహావిషయమున నిన్ను పంపుట పాడి యగునా?” అని షాలీమరాయి కలవరపాటునఁ బ్రశ్నించెను. లాంజ్జి యిట్లు బదులాడెను—

.“మిత్రమా! నేను సదా జనపరివృతుండనై యుందును. కావున, నాకాపద వాటిలనేరదు. మఱియు, నీ వాచరింపవలసిన కార్యమున కొరుల నియోగింపరాదు.”

“మహాభాగ్యము. కార్యమెంత దుష్కరమైనను సాధించి మెప్పుఁ గాంచెదను.”

“ఒకానొక గూఢచారి ఈ విషయముల నెఱింగించెను. మహారాజా యశవంతసింహుఁడు మురాదు శిబిరమునకుఁ బోయి ఆ షాజాదాను దర్శించి, గుల్బహారు తన రాజధానియగు యోధపురమున నున్నదని తెలియఁబఱచెనట. మురాదు యోధపురమునకుఁ బోవునేని, ఆతఁడా కన్నెనిమ్ముగ వివాహమాడ వచ్చునని గూడ యశవంత

సింహాసనము పలికెనట.”

రాయుని నిస్పృహోత్సాహము లోకస్థాపితి యంతరించెను. ప్రయత్నములను వ్యర్థములను నెట్టుకో పదిలపఱచికొని, తడియారిన గొంతును అట్టులె సవరించి గద్గద స్వరంబున “సత్యమేనా?” అని ప్రశ్నించెను.

“ఔను. నాకిప్పుడు తెలియవచ్చెను. సత్యాసత్యముల నెట్లు నిర్ధా రింప నగును? గుల్బహారు నగరము నింక యొకనిశ్చయముగా విడి యోధపురమున కెట్లుపోయెనో గ్రాహ్యము కాకున్నది. మాకొక విషయము తెలియవచ్చెను. దురాత్ముఁడు దేశ సంచారియై యాతనిం బట్టి బంధించుటకై యశక్తుండు సన్నాహము ఘటించు చున్నాఁ డట. ఇందలి సత్యాసత్యముల నరయుటకే నే నా నగరమునకు రయ మునఁ బ్రయాణము కావలయును.”

“రాజకుమారా! నే నెఱింగిన విషయము నివేదింప వలయును. గమనింపుము.”

అతఁడంత ప్రీతివాగుఱించి పండేసే తెల్పియుంచిన సమాచారము నెఱింగించెను. తోడనే, లాస్ట్రీ సుందరవదనము నతిశోభాయమాన ముగ సలంకరించు మందహాస మంతరింప, నా రాజపుత్రి యిట్టు లనెను.—

“వాని గుఱించి నీవు చాలకాలము క్రిందటనే ప్రసంగించి యుం టివి. ఆ దురాత్ముని విశ్వసింపరాదు. ఐనను ఈ సంసర్గమును ను పేక్షించుటయును సమంజసముకాదు, మిక్కిలి ప్రమాదకరము. గుల్బహారు యోధపురమున నున్నదని వాఁ డెఱుంగును గాబోలు.”

“ఆర్యా! గుల్బహారు అంతదూర మరిగియుండదని భావింతును. ఇచ్చటనే యే నిగూఢప్రదేశముననో దాగియుండును. మహారాజు నధీనమునందే యుండునేని యాతఁ డీ తెఱంగునఁ బ్రవర్తించు వాఁడు

కాఁడు."

"గొప్ప సమస్యయే! నీవిప్పుడు యోధపురమునకుఁ బ్రయాణము కావలయునా, యని యాలోచింపవలయును. ఆ దురాత్ముఁడెట్టిలో గుల్బహారుజాడఁ గనిపట్టియుండును. లేకున్న, వాఁడీవిషయమును నేల చర్చించును? వెంటనే వానినిబట్టి బంధింతుమన్న నిష్ప్రయోజనము: తానేమియు నెఱుంగనని వాఁడు ప్రమాణము చేయఁగలఁడు.

"తానట్లు చేయుదునని వాఁడు నాతో చెప్పియేయున్నాఁడు."

"కాఁబట్టి మంచిమాటలచేతనే వాని రహస్యమును గ్రహింపవలయును. ఈ కార్యము నీవలననే నెఱవేఱవలయును. నీవు యోధపురమునకుఁ బోరాదు. కాని, నీ వొంటరిగా సంచరించుట క్షేమకరముగాదు."

"రాజకుమారా! నాప్రాణమునకై నే నంతగ విచారించువాఁడను గాను. ఈ సందర్భమున నీ వొకింత యాలోచింపవలసియున్నది. గమనింపుము."

అంత శాలీమరాయి గంగారాముఁడు తన కెఱిఁగించిన దారుణ విషయమును లాల్జీకి దెలియఁజెప్పెను. పాదుషాపుత్త్రుఁడు విచారమనస్కుఁడై యిట్లు లనెను—

"హా! దైవమా! మా ప్రాణములకేగాక, మాయందభిమానము కలవారి ప్రాణములకుఁగూడ క్షేమములేదా?"

ఆతని దీనాలాపములను సహింపఁజాలక రాయఁడు నిజహృదయ వికారమునడంచి యిట్టు లనెను—

"రాజకుమారా! నా ప్రాణమొక తృణమువలె గణింతును. నీ ప్రాణసంరక్షణార్థము మదీయప్రాణము సర్పింపఁజాలుదునేని, నేను మిగుల ధన్యుఁడను."

"రాయఁడా! నీస్వామిభక్తి ప్రశంసనీయము. గుల్బహారు

యొక్క యదార్థ సమాచారము నరయుటకై నిన్ను యోధపురమున కంపనెంచి యిటకే తెంచితినిగదా! కాని, షాజాడీ జహనారాతోడను, పూజ్యనీయురాలగు సన్యాసినితోడను యోచించుట నిగుల నవ సరమని తోచెడిని."

లాల్జీ ఆలోచనాపరుఁడై యుండెను. అపుడు, హింగనుఖాను తన కెఱింగించిన దారుణవృత్తాంతమును శాలీపరాయి తెలియఁబఱచెను. తోడనే, భయంకరమృత్యుదేవతను గాంచిన చందమున లాల్జీ భయ విహ్వలుఁడై, హృదయము దడదడ రొదచేయఁ నాతఁ డిట్లు లనెను:—

"అసంబద్ధము! అసంభవము! మా యత్తయగు రోషనారా, ఔరంగజేబును ప్రేమించుగాక; ఇట్టిదౌష్ట్యమునకుఁ గడంగునదికాదు. ఔరంగజేబుమాత్ర మెంతకైనఁదగు. ఆతనిచేతనేగదా! ఆతని కుతంత్రముల ప్రభావముచేతనేగదా! మనము భయానకవాతావరణమునఁ జిక్కియున్నవారము. ఆమెయంతదయారహిత, కఠినహృదయకాదు."

తదనంతరము లాల్జీమగుడ నిట్టులనెను:—

"నీవిపుడు దుర్గమునకు రావలయును. అక్కడి యాలోచన లెట్లు పరిణమించెనో, తదనుగుణముగ మనము మెలంగ వలయును. మనము కలసి పో నవసరములేదు. నీవు కడు భద్రముగ నుండవల యును. ఎవరినిఁ జేరనీయరాదు. మంచిచెడ్డ లరయకుండ నెవ్వాని తోడను గలసిమెలసి యుండరాదు. జనానీకమునకు నీవెంత దవ్వున నున్న నంతమంచిది. మన మిత్రులెవ్వరో, శత్రువు లెవ్వరో యెఱుంగము. ఎఱుంగఁజాలు నవకాశము లేదు."

లాల్జీ యంత లేచెను. అంతవఱకును నాతని యనుచరుఁడు చంద్ర కాంతశిలాప్రతిమవలె నొక యాసనము నలంకరించి యుండెను. లాల్జీ రాయలంతకాలము ప్రసంగించినను, ఆ యువకుఁ డొక్కసారి యైనను నోరు మెదల్పక మూగవానివలె మిన్నకుండెను. లాల్జీతోఁ

బాటు. అతఁడును లేచి ఛాయవలెనాతని వెంబడించెను. అతఁడెవ్వఁడో గుర్తింపవలయునని రాయుఁ డెంతయో ప్రయత్నించెను. కాని అంత యెంత పరికించినను, నిరర్థకముగ నుండెను.—

"ఈ మానవుఁ డెవ్వఁడు? ముఖలక్షణములు నే నెఱింగిన వే. ఈ మూర్తి నాకపరిచితముకాదు. ఐనను, ఎవ్వరో గుర్తింపఁ జాల కుంటిని..."

అట్లు పరిపరి విధములు, రాయుఁడు చింతించుచుండ, లాస్ట్రి తురంగారూఢుఁడై యాతని నుద్దేశించి, "శీఘ్రముగ రావలయునని" హెచ్చరించెను. అనంతర మాతఁడు తన యనుచరునితో నిట్లు లనెను.—

"నీ యశ్వమును నాప్రక్కను నడిపింపుము."

"రాజకుమారా! వెనుక నడుచుటయే క్షేమకరము: దురాత్ముఁ డెవ్వఁడేని నీపై గుండునో బాణమునో ప్రయోగించు నేని, నేను వారింపఁ జాలుదును."

రాయుఁడు వారి సంభాషణము నాలించెను. అతని కుతూహలము ద్విగుణీకృత మాయెను. ఆ యువకుఁ డెవ్వఁడై యుండునో యని యాతఁడు ఆలోచనా పరుఁడై యుండ, నా యశ్వములు రెండును దృష్టిపథమునుండి తొలంగెను.

౬

తాజమహాలు సముక్షము

మిత్రసమేతుఁడై లాస్ట్రి యాగ్రానగరమునందలి వీథులను దాటుచు నడినడి పోవుచుండెను. మట్టమధ్యాహ్నమాయెను. గ్రీష్మకాలము. ఆగ్రానగరపు గ్రీష్మాదిత్యుని తీక్షణ ప్రతాపము ననుభవింప వలయును

గాని ప్రశ్నింప నవసరము కాదు. మార్గము జన శూన్యమై యుండెను. ఒకటి రెండు చిన్న శకటములు మాత్రము పోవుచుండెను. నగరము నందెల్లెడల సమర సన్నాహములు జరుగుచుండెను. సైనిక నికాయములును అశ్వీక దళములును సందడిగా నడచుచుండెను. కావున, రాజకుమారు నెవ్వరు గాంచలేదు. గుర్తించిన వారు మాత్రము పాదుషా పౌత్రునిఁ గాంచినంతనే సవినయముగా సగౌరవముగా సలాము లొనరించిరి. కాని, లాల్జీ యెట్టు నట్టు బరికింపక ననుచర సమేతుఁడై పోవుచుండెను.

దుర్గముసంకేఁ బోక, లాల్జీ వేఱొకదారిఁ బట్టుటచే నాతని యనుచరుఁ డిట్లు ప్రశ్నించెను—

"దుర్గమునకుఁ బోవలదా? ఈ త్రోవను ద్రొక్కినారేమి!"

"నా మానసము సంక్షుభితమై యున్నది. కావున, చిత్తశాంతికై తాజమహాలునకుఁ బోవలయును."

"ఈ సమయముననా? ప్రమాదము లేదా?"

"మిత్రమా! పట్టపగలు భయమేల? మఱియుఁ నీవు నాయండ నున్నావుగదా."

వారంత పదాసమూని ప్రయాణ మొనరించి, తాజమహాలును జూచిరి. పాదుషాపౌత్రుని గాంచినంతనే యచ్చటి రక్షకభటులు భయభక్తియుతులై యశ్వమును దాఁకి ఖలీనమును బట్టి లాల్జీ పుడమికి లంఘించెను. అనంతర మాతఁ డనుచరసమేతుఁడై యా సుందరోద్యానవనముఁ బ్రవేశించెను.

వా రిరువురు మాటలాడకనే యరుగుచుండిరి. నాఁడు ఏ చంద్రకాంతశిలావేదిక చెంత నా యపూర్వసుందరాంగుండు ఒక నరాధముని క్రూరకరవాలమున కెఱ కాఁదలచియుండెనో నంతటి ప్రమాదము సంభవించెనో, యా వేదిక యంతట గోచరించెను. తోడనే తన

యనుచరు నుద్దేశించి యాత-డిట్టులనెను—

"శ్రేయసీ! ఈవేదిక నాకెన్నఁడు మఱువరాదు గదా!"

"రాజకుమారా! తద్విషయమును దలంపవలదని ప్రార్థించు దాన."

లాజ్లీ వెంటనంటి రాయునిఁ గాంచి తాజమహాలును కడుదెంచిన యనుచరుఁడు మోతియాయని పాఠకులు గ్రహించిరో యుండును. ఆకోమలి సుందరవదనసరోజమునుఁ దిలకించి రాజకుమారుఁ డిట్టులనెను—

"మోతీ! ఆనందదాయకంబగు నీ మహీరుహచ్ఛాయను విశ్రమింతము, రమ్ము."

"రాజకుమారా! మీసుమహాలునందు హాయిగ విశ్రమింపవలసిన నీవు ప్రచండభానుని నిశితకిరణశరజాలంబునకు గుఱియై యిందందు సంచరించుట పాడియగునా? సుధాకరబింబమువలె నిరంతరము గళకళలాడుచు సుందరశీతలమందహాసస్ఫూర్తులను వెదజల్లు నీవదనబింబము తాపాధికముచే సంధ్యారుణబింబమువలె రాగదీపితంబై యున్నది."

"సుందరీ! నీవదనబింబము నహితము సుందరారుణకాంతులను బర్వజేయుచు నధికశోభాయమానమై నయనరంజకమై యున్నది సుమా."

లాజ్లీ యట్లు మందహాస మొనరించి పలుక, మోతియా యిట్టులనెను—

"ఈయుల్పురాలు పలినవారి దయకుఁ బాత్రురాలై యున్నది. అంతియ చాలును."

"సుందరీ! నీకొక విషయమును రహస్యముగ నెఱింగింప నీప్రదేశమున కేతెంచితిని."

"భవదీయ చరణదాసిని: సెలవిమ్ము."

"అనంతమై నిష్కళంకమై యున్న నిష్కపటమై యొప్పు నీ ప్రేమ నాకెంతయు సౌఖ్యప్రదమై యున్నది. కాని, నేనొక విధాయకకృత్య మొనరింపవలసి యున్నది."

"ఆహా! నీయాదేశ మెట్టిదైనను, కులాగత ప్రాణములు నొసంగియైనం గొనక శిరసావహించి కృతకృత్యురాలగుటకు సంసిద్ధమానసయై యున్నది. ఆజ్ఞయేమి? నీకరుణాకటాక్షవీక్షణమునకు నేను అపేక్షించుదానఁగాను."

"మోతీ! పలుమాటలేల? నేనెంతయు బాగుగ నాలోచించితిని. ఇంకనైనఁ గాలయాపన మొనరింపక నిన్ను వివాహమాడవలెను. పూజ్యులగు మత్పితృపితామహులకు నేఁడే పదభ్రష్టు నొనరింప నిశ్చయించితిని."

"రాజకుమారా! నావినయ ప్రవర్తనమును మన్నించి గమనింపుము. నేనొక సామాన్యపరిచారికను. సామ్రాజ్యాధిపతులగు భవదీయజనకు లెట్లు ఒప్పుకొందురు? ఉపేక్షింపఁదగని ప్రతిష్టాగౌరవము లటుండ, నిట్టి వివాహము రాజనీతికిఁ గూడ విరుద్ధము. మహమ్మదీయ రాజకుమారికలో, పవిత్ర రాజపుత్ర గర్భసంజాత సుందరీమణులో నిన్ను బరిణయమాడు భాగ్య మబ్బవలెను. అట్టి బాంధవ్యమే సామ్రాజ్యమునకు క్షేమకరము. నీవచిరకాలమున సార్వభౌముఁడవు గావలయునుగదా?"

"నాసార్వభౌమత్వము దైవమెఱుఁగు."

"నేనుగూడ నీయభిప్రాయము నామోదింపఁజాలను. సామ్రాజ్యాధిపత్య సంపాదనమునకై దారుణకలహ మిప్పుడే రగిలియున్నది. నీసోదరు లందఱు యుద్ధసన్నద్ధులై యున్నారు. కావున, నీవు పరిస్థితులను బరికించి, ప్రబలులగు రసపుత్ర మహమ్మదీయ నాయకులలో నొక్కని పట్టి చెట్టఁబట్టుము. ఇదెంతయు వాంఛనీయము."

"మనోహారిణీ! నా హృదయ మింకింగియు నీ విట్లాడనేల? ఇప్పుడైన గమనింపుము. నేను వివాహ మాడునదేని, నిన్నుదక్క మఱి యేకాంతనైనను దలంచువాఁడఁగాను."

"రాజకుమారా! నన్నింతగ జేసి యిట్లు సంకల్పించుట పాడి యగునా? విశాలధరణీ సామ్రాజ్యభారధురంధరుండవై వెలయవలసిన నీ యట్టివానికి నర్ధాంగినిఁ గావలయునని యాసించుదానఁగాను. కల కాలము భవదీయ పవిత్రపాదసేవాపరాయణనై మనినజాలును."

సవినయముగా పల్కిన మోతిమానునిజదీర్ఘభుజపంజరమునఁ బట్టి, గాఢాలింగన మొనరించి, ముగ్ధలోలుకు నామచ్చెకంటి సుస్నిగ్ధభాసుర కపోలంబుల నా రాకొమరుఁడు మనమలర నవిరళముగ ముద్దాడెను. ఆతఁ డా మోహనాంగికొసంగిన ప్రత్యుత్తరమయ్యదే."

అనిర్వాచ్యానందసాగరనిర్మగ్నయైన యా కాంత కొంత కాల మొక తెలియంగకుండెను. తత్పారవశ్య మడంగిన యనంతర మామె మందహాసవికసితాననయై యిట్లులనెను.—

"రాజకుమారా! పురుషుని సితెలియంగున నాలింగన మొనరించు టయు, ముద్దాడుటయును పాడియగునా? ఎవ్వరైనఁగాంచిన నేమం దురు?"

"నీవు నాయందనుండ నెవ్వరేమన్నను నేమి?"

"రాజకుమారా! ఒక్కమనవి; చెల్లింతువా?"

ఆనందపరవశుఁడైయుండిన లాల్జీ తదనుగుణముగ, "చెల్లింపను". అని పలికెను.

"పరిహాసమున కేమి, గమనింపుము. సామ్రాజ్యారిష్టదాయకం బగు నీ కుటుంబకలహ మడఁగువఱకును వివాహముం దలపెట్టనని బాసచేయుము. తీవ్రపడు దేని, నీవైరు లీకలహమును మఱింత పెంపు చేయఁగలరు."

"మోతీ! నీపలుకు లెంతయు సమంజసములు. నీకుఁగల సూక్ష్మ జ్ఞానము ప్రశంసనీయము."

"నేనైనను, ఈ సామ్రాజ్యమునకైనను సంకటము దెచ్చు కార్యము నొనరింపఁజాలను. నేనొక సామాన్యపరిచారికనుగదా. నాకదియే మహాభాగ్యము. నీవీగములకు నా శక్తికొలఁది సేవజేసి ధన్యతఁ గాంచెదను. ఈ యనంతభూమండలంబున నే నెఱుఁగువాఁడ వీ వొక్కఁడవే. నీ పాదపద్మముల నా మనంబున నిల్పుకొని అన్యముఁ దలంపక నిశ్చలచిత్తనై యుండుదానను."

"మోతీ! నీవు మనుష్యమాత్రవుగావు."

లాల్జీ యట్లు పలికి లేచి మగుడ నిట్లు లనెను.—"మదీయ పితామహియు జగన్మాతయునగు మష్టూజమహాలుయొక్క పవిత్రసమాధిని దర్శింతము లెమ్ము."

అంత వా రిరువురు నటుబోయిరి. ప్రపంచమునందలి యపూర్వ వస్తువులలో నెల్ల నపూర్వమైన నా దివ్యమందిర మొక పెద్దముత్యము వలె గడు మనోహరముగ గడు శోభాయమానముగ యత్యంత వైభవముగ కేవలము వర్ణనాతీతముగ వెలుంగుచుండెను.

ఆ పవిత్రమందిరద్వారమును సమీపించినంతనే వా రిరువురును దమ పాదరక్షలను విసర్జించిరి. రాజకుమారునిఁ గాంచినంతనే యచ్చటి మాల్వీలు వినయగౌరవపూర్వకముగా దారి యొసంగిరి. పాదుషా పౌత్రుఁ డెల్లవారలకును గౌరవనీయుఁడై ప్రేమాస్పదుఁడై యుండెను. వారి నుద్దేశించి యాతఁ డిట్లులనెను.—

"పూజ్యులారా! పరమపావనియగు మా మాతామహీసమాధి చెంతఁ బరమాత్మునిఁ దలంచికొందుము. ఏకాంతముగ నుండగోరెదము. అవకాశ మొసంగెదరా?"

"ఇదియే ప్రభు చిత్తమందుకు." అని లోలోనఁ దలంచి

యాంఖాల్వీలు ఆప్రదేశము వీడిరి. వారు నయనపథమునుండి తొలంగి నంతనే మోతియా కరాబ్జమునుబట్టి లాల్జీ లోనికిం బోయెను.

తాజమహాలు మహారాణీ పవిత్రకళేబర మడంగియుండిన సమాధి గాను ఒక గుహాయందుండెను. అదియొక రమణీయమందిరము. నూరు బాహులుగల దీపరాజ మొకటి యందు ప్రేలాడుచుండెను. రంగురంగుల క్రొవ్వువత్తు లాయాబాహాగ్రములయందు మనోహరంబుగ వెలుంగు చుండెను. ఆ మందిరము పుష్పకస్తూరి పరిమళద్రవ్యములతో నిండియుండుటచే సుగంధబంధురంబై యపూర్వానందదాయకంబై యుండెను. ఎట్టి పాపపూరితహృదయుఁడైనను అందుఁ బ్రవేశించి నంతనే పాపరహితుఁడై పవిత్రుఁడగుట తప్పదు. సుప్రసిద్ధ షాజహాను సార్వభౌమునకుఁ దన యర్ధాంగిపైఁ గల ప్రేమ యెట్టిదో యందుఁ బ్రవేశించినంతనే తెలియఁగలదు.

మహారాణి సమాధి సుస్నిగ్ధచంద్రకాంతశిలానిర్మితమై యుండెను. శిల్పుల యద్వితీయకళానైపుణ్యానుభవములందుఁ బ్రతిఫలించు చుండెను. దేదీప్యమానముగ వెలుంగు దీపపుటవిరళకిరణకాంతులచే నయ్యది మఱింత నయన పర్వమొనరించుచుండెను. పరిశుద్ధ పరిమళ నిలయంబులగు పుష్పములా సమాధిపై రాజిల్లుచుండెను. బాల సూర్యప్రభాదీపితంబై యొప్పు పెద్ద వజ్రమొండు సమాధిని సముచితముగ నలంకరించి చూపరులకండ్లు మిఱుమిట్లు గొల్పుచుండెను. మహారాణి సజీవయై యుండిన కాలమున నావజ్రరాజమామె కిరీటము నలంకరించి యుండెను. ఆమె మరణించుటచే నా యపూర్వ వజ్ర మామె సమాధి నలంకరించెను. తన యనంతప్రేమాభిమానములకు సాక్షీభూతముగ షాజహాను సార్వభౌముఁ డట్లు లొనరించినను, ఇప్పుడా వజ్రరాజ మచట గానరాకుండుట కడు విషాదకరము.

భక్తిపారవశ్యమున లాల్జీమోతియాలు ఒక్క తడవట్టులె నిలిచి

పోయిరి. భక్తితోఁ బాటు విస్మయాశ్చర్యములు సహితము పెనగొని యుండెను. మోతీయా హృదయము భావోద్రేకపూరితమాయెను. రాజకుమారుని చర్య యామెకు కేవల మగమ్యముగ నుండెను. సమయముకాని సమయమున నామె నచటికేల తీసుకొనిరావలయును? ఎంత యోచించినను ఆ కారణ మేమియు బోధపడకుండెను. చిత్త మేలకో తత్తరపడసాగెను. హృదయ మేలకో సడిసడి బరుగులిడఁ జొచ్చెను. అధికకాంతిపరిపూర్ణ మైయున్న సుందర మేఘ మంధకార బంధురంబాయెను.

ఆ తెఱంగున వికలమైన చిత్తమును జేరఁదీసి మోతీయా పరికించి నంతనే, యామె భయభ్రాంతచిత్తయాయెను. కారణమేమి? ప్రక్క నున్న లాన్జీ యామె కరమును బట్టి మోకరింపుమని కోరుచుండెను. ఆతని పలుకులా సమయమున నామె నిగూఢహృదంతరాళమును జొచ్చి కలంచి వైచెను. ఆమె చైతన్యవిహీనయై కేవల మొక కీలుబొమ్మవగిది నట్టులాచరించెను. ఆప్రక్కనే లాన్జీయును మోకరించెను. అనంతర మాతఁడు నిజపితామహి సమాధిని దాఁకుమని కోరెను. మోతీయా యట్లాచరించెను. తా నేమి యొనరించుచుండెనో యేమాత్రమునామె యెఱుంగదు.

లాన్జీయంత నా సమాధిని భక్తిపూరిత నిశ్చలహృదయముతో నంటి "నేను చెప్పు తెఱంగున నీవును జెప్పవలయును" యని పల్కి యామె వెన్నుపై వామహస్తము నిడి విస్పష్టముగ నిట్లనెను—

"మే మిరువురము నొక్క నావనే యాశ్రయించి యున్నారము. మే మిదె మా పితామహి సమాధి నంటి ప్రమాణము చేయువారము. ఈజగన్మాత సమాధిసాక్షిగా మేము వైవాహికపాశబద్ధుల మైతిమి. ఈవివాహపాశ మెవ్వరును ఛేదింపఁ జాలరు."

కీలుబొమ్మవలె వివేచనాశక్తివిరహితయైయున్న. మోతీయా

ఆపలుకులు సప్రయత్నముగా నుచ్చరించెను. అనంతర మారాజకుమారునితోఁగూడ నామెయును లేచెను. హృదయాంతర్వేదనము దుర్భరముగ నుండుటచే నామె నయనద్వయంబు లశ్రుజలపూరితము లాయెను. మనోహరోత్పలముల నెంబడి జారెడు హిమాంబుబిందు సందోహములవలె నాసుందరి తారాద్యుతాయితములనుండి బాష్పవారి బొటబొట వెల్వడెను. ఆ యువరాజు కీ గద్గదస్వరంబున నస్పష్టముగ నిట్లనెను.—

"రాజకుమారా! నీ వేమొనరించితివి?"

సమాధానపూర్వకముగా లాజ్జీ యాసుందరి సుందరాననమును ఎత్తి ముద్దులవర్షము గురిపించెను. ఆ రమణీయభానుబింబముపై కమనీయ మౌక్తికములవలె రాజిల్లు నశ్రుకణముల మెల్లన తుడిచివైచి లాజ్జీ యిట్లనెను.—

"ప్రేయసీ! ఏను మఱియొక కార్య మొనరింప వలసియున్నది. నా రెండవ ప్రాణమువలెఁ బ్రేమించు గుల్బహారు తన హృదయమును బాజీరాయున కర్పించియున్నది. ఆకొమ్మ యొసఁగిన ప్రమాణకతంబున నా బంగాళీయువకునకు దర్బారునం దుద్యోగ మొసంగితి. ఆతఁడు సర్వకాలములందు నన్నుఁ గనిపెట్టియుండునట్లు ఏర్పఱచితి. వారి వివాహ మింక గావలయు. నేనంత గృతకృత్యుఁడ నాఁగలను. అంతటితో నేను సఫలీకృతమనోరథుఁడ నాయెదను."

మోతియా తత్తరపాటున నిట్లు పలికెను.

"గుల్బహారు వివాహ మవశ్యముకాఁగలదు. కాని రెండవయక్బరుసార్వభౌమునివలె నీప్రశస్తపృథ్వీతలమును, బ్రశస్తగతిఁ బరిపాలింప వలసిన నీవిట్లాడుట పాడియగునా?"

నిజహృదయవేదన సూచకంబుగ నుస్సురను నిట్టూర్పు విడిచి, "మోతీ రమ్ము" అని యవ్యక్తముగ లాజ్జీ పలికెను.

లాడ్లీ యా మందిరము వీడెను. మోతీయా నిజప్రాణనాథుని వెనువెంటనే యుండెను. తత్సమయ విపరీతపరిణామంబు కారణంబున నా ముస్లియ శోకాస్యహృదయులై యుండెను. అపూర్వానందసాగరమున నాకస్మికముగ మునింగిన రీతి పడంతికి సర్వ మగమ్యముగఁ దోచుచుండెను.

నాకట్టు కొంతలో దవ్వులగు ఫకీరులు గోచరించిరి. వారితోఁ లాడ్లీ యిట్లు పలికెను.——

“ఖాజ్యానాలగు మహాత్మ మహా జ్ఞానకాంక్షులు నేఁడు చేయుమంది ఫకీరులను ముష్టివాండ్రను భుజింపఁజేయుఁడు. వలయు ధనమిప్పుడే యంపువాఁడను.”

లాడ్లీ కార్యము లాభప్రదమగుటచే నా పుణ్యపురుషులు సంతుష్టాంతరంగులై సలాములపై సలాము లొనరించిరి.

తదావరణము గడచినంతనే మోతీయా లాడ్లీలు అశ్వారూఢులై దుర్గమువంక వడివడి బోయిరి. ఖరకరుండా మధ్యాహ్న సమయమున నత్యుగ్రుండై యనలము గురిపించుచుండెను. అట్టి సమయమున పాదుషాపుత్రుండు తురంగారూఢుండై వెడలుట గాంచి జనులు విస్మయాక్రాంతచిత్తులైరి. కాని పాదుషాపుత్రులు దురంతదురాశాపరులై యుద్ధసన్నద్ధులై యుండిన సమయమున దారాకుమారుని మధ్యాహ్న విహారమున కేద్దియో కారణ ముండునని యా జనులు తమ్ముఁ దా సమాధాన పఱచికొనిరి.

హింగినుఖాను గృహము

హింగినుఖానునకు సంసారము లేదు. ఆ కారణమున నాప్తాశ్రయము లేవియును లేవు. ఒక శిథిలగృహమే వాని విశ్రాంతస్థానము. అందలి సామాను లన్నియుఁ బురాతనములైనవి. గృహము శిథిలమైనను సామగ్రి ప్రాఁతవడియున్నను, దర్బారునందుఁ దిరుగువాఁ డగుటచే నా ఖానుఁడు తన మందిరము నొక చిన్న దర్బారువలె నలంకరింపఁ గడంగెను. గోడలం దమరియున్న అలమరులందుఁ బరిమళము వెదజల్లు పలు తెఱంగులగు "అత్తో" లుండెను. మధురసుగంధ బంధురంబగు పన్నీరుగూడ నుండెను. గౌరవనీయులకుఁ బ్రధానచిహ్నమగు హుక్కాగొట్టము కూడ సర్పమువలె జుట్టుకొని యచట నుండెను.

ఆ గృహమునకుఁ దగినట్టి యుద్యానవన మొకటి చుట్టునుండెను. కుక్కుటము లందందు మేఁత మెసవుచు సంచరించుచుండెను. కోళ్ళు కుక్కలు మొదలగు జంతువులును గృహమెంత శుభ్రముగనుండునో, ఖాను గృహము నట్టులే యుండెను.

ఖానునకు కాశీమాలీయను సేవకుఁడు గలఁడు. వాఁడొక సేవకుఁడే కాఁడు. వాఁడే వంటలవాఁడును, వాఁడే యనుచరుఁడును, వాఁడే మంత్రియుఁగూడనై యుండెను.

దర్బారునందలి ఖానుసాహేబులలో హింగను ఒక్కఁడు. వానిఁ బోలినవారు దర్బారునం దనేకు లుండిరి. ఈ సాహేబులు తమతమ యాసనము లలంకరించుటతప్ప వేఱుపని లేదు. వారికొక మాసాదాయ మేర్పడి యుండెను. కుటుంబభారవిరహితుఁడైన హింగినుఖాను ఆ

వేతనముతో సుఖముగా కాలక్షేపము చేయుచుండెను. ప్రతిదినం రాత్రి త్రాగకముందు చాలును. ఇట్టి యుద్యోగమువలన సుఖముగా లభించుచుండెను. హింగనకు నిట్టి సంపాదించెను.

సాయంకాల మాయెను. కిల్లాకట్టానునకు నొక ప్రాంతమునందున్న పరిశోధించుచు ఖానుడు కోట్లాడి నెమకమెక్కి తిరుగుచుండుచు సాయంకాలసౌఖ్యము ననుభవించుచుండెను. ఇట్టి సమయమున నొక మహమ్మదీయుడు సమీపించుచు, సభ్యుడు పలికి, "ఖానుసాహేబు నివసించు గృహమిదియేనా?" యని ప్రశ్నించెను.

"ఓయీ! ఖానుసాహేబు లనేకు లున్నారు. ఏ ఖానుసాహేబు నీకుఁ గావలయును?"

అట్టి హింగను ప్రశ్నకు నాయువకుడు సమాధాన మిట్టు లనెను.—

"దర్బారునకు కిల్లాకోట ప్రధానద్వారము కాపాడు ఖానుసాహేబు గస్తీ తిరుగుచుండిరి. తత్ మహాశయుఁ డిందున్నాఁడా?"

"నేనే యని యెఱుంగుము." అని సగర్వముగ సంతోషముగ ఖానుడు పలికె, నా యువకుఁడు నమస్కరించి యిట్లనెను.—

"నీతో నొక రహస్య మొకటి మాటలాడవలసియున్నది; లోనికిఁ బోదము."

హింగను దర్బారునందు సంచరించువారియొద్ద నుంచి మర్యాదల నంతగ నేర్చుకొనినవాఁడు కాఁడు. ఆకారణముగ మోము చిట్లించి మాని, హుక్కాచేతి, సగము చిరిగియున్న నొక కంబళమును బాచి, యందుపైఁ గూర్చుండుమని యాతఁడు మొరటుగఁ బలికెను.

యువకుఁడు ద్వారకవాట మూసివైచి యిట్లనెను—

"ఆర్యా! విషయ మతిరహస్యము. ఇచటఁ జెప్పవచ్చునా?"

"భయములేదు. నా సేవకుఁడు తప్ప మఱి యెవ్వఁడును లేఁడు. నా సేవకునకుఁ జెముడు."

యువకుండు లోలోన నవ్వుకొని, యిట్టులనెను—

"నేఁ జెప్పిన గతి రహస్యము—"

"ఔంగాక. అసలు నీ వెవ్వఁడవో యెఱుంగను."

"ఐననేమి? గమనింపుము. నేను పెరిషియా దేశస్థుఁడను. నా పేరు ఫజులుఖాను. ఈ దేశమునకుఁ గ్రొత్తగ నరుదెంచితిని."

"నీవు రావలసిన యవసర మేమి? నీ దేశము నేల విడిచితివి?"

"ధనార్జనమే నా యవసరము: అదె యేకారణము. శక్తిసామర్థ్యములుగలవారలు ఢిల్లీదర్బారు నాశ్రయించి ధనవంతులుగా నగుదురని వింటిని."

హింగను విచారసూచకముగ నవ్వి యిట్టులనెను—

"నీవు చెప్పునది యెల్లరకు వర్తింపదు."

"ఔను. తగిన సమర్థత యుండవలయును."

"ఓసీ! నీ యుద్యోగార్థము నేనుగాని, సహాయాచారమేమో యోచింగింపుము."

"కాని, నీవు మిత్రుఁడవో, అమిత్రుఁడవో ముందుగ నెఱుంగవలయు."

"అదియే నీవు ప్రథమమున నుడువవలసిన విషయము."

"అట్లైన గమనింపుము. మార్గమధ్యమున మురాదు శిబిరమున కరిగియుంటిని. ఆషాజాదా నా ప్రవర్తనముఁగనిపట్టి నన్నుఁ దన భృత్యవర్గమునఁ జేర్చెను."

"ఐననేమి?"

"నేనా పాదుషాపుత్రుని గూఢచారుఁడను. ఆపనిమీఁద నే నిచ్చటకే తెంచితిని."

"నిన్ను విశ్వసించుట యెట్లు? నిదర్శన మున్నదా?"

"నిదర్శనమా? నీవు మూఢుఁడవు."

"ఎటులెఱుంగుదువు?"

"మురాదే తెలియఁజెప్పెను: నీ యసాధారణ్యత గుఱించి మిక్కుటముగ నభివర్ణించెను. నీకు షాజాదాను గురించి యభిప్రాయముగలదు. అమోఘమగు నీ సాహాయ్యముచేతనే సామ్రాజ్యసింహాసనము నాకు లభింపవలయునని యాతఁడు భావించియున్నవాఁడు. తన యభీష్టమును నెఱవేఱినంతనే, సామ్రాజ్యాధిపత్య మలవడినంతనే, నిన్నుఁ బ్రధానామాత్యపదవి నొసంగఁగోరి యున్నవాఁడు."

ఆ వచనము లాలించినంతనే: హిమ్మత్‌ఖాను ఆనందపరవశుఁడాయెను. మంత్రిపదవి తనకు నగ్రహించె యభిప్రాయముతో వాని హృదయ ముప్పొంగెను. ఆనందాధిక్యముచే వాని సహజ క్రౌర్యము ద్విగుణీకృతమాయెను. తదానందమున కనుగుణముగా నవ్వుచు, నాతఁడిట్టులనెను—

"షాజాదాకు నాపై నభిమానము."

"నీ యనుమాన మింక దీరినదా? నీపక్షమున వాఁడనే యని విశ్వసింతువుగదా."

"పూర్తిగ విశ్వసింపఁజాలను."

"ఓహో! నీకొక్క రహస్య మెఱింగింతును. అంతటితో నీ యనుమాన మంతరింపక తప్పదు. ఈ యల్లకల్లోలసమయమున నుత్తరము వ్రాయుట తగదుగదా. లేకున్న, మురాదు వ్రాసియేయుండును. ఐనను, నీకొక కమ్మను లిఖించి పంపవలయుననియే యాతఁడు ప్రయత్నించెను కాని, టోకీఖాను వారించుటచే మానివైచెను."

"ఛీ! వాఁడు పరమదౌర్భాగ్యుఁడు. వానికేమియుఁ దెలియదు."

"నీవు మొన్నను షాజాదీ రోషనారాను ఉపవనమునఁ గాంచియుంటివిగదా."

"కాంచినఁ గాంచవచ్చును. అది యొక వింతకాదు. ఆ పాదుషా

[illegible].”

“ఖానసాహెబ్! [illegible]. నీవల్ల [illegible] కార్యభార మామొ[illegible]యున్నది. [illegible] నీకు విశేషధన మొసం[illegible] ?”

[illegible] ఖానుని యొక్క గాంభీర్య [illegible], [illegible] [illegible]. [illegible], [illegible]——

“[illegible]! [illegible] సాయమును [illegible]. [illegible] నాకుఁ దెల్పెను. ఇప్పుడు నమ్మెదవా ?”

ఏమి చెప్పవలయునో నిర్ణయించుకొనఁజాలక, ఖాను మిన్నకుండెను. [illegible] ——

“ఖానసాహెబ్! [illegible] గలసి మెలసి నేను కార్యములఁ గడుంగ [illegible] యభిప్రాయము. నా [illegible]. అప్పుడే [illegible].”

“ఏమి సాధించితివి ?”

“[illegible] సాధ్యము కానిది నాకు సాధ్యమాయెను. పాదుషావారి [illegible] అప్పుడే నా వలలోఁ జిక్కినాఁడు. నేనాతని యంగరక్షకుఁడను. [illegible] సంపాదనము [illegible] లాభమో నీవే యెఱుంగుదువు. [illegible] నా హస్తమున నున్నవి.”

“[illegible]! సినా ? ఒక పెనసియా యువకుఁ దేతెంచినంతనే యంగరక్షకుఁడు [illegible] వింటిని. నగరమంతయు నిదియే కబురు.”

“జనుల కంటెటి [illegible]మేల ?”

"ఏలనా? అట్టి యుద్యోగము సాధారణమైనదికాదు. అధిక విశ్వాసపాత్రుండగువాని వేఱొకండు పాత్రుండుకాండు. అంతటి యుద్యోగమును విదేశస్థున కొసగుట వింతకాదా?"

"మంచిచెడ్డ లరయక అట్టి యుద్యోగము నెవ్వనికైన నొసంగెదరా? కావలసిన చాకచక్యము లున్నవాండే ప్రధానుండగును. సామర్థ్యముగలవాండే ధనవంతుండు కాంగలడని మొదటనే చెప్పియుంటినిగదా. మఱచిపోయితివి. తాను పాదుషా యగుసంతనే నాకొక సుబేదారీ యిచ్చెదనని మురాదు బాసచేసెను."

"నేను ప్రధానమంత్రి నైనం జాలు. దేశదేశములు తిరుగం జాలను."

"నీకు మంత్రిపదవి తప్పదు. నాకొక చిక్కు దాపరించినది. స్వయముగాం బోయి షాజాడీ రోషనారాను దర్శించి ప్రసంగించుటకు నాకు వీలులేదు. గూఢచారులు లెక్కకుమిక్కిలి నిరంతరముం దిరుగాడుచుందురు. కావున, నేను ప్రయత్నించుటయైనను అసంబద్ధము. నీకట్టి బాధలేదు."

"అవును. షాజాడీ నాయెడల సర్వదా అభిమాన మూనియుండును."

"కావుననే నీవు వలయునప్పుడెల్ల రోషనారాను జూడంగలవు. కాని, గమనింపుము. లాల్జీయేగాదు, దారా షాజహానులుగూడ నాయధీనమున నున్నారు. ఆముసలాడు ప్రాణములు నాచేతిలోనున్నవి. షాజాడీతో మాటాడవలసిన విషయ మిదియే. నీవు పోయి నివేదింపవలసిన విషయము నిదియే. పుత్రపౌత్రసహితముగా పాదుషావారిని గడతేర్పవలయునని యామె ప్రయత్నించుచున్నదిగదా. ఆకార్యము నెరవేర్చినచో, నాకేమి యొసంగునో నీవరసి యొక జాబుం గొని రావలయును. నీకుం జాలొసంగెదను."

"నాకొక వంతుదారుం డున్నాడు."

యువకుఁ డత్యంత విస్మయముతో నిట్లనెను—

"వంతుదారుఁడా! ఎవ్వరో!"

"అతిరహస్యము. మూడవవానితోఁ జెప్పరాదు."

"పోనిమ్ము. షాజాదీ కెఱుంగునా?"

హింగన్‌ఖాను సంశయించుచు నిట్లనెను—

"షాజాదీ కెఱుంగవలసిన యవసరములేదు. నారహస్యము చెప్పెద, వినుము. స్త్రీయును, పానమును మాత్రము నాకుఁ గావలయును. నరహత్య నాకు దుస్సహము. కాని, ధనాశ నాకు మెండు. ధనాశకుఁ బోయి షాజాదీ యభిప్రాయమున, ఉల్లంఘించుటకు వీలులేని యాజ్ఞయే. ఈకారణములచేఁ దగినవాని నొకనిఁ జేరఁదీయవలసి వచ్చెను."

"కాని, వాఁ డెవ్వఁడు? నమ్మఁదగునా?"

"వాని మంచిచెడ్డలు నాకుఁ దెలియును. కాశీనగరము వాని నివాసము. ఎన్నియో హత్యలొనరించి యారితేఱిన ప్రతాపవంతుఁడు. వాఁ డొకనాఁడు ఆశ్లీన హేబూసు అతి నిగూఢముగ నతిచిత్రముగ వధింపఁబోయెను. రాజకుమారుఁ డా ముహూర్తమున తానూన మరణింపవలసినదే. అంతలో మన దురదృష్టవశమున నెవ్వరో మొలఁపు పలె నరుదెంచి యడ్డగించుటచే రాజకుమారుఁ డింకను సజీవుఁడై యున్నాఁడు. కాని నామిత్రుఁ డెన్నటికైనను వాని ప్రాణము హరింపక మానఁడు."

"నీమిత్రుఁ డెవ్వఁడైనను మిక్కిలి నేర్పరియై యుండవలయును. వానిని రాజకుమారుఁడు గుర్తింపలేదు కాఁబోలు."

"లేదు."

"అట్టు లడ్డుపడిన వెవ్వరో నీమిత్రుఁడు గుర్తింపలేఁడా?"

"అవకాశము లేకపోయెను. వాఁ డతిశీఘ్రముగఁ బలాయన మొనె

తెలుసుకొంచో, నిక్కముగ బట్టబయలగునిక నే."

యువకుఁడు లోలోన నవ్వుకొనెను. ఆ యువకుని నొసట మసమసలాడు గాంభీర్యము వాంఛఁ జూపుచెను. కాని అస్పష్టముగ నుండెను. అంతట నా యువకుఁడు మాధవుని చేఁబట్టి, గంభీరముగ నిట్టు లనెను—

"నీమిత్రుఁడు పూర్తిగ విశ్వసనీయుఁడని నమ్మకము నీకెట్లు కలిగెను? నాకు కంటఁబడకేల? నీవలె నాకును మాత్రము విశ్వాసము కలదు. ఆ రహస్యమును మన మిత్రుఁడే యోజించుచున్నాఁడు."

"ఆవిద్యయంతయు వానికి సహజమైనదే గాదు."

"నేనుగూడ నట్లు సాహసించుచున్నాను. కార్యసిద్ధి సంభవమగును. కాని, గోపనారావు నొద్దనుండి యొక పత్రము మహారాజుకు వ్రాయవలయును."

"దానికేమి, నే నట్టిదైనను నేఁ బ్రయత్నించెదను."

"పత్రమేల యని యడిగెదవేమో. మానవుల మనస్సులు అతి చంచలములు. మన మహారాజుల మనసు మారిన కొండెకాని తెలియునా యని, మన తల తెగిపోవును."

"నిజము. పత్రము తప్పక యుండవలెను."

"నీబుద్ధి బహుగొప్పది! మహారాజుగారికి మంత్రిపదవికి నీవు తప్పక తగినవాఁడవు. కాని, మన మిత్రుఁ డెందుండును?"

"ఇప్పుడిచ్చటికే రాఁగలఁడు."

"బాగు. నే నిచ్చటనే వేచియుందును. లోపల నిప్పటికైనను మధురసము కొంచెము తెప్పింపుము."

కొంచెము దర్బారుసభ్యులకై యనినను, ధనవంతుఁడు గాఁడు. యమునఁ జేతియందొక కైవసమైనను లేదు. మధురసమున్నంతనే

మానసము సముద్రమంతపొంగెను. కాని, ధనలోభముచే, పాపము, వాని యుత్సాహమంతయు సంతరించెను. యువకుఁడంతట సారా యిక్కై పెలుక సువర్ణనాణెము నొసంగెను—

మిత్రమా! రేపుమంచిబుడ్లను, ఫలములనుగూడ తెప్పించుము."

ఖాను సంతోషమెట్లు వర్ణింపగలము? సంతోషపారవశ్యమున నాఖాను "కాశీమాలీ! కాశీమాలీ!" యని తన సేవకునిఁ బిలిచి, యిట్లు లాజ్ఞాపించెను—

"నాలుగు సీసాలు, మంచిబుడ్లు, అత్తరు,—ఇంతకంటెముఖ్యముగ చక్కనిపడుచుసానిపాపను గూడ శీఘ్రముగఁ గొనిరమ్ము. పొమ్ము!"

౧౧.

౬. వజ్రమును వజ్రమే కోయును

యువకుఁడు నవ్వుచు నిట్లనెను—

"ఖానుసాహేబు మందిరమున నేఁడు గొప్పసానియాట."

"నీవంటిమిత్రుఁడరుదెంచునపుడు వినోదముండవలయును."

కాశీమాలి యెప్పుడు వచ్చునో, సారాయి యెప్పుడు నోటఁబడునో, వెలయాలిని దర్శించుభాగ్యమెంత శీఘ్రముగ నబ్బునో యని ఖాను నిరీక్షించుచుండెను. కాని, ఆసేవకుఁడు మొద్దువలె నింకను గదలక అచ్చటనే యుండెను. ఆకారణమున ఖానుగారికిఁబట్టరాని యాగ్రహముంకురింప నిట్లుగర్జించెను—

"ఓరి, పశువా! నీకింకనుబోవేమిరా?"

కాశీమాలి బుఱ్ఱదడవికొనుచు నిట్లనెను—

"అయ్యా! ఈ స్వల్పకాలమునకు మంచివెలయాలు రాదని చింతించుచున్నాను."

యువకుఁడు చెప్పుచు నిట్లు పలికెను—

"ఎంతమాత్రము తమకునవసరము లేదు. యువతియు నిశ్చితను."

"ఆపి! అనవసరాన్నోపుప్పఘాతిని జేసలయుదుసుమా."

అట్లు హింగను అమిత సంతోషముతోఁ బలికినంతనే సేవకుఁడు వెడలెను. సేవకుఁడు నిర్గమించినంతనే, పండేజీ ప్రవేశించెను. తన మిత్రుని గృహమునఁ గ్రొత్తవానిని గోచరించుటచే వాఁడు విస్మయమునొంది, మర్మభేదకంబులగు నిశితవీక్షణములతో నా యువకుని బరీక్షించెను. పండేజీ హింగునువంటి మందుఁడుకాఁడు.

అంత వివేకరహితమగు నహా గంభీర స్వరమున హింగ నిట్లు పలికెను—

"పండేజీసాహెబూ! నేఁడు గొప్పసుదినము. మనకొక మంచి మిత్రుఁడు దొరికెను. ఇఁక సాని సారాయి వచ్చుచున్నవి. హాయిగ నుందము. రమ్ము, కూర్చుందము."

తోడనే, యువకునకెదురుగా పండేజీ యాసీనుఁడాయెను. యువకునిపై తీక్షణములు నిల్పి వాఁడిట్లు ప్రశ్నించెను—

"ఖానూ! వీఁడెవఁడు!"

యువకుని నామధేయము ఖానునకు జ్ఞాపకమునులేదు. అసలు తన నామమును యువకుఁడెఱిఁగించెనో, లేదో, నహింసము వానికిఁ దెలియదు. కావున ఖానుఁడిట్లు బదులొసఁగెను—

"ఈతఁడు పెరసియాదేశమునందలి రయిసఘనిసని కుమారుఁడు. నేఁటినుండి మనమందఱకు మిత్రుఁడు."

ఖానుడియట్టి యసంబద్ధాలాపములను సరకుగొనక యువకుని నుద్దేశించి పండేజీ యిట్లు ప్రశ్నించెను—

"అయ్యా! నీ పేరేమి?"

"నా పేరు షజూలుఖాను."

"నీవీ దేశమునకరుదెంచి యెంతకాలమైనది?"

"ఈమధ్యనే యేతెంచితిని. నాది ప్రసిద్ధ వంశము. నా సదాచారమంతయు నీఖాను ఎరుంగును."

హీరాంగను ఇట్లు గంభీరముగఁ బలికెను—

"ఔనౌను. వాని చరిత్రమంతయుఁ దెలిసికొంటిని. ఉండు, ఉండు; సారా, సానీ రానిమ్ము. నీ కంఠము నెఱింగి చెప్పెదను."

అట్టి వ్యర్థప్రలాపము పండేజీకి నాగ్రహముఁ గలిగించెను. ఆతఁ డింకను దన వాడి చూపులను యువకునిపై బ్రసరించుచునే యుండెను. అట్టులుండియుండి యాతఁడు హఠాత్తుగ నిట్లనెను—

"ఖానుసాహేబా! మీరు రిపుపురమును సంతోష సముద్రమున మునిఁగియుండుఁడు. నాకు వేఱొక మిక్కిలి తొందరపని యున్నది."

అంత నా పండేజీతో యువకుఁ డిట్టులనెను—

"ఒక్క విషయము చెప్పవలసియున్నది."

"ఏమది?"

"నేను లాలీసాహేబుయొక్క అంగరక్షకుఁడను. నా సమాచారమును బట్టి గ ఖానుసాహేబున కెఱింగించితిని. కావున వివరములను సావకాశముగా నరయఁగలవు. షాజాదీ జహానారాయొక్క పెంపుడుబిడ్డయగు గుల్బహారు దాగియున్న స్థలము నీ వెఱుంగుదువని లాల్జీకిఁ దెలియవచ్చెను. నీవును ఖానుసాహేబును ప్రాణమిత్రులని గూడ రాజకుమారుఁడు తెలిసికొనెను. ఈ సందర్భమునసనే నేనిచటికే తెంచితిని—

పండేజీ యాగ్రహాయత్తచిత్తుఁడై యిట్టులనెను—

"మిత్రమా! భ్రమపడి యకారణముగ ననుమానగ్రస్తుఁడవైతివి.

ఖాను సహుసేయము; నేను మీా పక్షపాతలోనివాండనే."

"సంశయాసంశయముల కవసరమేలేదు. లార్డుసాహేబు [illegible] పడి గ్రహించిన సమాచారము వట్టి బూటకేను."

"మహాత్మా! క్షమించుము. నీతో మాట్లాడుటకు [illegible]." అని హింగను పండితుతోం బలుక, యువకుండిట్లనెను—

"మిత్రమా, పండితా! ఈ రహస్యమును [illegible] గింతువేని, ఎంతధనమైనను సంపాదింపగలవు. శీఘ్రముగ పొమ్ము."

అంతట హింగను దిగ్గున లేచి, పండితుని చేయిపట్టి [illegible] లోని కీడ్చికొనిపోయెను.

అరగంట మీాఱినను, వారింకను తిరిగి రాలేదు. ఆమిత్రులేమి ప్రసంగించుచుండిరో తెలియదు. యువకుండొక్కండే యుండెను. ఆ గది అంధకారమయమైనదే, కాని, [illegible] కీలును దెబ్బతినియుండుటచే నంత బాధకరముగ లేకుండెను. వినోద పదార్థములకై పోయిన సేవకుడు కాశీమాలిస్తైన నింకను రాకుండెను. యువకున కేమియుం దోంపక, ఆ చీకటిగృహమునుండి జాలక, ఆవలనున్న వరండామీాందకుం బోయెను.

ఖానుగారియొక్క గృహముచుట్టు ననేక గృహములుండెను. కోట కిరుప్రక్కలను గొన్ని యంగడులుండెను. సూర్యుం డస్తమించి చీకటులు క్రమ్ముచుండుటచే దుకాణదారులు దీపములను వెలిగించుచుండిరి. సాయంకాలపు శీతలసమీారవిసరణంబులు చాల తగ్గి ప్రచండ గ్రీష్మాతపబాధితజనానీకమునకు హాయిం గలిగించుచుండెను. పైకి రాంజాలక దివాంధములవలెం దమతమ యిండ్ల నడంగియుండిన నరులు కమ్మని మందమారుత సుఖంబు ననుభవించుటకై తమతమ యరుగులపైం గూర్చుండి సరస సంభాషణంబులకుం గడంగుచుండిరి.

ఖాను గృహము బజారునకుం జాల దవ్వున నుండెను. ఆ కారణ

మున. జనసంచార మంతగాలేదు. మార్గస్థు లెవ్వరో యత్యల్పసంఖ్యాకులు మాత్రము మార్గము వెంబడి పోవుచుండిరి. నగరమునందలి రొక పూటలుమూలలనుండిన యా ప్రదేశమున సామాన్య మహమ్మదీయ సంసారులు మాత్రము నివసించుచుండిరి. వా రెవ్వరు నెట్టి కలహములకైనను దారితీయక సద్దుగా మనుచుండిరి.

యువకుఁడు పరంజాయందు నిమేషమాత్రముండి, పలకో వెనుకకు మరలి తూలుచు రస్తానకు పోయెను. అట్లు పోవునప్పుడు వాడు యథాలాపముగ నేమియుఁ దోచనివానివలె సీల వైచికొనెను. వాని యీల ముగిసినంతనే, యెవ్వరో యదేవిధముగా సీల్వైచిరి. ఆ యీల ముగిసినంతనే యువకుఁడు మరల సీలవైచెను. ఆ క్షణమున హిందువు పఠానీలు గృహమునుండి యరుదెంచిరి. వారు ప్రవేశించినంతనే యువకుఁడు నిర్వికారుఁడాయెను. సహజగంభీర స్వరంబున హిందువు నిట్లనెను—

"ఈ పఠానీవ వట్టి మూర్ఖుఁడు, అవగింజంతయైనను జ్ఞానములేదు; వీనికి నచ్చఁజెప్పుట నాకుఁ గాదుగద, నన్నుఁ బుట్టించినవానికైనను చేతగాదు. మిత్రమా! చాలకాలమైనది. పానము! ఇంతకాలము నీ వెక్కడ నుంటివి. ఈ సేనకుఁ జిక్కను రాఁడేమి?"

"మిత్రులారా! మీ యాలోచన మెంతకైనను మాగియదాయెను. గదియందొక్కడ నుండజాలక, వరండాలోనికి వచ్చి, పచారుచేయుచున్నాను."

యువకుఁడిట్లు నవ్వుచుఁ బలుక, పఠానీ యిట్లనెను—

"నీ యీల యెంత చక్కగానున్నది!"

"బాల్యమునుండియు నాకిది యభ్యాసము."

"మఱి యెవ్వరో కూడ నీతోఁబాటు సీలవేయుచుండిరే!"

"లేదే! ఎవ్వరు ఈలవేసిరి?

“నీవు పూర్తిగనే మరి మైమఱచియుంటివి కాఁబోలు!” అట్లు నిందాపూర్వకముగాఁ బలికి, పండేజీ హింగనుతో నిట్లనెను—

“ఖానూ! నీవిక్కడనే యుండుము. ఇప్పుడే వచ్చెదను.”

“పండేజీ! నిష్కారణముగాఁ జెడిపోయెదవు. సారా, సాని వచ్చుచున్నవి. ఉండరాదా?”

ఖానుయొక్క యాలాపములకు సరకుజేయక వాఁడురస్తామీఁదకుఁ బోయెను. “ఈకాఫరులకు ఎప్పుడు ప్రపంచజ్ఞానము వచ్చునో,” యని హింగను విసుగుకొనుచుండ, కాశీమాలీ యరుదెంచెను. వాని చేతియందు మధురసపూరితములగు కాచపాత్రములేగాని, వెంట నప్సరస గోచరింపకుండెను. ఐనను, కంటఁబడిన మద్యమునకై ఖాను అమితానందపరవశుఁడాయెను. వెలయాలు వెనుకనుండి యరుదెంచుననియు, ప్రభువువారి వినోదమునకై నలయ నుచిత సన్నాహము లొనరించుకొను చున్నదనియును సేవకుఁడు మనవి జేసెను. కాని; ఖానునకప్పుడు మధురసమునందే పరమాత్ముఁడు గోచరించుచుండెను. కావున, సేవకుని సమాధానము నాలింపక అత్యాతురముతో నొకబుడ్డినందుకొని, వేసవికాలమున మట్టమధ్యాహ్నసమయమునఁ దిరిగి తిరిగి యలసి సొలసియున్న పాంథునిచందమున నర్థభాగము గడగడద్రావి, యువకునిసంగతి పూర్తిగామఱచి, గదిలోనికిపోయి, అయ్యది అంధకారబంధురమై యున్న విషయమే మెఱుంగక, మిగిలిన సగముబుడ్డిగూడ నొక్కగుక్కను ద్రాగివైచెను. సేవకుఁడంతలో దీపము దెచ్చియుంచెను. ఖానుగారి మధురసాస్వాదనోద్రేకము జల్లారెను. యువకుఁడంత తలంపునకు వచ్చెను. ఒక్కగిన్నెడు త్రాగవలయునని ఖాను వానినపుడు కోరెను.

అట్టిసమయమున పండేజీ యరుదెంచెను. ఆతఁడు యువకుని ప్రక్కనే గూర్చుండెను. యువకుఁడు దవ్వునకుఁ దొలంగఁబ్రయు

త్నింప, వాని కరమునుబట్టి వారించి పండేజీ యిట్లులనెను—

"షజూల్ఖాన్! నీవృత్తాంతమంతయు హింగనుఖానువలనఁ దెలిసి కొంటిని. మనము నేఁటినుండియుఁ బ్రాణస్నేహితులము. రమ్మా, నాప్రక్కనే కూర్చుండుము."

హింగను సురాపానములో మునిఁగియుండెను. సారాయిమైకముచే దన యాసనమునుండి వాఁడు మేజాక్రిందకుఁ జారిపోవుచుండెను. యువకుఁడు త్రాగుటమాని, త్రాగినట్లులే నటించుచుండెను. అతఁడు తనవలె చిత్తుగఁ ద్రోలెననియే ఖాను భావించెను. పండేజీ మాత్రము ఒక్క చుక్కయైనను, గొనక బహు జాగరూకతతో నుండెను. సారాయిఁ ద్రావిన ఖానునకు సాని తలంపునకు వచ్చెను. వాఁడంత మిక్కిలి యాగ్రహముఁజెంది పణ్యాంగనను వెంటనే కొనిరావలయునని కఠిన ముగాఁ దన సేవకు నాజ్ఞాపించెను. సేవకుఁడు వెడలెను. సానిలేకున్న సారాయినైనఁ ద్రావవలదా యనియెంచి హింగను మఱిరెండు మోతాదులు పుచ్చుకొనెను. తోడనే, వాని మెదడు వేఁడెక్కెను. సముద్రమువలెఁ బొంగిపొరలు నుత్సాహము నడంపఁజాలక నాఖాను గార్దభకోమలస్వరంబున గానముచేయ నారంభించెను. ఖరమునకుఁ గానకళాప్రావీణ్య మలవడునేని, అట్లులే యుండును. యువకుఁడు పట్టఁ జాలక పకపక నవ్వెను. తనమిత్రుఁడు సంతోషించెగదాయని ఖానుఁడు మఱింతగంభీరముగా నాలాపించెను. పండేజీ వానిని వారింపబోయెను. వాఁడు మఱియు విజృంభించెను.

వేడిపదార్థము చల్లారునట్లులు, వాని యుత్సాహమును గ్రమ ముగాఁ జల్లారెను. అంతట వాఁడును పండేజీయును గలసి యువకునిఁ బాడుమని కోరిరి. పజూలుఖాను తప్పించుకొనఁ బ్రయత్నించెను. పండేజీ బలవంత మధికమాయెను. తనకిష్టములేకున్నను, ఇంకను చలమువహించి నిరాకరించినచోఁ గలహము సంభవించుననియెంచి,

యువతియు మెల్లగాఁ బాడ నారంభించెను. [illegible] అమృతప్రాయమై [illegible] కోకిలస్వరము [illegible] ధ్యము. [illegible] నయనములను పెద్దవిచేసి, [illegible], తీవ్రముగ [illegible]——

"ఇంకను [illegible]" [illegible] కాశము లేదు. [illegible] సరియుట్లైనే [illegible] యింకె నెందుబోయెదవు?"

[illegible] డంతలో [illegible] ప్రశ్నకు [illegible], [illegible] వాడిక్రైదువు [illegible], దీపము నార్పివేసెను. [illegible] టయు కృపాణము ననరించుటయు, దీపము నార్పుటయు నొక్క [illegible] పాటు కాలమున సంభవించెను. [illegible] మేమాయెనో యుగమ్మాయెను. ఒక యీల వెలువడెను; సమ్మట నొక పెద్ద యీల. [illegible] అనేక దృఢగాత్రులందుఁ బ్రవేశించినట్లు దడదడ ధ్వానములు వినఁ నాయెను. భయవిహ్వలార్తధ్వని యస్పష్టముగ వినవచ్చెను. వెంటనే మందిరము పూర్తిగ బ్రశాంతమాయెను. ఏమియు సందడిలేక నిశ్శబ్దముగ నుండెను.

ఈవైపరీత్యము జరిగిన యరగంటకు సేవకుఁడు కాసీవాలీ యొక్క సుందరాంగిని వెంటబెట్టుకొని ప్రవేశించెను. గాఢాంధకారబంధురంబగు మందిరముఁగాంచి వాఁడు భయవిస్మయాకులితచిత్తుఁడాయెను. తన స్వామిని ఎలుగెత్తి పిలిచెను కాని ప్రత్యుత్తరము లేదు. సేవకుఁడు మఱింతభయమొంది, దీపము వెలిగించెను. పాపము! అచ్చటిదృశ్యముఁ గాంచి మొదలునఱికిన చెట్టువలె వాఁడు నేలఁగూలెను.

గదియుండెను. కంబళి ముక్కముక్కలై యుండెను. సారాయిసీసాలు ముక్కముక్కలుగఁ బడియుండెను. హింగనుఖాను త్రాగగా మిగిలిన మద్యరసము ఒక్కచో మడుగుకట్టి యుండెను. భయంకర మానవరుధిర మచ్చటచ్చట వెచ్చగ నిలిచి, సంధ్యారుణకాంతులను వెదజల్లుచుండెను. చినిగిన వస్త్రములంతటను బడియుండెను. కాశీమాలి ధైర్యమువహించి మెల్లఁ బరికించెను. కాని, సింగను పండేజీలు గోచరింపలేదు. సేవకుఁడు భయవిహ్వలుఁడై యచేతనుఁడాయెను. ధనమున కాసించి, సింగారించికొని యరుదెంచిన వారకాంత భయభ్రాంతచిత్తయై గద్గద స్వరంబున, "ఇదియేమి ?" యని యఱచెను.

సేవకుఁడుమాత్ర మెఱుంగునా ?

౨

ఫ తే బా దు మా ర్గ ము

తన రాజధానియగు జోధపురమునకు మురాదును రప్పించవలయునని యెంత ప్రయత్నించినను, యశవంతసింహుఁడు భగ్నమనోరథుఁడాయెను. ఔరంగజేబే సఫలమనోరథుఁడాయెను. ఆయన్నగారి యాదేశము ననుసరించి మురాదు ఆగ్రానగరముమీఁదకుఁ బ్రయాణమాయెను. వేఱొక మార్గమునుండి యౌరంగజేబుకూడ సమరసన్నాహములను సముచితముగ నొనరించుకొని వెడలుచుండెను. ఆమహాశయుఁ డింతవఱకును దన హృదయాభిప్రాయమును మఱుగువెట్టెను గాని, అంతటితో నట్టి రహస్యప్రవర్తనమును విడనాడెను. సర్వసన్నాహములును బూర్తియైనపిదప నింకను బ్రచ్ఛన్నప్రవర్తనమేల ?

సార్వభౌముఁడగు షాజహానును, తత్సుతుండగు దారాను భంగపఱచి, సామ్రాజ్య సింహాసనమును గడించుటయే మురాదౌరంగజేబుల యుద్ధ కారణమని యెల్లరకుఁ దెల్లమాయెను.

పాదుషా నగరమునందుండియు, రోషనారా ఔరంగజేబు పక్షపాతినియై, ఎప్పటి సమాచారము నప్పుడాతనికిఁ దెలియఁజేయుచు సర్వవిధములఁ దోడ్పడుచుండెను. తన సోదరియొక్క దారుణప్రయత్నములను ప్రతిఘటింపవలయునని జహనారా మొదలగువారు చాల ప్రయత్నించుచుండిరి. రోషనారా కృత్రిమ వ్యాపారము తుదకు పాదుషావారికి సహితము తెలిసెను. కాని, నిజభార్యావియోగానల దందహ్యమానమానసుఁడై నిస్సంగుఁడై యున్న వృద్ధసార్వభౌముఁడు ఆదారుణవిషయము నాలించియు, "పరమాత్ముని సంకల్పము నెఱవేఱును" అని మాత్రము పలికి మిన్నకుండెను.

సామ్రాజ్య సంరక్షణభార మంతయు దారాపై నాధారపడి యుండెను. ఇంటిగుట్టును శత్రువుల కెఱుకపఱచు రోషనారా ప్రవర్తనము దారాకుఁ గడు దుస్సహముగా నుండెను. ఆమె దౌష్ట్యముల నడంపవలయునని జహనారా సహితము ప్రబలప్రయత్నము లొనరించుచుండెను. అసాధారణమేధావంతురాలును, వివిధోపాయ ధురీణయు నగు రోషనారాను అరికట్టుట కేవల మసాధ్యముగ నుండెను. ఆమె ప్రవర్తనము ధర్మరహితముగ నున్నను, ఆమె చాకచక్యములును తెలివితేటలును అసాధారణములు, వర్ణనాతీతములు, ప్రశంసనీయములనియు నంగీకరింపవలయును. ఆమె ప్రవర్తన మెంత భయంకరముగ నున్నను, అంత రహస్యముగ నుండుటచే నామెపై నొక నేర మారోపించుటకును, శిక్షించుటకును అవకాశము లేకుండెను. ఈవిషయము ఫతేఖానుఁ బట్టి, శిక్షింపఁ బోయినప్పుడే తెల్లమాయెను. మఱియు, ప్రబలులును ప్రముఖులును నగు ఉమ్రావుల నుపాయబలముచే రోషనారా వశపఱచికొని యుండెను. ప్రధాన

సామ్రాజ్య సర్వసైన్యాధిపతియగు హుస్సేనుఖానుగూడ నామెకు వశుఁడాయెఁగదా. అట్టి కారణములచే నామెను ఆకస్మికముగా నిర్బంధింపఁ బూనుటయును మిక్కిలి యుపద్రవకరముగా నుండెను. కావున, రోషనారా యెట్టి కుతంత్రములఁ బన్నుచున్నను, ఎట్టి దారుణప్రయత్నము లొనరించుచున్నను, దారా జహానారాలు ప్రతీకార మొనరింపఁజాలనివారైరి. ఏమన, రోషనారాను శిక్షింపఁ గడంగినచో మహమ్మదీయ నాయకులు దారా యధికారమును ధిక్కరించి యౌరంగజేబు పక్షముఁ జేరెదరు. దాన శత్రుబల మధికతరమగును. కాన, తన వినాశమును దలపెట్టి తత్కార్యసాధనాయత్తచిత్తయైయున్న సోదరి నేమియు జేయఁజాలక, దారా కేవలము పరమాత్మునిపై నాధారపడవలసిన వాఁడాయెను.

మురాదౌరంగజేబులు వివిధమార్గములనుండి రాజధానిపై నరుదెంచుచుండిరని తెలియవచ్చెను. కావున, దారా కర్తవ్య మాలోచింపవలసినవాఁడాయెను. మొగలాయీసామ్రాజ్య మహాసౌధమునకు గంబములనఁదగు రసపుత్రనాయకులతో నాతఁడు ముచ్చటించెను. మురాదౌరంగజేబులను మార్గమధ్యమున నిరోధింపవలయునని వారు నిశ్చయించిరి.

రసపుత్రసైన్యములకు యశవంతసింహుఁడు సైన్యాధిపతియై యుండెను. కోట మొదలగు రసపుత్రమహారాజులుగూడఁ దమతమ సైన్యములతో బయల్వెడలిరి. సముచితసమరసన్నాహము లొనరించుకొని యాసైన్యములు ఫైజాబాదు క్షేత్రముఁ జేరెను. యశవంతసింహుఁడచటనిలిచి శిబిరములు వేయించెను. మహమ్మదీయ ప్రధానసైన్యాధిపతియగు హుస్సేనుఖానుగూడ మొగలాయీ సైన్యసమేతుఁడై యరుదెంచి కొంతదవ్వున విడిసెను.

యశవంతసింహుఁడు తన శిబిరమున సుఖోపవిష్టుఁడై యుండెను,

అతని సహకారులగు నితర సేనాపతినాయకులు చుట్టును గూర్చుండిరి. కోటపురాధీశుఁ డిట్లులనెను——

"యోధపురమహారాజచంద్రమా! గమనింపుము. మురాదౌరంగజేబు లిర్వురింకను వివిధప్రదేశముల నున్నవారు. వారిరువురు సేనావాహినులను గలియకుండ నివారించుటయే శ్రేయస్కరము. దవ్వుదవ్వుగ ప్రవహించు చిన్నచిన్న నదీనదంబులు నిరోధింపఁబడకున్న భూముల వాలు ననుసరించి సంగమించినచో నసాధ్యములగునట్లు, మురాదౌరంగజేబుల సైనికకాయములు కలసినచో నాశించుట కష్టసాధ్యమగును. కావున, మనము శిబిరములను వెంటనే యెత్తివేయుదము. మురాదు సైన్యమును చుట్టుముట్టి యోడించి యా రాజద్రోహిని బంధింతము. అనంతరము ఔరంగజేబు మదమడంతము."

"ఆపలుకు లెంత సమంజసముగ నున్నను, యశవంతుఁడు సరకుసేయఁ డాయెను. ఆతఁ డెంతటి వీరాగ్రేసరుఁడో, యెంతటి రణవ్యాపారపారంగతుఁడో, యంతటి గర్వి. గర్వాతిరేకమున యుద్ధతంత్రవిశేషములను గణింపక, దర్పమొప్ప నాతఁ డిట్లులనెను——

"మహారాజా! ఈ రాజద్రోహుల నీటడగించుట కింత ప్రయత్నమా! పిపీలికాది ప్రాణులబోలు నీయల్పులకై రెండు యుద్ధము లొనరించువాఁడనా? సిగ్గు సిగ్గు. ఆసోదరు లిర్వురుఁ గలియుదురుగాక, మత్తగజేంద్రము మాడ్కి వారి నొక్కసారియే మట్టి సేయఁగలను."

ఆహా! యశవంతుని యవివేక మెంత యనర్థదాయకముగఁ బరిణమించెను. ఆ యోధాగ్రేసరుఁ డాసమయమున గర్వితగర్వాభిమానముల దొలంగి వివేకమున మెలంగియుండెనేని, దారా షాజహానులు దురంతరదురవస్థకుఁ బాల్పడకుండెడివారు. ఔరంగజేబు యొక్క దురాశాసౌధము భగ్నమై యుండెడిది. హైందవచారిత్ర మన్యథా

పరిణమించి యుండెడిది. కాని; సర్వసైన్యాధిపతియగు యశవంతుని వారింపఁజాలక వారు మిన్నకుండిరి.

సార్వభౌముని క్షేమమునసి ప్రవర్తింపవలసిన యశవంతుఁడా తెలుఁగున మందుఁడై యుపేక్షించెను; కాని, సామ్రాజ్యసంపాదనాకాంక్షైక తత్పరుఁడై యున్న యౌరంగజేబు తనకనుగుణముగ సర్వవిధముల సర్వకాలసర్వావస్థలయందును ప్రయత్నించుచుండెను. ఆతఁడును సము చితసమరసన్నాహము లొనర్చుకొని సైజాబాదు క్షేత్రము సమీపమున విడిసియుండియు, ఉచితయాంతర మాలోచించుచునే యుండెను. వెంటనే రణమునకు దొరకొనుటకు మాఱుగ, నాతఁడు పాదుషా యొక్క సైనికుల రాజభక్తిని జెఱచి తనదెస త్రిప్పఁ బ్రయత్నించెను. స్వామిభక్తి పరాయణులగు రసపుత్రసైనికులు నిశ్చలహృదయులై యుండిరి. కావున, తనదృష్టి నాతఁడు మొగలు సైనికులుమీఁదనే కేంద్రీకరించెను. ఆతని మాయాకల్పనములచే మొగలుసైనికులు రస పుత్రులపై నసూయాపరులైరి. ఔరంగజేబు మాయవదంతులను వ్యాపింపఁజేసెను. దొంగజాబులను సృష్టించి వదలెను. ఇట్టి కారణము లచే యుద్ధమొనరింప నేతెంచిన పాదుషావారి మొగలు రసపుత్ర సైని కులు పరస్పరద్వేషపూరితులైరి. అట్టి సైన్యమునకు విజయమెట్లు చేకూరును?

ప్రధాన మొగలాయీసైన్యాధిపతియగు ఖాసింఖానును రోష నారా నాఁడెట్లు వశపఱచికొనెనో గమనించియే యుంటిమి. రాజ ద్రోహమునకు వెనుదీయని ఖాసింఖానుఁడు దండు విడిసినదాది యౌరంగ జేబుతో నిగూఢముగ నుత్తరప్రత్యుత్తరములను నడుపుచుండెను. రస పుత్రు లారహస్యము నెఱుంగరు.

ఔరంగజేబు యుద్ధసన్నద్ధుఁడై యుండియు, నాడంబరరహితముగ నొకఫకీరువలెనే యుండెను. అతని వస్త్రములుగూడ తదనుగుణముగ

నిరాడంబరముగనే యుండెను. జపసరాల నొంటి హస్తమున ధరించి కేవలము సర్వసంగపరిత్యాగివలె నాతఁడనుదినము "అల్లా" నామమును స్మరించుచుండెను. అట్టి యౌరంగజేబు తనసోదరుఁడగు మురాదును అభిమానముట్టిపడ గాఢాలింగన మొనరించి యిట్లనెను—

"సోదరా! సామ్రాజ్యసింహాసనము నలంకరించుటకు నీవే తగినవాఁడవని గుర్తించి, నేనిట్టి కార్యమునకుఁ బూనుకొంటిని; కాదేని, నావంటి ఫకీరునకు రాజకీయములేల?

"అన్నా! నీయుపదేశము లేకుండినచో, నాకు సామ్రాజ్య సంపాదనేచ్ఛ జనించి యుండదనుసుమా. సత్యమొకటింగించెద, సార్వభౌముఁడ గావలయునని నేనెన్నఁడు నాసింపలేదు."

ఔరంగజేబు గంభీరముగ నిట్లు పలికెను—

"సోదరా! ధర్మాచరణ మెల్లవారలకు ననుష్ఠేయము. నీవంటి యుత్తమపురుషుఁడు సామ్రాజ్యాధిపత్యము వహింపఁడేని, పవిత్రవంతమగు మహమ్మదీయమతము ధ్వంసమగును; సాటిలేని మేటిమొగలాయీ సామ్రాజ్య మంతరించును. కావున, నీవు సార్వభౌముఁడవు గావలయును. మతమును సామ్రాజ్యమును రక్షింపవలయును. సోదరా! ధర్మనిర్వాహణార్థమే గదా నేను మక్కాకుఁ బోవుటమాని, నీకై యింత ప్రయాసపడుచుంటిని."

"అన్నా! నీకు నాపై నభిమానము మెండు. అపారమగు నీకరుణాతిశయముచే నేను సార్వభౌముఁడనైతిని. కాని, నీవొనరింపవలసిన కార్యమింకొకటి కలదు."

"ఎద్దియో చెప్పుము. సంసిద్ధుఁడనై యున్నవాఁడను."

"నీహితోపదేశమును పాటించి నేనొకానొక పరిచారికను వివాహమాడఁ దలంచితిగదా. ఆపరిచారిక నొసంగవలయునని నేనుగోర, దారా జహనారాల ప్రోత్సాహముచే జనకుఁడు నన్నవమానించిన

విషయము నీ కెఱింగియేయుందువు. ఆ బాలిక నెట్టులైనను బొందవలయును."

"సోదరా! సార్వభౌముఁడవగు నిన్ను వారింప నెవ్వరు సాహసింతురు? కాని, ఆ బాలిక యాకస్మికముగ మాయ మాయెనని వింటిని."

"లేదు. ఆ బాలిక యశవంతుని యధీనమున నున్నది. రెండుషరతుల కియ్యకొందునేని తానా బాలికను నా కొసంగెదనని యామహారాజు బాసచేసెను."

"షరతులా! ఏమవి?"

"మన జనకుఁడు జీవించియుండు నంతకాలము నేను సామ్రాజ్యసింహాసనము గుఱించి తలంపరాదట. రెండవది, నేను యోధపురము నకుఁబోయి ఆ బాలికను వివాహమాడవలయునట. కాని, నీహితవాక్యమును మీఱువాఁడనుగాను. కావున, యోధపురమునకుఁ బోలేదు."

"తమ్ముఁడా! మంచిపని జేసితివి. నీవు యశవంతుని వెంటఁబోతివేని, ఈసరికి ఏబంధిఖానాయందో కుందుచు నుండెడివాఁడవు."

"బంధిఖానా! నాకా? సోదరా! యశవంతున కంతటి సాహసమా? ఆమహారాజు ఉదారవంతుఁడే."

హృదయపూర్వకముగా నట్లు పలుకు మురాదును వారించి, ఔరంగజేబిట్టు లనెను—

"యశవంతుని నైజము నీ వెఱుంగవు. అట్టి మాయావి, అట్టి కుటిలాత్ముఁడు, అట్టి తంత్రజ్ఞుఁడు వేఱొకఁడు కానరాఁడు. అట్టి వాని నెంతమాత్రము నమ్మరాదు. అన్నిటికంటె నెక్కుడైనది, మతాభిమానము. వానికిఁగల స్వమతాభిమానము పవిత్ర మహమ్మదీయ మతవిద్వేషమును మఱి యెన్నఁగిలిని. లేవు. మహమ్మదీయుఁ డనిన వాఁడు మండిపడును."

"అట్లులనా! తప్పక మురాదుసుల్తానే."

"సందేహమేమి? కాని, నా శక్తిసామర్థ్యములు పరిమితములు. వానికి మంచి పలుకుబడి కలదు. అట్టి యుపాయమును నీవు నొక్కి యుంచనియెడల, విశేషప్రమాదము సంభవించును."

"ఇపుడు కర్తవ్యమేదియో చెప్పుము."

"విడిసియున్న పాదుషాగారి సైన్యములపైఁ బడుటయే కర్తవ్యము. మొగలు చక్రవర్తిని పాలించు పాదుషాగారి సైన్యము యుద్ధసమయమున మనవైపే తిరుగునని విశ్వసింతును. దక్షిణసైన్యముల నంతజించి చెండాడుట సులభసాధ్యముగదా."

"అన్నా! నీవెంత వివేకవంతుడవు. నీవంటి యుపాయశాలి మరెవ్వఁడు? నాకు మంత్రివైయుండఁ, నాకేమి కొదువ? నేను ధన్యుఁడను, మిక్కిలి యదృష్టవంతుఁడను."

మందబుద్ధియగు మురాదు వచనముల నాలింపక, ఔరంగజేబు ఆలోచనాపరుఁడాయెను. తానున్న యుపాశ్రయము నొంటిగ, మురాదు సంతోషపారావారమున మునిఁగి తేలుచుండెను. పాప మామంద భాగ్యుఁడు సామ్రాజ్యాధిపత్య మలవడినట్లుగనే, అఖండవైభవ సముజ్జ్వలంబగు ప్రసిద్ధమయూరసింహాసనము నారోహించినట్లే పరమానందభరితుఁడాయెను. విచారమొందింగని యాలోచనలు చేయుచు ఔరంగజేబు వెడలినంతనే, సుందర వారనారీజనపరివృతుఁడై, మధుర సాస్వాదనాకాంక్షైకతత్పరుఁడై, మహాభోగార్ణవతరంగముల నోలలాడఁ దొడంగెను.

కాని, ఔరంగజేబు శిబిరమున నట్టి భోగములకుఁ దావులేదు. కేవలము ఫకీరునివలెనే యాతఁడు సదా ప్రవర్తించుచుండెను. మధురస మాతనికి విషప్రాయముగ నుండెను. వెలయాండ్రు ఆశిబిరమునకుఁ గనుచూపుమేరఁ గానరాకుండిరి. అతని మంత్రులును అనుచరు

లును గూడ విషయలాలసులుగాక, ఆతనివలెనే నిరాడంబరముగా నుండిరి. ఆతఁడెల్లప్పుడు ముల్లాలు మొదలగు సాధుజనులచేఁ బరివేష్టితుఁడై యుండెను. అట్టి యౌరంగజేబు విజయమును నిశ్చయముగా నడయుటకు వలయు సర్వప్రయత్నములను అప్రమత్తుఁడై యొనరించుచుండెను.

ఔరంగజేబు రసపుత్రుల శౌర్యసాహసముల నెఱింగియుండెను. వారి ప్రధానసైన్యాధిపతియగు యశవంతసింహుని రణవ్యాపార ప్రావీణ్యమును లెస్సగా నెఱింగియుండెను. పాదుషావారి మొగలు సైనికుల రాజభక్తినిఁ జెఱచియు మానధనులగు రసపుత్రులను జయించుట కష్టసాధ్యమని యా రాజనీతిజ్ఞుఁ డెఱింగియుండెను. కావున, నాతఁడు ఫ్రెంచితుపాకిదళముగూడ నాయత్తపఱచెను. అరుణోదయము కాకపూర్వమే యాతఁడు ఫైజాబాదుక్షేత్రమునకుఁ బ్రయాణమాయెను.

౧౩

ఫతేబాదు యుద్ధము

ప్రసిద్ధిగాంచిన ఉజ్జయిని నగరమునకుఁ బదునారుమైళ్ల దూరమున ఫైజాబాదుక్షేత్రము కలదు. అంతులేని ఆ యనంతక్షేత్రమున పాదుషావారి మొగలు రసపుత్రసైన్యములు విడిసియుండెను. సార్వభౌముఁడని తలంపక, ప్రాణప్రదభార్యావియోగానలతప్తచిత్తుఁడగు వృద్ధుఁడని జాలిఁగొనక, తండ్రియని యభిమానమైనను లేక దురంతరాజ్యసంపాదనామలినమనస్కులై యుద్ధసన్నద్ధులై యురుదెంచు మురాదౌరంగ

జేబుల రాకకై వారు నిరీక్షించుచుండిరి. షాజహాను సార్వభౌముఁ డెంతటి దురదృష్టవంతుఁడు! తాజమహాలు మహారాణి మరణించిన దాది యాతఁడేపు సౌఖ్యమెట్టిదో యెఱుంగఁడ, సాంఘికయనుదే తెలియక, బ్రదుకొక దుర్భరభారముగ నెంచి శయ్యాగతుఁడాయెను. సామ్రాజ్యపరిపాలనామహాభారమును దారాసైనిడి తాను నిశ్చింతతోఁ బరమాత్మునిఁ దలంచుచు మనసులయిసని యాంతఁ డాసించి యుండ, నాతని కుమారులు సూజామురాదౌరంగజేబులు యుద్ధసన్నద్ధులై యరుదెంచుచుండిరి. సాధ్వీమతల్లి తాజమహాలు మరణముతోడనే క్రష్టలు కావలసిన ఆహృదయమున కిఁక శాంతి యెక్కడ?

ఆహా! బలవంతుడగు యశవంతుఁ డెంతయవివేకముగ సంచరించెను! ఎంతటి యకార్యమొనరించెను? ఆసింహపరాక్రముఁడు మురాదౌరంగజేబులు కలియకుండ నెదిరించియుండినచో, నెంత బాగుండెడిది. భారతచారిత్ర ముత్కృష్టముగనే యుండెడిది. కాని, విధివిధాన మెుక తెఱుంగుననుండ, యశవంతునకు వివేక మెట్లు కలుగును?

సూర్యోదయమైనంతనే యౌరంగజేబు రణక్షేత్రము జేరెను. విషయప్రవృత్తుఁడగు మురాదును వెనుకనుంచి, చక్కని వ్యూహమునుబన్ని యౌరంగజేబు పాదుషావారి సైన్యములను దాకెను. అట్టి మహాసమయమున తెలిపెఱుంగని రసపుత్రసైనికులు మిక్కిలి కలవరపడిరి. కారణమేమి? ఔరంగజేబు రసపుత్రసైన్యమును దాకినంతనే, హలుస్సేనుఖాను తన మొగలుసైన్యములతోఁ బాటు శత్రుపక్షమునకుఁ బోయెను. సార్వభౌముని యన్నముఁ దెగఁదిని వర్ధిల్లిన యావృద్ధుఁ డామహాసమయమున నంతటి రాజద్రోహ మొనరించునని రసపుత్రు లెఱుంగరైరి. రసపుత్రజనవిభ్రమమునకు నదియే కారణము. ఖానుయొక్క విశ్వాసఘాతుకకృత్యమును, తనసైనికుల కలవర

మును గాంచి, యత్యుగ్రుండై, అభినవబలధీరముష్టిలై యశవంతుం డిట్లు గర్జించెను—

"మిత్రులారా! రసపుత్రులారా! అస్మద్దేశీయులారా! వితా కీకలవరమేల? హుస్సేనుఖానుఁడు రాజద్రోహి యగుగాక: మొగ లాయీ సైన్యములు మనల విడనాడి శత్రువుల నాశ్రయించుగాక. ఐననేమి? మనము ముప్పదివేలమంది యున్నారము. పవిత్ర రసపుత్ర వంశోద్భవులము. పౌరుషపరాక్రమగుణ విరాజితులమగు మనకు రిపుసైన్య మెంతయున్ననేమి? ఈ రాజద్రోహులందఱు మన పరాక్రమాగ్నియందుఁబడి శలభగణములవలెఁ జత్తురు. లెండు, వైరుల పీఁచమడంపుడు. మాదుతావారికిని రసపుత్రాన్వయమునకును యశమార్జింపుఁడు."

యశవంతుఁ డా తెఱంగున హెచ్చరించినంతనే, వీరులగు రస పుత్రసైనికులు తెగఁబడిన వ్యాఘ్రములవలె యుద్ధమునకుఁ దలపడిరి. యుద్ధము క్రమముగా నతిదారుణమాయెను. నాఁటిసంగరము అసా ధారణము, అపూర్వము, కేవలము విపరీతము. మొగలాయీ సామ్రాజ్య విచ్ఛిన్నమును మొగలాయీలే తలపెట్టిరి. తత్సామ్రా జ్యమును నిలుపఁజూచువారో, హిందువులు! ఇంతకంటె విపరీత మేమి కావలయు? మహమ్మదీయ సామ్రాజ్యసంరక్షణ కార్యదీక్షా పరతంత్రులై పోరాడు హిందువుల రుధిరము కాల్వలుగట్టి ప్రవ హింపనారంభించెను. ఐనను, స్వామిద్రోహ మెఱుంగని రసపుత్రులు తమ ప్రాణములపై నాసవీడి సహజసాహస పరాక్రమములతో హాహాకారములతో పోరాడి వీరస్వర్గము నలంకరింపఁబోయిరి.

యుద్ధము దినమంతయుఁ గడు భీభత్సముగఁ జెల్లజేగెను. కాని జయాపజయములు సమరారంభమందనే నిర్ణీతము లాయెను. రాజ ద్రోహియగు హుస్సేనుఖానుఁడు మొదలే సంకటసమయమున నట్లు

హేయముగ మెలంగినప్పుడే ఫలిత మేర్పడెను. మఱియు, ఔరంగ జేబు సామాన్యుఁడుగాఁడు. ఆతని రణపాండిత్య మద్వితీయము. సర్వానర్థ దాయకమగు గర్వము నాతఁ డెఱుంగఁడు. ఆతని సైన్య వ్యూహరచన ప్రశంసనీయము. అంతకంటె, ఫ్రెంచి వ్వారిణయంత్రములుమియు భయంకర తీవ్రాగ్ని గోళములు హైందవ జనకాంతారమును దహించివేయుచుండెను. ఐనను, సూర్యుఁ డస్తమించుసరికి రసపుత్రు లింకను వెనుదీయక అసామాన్య ధైర్యసాహసములతోఁ బోరాడుచునే యుండిరి. కాని, అంత జీకటు లలముకొనుచుండుటచే నుభయసైన్యములను దమతమ రణవ్యాపారములను నిలుపుచేయ వలసినవారలైరి.

ఔరంగజేబు ఎన్ని కుతంత్రములఁ బన్నినను, మహమ్మదీయ ప్రధాన సైన్యాధిపతియగు హుస్సేనుఖానుఁ డెంతటి స్వామిద్రోహ మొనరించినను, నాటి సంగరమున రసపుత్రు లపజయముఁ గాంచ లేదు. ఐనను, ప్రయోజనమేమి ? సగముమంది రణభూమిపైఁ బ్రేల్లిరి. హుస్సేనుఖానుని సాహాయ్యము కారణమున నౌరంగజేబు సైన్య మింకను లెక్కకు మిాఱియుండెను. అట్టి ప్రతికూల పరిస్థితులందు మఱల యుద్ధమునకుఁ దలపడరాదని యెంచి, యశవంతుఁడు సైన్య సమేతుఁడై వేఱొండు ప్రదేశమునకుఁ దొలంగెను. దారా సార్వభౌముఁడు కావలసిన యవకాశము నాఁడే యంతరించెనని మనము గమనింపవలయును. సూర్యుని గ్రహములవలె దారా నాశ్రయించి యుండు లాల్జీ, మోతియా, గుల్బహారులసంగతి యేమగునో ?

యశవంతుఁ డా తెఱంగున భంగపడెనుగదా. అతనివలెనే, సార్వభౌముని రెండవకుమారుఁడగు సుజాను వారించుటకై యంబర దేశాధీశుఁడగు జయసింహుఁడు బంగాళాదేశమువంక సైన్యసమేతుఁడై పోయెను. తక్కుంగల రసపుత్రనాయకులు ఫైజాబాదునకుఁ బిఱుంద

నాగ్రానగర సమీపముననే విడిసియుండిరి. యశవ,, నా భాగ్యవశ
సుళువుగాఁ గలియవచ్చును. కాని, ఆతఁడేలకో యట్టు
తన సైన్యమునంతయుఁ దరలించి తన దేశమునకుఁ బోయెను. ఏన్న గారి

వైరిసైన్యములు భయంకర దావానలజ్వాలలవలె రాజధానిపైఁ బఱతెంచు సమయమున, దనను విశ్వసించి, తనపై నాధారపడి యుండిన దారా షాజహానుల యశవంతుఁ డేల విడనాడెనో యెఱుంగ రాదు. ఫైజాబాదు యుద్ధమున నాతఁ డోటువడెనని చెప్పుటకు వీలు లేదు. అయ్యది యపజయము కానేరదు. అపజయము కాకుండుటయే గాక, నాఁటి రణరంగమున బ్రచండమార్తాండునివలె దుర్నిరీక్ష్యుండై యసదృశ ధైర్యసాహస పరాక్రమములను బ్రదర్శించిన యావీరాగ్రేస రుఁడు శూలాయుధునివలె నొక కఱకుటీఁటెను జేతఁబూని, గజ యూథముఁ గాంచు భయంకరసింగంబు పగిది హుమ్మని హుంకరించి మురా దౌరంగజేబులను దవ్వుదవ్వులకుఁ బాఱఁద్రోలి సింహనాద మొనరించి, తాఁగోల్పోయిన పదునేడువందలమందికి బదులుగా బది వేలమంది వైరిసైనికులనుఁ జించి చెండాడి అఖండయశోవంతుఁ డాయెను. అట్టి యోధపుంగవుఁడు, మఱల కార్యమునకుఁ గడంగక, అనదవిధమున నిజరాజ్యాభిముఖుఁడు గానేల?

మంచికంటెఁ జెడ్డయే శీఘ్రతరముగఁ బ్రయాణ మొనరించునని చెప్పుదురు. అట్టులే, యశవంతుని యుదంత మాతఁడు చేరకముందే యాతని దేశస్థులకుఁ దెలియవచ్చెను. తమ నృపాలుఁ డాకస్మికముగ నరుదెంచుటచే నాతఁడు పరాజితుఁ డాయెననియే వారు భావించిరి. మూర్తీభవించిన పౌరుషమనఁదగు యోధపురమహారాణి యావార్త నాలించి దురంతపరితాప మొంది, దుర్గద్వారము మూయించెను. ఆవిష యము నెఱుంగని యశవంతుఁడు రాజధానిఁ బ్రవేశించి, దుర్గము తనకై తెఱచియుండుటకు మాఱు బిగిసియుంటఁ గాంచి, క్రుద్ధుఁడై

హేయముగ మోమైనున్న మహారాణి యాతనిఁ గాంచి గంభీరముగ జేబు సామాన్నిస్సా పలికెను—

సర్వేశ్వర మహారాజా! పగతురకు వెన్నిచ్చిన భీరులకుఁగాదు ఈదుర్గము. రణరంగమునకు మగల మగలుఁడు; విజయముఁ గాంచుఁడు యశోభరితులై యిచటకేగుఁడు. అపయశోపంకమగ్నులై మాత్రము రావలదు; పొండు.”

యశవంతుఁడు దైన్యముగ నిట్లు పలికెను—

“యుద్ధమున నోటువడితినా? ఎవరు చెప్పిరి?”

“ఇక, మహారాజా! వృద్ధసార్వభౌముని విడనాడి యిటు రానేల?”

యశవంతుఁడు సమాధానపూర్వకముగా నెంత పలికినను, తన ప్రవర్తనము నెంత సమర్థించికొనఁ బ్రయత్నించినను, మహారాణి విశ్వసింపలేదు; ద్వారము తెఱువలేదు.

చేయునదిలేక యశవంతసింహమహారాజు నిజదేశమువీడి యాగ్రా నగరమునకుఁ బోయెను. అతఁడు రణరంగమునుండి తొలంగెనని విని నంతనే యౌరంగజేబు ఆనందపరవశుఁ డాయెను. అనంతరము దారాయే స్వయముగా నౌరంగజేబును నిరోధింపఁ గడంగెను. కాని, ఆతఁడు భగ్నమనోరథుఁ డాయెను. అంతటితో నౌరంగజేబు నిరాఘాటముగా నాగ్రానగరమును సమీపింపఁజాలెను.

రసపుత్రులు వీడిన శిబిరమును ఔరంగజే బాక్రమించెను. తానుఁ గాంచిన మహావిజయము చిరస్థాయిగా నుండుటకై యాక్షేత్రమునకు ‘ఫైజాబాదు’ అను సార్థకనామ మొసంగెను. క్రమముగా నావిజయుఁ డచట నొక నగరమును నిర్మించెను.

యుద్ధానంతర మాతఁడు మురాదు శిబిరమునకుఁ బోయి, యాతని గాఢాలింగన మొనరించి యిట్లులనెను—

"తమ్ముఁడా! మన యాశ లిప్పటికి ఫలించినవి; నా భాగ్యవశమున సంకల్పసిద్ధుఁడనైతిని; నీ విఁక పాదుషా నైతివి."

మురాదునకుఁ బట్టరాని యానందము కలిగెను. తన యన్నగారి ప్రేమాభిమాన పరాక్రమముల నాతఁడు వేనోళ్ల నుగ్గడించెను. వర్ణనాతీతమగు స్వార్థరాహిత్యము నభినయించి యౌరంగజేబిట్టు లనెను—

"తమ్ముఁడా! నే నొక మనుజుఁడనే? దయామయుఁడగు పరాత్పరుఁడు పవిత్ర మహమ్మదీయమత సంరక్షణార్థము నీకీ మహావిజయమును బ్రసాదించెను. కావున, పరమపురుషునకు వందనము లర్పింపుము."

"అన్నా! భగవంతునకిదె కృతజ్ఞతాపూర్వక వందన సహస్రములు. ఐనను, నీ సాహాయ్యము నెన్నఁడు మఱువఁజాలను."

"అల్లావారి దయ. తమ్ముఁడా! ఆగ్రానగరమునకు రేపే ప్రయాణము కావలయును. ఒక క్షణమైనను జాగు సేయరాదు. సిద్ధముగ నుండుము."

మఱుచటి దినమువఱకు నవకాశ ముండదుగదా యని యెంచి, తన సోదరుఁడు వెడలినంతనే మురాదు సుందర వారకాంతాజనసంసేవితుఁడై భూలోక పియూషసాగరమున మునింగి హాయిగా నుండెను.

౧౪

మతిమాలిన భోగము

మురాదు శిబిరము ప్రత్యక్షస్వర్గమువలె నుండెను. తాను బాదుషా నైతినని యాతఁడు మురియుచుండెగదా. ఆ పాదుషా స్వర్గాధిపతి

వలె మహావైభవ సమన్వితుఁడై యుండెను. రంభాద్యప్సరాంగనలఁ బోలిన నవలావణ్యతారుణ్యవిలసిత విలాసినీగణంబు లాతని బరివేష్టించి యుండెను. అమరుల కమృతముకంటె మర్త్యులకుఁ బ్రియతరమై యొప్పు మధురసము అవిచ్ఛిన్నముగఁ బ్రవహించుచుండెను. మధురసమునకుఁ దోడు మృదుమధురగానసుధారసము కూడ దోరంబై శ్రవణపర్వ మొనరించుచుండెను.

కాంతాపానంబుల నడుమఁ జిక్కి చొక్కు మురాదును వర్ణింప నలవికాదు. ఆ రాజకుమారునిఁ జుట్టియున్న పరిచారికా నివహము నందలి యొక్కతె యాతనిపై నెక్కు డభిమానముఁ గలిగి యుండెను. నాఁడాతఁడు ఆనందసాగరమునఁ బూర్తిగ మునిఁగి యుండెను. ఆతఁ డెంత మధురసము త్రావెనో యెఱుంగరాదు. స్మారకము సన్నగిల్లు చుండినను, మధురసముపైఁ గల మోహముమాత్ర మధికమగుచుం డెను. ఆ పరిచారిక మాత్ర మాతని వారింపఁ గడంగెను. మిగిలిన పరిచారిక లందఱు మురాదువలెనే యొడ లెఱుంగక సంతోషసౌఖ్య జలధితరంగముల నోలలాడు చుండినను, ఆ పరిచారిక మాత్రము తన స్వామిని వీడకఁ గనిపట్టుచునే యుండెను. ఆ సుందరాంగు లందఱు నందందు డెందమలర నాటపాటలలో మైమఱచి యున్నను, ఆసుందరి మాత్ర మాతని చెంతనే యుండెను. ఏలకో, మురాదు ఎంత నిర్విచారముగ, నెంత యానందముగ నుండెనో, యామె అంత విచారముగ నుండెను.

యుద్ధము ముగిసినంతనే, యాతనిపై భక్తివిశ్వాసములుగల సభ్యుఁ డొకఁడు మురాదును జూసి, యాతనితో నౌరంగజేబు గుఱించి యేమియో చెప్పఁబోయెను. తనకు సామ్రాజ్యాధిపత్య మప్పుడే యలవడినట్టులే మహాభోగసాగర నిర్మగ్నుఁడై యున్న మురాదు వాని కవకాశ మొసంగలేదు. తా నెఱింగింపవలసిన విషయము

మిక్కిలి ముఖ్యమైన దగుటచేఁ గాఁబోలు, ఆ సభ్యుఁడు తన స్వామిని మఱల మఱల సంబోధించెను. కాని, కాలము సమీపించిన వానికి మిత్రవాక్యము రుచింపదు. మృత్యువదనగహ్వరమునఁ బడవలసిన మురాదునకు వానిఁ గాంచుటయే దుస్సహ మాయెను. తాను పా మ్మన్నను బోక తనయెదుట నింకను నుండ సాహసించిన యా సభ్యునిఁ గొరడాతోఁ గొట్టించి యావలకు నెట్టించెను.

అట్టి సమయమున నౌరంగజేబు యొక్క పరిచారకుఁ డొకఁ డరుదెంచెను. ఏ పరిచారిక మురాదునిఁ బ్రాణప్రదముగాఁ గని పట్టుచుండెనో, యామెను వెంటనే బంపవలయునని యౌరంగజేబు కోరెను. కారణ మేమి? ఆమెతో నెద్దియో యొక రాజకీయము గుఱించి ముచ్చటించవలయునట! ఆ సందేశము నాలించినంతనే యాపరిచారిక భయవిహ్వల యాయెను. మురాదైనను ఆమెను ఆ మహాసమయమునఁ బోనిచ్చువాఁడు కాఁడు. కాని, తనను సార్వభౌము నొనరించుటకునై యంతగఁ బాటుపడుచుండిన సోదరుఁడు కోరునపుడు కాదనుట పాడికాదని యెంచి మురాదు సమ్మతించెను. పరిచారిక చేయునదిలేక పోవలసిన దాయెను. తనకు విశ్వాసముగల యొక కాంతను జేరి తమ స్వామిని అప్రమత్తతతోఁ గనిపట్టవలయునని ఆ పరిచారిక హెచ్చరించెను. రాజకుమారున కామెయే మధురస మొసంగవలయుననియు నామె హెచ్చరించెను. కాని, ఆ రెండవ పరిచారిక యే తెంచునంతలో నాచెంత నున్న మఱియొక కాంత ప్రథమ పరిచారిక చేతియందలి పానపాత్రమును బలాత్కారముగా లాగి కైకొనెను. ప్రథమ పరిచారిక రక్తారుణ నేత్ర యాయెను. ఆమె యెద్దియో పలుకఁబోయెను. కాని, మురాదామెను వారించి వికటముగ నవ్వి, పానపాత్రమును లాగి యందుకొనిన మోహానాంగిని జేరదీసి మొదటి పరిచారికతో నిట్టు లనెను——

"ప్రేయసీ! అంతకోప మెందులకు? నే నెల్లప్పుడు నీ బాహుపంజరమునసే బంధింపఁబడి యుండవలయునా? పొమ్ము, ఫకీరుఁ డెద్దియో నీతోఁ బ్రసంగించువాఁడట."

ఆ పరిచారిక వదనము మఱింత రాగభాసురంబాయెను. ఐనను, నిజభావోద్రేకమును లోలోన నడంచి మాఱుమాటాడక, ఆ పరిచారికుని వెంట నామె పోయెను.

ఔరంగజేబు స్వభావము నామె యెఱింగియుండెను. కావునసే ఆతనిపేరు వినినంతనే యా పరిచారిక భయభ్రాంతచిత్త యాయెను. మురాదున కపాయము వాటిల్లునని ఆమె యప్పుడే యనుమానించెను. మంచుఁడై స్వర్గసౌఖ్యము ననుభవించు నా దురదృష్టవంతుని వీడుట కామె మనసొప్పకుండెను. కాని, దైవసంకల్పము నెఱవేఱవలయును గదా.

ఔరంగజేబు శిబిరము కడు నిరాడంబరముగ నుండెను. మురాదు శిబిరమునందలి వైభవమును, భోగపరాయణత్వమును అందుఁ గానరాకుండెను. మురాదు శిబిరమునుండి యరుదెంచిన పరిచారిక కయ్యది స్వర్గమునుండి గాఢాంధకారబంధుర మందిరమున కరుదెంచినట్టు లుండెను. ఒక సామాన్య కంబళముపై నౌరంగజే బాసీనుఁడై యుండెను. పెద్ద గ్రంథములనుఁ జేతఁబూని పొడుగాటి నల్లని గడ్డములను గలిగియుండిన మౌల్వీలాతనిచుట్టు నుండిరి. వారిలో నౌరంగజేబు ప్రధానమత విషయములగుఱించి చర్చించుచుండెను. దినమెల్ల భయంకరసంగర మొనరించినవాఁడీ యౌరంగజేబేనా యనునట్టు లుండెను.

పరిచారిక యరుదెంచి యా ఫకీరునకు సవినయముగా సాష్టాంగము లొనరించెను. ఆతఁ డిట్లు లనెను—

"నీవు నమ్మకమైనదానవని భావించెదను."

"చిత్తము. ఏలినవారికి నాపై సభిమానము."

"నీవెల్లపుడు మా సోదరునిఁ గనిపట్టియుందువుగదా."

"చిత్తము: ఏలినవారు నాకట్టి యవకాశము ననుగ్రహించిరి."

"మంచిది. నాప్రాణముకంటె నాతనిప్రాణము మిగుల మహత్తరమైనది. ఈ విషయము నీవెఱుంగనిదికాదు. అల్లావారి దయచే మురాదు పాదుషా కాఁజాలెను. పాదుషావారు క్షేమముగనున్నగదా, మనవంటివారికిఁగూడ క్షేమము. మనమాటకేమి? మహమ్మదీయాన్వయమునకెల్ల మురాదు పూజ్యనీయుఁడు. మహమ్మదీయమతమునకాతఁ డాధారభూతుఁడు. నీవంటి గుణవంతురాలు మాసోదరుని క్షేమము నరయుచుండుట మాభాగ్యము. కాని ఎవ్వి డేప్రమాదము వాటిల్లునో యెఱుంగరాదు. దురాత్ము లెవ్వరైనను ఆతని ప్రాణము హరించుటకై పొంచి యుండవచ్చును. కాని, పరిచారికా! తమ్మునకుఁ బరిచర్యచేయు మిగిలిన బందీలనుగూడ విశ్వసింపవచ్చునా?"

"దేవా! అందఱివంటిదానను నేను. స్త్రీలకు మాత్సర్యము మెండు..."

"ఓసీ! సత్యము. ఇతరుల మంచిచెడ్డలు నీకు దెలియవందువా?"

"దేవా! విశ్వసింపఁదగినవారినే యేలినవారిచెంత నుండనిత్తుము. కాని, ఎవరిహృదయ మెట్టులుండునో నేఁ జెప్పఁగలనా?"

"నీవినయప్రవర్తనము ప్రశంసనీయము; నీస్వామిభక్తి యసాధారణమని చెప్పవలయు. కాని, నీ స్వామికై నీవు చేయఁగలకార్యమెద్ది?"

"అవసరమగునేని, నాప్రాణమునైన నర్పింపగలను."

"సెబాష్! మాసోదరుని గుఱించి నాకిఁక భయములేదు. నీవాతని యుండనుండు నంతకాలము నెట్టియపాయము ఘోరయనేరదు. మహాత్ము

డీయ సామ్రాజ్యము మతమునుగూడ నాతని మీఁదనే పూర్తిగ నాధారపడియున్నవని యెఱింగి మాసోదరునిఁ గనిపట్టుచుందుము. ప్రత్యక్షముగ నెట్టి ప్రమాదమును వాటిల్లకుండ మేము చూడఁగలము, కాని, పరోక్షమునఁ బ్రాపించు సంకటములను వారించుట మాకసాధ్యము. ఆబాధ్యత నీపై నున్నది. యుక్తాయుక్తముల నెఱింగినదానవు నీకు విశేషముగఁ జెప్పనక్కఱలేదు. అప్రమత్తతతోఁ గనిపట్టి యుండుము, పొమ్ము."

ఆపరిచారిక యౌరంగజేబు శిబిరమును వీడునరికిఁ జాల రాత్రి యాయెను. ప్రదేశమంతయు నంధకారమయమై యుండెను. దినమెల్ల యుద్ధమొనరించి మిక్కిలి బాధపడి యలసిసొలసి యున్న సైనికులు మైమఱచి హాయిగ నిద్రించుచుండిరి. మొగలాయీ శిబిరము కడు నిశ్శబ్దముగా నుండెను.

పరిచారిక మురాదు శిబిరమును సమీపించెను. శిబిరమును సమీపించిన తోడనే యామె మిక్కిలి కలవరపడెను. కారణమేమి? సకల వినోదములకును నాకరమై, సంతసోద్రేకజనిత కోలాహలమున కాస్పదమై యొప్పు నాశిబిరము శూన్యమందిరమువలె నిశ్శబ్దముగా నుండెను. ఆవైభవము, ఆవినోదము, ఆకోలాహలము నేమాయె? మురాదు శిబిరమిదియేనా? నాస్వామి యింత యాకస్మికముగా నిదురింపనేల?

అట్లు పరిపరివిధము లాపరిచారిక చింతించి, ఏమియు నెఱుంగఁజాలక, శిబిరముఁ జొచ్చెను. అచటఁ బరిచారిక లెవ్వరు లేరు. ఒక్కదీపము మాత్రము వెలుఁగుచుండెను. నవీనసార్వభౌము బిరుదాంకితుండైన యారసికాగ్రేసరసార్వభౌమునకు సౌఖ్యమొదగూర్చు వారకాంతలైన నచటఁ గానరాకుండిరి. మురాదు ఒక్కఁడే యొక మంచముపై నిద్రించుచుండెను. అతని యాకృతి బరికింప, గాఢనిద్రా

పరుఁడై యుండినటు లుండెను. సామాన్య పరిచారికయయ్యు నాకాంత తనహృదయము నాతని కర్పించి యుండెను. పతిభక్తి పరాయణయగు నిల్లాలివలె నామె యాషాజాడాను ప్రేమించెను. ఆకారణమున నాకాంత యాపురుషునిపై నమితానురాగముఁ గలిగియుండెను. దడదడలాడు హృదయము నొకింత పదిలపఱచికొని, యామె మురాదును డాసి యాతని వదనమును బరికించెను. అవదనము కళావిహీనమై యుండెను. శరీరముతో సంబంధము లేనియట్లు వాని శిరసు ఒక ప్రక్కకు నొరిగియుండెను. పరిచారిక యనుమానము ప్రబలతర మాయెను. పాపమాయబల ప్రకంపితహృదయయై గడగడ వడఁకుచు, మురాదు మస్తకమును దన యంకతలంబున నిడి పరికించెను. ఆతఁడు స్పృహతప్పి యుండెను. నిద్రకాదు. బింబసమానశోభాయమానము లగు నాతని యధరోష్ఠములు నురగలు గ్రక్కుచుండెను. అయ్యది మధురసముయొక్క ప్రభావము కానేరదు.

ఆపరిచారిక యవస్థ దుస్సహముగా నుండెను. ఆతొయ్యలి చయ్యన బోయి సుగంధబంధుర శీతలోదకముఁ దెచ్చి యావివర్ణవదనముపైఁ జల్లెను. కాని, ఆమె ప్రయత్నమంతయు వ్యర్థమాయెను. మురాదు సచేతనుఁడు గాకుండుటయేగాక, ఆతని వదనమింకను వన్నెదొఱంగి యుండెను. పరిచారిక హృదయాందోళన మధికమాయెను. దురదృష్ట వశమున షాజాడా విగతజీవుఁడాయెనేమో యనుభవముచే నామెహృదయము వికలమాయెను. కర్తవ్యమేమి? అట్టి మహాసంకటసమయమున వైద్యసాహాయ్య మవసరము. కాని చెంతనెవ్వరులేరే. ఆహా! ఎంత దురన్యాయము? చతుస్సముద్ర మధ్యస్థమహీమండలాధీశుండై దిగంత యశోవిశాలుఁడై వెలుఁగు షాజహాను సార్వభౌమునిపట్టి ఎట్టిదురవస్థకుఁ బాల్పడెను! ఛీ? వ్యర్థాలాపంబులఁ బ్రొద్దుపుచ్చిన, గార్యమేమి? బందీ యెవ్వతెయో మధురసమున విసముఁ గలిపియుండును. ఈనిమ్కల్మాను

చిత్తుఁడా మోసము నెఱుంగక త్రావియుండు. ఇట్టి పాపకార్యమున కుద్యమించిన రక్కసియెవ్వతెయో! ఎవ్వతెయైనను, దనకుఁ గలుగు లాభమేమి? కాదు. మహాత్ములెవ్వరో ప్రోత్సహించి యుందురు. ధనమున కాసించి, పాపకార్యమని వెనుదీయక, స్వామిద్రోహమని గమనింపక నొక్క యధమాత్మ యిట్టి యకార్య మొనరించెను.

పరిచారిక యీ తెఱంగున విలపించుచుండ, నడుగుల చప్పుడాయెను. ఆ యేతెంచువారెవ్వరు! తానొనరించిన రాక్షసకృత్యమెట్లు పరిణమించెనో కాంచి యానందింపవలయునని యారక్కసి యరుదెంచియుండునా! కాదు, కాదు. పరిచారిక మోమెత్తి పరికింపగనే, ఔరంగజేబు యొక్క గంభీరాకృతి గోచరించెను. తోడనే యాకాంత యులికిపడి నిలుచుండెను. ఔరంగజేబిట్టులనెను——

"అమితపానముచే సోదరుఁడిట్టి దురవస్థకుఁ బాల్పడియుండును. ఒకానొక రాజకీయము గుఱించి ప్రసంగింప నరుదెంచితిని. ఆ ఏమిది! నిండుచందురు నపహసించు మాయనుంగుసోదరుని వదనమిట్లు దైన్యముగ నుండనేల?"

అతఁడంత మురాదు వదనమును బరిశీలించి ఆతురముట్టిపడు స్వరమున మఱల నిట్టులనెను——

"సోదరుఁడు వ్యాధిగ్రస్తుఁడై యున్నవాఁడు. తగుచికిత్స చేయించినగాని యుపాయము సంభవించును. ఆలసించుట యవివేకము." అట్లు పలుకుచు నౌరంగజేబు రయమున నాశిబిరము వీడెను. పరిచారిక చిత్రమువలె నిశ్చేష్టితయాయెను.

అనతికాలమున నౌరంగజేబరుదెంచెను. ఆతనివెంట నలుగురు ముష్కరులుండిరి. వారేమియు మాటలాడక, ఇటునటుఁ బరికింపనైనఁ బరికింపక విగతజీవునివోలె బడియున్న మురాదును దమభుజములనెత్తుకొని పోయిరి. పాప మాపరిచారిక ప్రకంపితశరీరయై, ప్రకంపితహృదయయై ముక్తాఫల సదృశశోభాయమానఘర్మకణ విరా

జితాసనయై, దుర్భర చింతాపీడితస్వాంతయై, కరములుజోడించి, ఔరంగజేబుపాదములకుఁ బ్రణమిల్లి నిజహృదయ వేదనానుగుణ్యా రుద్ధ స్వరంబున నిట్లు కడుదైన్యముగఁ బ్రార్థించెను.

"దేవా! ఆ మహాసీయుని యుండ నన్నుఁగూడ నుండనింపుఁ. దయార్ద్రహృదయులై నా ప్రార్థన మన్నింపుఁడు."

ఔరంగజేబు ఒక్క క్షణమాత్రకాల మాలోచించి సమ్మతించెను. పరిచారిక శరవేగమున నా శిబిరము వీడి పరికించెను. సడగొండలం బోలు నాలుగు మత్తేభములు అలంకరింపఁబడి యుండెను. నాలుగు వందల మొగలాయీసైనికు లశ్వారూఢులై నిరీక్షించు చుండిరి. మురాదునుఁ గొంపోయిన వా రాతని నొక యంబారీయందుఁ బరుం డఁబెట్టిరి. ఔరంగజేబుయొక్క యనుజ్ఞ యగుటచే నా పరిచారిక యాతనిచెంత నాసీనయాయెను. తన సోదరున కెట్టి కొఱంతయు రానీక, సదుపాయముల నరయుచు, సర్వోపచారముల నొనరించుచుఁ గనిపట్టవలయునని యామె నౌరంగజేబు హెచ్చరించెను. ఆహా! ఏ మాసోదర వాత్సల్యము!

పరిచారికకు విషయ మపుడు తెల్లమాయెను. ఔరంగజే బొనరిం చిన మహామోసము వ్యక్తమాయెను. మురాదుపై నాతనికిఁ గల యభిమాన మెంతో స్పష్టమాయెను. ఫతేబాదు యుద్ధము ముగిసి నంతనే ఆ సోదరుని యవసరము తీఱిపోయెను. అతని పరిచారికలను బందీలను ఔరంగజేబు సుళువుగా వశపఱచికొనెను. ఒక్క పరిచారిక మాత్రము నిశ్చలముగ నుండెను. సమయమున కామె రంగమునుండి యెట్లు తొలగింపఁబడెనో గమనించియుంటిమి. ఆ పరిచారిక యౌరం గజేబు నాజ్ఞ ననుసరించి యాతని సాన్నిధ్యమునకుఁ బోయెగదా. ఆ సమయము, పానపాత్రము లాగిన బందీ తీవ్రమగు మత్తుమం దును మధురసమునందుఁ గలిపి యా దురదృష్టవంతుని నోటి

కందిచ్చెను. తత్ప్రభావముచే నాతఁడు తోడనే మూర్ఛాగతుఁడాయెను. ఆ క్షణముననే యాతఁడు మరణించిన నెంతయో బాగుండెడిది.

ఔరంగజేబు నాలుగు గజముల నాయత్తపఱచుటకుఁ గల కారణ మేమి? జనానీక మెఱుంగజాలని రహస్యస్థలములకు మురాదును బంపి వేయ వలయునని ఔరంగజేబు సమకట్టెను. ఆకారణమున, మురాదు ఏ యేనుఁగు నారోహించెనో తెలియకుండవలయునని యాతఁడు నాలుగింటి నాయత్తపఱచెను. పరిచారిక కూడ నంబారీయందుఁ గూర్చుండినంతనే యా దంతావళములు నాలుగు నాలుగువైపులఁ బ్రయాణమాయెను. ఒక్కొక్క దంతి వెనుక నూర్గురు రౌతులు పోయిరి.

మురాదుయొక్క దాసీజనులందఱు నౌరంగజేబునకు వశులై యుండిరిగదా. కాన, వారారహస్యమును బయల్పఱచువారుకారు. మురాదుపై మక్కువగల యొక్క పరిచారిక మాత్రము మిగిలి యుండెను. ఆకాంత తానొనరించిన మోసమును గ్రహించినపిమ్మట లోకమునఁ జాటునని యాతఁ డెఱింగియుండెను. కావున, దాని నెట్టులైనఁ గడతేర్పవలయును. కాని, మురాదుతో నేగుదునని యామెయే కోరుటచే, నప్రయత్నముగా సమస్యా పరిష్కారమాయెను. తన రహస్య 'మింక బయల్పడనేరదని యెంచి యాతఁ డామెనుఁ బో నిచ్చెను.

తన యవస్థకై పరిచారిక యణుమాత్రమైనను విచారింపలేదు. తన హృదయాధినాథుని గాంచు భాగ్య మబ్బెగదా యని యామె సంతసించెను. మురాదుయొక్క శిరమును దన యంకమున భద్రముగ నిడికొని తన పైటచెఱఁగుతో నాకాంతామణి వీవఁదొడంగెను. ఆహా! మురాదు ఎంతటి దురవస్థకుఁ బాల్పడెను! అఖండ భూమండలాధిపత్యము నపేక్షించిన యా పాదుషాపుత్రుఁ డెంతటి

దైన్యమునకుఁ బాల్పడెను! సామ్రాజ్యము పోయెను; రాజ్యము పోయెను; తుదకు స్వాతంత్ర్యమే పోయెను. ఆనందభాగ్యుఁడు తెలివొంది కనువిచ్చి పరికించునరికి, భయంకర గ్వాలియరు దుర్గమున బంధింపఁబడియుండెను. తన సార్వభౌమత్వము తుదకట్లు పరిణమించె నని యాతఁ డపుడు గ్రహించెను. పాదుషా నొనరింతునని భ్రమింపఁజేసి యింత దారుణమొనరించిన పురుషుఁడు ముందేమిచేయునో యెఱుంగరాదు. మురాదు ప్రాణమున కేక్షణమున భంగము కలుగునో యెఱుంగరాదు.

మురాదు దురవస్థ వర్ణింపనలవికాదు. యుద్ధానంతర మాతఁడు స్వర్గీయసౌఖ్యము ననుభవించుచుండెను. కనువిచ్చి చూచునంతలో నరకముఁబోలిన గ్వాలియరు దుర్గమునఁ ద్రోయఁబడెను. అధిక విషాదభరమ్మున నాతఁడు ఉస్సురని పెద్ద నిట్టూర్పువిడిచి యిట్లు విలపించెను—

"దైవమా! భయంకర క్రూరదానవులు నరవేషధారులై సంచరింతురని నేనింతదనుక నెఱుంగనైతి. ఎంత ఘోరము! ఎంత దారుణము! ఎంతద్రోహము!..."

అంతలో నాతనికిఁ బరిచారిక గోచరించెను. గ్రీష్మమునందలి పాంథునకుఁ బానీయమువలె, పేదకుఁ బెన్నిధివలె, రోగార్తునకు వైద్యునివలె వికలస్వాంతుఁడైన మురాదున కాయింతి గోచరించెను. తోడనే, కృతజ్ఞతాదైన్యవిచార సంతసము లుట్టిపడు స్వరంబున నాతఁ డిట్టులనెను—

"ఈ ప్రపంచమున నివసించువారలందఱు రక్కసులేయని యనికొంటి: నిన్నుఁ గాంచుటచే, సదయులగు మానవులుఁగూడ గొందఱుందురని తెలిసికొంటిని."

షఁతేబాదు యుద్ధసమాచారము ఆగ్రానగరవాసులకుఁ దెలియవచ్చెను. ఆ వార్త పిడుగువలెఁ దెలిసినంతనే జనులందఱు భయవిహ్వాలులైరి. యశోవంతుని పలాయనముచే వారి భయము ద్విగుణీకృతమాయెను.

ఝంఝూమారుత పీడిత పారావారమువలె రంగమహాలు ఘూర్ణిల్లఁ జొచ్చెను. రోషనారా జహానారాల స్వభావములను పరస్పర ద్వేష భావములను మనము గమనించియే యుంటిమి. ఔరంగజేబు శ్రేయ మరయు రోషనార మఱింత విజృంభించెను. జహానారాకు ఆమె ప్రవర్తనము దుస్సహమాయెను. ఆమెను తత్క్షణము బంధింపవలయు నని దారాకు జహానారా యుపదేశించెను. వారి గుట్టుమట్టులను రోష నారా యెప్పటికప్పుడు ఔరంగజేబునకుఁ దెలుపుచుండెను. అట్టి రోషనారాను తప్పక బంధింపవలసినదే. కాని, దారాకు అంతటి ధైర్యము లేకపోయెను. అట్టు లోసరించుటకు మాఱుగ నాతఁడు తన జనకుని చెంతకు బోయి యిట్లు పలికెను—

"నేనే రణరంగమునకుఁ బోవలయుననని నిశ్చయించితిని. నేను లేని సమయమున మీ రిందుండుట క్షేమకరముగాదు. కాశ్మీరము ఆరో గ్యసిలయము. మీ రాదేశమునకుఁ బోయి కొంతకాలము విశ్రమిం పుఁడు."

విచారపూరితమగు మందహాస మొనరించి షాజహాను సార్వభౌ ముఁ డిట్టులనెను—

"తనయా! కాలమునకై నిరీక్షించుచున్నవాఁడను. రాజమహాలు నయనగోచరముకాని ప్రదేశమున నుండజాలను. ప్రాణములు తొఱం

గునంతనే యీ బొందెను నాయర్ధాంగిచెంతకుఁ జేర్పుఁడు. ఇంతకంటె నా కేమియు వలదు. మీలో నెవ్వఁడు సార్వభౌముఁడైనను, ఈపాటి నా మనోరథము నెఱవేర్పకుండునా ?"

ఆ చెంతనున్న జహనారా గద్గదకంఠియై యిట్టులనెను—

"తండ్రీ ! ఔరంగజేబు సార్వభౌముఁడగునేని, నాగతియేమగునో ? ఐనను, నిన్నుమాత్రము వీడుదానఁగాను."

షాజహాను నయనములు ఆనందబాష్పవారిపూరితములాయెను.

ఔరంగజేబునుఁ దాకుటకై దారాసన్నాహము లొనరింపఁగడంగెను. యశవంతుఁ డావిధమున భంగపడి తనదేశమునకుఁ బోయెను. మిగిలిన రసపుత్ర వీరాగ్రేసరులు తమతమ సైన్యములతో నాగ్రానగరముచుట్టునుఁ గడియముఁ గట్టియుండిరి. ఇనుపకవచమునుఁ బోలిన యీ మహాసైన్యమును భేదించుట యౌరంగజేబునకైనను గష్టసాధ్యము. మఱియుఁ నాతఁ డెంత రహస్యముగ నుంచినను, మురాదు గోచరింపకుండుటచే నాతని సైన్యములు తహతహపడి, మతిచెడి, మిక్కిలి యల్లరిచేయఁ దొడంగెను. వారి నెట్లులైనను. శాంతిపఱుపకుండ నౌరంగజేబు ఆగ్రానగరముపై బోఁజాలఁడు. కాని, ఆగ్రానగరమును సమీపింపకముందే యాతనికి బుద్ధి సెప్పవలయునని యెంచి దారా యుద్ధసన్నద్ధుఁడాయెను. సన్నాహములన్నియు సమకూడినపిమ్మట నాతఁడు తన కుమారుఁడగు లాల్జీనిఁ జీరి యిట్లనెను—

"లాల్జీ ! సూజాను అడ్డగించుటకై జయసింహుఁడు పోయియున్నాఁడు. నీవు తత్క్షణ మైదువేల సైన్యముతో నేగి యాతనికి సాహాయ్య మొనరింపుము."

అనేక కారణములచే నాగ్రా నగరము వీడుటకు మనసొప్పని యా కుమారుఁ డిట్టులనెను—

"తండ్రీ ! దుర్గసంరక్షణభారము నెవ్వారి కొసంగవలయును ?"

"నేనా విషయ మాలోచింతును. నీవు పొమ్ము."

జనకుని యాజ్ఞను శిరమునఁదాల్చి, సెలవుఁ గైకొని, శాలీష రాయునిఁగాంచి, తన సమాచారము నెఱింగించెను. రాయఁడిట్టు లనెను—

"ఔరంగజేబుతో రణ మాచరింపవలయునని నాచిత్త మెంతయు తత్తరపడుచున్నది."

"నీవు రణరంగమునకుఁ గాంచుటయే కల్ల."

రాయఁడు విస్మయాకులిత చిత్తుఁడై యిట్టులనెను—

"అట్టులననేల? నేను నీ యంగరక్షకుఁడను గానా? నీడవలె నీవెంట నెల్లప్పుడు నే నుండవలయును."

"మిత్రమా! గమనింపుము. నేనేగాక మదీయ జనకుఁడును ఆగ్రా నగరము వీఁడువాఁడు. ఇఁక నిందు మిగిలియుండువారిలో మిత్రు లెవ్వరో శత్రులెవ్వరో యెఱుంగరాదు. రంగమహాలునందే యుండి మన నాశనముఁ దలపెట్టి కుట్ర లాచరించువా రున్నారని నీ వెఱింగియే యున్నావు. జహానారా యొక్క తెయే మన శ్రేయ మపేక్షించును. కావున, నీవంటి విశ్వాసపాత్రు లిచట నుండుట మిక్కిలి యవసరము."

"ఆర్యా! నీ విశ్వాసమునకుఁ బాత్రుఁడనగుటచే ధన్యుఁడనైతి. కాని."

"ఇఁక "గాని" యనుట కవకాశము లేదు. నీ విచటనే యుండి, వైరి రహస్యముల నెల్లఁ గనిపట్టి మాకు రహస్యముగా సర్వము నెఱింగింపవలయును."

"ఏమైనను నిన్ను వీడియుండఁజాలను."

"మిత్రమా! కార్యాచరణ మొనరింపవలసిన యవసరమున నిట్లు ఛలము వహింపరాదు. మఱియొక ప్రధానవిషయమును గమనింప

వైతివి. గుల్బహారు నింకను నరయఁజాలమైతిమి. బీగము మహాలు నందున్న సన్న్యాసిని క్షేమమునకుఁ గొఱంత రానీయరాదు. మేము మఱల నాగ్రా నగరమున కెప్పు డరుదేరుదుమో చెప్పఁజాలము. ఈలోన, భాగ్యవశమున నీవు గుల్బహారును గాంతువేని, సన్న్యాసినితోఁబాటు మీ రిరువురును మీ స్వదేశమునకుఁ బోవచ్చును."

రాయఁడు నిజభావనాప్రపంచమున మునింగియుండనిచో, లాల్జీ దురంత సంతాప తప్తహృదయుఁడై యుండెనని గ్రహించియే యుండును. దారా కుమారుఁ డెంత నిగ్రహింపఁ బ్రయత్నించినను, ఆ మనోహరాకారుని మధుర మందహాస విరాజమానసుందరాననము తద్విచారముచే వెల్లవాఱెను. రాయఁ డిట్లు ప్రశ్నించెను—

"ఆర్యా! కానిమ్ము. కాని, నేనొనరింపవలసిన కార్యము లెవ్వి?"

"నీవనుదిన మొనరించునవే. నేఁటినుండియు నీవు పాదుషావారికిని జహనారాకును అంగరక్షకుఁడవు. తదుచితముగ మెలంగుము."

"నే నెవ్వరి యాజ్ఞలను నిర్వర్తింపవలయును?"

"పాదుషావారుగాని, షాజాడీ జహనారాగాని చేయు నాజ్ఞల ననుసరించి సంచరింపుము. ఇతర విషయములందు నీ కెయ్యది సమంజసమని తోచునో యట్టు లొనరింపుము."

"నీ ప్రయాణ మెప్పుడు?"

"ప్రయాణమా! ఇప్పుడే. ఆలసించుటకవకాశము లేదు. మిత్రమా! చెప్పమఱచితి. మిగుల ముఖ్యము. కొందఱు కుటిలాత్ములున్నారు. వారినిఁ గడుజాగరూకతతోఁ గనిపెట్టవలయును. పరాత్పరుఁడు నీకు దోడ్పడుగాక!

లాల్జీ వెడలెను. ఆసకలసద్గుణ విరాజితుండు నయనపథమునుండి తొలంగువఱకును జూచిచూచి, నిజమనోవ్యథాభరమ్మున నొక నిట్టూర్పువిడచి రాయఁడిట్లు చింతించెను.

"ఆహా! ఎట్టిదుర్ముహూర్తమున నాగ్రానగరమున కేతెంచితినో గాని, నాచిత్తము శాంతియెట్టిదో యెఱుంగకున్నది. అగ్నిగుండముం బొచ్చినపగిది నాయొడలు దహించుకొని పోవుచున్నది. ఈనగరమునకు గంపెడాసతో నరుదెంచితి! చెప్పరాని నికృష్టావస్థకుం బాల్పడితి. ప్రాక్తనజన్మ సుకృతంబున నోయన, రాజసన్మానముం గాంచి ధన్యుడనైతి. మదీయ చిత్తాపహారణ మొనరించిన యాసొగసులాడి గుల్బహారు పొందుంగూడ నందఁజాలుదునేని, నాజన్మము సార్థకమగునని గర్వించియుంటిని. దైవమెంతలోఁ బ్రతికూలుఁడాయెను! ఔరంగజేబు ప్రప్రథమముననే మహావిజయముం గాంచి గండుమీఱియున్నవాఁడు. ఇఁకముందేమి కానున్నదో యెఱుంగరాదు. నాగతియేమి కావలయును! నేను దారాపక్షపాతినిగదా. ఏక్షణమున నాకంఠము తెగునో చెప్పఁజాలను. ఏముహూర్తమున గుల్బహారును గంటినో గాని, ఆముహూర్తమునుండియు విపత్పరంపరలు ప్రారంభమాయెను. ఆసుందరి వదనసందర్శనావసరసంజనితదావానల మింతటితో నంతరించునట్లు కాన్పింపదు!!

రాయఁడట్లు విలపించుచుండ, నావలగొప్ప సందడియాయెను. ఎట్టియుపద్రవము వాటిల్లెనోయని యెల్లరు సంక్షుభిత మనస్కులై తత్తరపాటునఁ బరువెత్తిపోయిరి. అధికారభారధురంధరుఁడగు రాయఁడును రయమునఁబోయెను.

రాయనిపీడిన లాల్జీ తనశయ్యాగారమునకుఁ బోయెను. వీరభట్టవేషముననున్న మోతియాయొక కుర్చీపై నిద్రించుచుండెను. రాత్రియెల్ల భయంకరకార్యసాధనాయత్తచిత్తయై కడు డస్సియుండుటచే నాకాంతామణి దారాకుమారునిరాక నెఱుంగక హాయిగా నిద్రించుచుండెను. మందహాసనిలయమగు నాసుందరాననము నట్టె విలకించి, లాల్జీ ముద్దాడెను.

తోడనే, మోతియా దిగ్గున మేల్కాంచి, వీరపురుషోచితముగా రోషభీషణాకృతిఁదాల్చి, విద్యుద్వేగమున దనఖడ్గము నూడఁదీసెను. అంతలో నిజహృదయాధినాథుని మనోహరాననము సుధాకరబింబము వలెఁదోప, నవ్వుచు, "నీవా" యని సమాధాన పూర్వకముగా మోతియా ప్రశ్నించెను.

"సుందరీ! అన్యులకింతటి సాహసమా!"

ఆపలుకులను పాటింపక, తత్తరపాటున మోతియా యిట్లు ప్రశ్నించెను—

"ఆర్యా! నీవదనము విచారాక్రాంతమై యున్నది. కారణమేమి?"

"నిన్ను వీడిపోవలయు. నాకు సంతస మెట్టులుండును."

"వీడుదువా! ఎందుబోయెదవు! నీయభిప్రాయమేమి!"

అట్లు తత్తరపాటునఁ బ్రశ్నించు మోతియాతో దారాకుమారుఁ డిట్లు పలికెను.

"జనకునియాజ్ఞ, రణరంగమునకుఁ బోవలయు!"

"అట్టులనా. వీరాన్వయంబునఁ బ్రభవించితివి. నీతాత యశోవంతుఁడగు వీరాగ్రేసరుడు. జనకుడు వీరపురుషుఁడు. నీవో! మహావీరుఁడవు. సంగరము మీకొక సామాన్యధర్మము. అంతమాత్రమున కింతవంతయేల!"

"మొగలాయీవంశ నిర్మాతయగు బేబరువంశజునకు శస్త్రజీవనమే తగియున్నది. కానిఁ నిన్ను వీడవలయునని మాత్రము చింతించు వాఁడను!"

"ఏమీ! వీడవలయునా! ఎవ్వరిని! ఏల!"

"మీయందఱను!"

"నన్నుదప్ప. ఔను, నిక్కువము. నీవెందున్న నేను నందుండ వలయును. అట్లు కాదేని, ఈపురుషవేష మేల? పుటియు, వెలి

పెఱుంగని తురుష్కనారీగర్భమున జనించిన నేను యుద్ధమన్న వెను దీయుదునా ?"

"సుందరీ! తొందరపడకుము. శాలీవరాయఁడుగూడ నిట్టులే తీవ్రముగఁ బలికెను. కాని, పరిస్థితులను విశదపఱచినంతనే యాతఁ డాగ్రానగరమున నుండుటకు సమ్మతించెను."

"మీరు తండ్రికుమారు లిర్వురును రణరంగమున కేగునపుడు రాయఁ డిచట నుండుటయే క్షేమకరము—"

మోతీయాను వారించి, మందస్మితవదనారవిందుఁడై లాల్జీ యిట్టు లనెను—

"నీవుగూడ నిచట నుండుటెంతయు వాంఛనీయము, క్షేమకరము, ఆవశ్యకము."

"ఆర్యా! నీకు సహస్రవందనము లర్పింతును, అట్టు లాజ్ఞాపింప కుము. నీతోడిదే నాలోకము. అన్యథా పలుకవలదు."

"యుక్తాయుక్తములను విచారింపుము. దురాచారపరులగు మన వైరుల మాయలను నీవు కనిపట్టఁగలవు."

"రంగమహాలునందు డులాలీయును, బాహ్యప్రదేశమున శాలీవ రాయఁడును సహస్రనయనములతో సంచరించుచుండ, నింకను భయమా ?"

"మోతీ! నుదుట వ్రాసిన వ్రాత యెటులున్నదో యట్లు కావ లయు, కాక తప్పదు. తద్రహస్యమును మానవుఁడు ముందుగా నరయఁ జాలఁడు. కాని, మనము ఆగ్రానగరమునకుఁ దిరిగి రానేరమని తోఁచు చున్నది."

"అట్టు లాడరాదు. కొలఁది యెఱుంగక మింట కెగురు వైరుల మదమడంచి సుస్థిరవిజయలక్ష్మీసమేతుఁడవై యచిరకాలమున నరుదేరఁ గలవు."

"ప్రథమ సంగ్రామమున నౌరంగజేబు విజయుఁడాయెను. సమర సమాచారముతోఁ బాటు మురాదు ఆకస్మికముగా మాయమాయె ననియు వింటిమి. అదృష్టదేవత యౌరంగజేబునే వరించినట్లు కాన్పిం చెడిని. మన దురదృష్టవశమున మనము కూడ నా క్రూరాత్ముని వాతఁ బడుదుమేని, మనకును మురాదుగతియే పట్టునేమో."

"నేను గూడఁ బాల్గొందును."

"మోతీ! నీవు బందీవి కావచ్చును. అప్పు——?"

"ఆర్యా! ఈకై దువున్న ప్రయోజనమేమి? పరిస్థితులు చేయి మించునపుడు ఈ తురుష్క బాలిక ఈ ఖడ్గముతో నిజహృదయ విచ్ఛేదనకార్య మొనరింపఁగలదు."

"కోమలీ! మనము వారికిఁ జిక్కుదుమేని, శిరచ్ఛేదనము తప్పదు సుమా."

"తలవరి రెండుశిరముల నొక్కసారియే త్రుంపవలసియుండును. కాని, రాజకుమారా! ఇట్టి యసంబద్ధ సంభాషణ మొనరించుచు, గాలహరణ మొనరించుట పాడియగునా? నీకు జయము తథ్యము. పూజ్యుఁడగు నీ జనకుఁడు పాదుషావారి సింహాసనము నారోహిం చును. ఆతని యనంతరము నీవు తత్సింహాసనాధిష్ఠుఁడవై కీర్తి సాంద్రుఁడవు కాఁగలవు. కావున, ఈ యనుచితవచనములఁ జాలించి కదనమునకుఁ గడంగుదము. లెమ్ము."

లాల్జీ నిట్టూర్పు విడిచి, స్వరము కంపింప నిట్టు లనెను.

"మోతీ! మొగలాయీవంశ చారిత్రమును నీ వెఱుంగవు. కా నిమ్ము. విధివిధానమనివార్యము. ఏమైన నేమి, నీవు సిద్ధముగ నుం డుము. మనము రెండు గంటలలో బయలుదేఱవలయును."

"ఆర్యా! రెండు గంటలేల? ఈక్షణముననే రాఁగలను."

లాల్జీ విచారాక్రాంతచిత్తుఁడై, యిట్లు చింతించెను——

"అహా! ఈబాలిక యనురాగ మనన్యసామాన్యము, నిర్మలము, నిశ్చలము. ఈ పరమసాధ్విని నేనెట్లు సుఖపెట్టగలనో తెలియకున్నది. దైవమా! నేను కడు దురదృష్టవంతుఁడను. నేను సుఖపడఁజాలను: ఒకరిని సుఖపెట్టఁజాలను."

పాదుషావారి ప్రియపౌత్రునకు సంభవించిన యాపదయేమి? ఆతని మనస్తాపమునకుఁ గారణమేమి?

౧౬.

మార్పు

ఆగ్రానగరము పూర్తిగ మాఱిపోయెను. ఔరంగజేబును బరాజితు నొనరించుటకై దారా శతసహస్రసైన్యముతోఁ బోయెను. కొంత ఫిరంగిదళముకూడ నాతని వెంటనుండెను. జయసింహుఁడును లాజ్జీ యును సార్వభౌముని రెండవకుమారుఁడగు సుజాను వారించుటకై వెడలియుండిరి. వారితోఁబాటు రాజధానియొక్క శోభయు నంతరించెను. నగరజనులకు నోరు తెఱచి మాటాడుటకునైన సాహసము చాలకుండెను. భయంకర యుద్ధపరిణామ మెట్లు లుండునోయని జను లెల్లరు విహ్వలచిత్తులై నిరీక్షించుచుండిరి.

మొగలాయీ సామ్రాజ్యమునకేగాక, ప్రపంచమునకెల్ల రాజధాని యనఁదగు నా మహానగరమునందలి వర్తకవ్యాపారములు పూర్తిగాఁ గట్టువడెను. కోటీశ్వరులగు వణిగ్రాజులు బెగడువడి నగరమును వీడిరి. వీడఁగా మిగిలియుండిన వ్యాపారస్థులు నివాంధముల వగిది తమ తమ ధనాగారములం దణగియుండిరి. నానాదేశాగతజనాసీకముచే నిరంతరము ఘూర్ణిల్లు మేటిపట్టణము శూన్యనగరమువలెఁ గడు నిశ్శబ్దముగా నుండెను. సముద్రకెరటములవలె నెడతెగక

సంచరించు పౌరజనుల కోలాహలముచే నిరంతరముఁ గళకళలాడు నాగ్రానగరము నిర్జనారణ్యప్రాయముగా నుండెను. విచార మెఱుంగక సౌఖ్యముల నోలలాడు నమీరులు ఉమ్రావులు మొదలగు భోగపరాయణులు సాయుధులై రణమొనరింపఁబోయిరి. అందు గొందఱు దారాపక్షము; కొందఱు ఔరంగజేబు పక్షము. ఏపక్షమైనను నగరమునందలి ప్రముఖులందఱు నగరమునువీడిరి. ఇంతకాలము విచారమెట్టిదో యెఱుంగక హాయిగానుండిన పౌరులు భయభ్రాంతచిత్తులైరి. దివ్యకాంతి ప్రభాదీపితంబగు తాజమహాలునుగాంచి, సకలసద్గుణసంశోభితయగు నమ్మహారాణి మరణించుటతోడనే తమసౌఖ్య మంతరించెనని జనులు విలపింపజొచ్చిరి. ఆగ్రానగరరాజ్యము విషాదమేఘావృతమై, అచేతనమై, జీవరహితమై యుండెను.

నగరమువలెనే దుర్గముకూడఁ జిన్నవోయెను. ఆజీముఖాను అను నాయకుఁడు దుర్గమును సంరక్షించుచుండెను. ఆతనియధీనముననున్న సైనికు లల్పసంఖ్యాకులు. శాలీవరాయి యధీనమున నుండవలసిన వేయిమంది రసపుత్రసైనికులు ఎప్పటియట్లు యమునానదీతీరమున విడిసియుండిరి. ఆసైన్యమున కాతఁడు పేరునకు మాత్రము దళవాయి. వారిప్రవర్తనము విపరీతమాయెను. రాయుని యధికారము వారింకను ధిక్కరింపలేదు. కాని, వారిని నమ్మరాదని మాత్ర మాతఁడు గ్రహించెను. సమరమున విజయ మెవ్వనికిఁ బ్రాపింపఁగలదో వాని పక్షమున నుండుట కాసైనికులు సంసిద్ధులై యుండిరి. వారిప్రవర్తనము తదనుగుణముగా నుండెను. రాయఁ డాకారణమున భీతచేతస్కుఁ డాయెను. తానొనరింపవలసిన కార్యమెద్దియో యెఱుంగనేరక ఆతఁడు విహ్వలచిత్తుఁడాయెను. లాల్జీ మోతియా గుల్బహారు లెవ్వరు లేకుండుటచే నాతనియవస్థ మఱింత నికృష్టమాయెను, దుస్సహమాయెను. ద్వాల్లిటి మిత్రులగు హింగనుపండేజీలైనను గోచరింపకుండిరి. రాయఁడు

వారియుడంత మెఱుంగడు. కావున వారాకస్మికముగా నేలయంతరింప వలయునని యాతఁడు విచారింపఁ దొడంగెను.

బేగము మహాలుకూడ జీవరహితముగా నుండెను. పాదుషావారు శయ్యాకంటియుండిరి. పితృసేవైకపరాయణయగు జహానారా యాతనిని నిరంతరముఁ గనిపట్టి సర్వోపచారము లొనరించుచుండెను. పరిచారికలెవ్వరు నెలుగెత్తిమాటాడక కేవలము బొమ్మలవలెఁ దిరుగాడుచుండిరి. అచటి పరిస్థితులను బరికింప నొక మూగనాటకమువలె నుండెను.

జహానారా యాతెఱంగునఁ బితృసేవాపరతంత్రయై యుండిన కారణమున, రోషనారా పూర్తిగా విజృంభించెను. పాదుషా దుర్బలుఁడు అస్వతంత్రుఁడు, వ్యాధిగ్రస్తుఁడు. దారా లాల్జీలు రణరంగములకుఁ బోయిరి. జహానారా యన్యమనస్కయై యుండెను. అంతకంటె రోషనారా కేమికావలయును? దారా యాగ్రానగరమును తిరిగిచూడఁ డనియు, ఔరంగజేబే సార్వభౌమ బిరుదాంకితుండగుననియు, నామె నిర్భయముగా బహిరంగముగాఁ బలుకనారంభించెను.

దులాలీయంత జహానారాచెంతకుఁబోయి యిట్లులనెను.

"కుమారీ! ఇఁక నేనిచట నుండరాదు. పోయివచ్చెదను"

జహానారా హృదయము బెగడొందెను. ఆమె యవస్థ కడుదుస్సహముగా నుండెను. దారా లాల్జీలు లేకున్నను దులాలీయైన నుండె గదాయని యామె యొకింత ధైర్యముగా నుండెను. కావున, తనజనకుఁ డట్టి స్థితియందుండునపుడు తమ్మువీడుట పాడిగాదని జహానారా పలికెను. దులాలీ యిట్లు బదులాడెను.

"కుమారీ! ఆగ్రానగరమును వీడిపోవుదాననుగాని ఈబేగము మహాలునకు వెలిగానుండినచో నేను దారాకు నెక్కుడు సాహాయ్య.

మొనరింపఁగలనని విశ్వసింతును!"

"జనకున కెఱింగింతునా"

"వలదు, వలదు, అధికరోగార్తుఁడై యుండు మహారాజును మఱియు బాధింపనేల! అవకాశము చిక్కినపుడు నేనుమగుడ సరుదెంచెదను!"

జహానారా యిఁకఁగాదనక సమ్మతించెను. ఆమెకొజ్జాగనీ యరు దెంచి ప్రయాణసన్నాహము లొనరించెను. ఆసాయంకాలమే దులారీ బీగముమహాలునుండి వెడలెను.

శాలీమరాయఁ డొక్కనాఁడు ఛాయామాత్రద్వితీయుఁడై తన మందిరమునఁ గూర్చుండెను. అతనిచిత్తము వివిధత్రీవాలోచనలచేఁ గ్రాగుచుండెను. అందొకటి గుల్బహారుయొక్క ఆకస్మికనిర్గమనము. ఎంతప్రయత్నించినను, ఆమెజాడయణుమాత్రము తెలియకుండెను. ఆలావణ్యవతి సజీవియైయుండునా! ఛీ, సుజనరక్షణాపరతంత్రుఁడగు పరాత్పరుఁ డట్టిసుగుణరాసి కపాయము గలుగనిచ్చునా! ఐన, నింతకాల మాబాల యెందుండును!

రాయఁ డా తెఱంగున నాలోచనాపరతంత్రుఁడై యుండ, నామం దిరద్వారమున నొకింతశబ్దమాయెను. సూర్యుఁడు చాలాకాలము క్రిందటనే యస్తమించెను. లోక మంధకారబంధురమై యుండెను. రాయునియాలోచనకు భంగము కలుగునో యనునట్లు వాతావరణము నిశ్శబ్దముగానుండెను. ఆయువకుని గదియందొక క్రొవ్వత్తిమా త్రము వెలుంగుచుండెను. రాయఁడులికిపడి తలుపువంకజూడ, నొక స్త్రీగోచరించెను. ఆతనికలవరము ద్విగుణమాయెను. అంతలో నా వనిత రాయునిసమీపించెను. ఆమె . దులారీయనిగ్రహించి యాతఁడు విస్మయానందపరవశుఁడాయెను. ఆమె యిట్టులనెను—

"కుమారా! నేనుబీగము మహాలువీడివచ్చితిని. అందడగియున్న ప్రయోజనములేదు. ఈవలనుండియే మనకు సాధ్యమగు సాహా

య్యము నొనరింపవచ్చును?"

"మంచిపనిచేసితివి. ఏకాకినై, మిత్రరహితుఁడనై, యేమిచేయుట కును దోపక బాధపడుచుంటిని. నాకిఁక నీసాహాయ్యలాభము చేకూరెను. కాని, మనకిప్పుడు కర్తవ్యమేమి!"

"దురాత్ముల బారినుండి గుల్బహారును దప్పించుట ప్రధాన కర్తవ్యము."

"గుల్బహారునుదప్పించుటయా! నీకా మెయునికి తెలియునా యేమి?"

"నేనింతకాలము రంగమహాలునందుండి కండ్లుచెవులు మూసికొని యుంటిననుకొందువా!"

"లేదు, లేదు. కాని, యోధపురమునందుగదా యున్నది!"

"వట్టియబద్ధము. యశవంతుఁ డట్టులేల పలికెనో తెలియకున్నది."

"ఆయుత్తరదేశస్థుఁడు తనకుఁదెలియుననియు వలయు ధనమొసంగినచో నారహస్యమును దెల్పెదననియు నాతోఁ బలికెను!"

"వాఁడెవఁడు!"

"నాతోఁ గాశీనగరమునుండి యరుదెంచిన పండేజీ."

"వాఁడా? తెలిసినది. వాఁ డిపుడెం దున్నాఁడు?"

"కొన్నిదినములనుండియు వాఁడు కాన్పించుటలేదు. వానితోఁ బాటు వాని మిత్రుఁడు హింగనుఖాను గూడ నప్పుడే మాయ మయ్యెను. కారణము తెలియదు."

"లాల్జీని బ్రశ్నింపలేకపోతివా?"

"అడిగితిని, కాని, ఏమియుఁ బలుకలేదు."

"వారేమైరో నీవే యరయఁ బ్రయత్నింపలేకపోయితివా?"

"ప్రయత్నించితిని. ఖాను గృహమునకుఁ బోయి వానిసేవకు నరసితిని. వాఁడు సహితమేమియు నెఱుంగఁడట. ఒకనాఁడు సూర్యాస్తమయసమయమున నొక సుందరాంగియగు వారకాంతను గొని

రమ్మని వానిని ఖాను పంపెనట—"

"వాని కంత ధన మెక్కడిది?"

"మహమ్మదీయ యువకుఁ డెవ్వఁడో యరుదెంచి పలయు ధనము నొసంగెనట. మంచి ఫలహారములను ఘనమైన సారాయిని సేవకుఁడు ముందుగ గొని తెచ్చెను. వాఁడు మగుడఁబోయి, పణ్యాంగనతో నరుదెంచుసరికి, నాగది యంధకారమయమై యుండెను. అం దెవ్వరును లేరు. గదియందలి సామానులు తమ తమ స్థానములు తప్పి క్రిందిమీఁదులై యుండెను. ప్రదేశ మంతయు రక్తసిక్తమైయుండెను. అంతయు భయంకరమగు నింద్రజాలమువలె గోచరించెనని ఆ సేవకుఁడు వర్ణించెను."

"ఆ ఉత్తరదేశస్థుఁడు గూడ మొదట నం దుండెనా?"

"ఉండెనట."

ఒక్కక్షణ మాలోచించి, దులాలీ యిట్లు లనెను—

"ఆ మహమ్మదీయ యువకుఁడు మోతియా కావలయును."

రాయఁడు విస్మయపరవశుఁ డాయెను—

"మోతియా! మోతియాకుఁ బనియేమి?"

"తప్పక మోతియాయే. ఆ దురాత్ముల రహస్యము నరసి పట్టి బంధించుటకై యా చిన్నది పురుషరూపమునఁ బోయి యుండును. తత్పరిసరముననే దారా కుమారుఁడు పొంచి యుండును—"

"ఆ రహస్యమును నాకేల నెఱింగింప లేదు?"

"అదియే రాజచిత్తము. కారణముకూడ నుండవచ్చును. ఆకస్మికముగా గుల్బహారు దివ్యస్వరూపమును నీయెదుట నుంచి, నిన్ను విస్మయానందసాగరమున ముంచివేయవలయునని యాతఁడు తలంచి యుండవచ్చును."

ఆ సమాధానము రాయనకు రుచింపలేదు. గుల్బహారు నామము

వినినంతనే యా సుందరి యాతని మనోనయనమునకు గోచరించెను. అతఁ డాలోచనాపరుఁడై యనంతర మిట్లు ప్రశ్నించెను—

"గుల్బహారు ఎందున్నదో నీ వెఱుంగుదువా?"

"బీగము మహాలునం దుండి యనేక రహస్యముల గనిపట్టితిని. అం దిది యొకటి. రోషనారాయే యా బాలికను ఎందో దాచి యున్నదని నేను విశ్వసింతును."

"రోషనారా! రోషనారాయేనా? అవసరమేమి?"

"అవసరమా? జహానారాపైఁ గల క్రోధభావముచే నట్లు లొనరించి యుండును. ఇతరకారణములు గూడ నుండును."

"దారుణము! పాప మాగోల యెంత గుందుచున్నదో—తల్లీ! మన ముపేక్షింపరాదు—"

"కుమారా! తీవ్రపడకుము."

"తల్లీ! నా తీవ్రపాటును సైరింపుము."

"గుల్బహారు ఎందు దాగియున్నదో యింకను బాగుగాఁ దెలియ లేదు. రోషనారా యొక్క బందీ నొక్కతెను వశపఱచుకొంటిని. అది నా కీసమాచారమును దెల్పెను."

"నీ వెఱుంగు సమాచార మెద్దియో సత్వర మెఱింగింపుము. మానస ముద్విగ్నమౌచున్నది."

"నీ సంతకముగల దొంగజాబును జూచి, మాయాపరికల్పితమని యెరయఁజాలక, గుల్బహారు ఫతేమాను వెంబడించి దుర్గమును రహస్యముగా వీడెనట."

రాయుఁడు రోషకషాయతాక్షుఁ డాయెను—

"హా! ఉత్తరమా? నా సంతకమా? ఎంత మోసము! ఎంత దారుణము!"

"కుమారా! శాంతింపుము. నీ కెద్దియో గొప్ప విపత్తు సంభవించె

ననియు, నీవు వెంటనే పోయి యాతనిఁ గాంచవలయు ననియు నందు వ్రాసి యుండెను."

"దారుణము! దారుణము!"

"ఉత్తరమును విశ్వసించి గుల్బహారు దుర్గమును వీడునంతనే పట్టి, బంధించి, తన చెంతకుఁ గొనిరావలయునని తన సేవకులను మురాదు నియోగించెను. గుల్బహారును వివాహ మాడవలయునని యాతని రోషనారా ప్రోత్సహించినదయ్యు నాబాలిక యా మూర్ఖునకుఁ జిక్కరాదని యామె సంకల్పించెను. కాని, తన యభిప్రాయమును మురాదున కెఱింగింపక, వాని మనుష్యులకుఁ దెలియకుండ రోషనారా తన సేవకులను వేఱొక స్థలమున నిలిపెను. గుల్బహారు మురాదు మనుష్యులకుఁ జిక్కనేని, వారిపైఁబడి యా బాలికను దన చెంతకుఁ గొని రావలయునని రోషనారా తన సేవకుల నాజ్ఞాపించెను. అనంతరము జరిగిన చిత్రకథ మనకుఁ గరతలామలకము."

"ఎంత విపరీతము! సోదరునియెడఁ గూడ మిథ్యాప్రవర్తన మేనా?"

"మురాదు జహానారాల సేవకులు గుల్బహారునకుగాఁ బోరాడు చుండ, మే మాబాలికను సంగ్రహించితిమి. కాని, మే మెవ్వరమో యెఱయఁజాలక భయవిహ్వాలయై బాలిక మమ్ముఁ దప్పించుకొని పాఱిపోయెను. కావున, నా కన్నియ తప్పక రోషనారా సేవకులకుఁ జిక్కియుండును."

"రోషనారా బందీ యేమన్నది?"

"అంతకంటె నధిక మెఱుంగదు."

"ఎంత దురదృష్టము! గుల్బహారు మిమ్ములను దప్పించుకొని పాఱుట చాల పొరపాటు."

"మా చెంతనే యున్నను బ్రయోజనము లేదు. రక్కసులఁబోలు

నా మనస్సునకు నమ్మకము గలదు. గుల్బహారును గొని పోఁగలరు. మేము నిరాశాహతులము.”

శాయిస్తాఖాను క్రోధఘూర్ణితవదనుఁ డాయెను. తా నాసమయమున నచట నుండినచో నా దురాత్ములను ముక్కముక్కలుగఁ జెక్కియైన గుల్బహారును రక్షించి యుండునని యాతఁడు చింతించెను. మురాదు నాజ్ఞాపాలనకై పట్టరాని యాగ్రహము, గుల్బహారు స్థితి దలంచి యుత్కంఠాపూరితమైన నాతని చిత్తమును గలంచివైచెను. తుద కాతఁడు హృదయావేదనము నడంచికొని తా నొనరింపవలసిన కర్తవ్యమును గ్రహించెను. జహనారాబీ యిట్లు పలికెను—

“రోషనారాయే మన గుల్బహారును మన కందరాని నిగూఢస్థలమున నెందో దాచియున్నదని విశ్వసింతును. దారా లాల్జీలు లేరు గదా. జహానారా ప్రతీకార మొనరింపనేరదు. ఇఁక మనమే ప్రతిక్రియ నొనరింపవలయును. కుమారా! రోషనారాకన్యాపహరణ మొనరించు నప్పుడు మనము మాత్రమేల అన్యథా ప్రవర్తింపవలయును? మనకు నదియే సాధనము.”

౧౭

ఆశావిచ్ఛిత్తి

దారా యాశలన్నియు నడుగంటెను. ఔరంగజేబు నాతఁడు మహాసంరంభముతో నెదిర్చెను. ప్రయోజనమేమి! ఆగ్రానగరమునకు ముప్పది మైళ్ళదూరమున సమఘరు మైదానము గలదు. ఆమహాక్షేత్రమున సోదరులిర్వురు యుద్ధమునకుఁ దలపడిరి. ఔరంగజేబు మహావిజయముఁ

గాంచెను. దారా పూర్తిగ నోటువడెను.

దారా కడుదురదృష్టవంతుఁడు. దురదృష్టమే దారారూపమున మూర్తీభవించెనని చెప్పినను, అతిశయోక్తి కానేరదు. అతఁడు పాదుషా ప్రియపుత్రుఁడు; జ్యేష్ఠకుమారుఁడు; సామ్రాజ్య పరిపాలనా ధూర్వహుఁడు! అచిరకాలమున ధర్మసమ్మతముగాఁ గిరీటధారణ మొనరింపవలసియుండెను. పాదుషా వారిపై దండెత్తి సాహసించిన యౌరంగజేబును నలిపివేయవలయునని యాతఁడు సమకట్టెను. తనసైన్యము సోదరునిసైన్యముకంటె మూఁడింతలధికముగా నుండుటచేఁ దనకు జయము తథ్యమని దారా విశ్వసించియుండెను. పురజనులుగూడ నట్టులే యభిప్రాయపడియుండిరి. ఆవీరాగ్రేసరుఁడెన్నఁడు విజయలక్ష్మీ సమేతుఁడై యరుదెంచునో యని వారు నిరీక్షించుచుండిరి.

కాని, విధివిధాన మెవ్వఁడెఱుంగఁగలఁడు! ఎవ్వఁడు తప్పింపఁగలఁడు! మహాసముద్రమునుబోలిన తనమహాసైన్య మధ్యమున దారా గజారూఢుఁడై నిలిచి తనవారలకు ధైర్యోత్సాహములు గఱపుచుండెను. సైనికులు విజయసంపాదన కార్యైకతత్పరులై ప్రాణములను తృణప్రాయముగా గణించి పోరాడిరి. రసపుత్రులు తమ ప్రాణములు పోవువఱకును భయంకరముగ శత్రుసంహార మొనరించి తమ ప్రసిద్ధపౌరుష పరాక్రమములను నిలువఁబెట్టిరి. ఔరంగజేబు సామాన్యుఁడు గాఁడు. అతని ధైర్యమపారము. స్థైర్యమఖండము. సేనానాయకత్వ మద్వితీయము. వేసవికాలమగుటచేఁ బ్రచండమార్తాండుఁ డుగ్రుఁడై లోకమును దహించివేయుచుండెను. దారా యమితధైర్యముతో, స్థైర్యముతో నాత్మవిశ్వాసముతో, మహాసంరంభముతోఁ రణవ్యాపారమును సాగించుచుండెను. దురదృష్టవశమున నంతలో నొక ఫిరంగి గుండు మనోవేగమున నరుదెంచి యాతని మత్తే

భమును ఛేదించెను. దెబ్బ తగిలినంతనే మేఘమువలె నా యేనుఁగు ఘీంకార మొనరించి, మతిచెడి, యంకుశమునకు లొంగక స్వైర్య విహార మొనరింపఁ దొడంగెను. చేయునదిలేక దారా పుడమికి లంఘింపవలసిన వాఁడాయెను. ఆముహూర్తముననే, మఱియొకండు తగిలి, యంబారీ తుత్తునియలాయెను. దవ్వుదవ్వుల బోరాడు సైనికులు, అంబారీ మాయమైనంతనే తమనాయకుఁడు దారా మరణించెననియే విశ్వసించి, తోడనే శస్త్రములను జారవిడిచి, వెనుదిరిగి పిక్కబలిమికొలఁది పరుగిడుచు, బోయిరి. విజయుఁడు గావలసిన దారా రణరంగమునుండి రయమునఁ బలాయన మొనరింప వలసినవాఁడాయెను. ఆసత్పురుషుని యదృష్టభానుఁడస్తమించెను. ఇక గత్యంతరము లేదు.

ఆగ్రానగరవాసులకు యుద్ధసమాచారము పిడుగువలెఁ దెలియ వచ్చెను. వారు పూర్తిగ భయవిహ్వాలురైరి. సద్గుణగరిష్ఠుఁడగు దారా యెల్లవారలకు బ్రేమాస్పదుఁడై యుండెను. ఔరంగజేబుయొక్క కఠిన స్వభావమును వారు పూర్తిగ నెఱింగియుండిరి. కావున, పురజనులు దుర్భరవిషాదాయత్తచిత్తులైరి. అందు హిందువుల యవస్థమఱియు దుస్సహముగ నుండెను. ఏక్షణమున నౌరంగజేబువచ్చి పైఁబడునో యని వెఱచి, వారు పరుగుపరుగున నగరమునుండి పాఱఁదొడంగిరి.

రాజధానియందు శాంతియంతరించెను. నగరరక్షణము హుళక్కి యాయెను. దోపిడి ప్రారంభమాయెను. పట్టణస్థితికడునికృష్టమాయెను. తన సైన్యసాహాయ్యముచే నరాచకము నడంపవలయునని రాయఁడు ప్రయత్నించెను. కాని, వానియాజ్ఞల నపహసించి ధిక్కరించి యాసైనికులు తమదాఱిని బోయిరి. రాయఁడు చిన్నబోయెను. తన సైనికులను దహించివేయునంతటి యాగ్రహము జనించెను. కాని, ప్రయోజన మేమి!

శాలీమరాయఁడెంత దురవస్థకుఁ బాల్పడెను! క్రిందటి క్షణము వఱకును నాతఁడు గొప్పసైన్యాధిపతియై యుండెను. ఒక్క తెప్పపాటు కాలమున తదున్నతాధికారభ్రష్టుఁడై, విగతబాంధవుఁడై, దారిద్ర్య పంకమగ్నుఁడాయెను.

బీగము మహాలుకూడఁ జెప్పరాని దురవస్థకుఁ బాల్పడెను. అందలి బందీలు ఎవరికి దొరుకునది వారు చిక్కించుకొని మాయమైరి. వారిని శాసించువారు ఎవ్వరు లేరుగదా. సూజామురాదౌరంగజేబులు తమ తమ దారాపుత్రాదులను బందీలను తత్పూర్వమే కొంపోయియుండిరి. దారా కుటుంబమొక్కటియే యావిశాలమందిరమున నుండెను. యుద్ధ సమాచారము వినినంతనే వారును అపారభయాకులితచిత్తులై నమ్మక మగు సేవకులను సాయముగొని లాహోరునగరమునకుఁ బాఱిరి. ఓటు వడిన దారా యానగరమున నుండెను.

సగముచచ్చి పడియుండిన పాదుషాయొక్కఁడే దుర్గమునందుండెను. పితృసేవాపరాయణయగు జహనారా యాదురదృష్టసార్వభౌమునకు సర్వోపచారము లొనరించుచుండెను. తనప్రాణముకంటె దండ్రిసేవయే యాపరమపావనచరితకు నెక్కుడుగ నుండెను. రోషనారాయన్ననో, విజయుఁడగు తనసోదరునభినందించుటకై సంతసోద్రేకపూరితమానసయై వెడలి యుండెను.

రాయునికి జగమంతయు నంధకారబంధురముగాఁ దోఁచుచుండెను. ఉద్యోగపదభ్రష్టుఁడగుటయేగాక, వాని తనువునకే ప్రమాదముప్పతిల్ల నుండెను. ఆతఁడు దారా పక్షపాతియని ఔరంగజేబెఱుంగునంతనే వానికంఠము నుత్తరించును. కావున, ఔరంగజేబు పురప్రవేశ మొనరింపకమున్నె, యాతఁడు స్థలాంతరమునకుఁబోవుట క్షేమకరము. కాని, గుల్బహారు ఆనగరముననే యుండెనని యాలించుటచే, రాయని కాళ్ళు కుంటువడెను. ఎంత యుపద్రవకరమైనను, రెండుదినము లాతఁ

డంజేయుండెను. దులాలీ వర్తమాన మంపునని యాతఁడు నిరీక్షించుచుండెను. ఈరెండు కారణములచే నాతఁ డాగ్రానగరమును వీడఁజాలనివాఁడాయెను. కాని, మూఁడవదినమున సర్వసైన్యసమేతుఁడై యౌరంగజేబు ఆగ్రానగరము సమీపించెనని తెలియవచ్చెను. ఇంకను నందుండుట కేవలము వ్యర్థమనియెంచి రాయఁడు నగరమును రయమున వీడెను. గంగారాముఁ డాతని వెనువెంటనే యుండెను నగరవాసులు పెక్కండ్రా తెఱంగున దశదిశల పరుగులిడుచుండుటచేతను, రాయఁడు సామాన్యవస్త్రములనే ధరించుటచేతను, ఆతని నెవ్వరు పరిశీలింపలేదు.

ఆతఁడు దులాలీయొక్క గృహమునకుఁ బోయెను. కాని, ఆమె యచట గాన్పింపలేదు. సూర్యోదయమునకు ముందుగనే యామె యెచటికోయేగి యింకను దిరిగిరాలేదు. తుపాను సమయమునందలి సముద్రమువలె నాప్రాంతమంతయుఁ గడునల్లకల్లోలముగ నుండుటచే నావృద్ధాంగనకేమి యపాయము వాటిల్లెనోయని రాయఁడు తహతహలాడెను. కాని ప్రయోజనమేమి? దులాలీ వెడలినస్థలము నెవ్వరెఱుంగరు.

ఏమియుఁదోపక రాయఁడు యమునాఘట్టమునకుఁబోయి కూర్చుండెను. గంగారాముఁ ప్రక్కనే యుండెను. సముద్రజలమధ్యమునఁ జుక్కానితెగి నింగినంటు భంగంబుల తాడనంబులచే నిట్టట్టు నూఁగులాడు నౌకవలె నుండిన తన దురవస్థను దలంచి రాయఁడు దురంత సంతాపతప్తహృదయుఁ డాయెను. నిజమనోభవతరంగిణియం దాతఁడు మునింగి బాహ్యప్రపంచమును మఱచియుండఁ, సడుగుల చప్పుడు వడి వడి వినవచ్చెను. రాయఁడులికిపడి వెనుదిరిగి చూచెను. అప్పుడు తొమ్మిదిగంటలరాత్రి. అంధకారమున నాతఁడు పరికించుచుండఁ, దా నెవ్వరికొఱకై తత్తరపాటుతో నిరీక్షించుచుండెనో యాపవిత్రగాత్ర దులాలీయే గోచరించెను. రాయఁడు హర్షపులకాంచితశరీరుఁ

బోయెను. కాని, యాతఁడుమాటాడు నవకాశము నొసంగక, డులాలీ యిట్లనెను.—

"శీఘ్రము! ఒక్క క్షణ మాలసింపరాదు: సర్వనాశనమగును. మంచితరుణము! లెమ్ము! . . ."

ఆమె యంతగ నేల తీవ్రపడుచుండెనో యెఱుంగక రాయఁడు ప్రశ్నింపఁబోయెను. ఆతని వారించి డులాలీ యిట్లు పలికెను—

"కుమారా! లెమ్ము! ఆలసింపకుము. అనంతరము నీ కంతయు విశదమగును."

రాయఁడు తోడనే యామెతో నాగృహముఁ బ్రవేశించెను. అందు దృఢగాత్రులగు మొగలాయీసైనికులు సాయుధులై యుండిరి. రాయఁడు ప్రామ్పడి వారినిఁ దిలకించుచుండ, డులాలీ నవ్వుచు నిట్టు లనెను—

"వేషముఁ గాంచి భ్రమింపకుము. వీరు నా మనుష్యులే. నీవు కూడ మొగలాయీసైనికు నాకృతిఁ దాల్పవలయును."

"ఏల? ఎచటికిఁ బోవలయును?"

"ఆగ్రానగరమునకు గుల్బహారును రక్షింపఁ జాలుదుమేని, ఈ రేయియే రక్షింపవలయును. ఈయదను తప్పినచో, ని కెప్పటికిని సాధ్యముకాదు."

రాయనిహృదయముద్రేకించెను—"ఆమెయున్న రహస్యస్థలమును దెలిసికొంటివా యేమి?"

"తీవ్రపడకుము. నీకు సమస్తము క్రమముగా దెలియఁగలదు. వృథాలాపములతోఁ గాలయాపన మొనరింపక మొగలాయీ యోధుని యీ దుస్తులను దాల్పుము."

"కాని, ఈమాఱు రూపమేల?"

"నగరముచుట్టు శత్రుసైన్యములు విడిసియున్నవి. కావున, మొగ

లాయీసైనికునివలె గాక అన్యథా నగరప్రవేశ మొనరింపఁ గడంగుదువేని, ప్రమాదము సంభవించును."

ఇఁక మాటాడక, రాయఁడు మొగలాయీసైనిక వస్త్రధారణ మొనరించెను. ఖులాలీ సాహాయ్యముచే నాతఁడు పూర్తిగ మొగలుని వలెనే గోచరించెను. వైరికంఠవిదారణ మొనరించు నొకకటారిం గరవాలము నామె రాయనికిఁ దగిలించి యిట్లు లనెను—

"వీరుఁడా! నీకు భుజబలము కలదుగదా."

రాయఁడు సగర్వముగా నిట్లు పలికెను—

"దురదృష్టవశమున నాశక్తిఁ బ్రదర్శింపఁజాలు తరుణ మింకను రాలేదని విచారించుచున్నాఁడను."

"విచారింపకుము. మహాతరుణ మరుదెంచినది. బలమేగాక ధైర్యమును గూడఁ జూపవలయును."

"కాని, మన గమ్యస్థాన మెద్ది?"

"తొందరపడనేల? నీవే యెఱుంగఁగలవు. గుల్బహారును నీవు ప్రాణసమానముగాఁ బ్రేమింతువని విశ్వసింతును. ఆమె సంరక్షణమునకై ప్రాణము నర్పించుటకునైనను వెనుదీయవని యెఱుంగుదును. రోషనారా యిపుడు సర్వాధికారిణియై యున్నది—"

"కాని, దారా సమాచార మేమైనఁ దెలిసినదా?"

"ఆభాగ్యహీనుఁ డోటువడినంతనే పాఱిపోయెను. ఆతఁ డేక సార్వభౌముఁడగుట కల్ల. సజీవుఁడై యుండునని యైనను దోఁపదు. దురదృష్టవశమున నాతఁడు పట్టువడునేని, శిరచ్ఛేదము తప్పదు."

"ఎంత ఘోరము! లాల్జీ యేమాయెనో!"

"జయసింహుని సాహాయ్యముతో నాతఁడు సుజాను బరాజితు నొనరించెను. కాని, ఔరంగజేబు విజయుఁ డాయెనని యెఱింగిన తోడనే, జయసింహుఁడు దారా కుమారుని వీడెను. అల్పపరిజన

పరివృతుఁడై లాల్జీ యెచటికో పోయెను."

"ఆహా! దైవమా! ఎంతవాని కెంత దురవస్థ ప్రాప్తించెను! మోతియా యేమాయె?"

"మోతియా యింకను సజీవముతో నుండునేని, నానా సాహెబుని వెంటనే యుండును."

రాయఁడు దుర్భరవిషాదాయత్తచిత్తుఁడై నిట్టూర్పు విడిచి, యిట్లు విలపించెను—

"ఐనది, సర్వము నాశనమైనది. ఈ మొగలులచెంత నుండుటయే పాపము. వీరలు దయాదాక్షిణ్యముల నెఱుంగరు. తలిదండ్రులపై నభిమానములేదు, గౌరవము లేదు. భ్రాతృవాత్సల్యము సున్న. ప్రేమాది సహజమానవగుణములు మచ్చునకైనను గానరావు. హా! ఎంత సంతాపకరము! తలంచునంత మాత్రమున హృదయము వ్రయ్యలగుచున్నదే. "మొగలాయీవంశము దారుణశాపదష్టమై యున్న"దని లాల్జీ యిందులకే సర్వదా అనుచుండెను."

దులాలీ విచారఘూర్ణితహృదయయై యిట్టులనెను—

"దయారహితుఁడగు నౌరంగజేబు నెవ్వరు తప్పించుకొనఁజాలరు. ఆ రక్కసుఁడు తన జనకుని నైనను వధించునేమో యెఱుంగరాదు."

"అంత దారుణమా! అంత ఘోరమా! ఎంత కఠినుఁడైనను, ఎంతక్రూరుఁడైనను, మానవుఁ డట్టి యకార్యమొనరింపఁ జాలఁడని భావింతును."

"కుమారా! ఔరంగజేబు స్వభావము నీ వెఱుంగవు. ఆతని పద కోశమునందు "అకార్యము," అను పదములేదు. మురాదుగతి యేమాయె? తమ్ముని అఖండ భూమండల సామ్రాజ్యాభిషిక్తు నొనరింతునని యాసపెట్టి కార్యము తీఱినంతనే, వాని యవసరము తొలంగినంతనే వాని నంతరింపఁ జేయలేదా! వానిగతి యేమాయెనో.

దైవమెఱుఁగు, తదితర బంధుజనులను మాత్ర మాతఁ డూరక పోనిచ్చునా!"

"ధర్మైకతత్పరులగు రసపుత్రులైన వారింపరా?"

"వారా మాయావిశారదునకుఁ జాలరు. మఱియొక విషయము. హైందవులపేరు చెప్పినను, ఔరంగజేబు సహింపఁజాలఁడు. కుమారా! హైందవవిద్వేష మనెడు కఠినపాషాణమును దాకి, మొగలాయీ సామ్రాజ్య మనెడు నౌక భగ్నముకాక తప్పదు. పూజ్యురాలగు తాజమహాలు మహారాణిని సమాధిచేయు సమయమునఁ బలికిన నా జోస్యము * మృషకాదు. సామ్రాజ్యవిచ్ఛిన్న మానాఁడే ప్రారంభ మాయెనని గ్రహింపవలయును. విషబీజము నాఁడు నాటికొనెను. ఇఁక నీ సామ్రాజ్యము విశేషకాలము నిలువనేరదు. ఏమైనను, మన కీపు డావిషయముతోఁ బనిలేదు. గుల్బహారును రక్షించుటయే మన ప్రకృత కర్తవ్యము."

'గుల్బహారు' అనునంతనే రాయని యుల్లము జల్లుమనెను—

"ఆలస్యమేల? లెమ్ము, పోదము."

"ఆలస్యములేదు. అల్లదె నౌక మనకై వేచియున్నది. తత్సాహాయ్యమున, నాగ్రానగరమును మనోవేగమునఁ జేరఁగలము. పండ్రెండు గంటలు కాకుండ మనము గమ్యస్థానము చేరవలయును."

రాయఁడు తోడనే ధ్యాని వెంటఁ బోయెను. ఒక నౌక ఘట్టమున నొక్క చెట్టునకు గట్టియుండెను. వారం దాసీనులైనంతనే నావికుఁ డా త్రాఁటిని సడలించి నౌకను శరవేగమున నడిపెను. అవ్వలితీరమును వా రతిశీఘ్రముగాఁ జేరిరి.

---

* "మహారాజా! .... నీ యనంతరము నీ పుత్రుఁడొకఁడు సింహాసనాసీనుఁడు కాఁగలఁడు: అంత, మొగలాయీ సామ్రాజ్యము విచ్ఛిన్నమగును—" మొగలాయీదర్బారు, తృతీయ సంపుటము 37.

౧౮

నిశాయాత్ర

రాయఁ డొకసారి యీ నౌకయందే దారాకుమారునితో జలవిహార మొనరించెను. నే డా సుకుమారు డేమాయెను? సకల జన ప్రేమాస్పదుం డగు లాఁజ్లీ యెందున్నవాఁడు? మనోహర నారీ జన మన్మథుం డగు నా సర్వాంగ సుందరాంగుఁ డెందు దాగి యున్నవాఁడు? సుందర సుధాకరబింబ సదృశ విరాజమాన స్మేరాననుఁ డెందు గుందుచున్నవాఁడు? అఖిల రాజన్య గ్రహపరివేష్టిత భానుమంతుఁడై ప్రసిద్ధ ఢిల్లీసామ్రాజ్యమును శాసింపవలసిన యీ కుమార శ్రేష్ఠుఁ డెం దణగియున్నవాఁడు? శయ్యాహారవిహారముల నెఱుంగక ఆ యోగర్భ శ్రీమంతుఁ డెంతటి కష్టముల ననుభవించుచున్నాఁడో యెఱుంగరాదు. ఆ కరుణార్ద్రచిత్తుని యపారకృపాతిశయముచేఁగాదె, సర్వముఁ గోల్పోయి జన్మభూమి వీడి దిక్కుమాలిన యనదవిధమున దలదాచి కొన నెలవుఁగానక నిందందు దిరుగాడు నీ మందభాగ్యుఁ డున్నతాధికార సంపన్నుఁడాయెను! ఆహా! విధి సంకల్ప మెంతవిచిత్రము! మహోదృష్టతరంగ శిఖరమున రాజిల్లు శ్రీమంతు నొక్కక్షణమున నధఃపతితు నొనరించునే. దారాకుమారుని చారిత్రమే యిందుకు దార్కాణము. ఇందు నా దోసమావంతయులేదు. తన వెంట నరుదెంచుట కనుజ్ఞ నొసంగవలయునని నే నెంత ప్రార్థించినను యాతఁడు నిరాకరించెను. మదీయహృదయాపహారణ మొనరించిన గుల్బహా రెందున్నదో నహితము తెలియకున్నది. ఆ బాలికామణిం గాంచని జీవితము నిరర్థకము. ఆ కన్నియనరసి, ఆమె జననీజనకులకప్పగించినగాని నాడెందమునందలికొంద ళ్ళపాటు తొలంగ నేరదు. వారి కొనరింపవలసిన ప్రతిశిక్షయదియే.

అట్లు పరివేదనాయమానమానసుండై యున్న రాయఁడదరి పడునట్లు, ఢులాలీ యిట్టు లాకస్మికముగాఁ బ్రశ్నించెను.—

"కుమారా! నరవధ యవసరమగునేని, నీవు వెనుదీయవుగదా?"

"యుద్ధసమయమున నట్టి వధ దూష్యముకాదు. కావున, యోధ పురుషుఁడేల వెనుదీయును?"

"పోరాటమున కవకాశము రాని తెఱంగుననే ప్రవర్తింపఁ బ్రయత్నింతుము. కావున, కావలియుండు పారావాండ్రను బరిమార్చుట యవసరమగును."

ఆ పలుకుల నాలించినంతనే రాయఁడదరిపడెను. వాని మేనెల్లయుఁ గంపించెను. ఆ సుగుణశీలుఁడు జన్మమెత్తి యొక చలిచీమనైనను జంపఁ యెఱుంగఁడు. అట్టి భూతదయా పరతంత్రుఁడు నిరపరాధులను నిర్హేతుకముగా నెట్లు వధింపఁగలడు?—

"అట్టి ఘోరకార్యము నొనరింపఁజాలను; ఒకఁ డొనరింపఁబోయినను, సహింపఁజాలను."

మందహాస మొసరించి, ఢులాలీ యిట్టులనెను—

"కుమారా! నీ కనుభవము చాలదు. నేను బాల్యము నుండియు మొగలాయీ బీగము మహాలునం దుంటిని. కావున, నరవధ యన్న నాకు భయము కలుగదు. అనేక దారుణకృత్యములను గాంచితిని. కొందఱు దుర్గశిఖరములనుండి నేలకుఁ బడద్రోయఁబడుచుండిరి. కొందఱు ఏనుఁగు పాదములక్రింద మట్టింపఁబడుచుండిరి. కొందఱు భయంకర శ్వానములకుఁ గబళములై మరణించుచుండిరి—"

"ఇఁక వినఁజాలను. నా చిత్త మిప్పటికే సలసల గ్రాఁగుచున్నది. ఇంత దారుణమా? ఇంత యమానుషకృత్యములా? ఈ మొగలులు మానవవేషధారులగు రక్కసులు కాఁబోలు."

"కాఁ గాక. కాని, రక్కసులతో జోక్యము కలుగునపుడు మనము

కూడ రక్కసులవలెనే మెలంగ వలయును. కాని, అనవసరముగా హత్యఁ గావింపుమని ప్రోత్సహింపను. గుల్బహారు సుళువుగా మనకు జిక్కనేని, చాల సంతోషము. అవసరము కలుగునపుడు మాత్రము వెనుదీయరాదు. ఈ యిరువురను గూడఁ దీసికొని వచ్చుట కిదియే కారణము. తమ బాకులతోఁ జీఁకటి చాటున నెవ్వరిహృదయమును భేదించుటకు నైనను, వీరు జంకరు."

రాయని కట్టి పలుకులు దుస్సహముగా నుండెను. ఐనను, ఆతఁడేమియుఁ బలుకక మిన్నకుండెను. దులాలీ మగుడనిట్టులనెను——

"కుమారా? కాంచితివా? ఈ భాగమంతయు మొగలాయీ జనసంకీర్ణము. ధనాగార మహారంగజేబు హస్తగతమాయెను. సంతోషాతిరేకమునఁ దనసైనికుల కాతఁడు బహుమానముల నొసంగెను. మధుపానాద్యనేక సౌఖ్యముల నోలలాడుచు వారందఱు మైమఱచి యున్నవారు."

"ఆగ్రానగరము లోనికిఁ బోతివా యేమి?"

"పోయి యుంటిని. లేకున్న, ఇంత సమాచార మెట్లు తెలియును? నగరమ్మును జొరఁ బూనుట కడు సాహసము. ఎంతటి ధైర్యవంతుఁడైనను, వెనుదీయును. ఇఁక స్త్రీల సంగతి చెప్పనక్కరలేదు. పౌర కాంతలు తమ మానప్రాణములను బిడికిటఁబూని యున్నారు."

"ఎంత భయంకరము! ఎంత సాహసము! ఇట్టి సమయమున నీవు పోరాదు సుమా."

"కుమారా! నాకు భయమేల? కాటికిఁ గాలు సాచికొన్న వెఱ్ఱిదానివలె గోచరించు నన్నెవ్వరు పరిశీలింప లేదు."

"పాదుషావారి సమాచార మేమైనఁ దెలిసినదా?"

"పాదుషావారు తమ ప్రియపుత్రికతోఁ బాటు బందీలై యున్నవారు."

"ఎంత ఘోరము! ఎంతదారుణము! కన్న జనకునే యింతగఁ గష్టపెట్టుటయా!"

"ఔరంగజేబు దుర్గముఁ బ్రవేశింప లేదట. తన ప్రవర్తన మన్యాక్తముగఁ గాన్పించినచో క్షమింపవలయునని యాతఁడు లిఖించి పాదుషావారి కంపెనట. దారా స్వీయమతాభిమానమెఱుంగఁడు. కాఫరు; ప్రేమాభిమాన పాత్రుఁడుకాఁడు; కావున వర్జనీయుఁడు—అని యౌరంగజేబు కోరెను. దారా యిఁక రాజ్యాభిలాషుఁడు కాఁడని విస్పష్టముగ బ్రకటింపవలయునని యాతఁడు కోరెను. పాదుషా వారెట్లు సమ్మతింతురు? కావున ఔరంగజేబు తనకుమారుఁడగు మహమ్మదు సుల్తానును దుర్గాధిపతి నొనరించెను. షాజహాను సార్వభౌముఁడు తన ప్రియపుత్రికతోఁ బాటు బంధితుని వోలెఁ బడియున్నవాఁడు"

"హా! క్రూరాత్ముఁ డెంతటి దుర్మార్గ మొనరించెను! విశాల భూమండలాఖండలుండైన వెలుంగు రాఁరాజును గారాగృహమునఁ బడద్రోసెనా?"

"అంతటి యక్కటికమున కింకను దొరకొనలేదు. బాహ్యప్రపంచము తోడి సంబంధము వారికి వీడిపోయెను. అభిషిక్తుఁడు కాకున్నను, ఔరంగజేబే సార్వభౌముఁడని చెప్పవచ్చును."

రాయఁడంత నదీ తీరమును దిలకించి యిట్టులనెను—

"ఆగ్రానగరమును దాటి పోవుచున్నాము!"

"ఔను. రోషనారా యారామమును ఖుస్రూబాగునకుఁ బోవలయును."

"రోషనారా యారామమా! మనకుఁ బనియేమి? గుల్బహారం దున్నది కాఁబోలు?"

"అందే యున్నదని వింటిని."

"నిశ్చయముగునా?"

"నిశ్చయమనియే చెప్పఁగలను. రోషనారా యందుండని సమయమున నొక దర్వాను ప్రత్యేకముగాఁ గావలియుండును. వానితోఁ బరిచయము చేసితిని. నడిరేయి నాకై వాఁడు వేచి యుండును."

"గుల్బహారు అందున్నదని వాఁడు చెప్పెనా?"

"లేదు. వాఁ డావిషయము నెఱుంగఁడు కాఁబోలు. దినమునకొక్క సేవకుఁడు కాపుండును. వీఁడే యుదయముననే యరుదెంచెను. తెల్లవాఱునంతనే పోవును."

"అంత కట్టుదిట్టమేల?"

"నాయనుమానమున కదియే కారణము. కావున, గుల్బహారు తప్పక అందే యుణఁగియుండును. ఆదర్వాను సమ్మతించుటచే, నేను బాగునందుఁ దిరుగాడితిని. నేనెవ్వరినిఁ గాంచలేదు. కాని, అందు రహస్యమందిరము లున్నవని విశ్వసింతును."

"గుల్బహారు ఎందుండునో?"

"గమనింపుము. ఒక్కచోట నొకకొజ్జా కడుశ్రద్ధగా పారాయిచ్చుచుండెను. ఆవెనుక నొక లతాగృహ మున్నది. అచటికిఁ బోవలయునని ప్రయత్నించితిని. కాని, దర్వాను నన్ను వారించెను. కారణ మడిగితిని. అయ్యది రోషనారాయొక్క ధనాగారమనియు, కొజ్జాయొకఁ డచట రేయింబగళ్లు కడు జాగరూకతతోఁ గాచుచుండుననియు, వాఁడు తెలిపెను."

"నీ నయనములకు మందిరము గోచరించెనా?"

"లేదు. తత్ప్రదేశమంతయు లతానికుంజ సమృద్ధము. తత్సాంద్ర లతానిలయములమధ్య రహస్యమందిర మడఁగి యున్నదని విశ్వసింతును. భాగ్యహీనురాలగు గుల్బహారు అందుండును."

"ఏమో. అది కేవలము ధనాగారము కారాదా?"

"ఐన, గావచ్చును. కాని, మన సంశయములు తీఱవలదా?

నీ స్వస్థలమున నుండెడిదానవుగదా.”

“దైవప్రేరితము : మనము విచారింపరాదు.”

నావ యంతలో నిర్ణీతస్థలముఁ జేరెను. తత్ప్రదేశమున మనుష్య సంచారము లేదు. గృహములైనను గానరాకుండెను. దులాలీ రాయలును, మిగిలిన యిరువురును గూడ వెంటనే నేలకు డిగ్గిరి. నాసిరు నుద్దేశించి, దులాలీ యిట్లనెను.—

“మే మరుదెంచువఱకు నిచటనే యుండుము. భద్రము.”

వారంత ముందుకు సాగిరి. నాఁటినిశ కడు సంధకారబంధురమై, భీకరమై, దుస్సహమై యుండెను. నిశాకాంత మొద్దునిద్దుర జెంది యున్నదో యన, ప్రదేశము కడు నిశ్శబ్దముగా నుండెను. కీచురాళ్ల కీచుకీచురవంబులును, సురాపానాద్యనేక సౌఖ్యముల నిమగ్నులగు మొగలాయీ సైనికుల కోలాహలంబును మాత్ర మప్పుడప్పుడు విన నాయెను.

కొంత దవ్వేగినపిదప దులాలీ యిట్లనెను.

కుమారా! దౌవారికుఁడు ముసలిని పోరింపఁడు. ఆ భారము నాది. సాయుధుఁడై కాపుండు కొజ్జామాత్రము నీ వంతు. సమయమును బట్టి కర్తవ్యమును నీవే నిర్ణయించుకొనవలయును. అవసర సమయమున, నీ యిరువురు నీకుఁ దోడ్పడుదురు.”

“వనమునందు మఱి యెవ్వరైన నుందురా?”

“నేను చూచినపుడు దర్వాను కొజ్జామాత్రమే యుండిరి. కాని, తోఁటకాఁపులు పదిమంది—యే మూలనో నివసించుచున్నారని విని యుంటిని. వారప్పుడు నిద్రించుచుండిరో, లేక, ఉత్సాహాతమకమున నాగ్రానగరమునకుఁ బోయిరో యెఱుంగను.”

అంతలో వారు ఖుస్రూబాగు సమీపించిరి. దులాలీ మందస్వరమున నిట్లనెను.—

మఱియు, తన ధనరాశి నొక దూరప్రదేశమున రోషనారా దాచి యుంచునని తలంపరాదు. గుల్బహారునే యందును దాచియుంచును. దర్బాను లా రహస్యము నెఱుంగరు. నేఁడు కావలియుండువాఁడు తే వుండఁడుగదా.”

“కాని, మొగలాయీదుర్గము నేఁ డొకని యధీనమున నుండును; ఎల్లి యింకొకని యధీనమగును. మనకీవిషయము ప్రత్యక్ష నిదర్శనము. ఈదుర్గరాజము మొన్నటివఱకును దారా యనుభవమున నుండెగదా. నేఁడో! ఔరంగజేబు హస్తగతమాయెను. కాన, నిట్టి విపర్యయములు కాలమహిమచే సంభవించునని రోషనారా యెఱుంగ వచ్చును: ఎఱింగి, తన ధనమును దన బాగునందు నిక్షేపించి యుండును.”

‘నీయూహ యుక్తియుక్తముగా నున్నది: కావచ్చును. ఐనను, నాయభిప్రాయము మిథ్యకానేరదు. ఏమన, ఒకానొక కార్యావసరమున గుల్బహారును రోషనారాయే దొంగిలించెనని వింటిని: బీగము మహాలునందు గుల్బహారు లేదు. కావున, మన బాల రోషనారా వనమునందే యుండవలయును.”

“ఒకవేళ లేకున్న, నిష్కారణ నరహత్యాదోషమునకుఁ బాల్ప డుదుము.”

“నేను మాత్రము అనవసర మనుష్యమారణము నొనరింపమందు నా? పరిస్థితులను గమనించి మెలంగవలయును. కాని, నాబాల్యకాలమును నేను మొగలాయీ వాతావరణమ్ముననే గడిపితినిగదా. ఎన్ని కష్టముల పాలైతిని! ఎన్ని యసాధ్యములను సాధించితిని! ఇప్పుడు గూడ నట్టి యవస్థలోనే యున్నాను.”

“ఆహా! నాదౌర్భాగ్యదేవత నిన్నును బాధించుచున్నది. ఈమంద భాగ్యుఁడు మార్గమధ్యమున గోచరింపకున్నచో, నీవు హాయిగా

నీ స్వస్థలమున నుండెడిదానవుగదా.”

“దైవప్రేరితము: మనము విచారింపరాదు.”

నావ యంతలో నిర్ణీతస్థలముఁ జేరెను. తత్ప్రదేశమున మనుష్య సంచారము లేదు. గృహములైనను గానరాకుండెను. దులారీ రాయలును, మిగిలిన యిరువురును గూడ వెంటనే నేలకు డిగ్గిరి. నావికు నుద్దేశించి, దులారీ యిట్లనెను.—

“మే మరుదెంచువఱకు నిచటనే యుండుము. భద్రము.”

వారంత ముందుకు సాగిరి. నాఁటిరేయి కడు సంధకారబంధురమై, భీకరమై, దుస్సహమై యుండెను. నిశాకాంత మొద్దునిద్దుర జెంది యున్నదోయన, ప్రదేశము కడు నిశ్శబ్దముగా నుండెను. కీచురాళ్ళ కీచుకీచురవంబులును, సురాపానాద్యనేక సౌఖ్యముల నిమగ్నులగు మొగలాయీ సైనికుల కోలాహలంబును మాత్ర మప్పుడప్పుడు విన నాయెను.

కొంత దవ్వరిగినపిదప దులారీ యిట్లనెను.

కుమారా! దౌవారికుఁడు ముసలను నాకెంపఁడు. ఆ భారము నాది. సాయుధుఁడై కాపుండు కొజ్జామాత్రము నీ వంతు. సమయమును బట్టి కర్తవ్యమును నీవే నిర్ణయించుకొనవలయును. అవసర సమయమున, వీ రిరువురు నీకుఁ దోడ్పడుదురు.”

“వనమునందు మఱి యెవ్వరైన నుందురా?”

“నేను చూచినపుడు దర్వాను కొజ్జామాత్రమే యుండిరి. కాని, తోఁటకాఁపులు పదిమంది—యే మూలనో నివసించుచున్నారని విని యుంటిని. వారప్పుడు నిద్రించుచుండిరో, లేక, ఉత్సాహాతమకమున నాగ్రానగరమునకుఁ బోయిరో యెఱుంగను.”

అంతలో వారు ఖుస్రూబాగు సమీపించిరి. దులారీ మందస్వరమున నిట్టులనెను.—

"మీరీ చెట్టుచాటున డాగియుండుడు. నేను ద్వారపాలకుని కుశల మరయుచు వానితో లోనికిఁ బోయెదను. ఈలయ్రోగు సంతనే, మీరు రయముగా రండు. ఒక యరగంట కడచినను, ఈల విన రాదేని, నా కపాయ మెద్దియో వాటిల్లెనని గ్రహింపుఁడు. మీ రప్పుడు సమయోచితముగా మెలంగవలయును."

"తల్లీ! నీ విట్టి భయంకరవ్యాపారమునకుఁ గడంగుట పాడి యగునా? వలదు."

అట్లు దైన్యముగఁ బలుకు రాయని వారించి దులాలీ యిట్టు లనెను.—

"కుమారా! అపాయ మెచటలేదు? అక్కఱకురాని పరితాప మును వీడి, యప్రమత్తుఁడవై యుండుము.

ఆమె తోడనే యారామము ప్రవేశించెను. రాయఁడు నిట్టూర్పు విడిచి, విషాదభరకంపితహృదయుఁడై, తత్సమీపవృక్షపరోక్షమునకుఁ జోయెను.

౧౯

రహస్యమందిరము

ద్వారమున దర్వాను లేఁడు. దీపము మాత్రము నిబ్బరముగా వెలుఁగుచుండెను. దులాలీ విస్మయాకులితచిత్తయాయెను. అప్ర మత్తుఁడై గస్తీ తిరుగవలసిన ద్వారపాలకుఁ డేమగును? వాఁడుకూడ నాగ్రానగరమునకే పోయియుండునా? అసంభవము. ద్వారము తెఱ చియే యున్నది. ఇక్కడనే యెక్కడనో యుండును."

ఆమె యిట్లు లాలోచనాపరయై యుండ నీ పలుకులు విన వచ్చెను.—

" అమ్మా ! వచ్చితివా ! నీ వింక రావనియు ప్రయత్నమంతయు వ్యర్థమగుననియు ననుకొంటిని. "

దులాలీ మందహాస మొనరించి యిట్లులనెను.—

" ఓయీ ! సమయము చేసినపిమ్మట, రాకుందుమా ? ఆడి తప్పుట మీ వంతు. "

" ఇట్టి కార్యము లందుగాదు. లోనికిరమ్మా. "

వారా చెంతనున్న గదిలోనికిఁబోయి కూర్చుండిరి. అంతవఱకును దన వస్త్రమున దాగియున్న సారాయిబుడ్డిని దులాలీ ప్రదర్శించెను. దర్వాను పరమానందభరితుఁడై, " అదియేమి ? " అని వడిగాఁబ్రశ్నించెను. వాని హృదయము కరగునట్లునవ్వి, దులాలీ యిట్లులనెను.

" మనకొఱకే. ఇటువంటి సహకారమున్న యెడల, మిగులనుత్సాహకరముగా నుండుఁగదా. "

ఆమహమ్మదీయుని హృదయము గంతులాడెను. వికవికనవ్వుచు, వాడిట్లులనెను.—

" అదృష్టము ! ఇందులకే నేను మక్కిలి తత్తరపడుచున్నాను. రెండు రోజులనుండియు ఒక్కచుక్కయైనను చవిచూడలేదు. పీక ఎండిపోయినది. నరములు లాగుచున్నవి. షాజాడీమందిరమునందైనను దొరకునేమోయని ఇప్పుడే పోయిచూచితిని. "

" దొరకినదా ? "

" లేదు. ఆమె యంతటి యవివేకురాలుకాదు. "

" పోనిమ్మా. కాలయాపన మొనరింపక, ఆ గ్లాసు నందుకొనుము. "

జల్లెడంతవిస్తరిల్లిన మోముతో వాడాగ్లాసునందీయ, దులాలీయందు సారాయిఁ బోసెను. ఆ కాచపాత్రము వాని నోటికొనంగ, వాడిట్టు

లనెను.—

“అన్యాయము! ముందు నీవు రుచిచూడుము.”

“హిందువులము. ముందు పురుషులుపక్రమింపవలయును. ఇది మా సాంప్రదాయము.”

ఉత్సాహాధిక్యముచే వికటముగా నవ్వి వాఁడా మధువునొక్క గ్రుక్కను ద్రావివైచెను. వాని వదనమేలకో వికృతమాయెను.—

“ఎంత ఘాటుగానున్నది. బుఱ్ఱగిఱ్ఱున దిరుగుచున్నది.”

అట్టులనుచు వాఁడు దులాలీని ఆలింగన మొనరింపఁబోయి, చేయి చాచెను. దులాలి మెఱపువలె ప్రక్కకు లంఘించి, డాసి, తీవ్రముగ నొక్కతోపున నా చెంతనున్న పాన్పుపై వానిని గూలద్రోసెను. వాఁడు సబలుఁడయ్యు, నబలపగిది నిరోధింపఁజాలకపోయెను. పడిన వాఁడు లేచుటకైనను, సత్వము లేకపోయెను. జీవచ్ఛవమువలె, మ్రానువలె వాఁడు పడియుండెను. వాని నట్టిట్టు నూపి కదిపి చూచి, ఇఁక వానిందలంప నవసరములేదని గ్రహించి, దీపము నార్పి, యావలకుఁ బోయి యా గది తలుపులను దులాలీ బిగించెను.

వనాంతర ప్రదేశమంతయు నిశ్శబ్దముగా నుండెను. నరసంచార మేమియుఁ దోఁపలేదు. కావున, దులాలీ వడివడి ఆవలకుఁబోయి ఈలవైచెను. శాలీవరాయఁడు అనుచరసమేతుఁడై తోడనే యామె చెంతకుఁ బోయెను. దులాలీ యిట్లు గుసగుసలాడెను.—

“దర్వాను నిద్రాసక్తుఁడై మైమఱచి యున్నాఁడు. మనకు వాని వలన భయములేదు రండు.”

ఎలుకలను బట్టబోవు పిల్లులవలె వారు మెల్లమెల్లగఁ బ్రవేశించిరి. మనుజుల యలుకుడి యగునేమో యని వారు నడుమనడుమ నడకుడిగి వీనుల నిగుడించి యాలింపఁ గడంగిరి. భయకారణ మేమియును లేదు. కొంత దవ్వరిగినపిమ్మట దులాలీ మెల్లగ నిట్టులనెను.—

"మీా రిచటనే యుండుడు."

ఆమె ముందుకు సాగెను. లతాకుటీరమున దీపము వెలుగుచుండెను. సాంద్రముగా సల్లిబిల్లిగా నల్లుకొనియున్న లతలనుండి దీపపుఁ గిరణము లచ్చటచ్చట వెలువడుచుండెను. ఆ దీపకాంతివలెనే నస్ఫుని యస్పష్టగారవము కూడ వినవచ్చుచుండెను. తోడనే, యామె వెనుదిరిగి తన మిత్రులను సమీాపించి యిట్టులనెను—

"కొజ్జా మేల్కొనియే యున్నాఁడు. కావున, మీారంతకు బోయి కార్యము నెఱవేర్పుడు. తప్పని యవసరమగునేని, వాని జీవమును హరింపుడు. వాఁడు నోరుచేయుటకు మాత్రము అవకాశ మీాయరాదు. పొండు. నే నిచటనే వేచియుందును."

వారంతట లతాగృహమును సమీాపించిరి. ఉచితస్థలమున నిలిచి పరికింప, తళతళ మెఱయు తుపాకిని ధరించియున్న కొజ్జా చిన్న రాగముఁ దీయుచు నిటునటుఁ బచారుచేయుచుండెను. నూతనాగతు లెంత మెల్లగ నడిచినను, ఒక్కింత యలుకుడి యగుటచే వాఁడుఁ గొబ్బున వెనుదిరిగి పరికించెను. శాలీపరాయాదులు భద్రముగా నక్కియుండుటచే, వాని కేమియుఁ గాన్పింపలేదు. "ఛీ! ఈ వన ప్రదేశమును జిరకాలమునుండియుఁ గనిపట్టికొనియున్న బక్కనక్క కావలయు. మనుష్యుఁడేమో యని ఊరక అనుమానించితిని. ఈ మారణయంత్రమును బూని నాయంతవాఁడు కావలియుండ నెవ్వఁడు రాఁగలడు?" అని తర్కించి, తననుదా సమాధానపఱచికొని ఆ కొజ్జా మఱల గస్తుతిరుగ నారంభించెను.

వాఁడు తిరుగ వైఖరిని గనిపట్టుచు రాయఁడైదు నిముసములు నిరీక్షించెను. పరీక్ష పూర్తియాయెను. రాయఁడూపిరి బిగియబెట్టి, నయనముల నధిక విశాలాయతము లొనరించి, దీర్ఘోరుభుజములను జక్కగ నవరించి యేకాగ్రచిత్తుఁడై యుండ, నాకాఁపరి వానిని నమీా

పించి, మగుడ వెనుకకుఁ బోవుటకై వెనుదిరిగెను. వాఁడు వెనుఁజూపి నంతనే, హరిణముపై లంఘించు సింహమువలె రాయఁడు వానిపై నుఱికి తన బాహుపంజరమున వానిని గడు కఠినముగ బంధించెను. పాపము! ఏమి సంభవించెనో కొజ్జా యెఱుఁగఁడు. భుజముపైనుండిన తుపాకి నేలపైఁ బడెను. వాఁడును నిలువఁజాలక నేలపైఁ బడెను: వానితోఁబాటు రాయఁడుగూడ భూపతనుఁడాయెను. కొజ్జా బలవంతుఁడు. వాని ధైర్యస్థైర్యములు చూడ బ్రశంసనీయములు. కావుననే రోషనారా వానినిఁ గాఁపుంచెను. కావున, ఉఱుమని పిడుగువలెఁ దాఁకిన రాయని ఘాతకు దాళఁజాలక ధరాతలమునఁ బడినను, వాఁడు ధైర్యధుర్యుఁడై లేవఁబోయెను. కాని, సింహబలుఁడగు రాయఁడట్టి యవకాశ మొసంగలేదు. అంతలో దులాలీ సేవకు లరుదెంచి, వాని పదకర చరణములను బంధించిరి.

ఆసందడి నాలించి దులాలీ కూడ నరుదెంచి యిట్టు లనెను—

"మీ రిద్దరు వీనిని దవ్వునకుఁ గొనిపొండు. పాఱిపోవుటకుగాని, నోరు తెఱచుటకుగాని యణుమాత్రమైనను బ్రయత్నము చేయకుండ మీరు కనిపట్టవలయును. నాయీల మ్రోగునంతనే మీరు రావలయును. తీఱనియవసరము కలుగునేని, మీబాకుల నుపయోగింపుడు."

వారట్టులే యాకొజ్జాను మోసికొనిపోయిరి. శాలివ రాయడు లంత నా లతామందిరమును బ్రవేశించిరి. దీపముండుటచే వా రా స్థలమును సుళువుగా పరీక్షింపఁగలిగిరి. కుడ్యమునం దొక యినుపతలు పమరియుండెను. అదృష్టవశమున బీగముకూడ నచటనే వ్రేలాడుచుండెను. దులాలీ సంతసించి యిట్టు లనెను—

నే నిచటఁ గాపలియుందును. ఎవ్వరైన నరుదెంచినను, నా కేమైన నపాయము సంభవింప నున్నను ఈల వేయుదును. అపుడు మీరు

అనువుగాఁ బ్రవర్తింపరాదు. ఇఁక మీ రాతలుపు తెఱచిలోనికి జొచ్చి పరిశీలింపుఁడు. దయామయుఁడగు పరమాత్ముని సాహాయ్యముచే మీరు గుల్బహారును రక్షింతురుగాక.''

డులాలీ తోడనే యా స్థలమునువీడి, కొంతదవ్వున కరిగి యప్రమత్తతతోఁ గావలియుండెను. రాయఁడు తలుపును సులభముగాఁ దెఱచెను. ఇనుపతలుపు మిక్కిలి భారముగ నుండుననియు, తీయుట కష్టసాధ్యమనియు నాతఁడు భావించెను. కాని, కర్మకరుని నైపుణ్యముచే నయ్యది కడు సులభముగా విడెను. శబ్దమేమాత్రముకాలేదు. రాయఁడు విస్మయము నొందెను. ఆ తలుపుక్రింద సోపాన పరంపరలు కాన్పించెను. అందొక దీపరాజము కడు రమణీయముగా వెలుంగుచుండెను. రాయఁ డాశ్చర్యచకితచిత్తుఁడై యిట్లు చింతించెను—

''ఇయ్యది ధనాగారమని భ్రమింపరాదు. ఈ దీపమును గాంచ, నిత్యము వెలుంగునట్టులే తోఁచును. ధనాగారమే మైన యింత శ్రద్ధయేల? ఈ మెట్లవెంబడి దిగి యింక నేముండునో చూచెదనుగాక.''

రాయఁ డట్లు మెట్లుదిగి పరికించినంతనే, వాని విస్మయము శతాధికమాయెను. తత్ప్రదేశ వైభవమును గాంచినంతనే వాని మతిపోయెను. అది కలయో నిక్కువమో తెలియకుండెను. ఆసోపాన చయమున కిరువంకల రెండు విశాలమందిరము లుండెను. భూతలంబున నుండు నపూర్వరమణీయవస్తువు లందమరియుండెను. సహస్రశాఖాయుత దీపరాజము లందందు నింపుగ వ్రేలాడుచుండెను. నవనీతసదృశమృదులములగు రత్నకంబళములు నేలభాగమును సుందరముగఁ గప్పియుండెను. సుస్నిగ్ధకుడ్యములందు హేమచట్టబద్ధములగు చక్కని నిలువుటద్దములు సముచితముగ నమరియుండెను. ప్రణయప్రపూర్ణములును కాముకజనహృదయరంజకములు నగు చిత్రపటములు గోడలను గడు మనోహరముగా నలంకరించియుండెను. నవ

రత్న ఖచితంబులగు కమనీయ హేమకలశములుగూడ నా మందిరములం దుండెను. ఆ మందిరములు తదితర యపూర్వవస్తునిచయ సమోపేతములై, మనోహర శీతల సుగంధ బంధురోదంచితములై, యఖండవైభవ సమన్వితములై కేవలము స్వర్గసమములుగ నుండెను. ఒక్క విశేషము. విచిత్ర సువర్ణాలంకార విరాజమానమగు నొక మొగమలుశయ్య కూడ నందుండెను. అచటి కమనీయపరిమళమును గూడఁ జూడ, నయ్యది యొక రమణీమణి మనోహర శయ్యామందిరమువలె రాయునకుఁ గాన్పించెను. ఇతఁడిట్లు చింతించెను—

"పాదుషావారి బీగము మహాలునందు క్రింద పీసుమహాలున్నదని వింటిని: పాదుషా యందు వేసవికాలమున, నిజప్రియాంగనాజన పరివృత్తుఁడై విశ్రమించునట: ఇయ్యది రోషనారాయొక్క పీసుమహాలు కావలయు."

అంతట రాయని మానసమున నొక యూహ యాకస్మికముగా నుదయించెను. వాని హృదయ మంతట దడదడ గంపించెను—"ఆహా! మందుఁడనై నే నెంతటి సాహసకార్యమునకుఁ బూనుకొంటిని! రోషనారా విజయుఁడగు సోదరునిఁ గాంచఁబోయెనుగదా. ఈ ముహూర్తమున నిచటికి రాఁగూడదా? వచ్చిన, నాగతి యేమగును? పురుషగుణోపేతయగు నా ప్రచండ నారీమణి తన రహస్యాభ్యంతర మందిరమున నడుగిడ సాహసించిన నన్ను తత్క్షణము విగతాసు నొనరింపకుండునా? ఒకవేళ రోషనారా రాకుండుఁగాక. ఐన నేమగును? ఆమె ప్రధాన పరిచారకుఁడగు ఖోజాగా హీమా పరిజనసమేతుఁడై యిందెందో యుండరాదా? అప్పుడైనను నాకు మరణము తప్పదుగదా. ఛీ! ఏమిది? పురుషుఁడనయ్యు నబలవగిది దైన్యమొందుట యవివేకము. కావున, నిశ్చలచిత్తుఁడనై నా హృదయేశ్వరి గుల్బహారును ఇందన్వేషించెదను."

రాయుని భయము సహేతుకముగనే యుండెను. రోషనారా యొక్క యారామముఁ జొచ్చి యా రహస్యమందిరమున సంచరించుట భయంకరసింహగహ్వరమును బరిశీలించుటవంటిది. కాని, రాయఁడు వెఱపెఱుంగని వీరుఁడు. మఱియు, నాతనికిఁ బ్రియతమమగు పదార్థ మందుండునేమో యను నాశయుండెను. కాన నాతఁడు నిశ్చల హృదయుఁడై యుండెను. ఐనను, తాను గాంచిన విషయములను వెంటనే దులాలీకి నెఱింగించిన బాగుండునేమోయని యాతఁ డొకసారి భావించెను. అంతలో నాతఁడు ఇటునటు బరికించి సవ్వడి యేమైనను వినవగునేమోయని వీనులను జాచి యాలించెను. ప్రదేశము కడు నిశ్శబ్దముగ నుండెను. ఆతఁడిట్లు చింతించెను——

"ఇందెవ్వరు లేరుకాఁబోలు. నేనూరక భ్రమబడితిని. షాజీడీ యుందున్నను, లేకున్నను మందిరముల నిట్టు లాయత్తపఱచి యుండుట సాంప్రదాయసిద్ధమై యుండనోపు. ఏమైన నేమి? ఇందుఁ బ్రవేశించి పరిశీలింతుఁగాక."

ధగధగద్ధాయమానముగ రాజిల్లు తెఱను సడలించి, రాయఁ డా చెంగట నున్న చిన్నగదిలోనికిఁ బోయెను. అయ్యది భోజనాగారము. అందుండవలసిన వివిధవస్తునివహము లుచితగతి నమరియుండెను. రాయఁడు పరికింప, వివిధాహార పదార్థలేశములతోఁ గూడియున్న రెండు పళ్ళెరములు గోచరించెను. కావున, ఎవ్వరో యిరువురు అప్పుడే భోజనవ్యాపారమును నిర్వర్తించి నెడలి యుందురని యాతఁడు గ్రహింపఁ గలిగెను.

అనంతరము రాయఁ డాప్రక్కనున్న మఱియొక గదిలోనికిఁ బోయెను. అయ్యది స్నానమందిరము. రాయఁ డట్టి మజ్జననిలయము నెన్నఁడుఁ గాంచి యెఱుంగఁడు. అపురూపమైన ముత్తెపుజిప్పలతో దళతళ లాడుచు, వివిధమణిమయవిరాజితంబై సుందరతరమయూర

పింఛమువలె నపూర్వశోభాయమానముగ నొప్పు నామందిరమును గాంచినంతనే యాతఁ డధిక విస్మయపరవశుఁడాయెను. అందు మఱి యొక ద్వారము కానరాకుండుటచే నాతఁడు వెనుకకు మఱలి వేఱొక మందిరముఁ జొచ్చెను.

ఆమందిరముకూడ వైభవసమన్వితమై దేదీప్యమానముగా నుండెను. కాని, ఆవైభవమును గాంచి సంతోసించుటకు రాయని కవకాశము లేకపోయెను. కారణమేమి? తెఱఁ దొలంగించినంతనే, దంతపు మంచముపైఁ బవ్వళించిన యొక యపూర్వసుందరాంగి గోచరించెను. రాయఁడు విభ్రాంతచిత్తుఁడాయెను: మంత్రముగ్ధుఁడగు ఫణిరాజువలె నాతఁడు చైతన్యవిహీనుఁ డాయెను. ఆమె రోషనారా యైయుండునా? రాయఁ డెఱుంగఁడు. కాని, రోషనారాయే యగునేని, ఆతని తనువు తెగుట తథ్యము.

రాయునకు వివేకము గల్గునంతలో, నాతని హృదయముచెంత నొక నిశితాసి మెఱుపువలె మెఱసెను. మెఱుపువలెనే యాతఁడు తన యెదుటనున్న వ్యక్తిని నొక్క త్రోపున నేలకుఁ బడఁద్రోసి, తత్తనువుపై నొక కాలిడి, రోషకషాయితాక్షుఁడై, పండ్లు పటపట కొఱికి, కాల సర్పసన్నిభంబగు నిజకృపాణమును సవరించి, కఠినముగ నిట్టులనెను—

"పెదవి కదలునేని, కంఠము తెగిపోవును. భద్రము!"

అట్టి మహాసమయమున, సుధారసపూరిత మధురమంజులాలాపము లిట్లు విననాయెను—

"నీకుఁ బుణ్యముండును, ఘతేమాను జంపకుము!"

౨౦

దారా వధ

వృద్ధసార్వభౌముఁడు తన కుమారునిచేతనే బంధింపఁబడెను. ఎంత ఘోరము! ఎంత విపరీతము! ఐనను, షాజహాను విచారింపక పశ్చాత్తాపతప్తచిత్తుఁడై యిట్టు లనుకొనెను.

"నేను నాజనకునకు ద్రోహమొనరింపలేదా? కావుననే, ధర్మస్వరూపుఁడగు పరమాత్ముఁడు నాకీశిక్షవిధించెను. ఔరంగజేబు కేవలము కారణమాత్రుఁడు. కావున నేను విచారింపరాదు."

తన జనకునిఁ గాంచుటకు మోముచెల్లకనో మఱియేకారణము చేతనోగాని యాతని నౌరంగజేబు చూడలేదు. కావున, రారాజిట్లు వర్తమాన మంపెను.—

"నీ యభిప్రాయమేమి? నాసామ్రాజ్యమును, నారాజధానియందు నాదుర్గమున నన్ను బంధించితివి. ఇఁక నాకంఠము నుత్తరింతువా యేమి?"

అందులకు సమాధానముగా, సహస్రక్షమార్పణప్రపూర్ణమగు నొక లేఖ నాతఁడంపెను.—

"జనకా! సామ్రాజ్యభారధురంధరుఁడవై యశస్సాంద్రుఁడవై యుంటివి. కాని నీ విప్పుడు జరాభారపీడితుఁడవు: రోగార్తుఁడవు: శయ్యాగతుఁడవు. నీ యితర కుమారులన్ననో! నిరర్థకులు, గుణరహితులు, రాజ్యార్హులుకారు. కావుననే భోగభాగ్యములను వర్జించి, పరమాత్మ పాదసేవాపరాయణుఁడనై, ఫకీరుఁడనై జీవయాత్రను ముగింప సంకల్పించిన వాఁడనయ్యు, పరిస్థితులప్రోద్బలముచే, జేయునదిలేక, రాజ్యపరిపాలనాభారమువహించితిని. నీ స్వేచ్ఛాగౌరవముల

కణుమాత్రము భంగమురాదు. కఠినములగు రాజకీయములందుఁ బాల్గొనుట నీకు బాధకరముగనుండునుగాన నే నీసన్నాహము లొనరించితిని. అన్యథా తలంపకుము.”

అట్టి జాబును దిలకించినంతనే షాజహాను దుఃఖవివశుఁడై నవ్వికొని యిట్లు లిఖించిపంపెను.—

ఇతర కుమారుల యర్థానర్థతలను జర్చించువాఁడనుగాను. భుజబలము కలదేని, సింహాసనమును వారే సంపాదింపఁగలరు. కాని నీ సోదరి జహనారాగుఱించి యే మొనరింతువు?”

ఔరంగజేబు సవినయముగా నిట్లు వ్రాసెను.—

“సోదరి గుఱించి చింతింపవలదు. సోదరాభిమానపూరితస్వాంతుఁడగు నౌరంగజేబునకు షాజాడీ పూజనీయురాలు. అభ్యంతరములేని యెడల, రంగమహాలునందే యుండవచ్చును. ఆమె యెచటనున్నను వలయు మనోవృత్తి మాసాంతమున సామముగాఁ బంపఁబడును.”

ఆ యుత్తరమును జహనారాకుఁజూపి పాదుషాయిట్టులనెను.—

“కుమారీ! ఇందు నీవుండుట క్షేమకరముకాదు. మానవవేషధారుఁడగు నీ రక్కసుఁడు తక్కుంగల నాకుమారులను దప్పక కడ తేర్చును. దారా, సూజా, మురాదులలో నొక్కఁడును మనజాలఁడు. హా! దైవమా! నా జనకునెడ నే నపరాధ మొనరించితిని. నిజము. కాని ఈపగిది కారాగృహమునఁ బడద్రోయలేదే. ఈ పాపాత్ముఁడో! కఠినుఁడై, క్రూరుఁడై, దయారహితుఁడై నన్ను బంధించెనే! ఇట్టి ఘాతుకస్వభావుఁడు నా పుత్రపౌత్రులనుగూడ సుళువుగా వధించును.”

జహనారా దుర్భరవిషాదాయత్తచిత్తయై రుద్ధస్వరమున నిట్టులనెను.

“రాజాధిరాజా! ఇట్టి దుస్సహంపు బలుకులను బలుకకుఁడు. వినజాలను.”

“కుమారీ! వృథాభిమానమున కిదియదనుగాదు. వివేకమును

దొలంగి, నీ విచటనే యుందువేని మరణము ధ్రువము. బుద్ధిపూర్వకముగా మృత్యుమందిరమున నుండుట యవివేకముగాదా? నేను సహింపజాలను. ఎందైన నుండుము—ఢిల్లీనగరముననుండుము. లేదా లాహోరునం దుండుము. మఱియెందైన ననుసరే. ఆ కుటిలాత్ముఁడు నీకేమైన నొసంగకపోయిననుసరె, నష్టములేదు. నీకుఁ గల ధనముతో హాయిగాఁ గాలహరణ మొనరింపనగును.

అంత నా పితృసేవాపరాయణ నిజజనకుని చరణాంభోరుహములపై వ్రాలి, వికచసరోజాయత నేత్రాంతర్గళిత బాష్పధారాకలిత కపోలయై, దీనావనతాననయై గద్గదస్వరమున నిట్లు లనెను—

“లోకైక సార్వభౌమా! ఇట్టు లాజ్ఞాపింపవలదు. నా ప్రాణము పోయినను బోవుగాక, భవదీయ పాదారవిందములను వీడఁజాలను. జనకా! జరాభారముచేఁ గ్రుంగి, యవయవపటుత్వముఁ దొలఁగి, కేవలము పరాధీనుఁడవై యున్న నీ కుపచారములు సలుపువా రెవ్వరు? తండ్రీ! నిన్ను వీడఁజాలను. ఔరంగజేబు వధించిన వధించు గాక, నేను భయపడను. నీ విఁక వేఱువిధ మాలోచింపకుము.”

జహానారా యభిమానము అనంతము, అసాధారణము, అనదృశము, కేవలము ఆదర్శప్రాయము. షాజహాను నయనములనుండి బాష్ప బిందువుల విరళముగ జలజల వ్రాలెను. చెంతనున్న బందీలు సహింపఁ జాలక భోరున నేడ్చిరి. హా! దిగంతముల పర్యంతము వ్యాపించిన మహాసామ్రాజ్యమును బాలించిన మహాపురుషుఁ డెంతటి దైన్యమునకుఁ బాల్పడెను! సకలజనహృదయ పారావారపూర్ణశశాంకుఁడై వెలింగిన రాజపుంగవుం డెంతటి హైన్యమునకుఁ బాల్పడెను! బందీలే యననేల? జీవరహితపరుషపాషాణములు మాత్రము కరగకుండునా?

ఆప్రకారము జహానారా జనకుని గనిపట్టియే యుండెను. వారిని ఔరంగజేబు స్థలాంతరమునకుఁ దొలఁగింపలేదు. బాహ్యప్రపంచ

ముతో నుత్తర ప్రత్యుత్తరములు జరుపుటకు మాత్ర మవకాశము లేకపోయెను. దానఁ బ్రమాదము వాటిల్లునని యెంచి ఔరంగజే బట్లు లోనరించెను. జాబులేకాదు. లోనిమాట పైకి, పైమాట లోని కినిఁ దెలియకుండ, దుర్గరక్షకుఁ డప్రమత్తుఁడై యుండెను.

సూజా సైన్యసమేతుఁడై యాగ్రానగరముమీఁదకు నరుదెంచు చుండెనని తెలియవచ్చినంతనే ఔరంగజేబు సైన్యసమేతుఁడై అలహాబాదునకు వడివడి పోయెను. సాటిలేని మేటి తంత్రజ్ఞుఁడగు నా మహానీయుఁడు యుద్ధసన్నద్ధుఁడయ్యు, నుపాయాంతరము నన్వేషించు చునే యుండెను. బలవంతులగు రసపుత్రనాయకులను దనదెసఁ ద్రిప్పు కొనవలయునని యాతఁడెంతయుఁ బ్రయత్నించెను. తత్ప్రసిద్ధపూరు షుల హృదయములు సంతసోత్సాహములచే నుప్పొంగునట్టి కమ్మలను లిఖించి యాతఁడు వారలకంపెను. యశవంతసింహ మహారాజు మిగుల ప్రబలుఁడు. ఆతఁడు దారాపక్షపాతియై ఫతేబాదు యుద్ధ మున నౌరంగజేబును దాకెనుగదా. ఐనను, ఆ విషయమును లెక్కింప క నాతని మానసము చంద్రసందర్శనావసరపారావారమువలె నుప్పొంగఁజాలు నుతివాక్యపూరితలేఖను ఔరంగజేబు లిఖించి యాతని కంపెను. యశవంతుఁడు సామాన్యుఁడుగాఁడు. వల్లెయని యాతఁ డౌరంగజేబునకుఁ బ్రత్యుత్తర మొసంగి, సూజాకు నిట్లు వ్రాసి పంపెను—

“మిత్రమా! ఔరంగజేబు నీపై నరుదెంచుచున్నవాఁడు. నీ వేమియు భీతిల్లక నెదిరించి పోరాడుము? నేను వెనుకనుండి వాని సైన్యముపైఁబడి చించి చెండాడెదను.”

కాని, కారణాంతరములచే సూజాయట్లు లౌరంగజేబు నెదిరింప లేకపోయెను. ఐనను, యశవంతుఁడుమాత్రము తాను సంకల్పించి నట్లు లౌరంగజేబు పిఱుందసైన్యమును దాకి, అమూల్యములగు శిబి

రములను దోపిడిచేసి యమితధనవంతుఁడై జీవ్నస నాగ్రాసగరమునకుఁ బోయెను. ఆహా! ఆమహారాజు ఎంత యవివేకము ప్రవర్తించెను! ఆపరాక్రమవంతుఁడు సంకల్పించెనేని, దుర్భరకారాగారబద్ధుఁడై కుంగు వృద్ధసార్వభౌముని సులువుగా విడిపింపఁజాలి యుండెను. షాజహానుని కాసమయమున స్వేచ్ఛ యలవడెనేని, భారతదేశ చరిత్ర మన్యథా పరిణమించి యుండెడిది. కాని, అట్లు లోనరింపక, రాఁజాలసి దారా రాకకై కొంతకాలము సిరీక్షించి, యనంతర మారసపుత్రనాయకుఁడు నిజదేశాభిముఖుఁడాయెను.

అచిరకాలమున నౌరంగజేబు కదనరంగమున సూజాను పరాజితు నొనరించెను. వానిని వెన్నాడుటకై తనకుమారుని నియోగించి యౌరంగజేబు ఢిల్లీనగరమునకుఁ బ్రయాణమాయెను. వ్యాఘ్రము వలె నెంటాడు నౌరంగజేబు కుమారుని ధాకకుఁ దాళఁజాలక సుజా సకుటుంబముగా నారకాను దేశమునకుఁ బోయెను. అచ్చటి దేశపాల కుఁడు వారి నందఱను వధించెనని చెప్పుదురు. ఏమైనను, ఔరంగజేబు నకు సుజా సమస్య తీఱిపోయెను.

అనంతర మాతఁడు ఢిల్లీనగరమునకుఁ బోయి బాహాటముగా సార్వభౌమ బిరుదాంకితుఁడాయెను. అతని నామముగల నాణెములు గూడ ముద్రింపఁబడెను. ఆ తెఱంగున, షాజహాను పాదుషా జీవించి యుండఁగనే కుటిలవ్యాపారదక్షుండగు నౌరంగజేబు శంకారహితుఁడై సామ్రాజ్యాధిపత్యమును వహించెను.

ఔరంగజేబును సంపూర్ణముగా విశ్వసించిన మురాదు మృత్యు మందిరమును బోలిన గ్వాలియరు దుర్గమునకుఁ దరలింపఁబడెనుగదా. రెండవకుమారుఁడగు సూజా ఆరకాను దేశమున జచ్చెనో నొచ్చెనో యెఱుంగరాదు. వృద్ధరాజు తన నగరునందే నిస్సహాయుఁడై జీవ చ్ఛవంబువలె బడియుండెను. కాని, దారా యేమాయెను? సామ్రాజ్య

మకుటమును ధరింపనలసిన యోగము సంతతు డేమాయెను ? కఠిన హృదయుఁడగు నౌరంగజేబు తనయన్నకు నిలుచుటకైన నవకాశ మొసంగలేదు. దావానలజ్వాలలవలెఁ జుట్టివేయు నరిసైన్యముల నెదిరింపజాలు శక్తిస్థైర్యములు చాలక దారా నిలిచిన తావున నిలువఁజాలక వడివడి బరుగిడఁజొచ్చెను. అదురదృష్టవంతుని దారాపుత్రాదులు గూడ నాతనితోడనే యుండిరి. ఎండ కన్నెఱుంగక సహస్ర పరిచారికల యూడిగోపచారముల కలవాటుపడిన ఆ యోగర్భ శ్రీమంతులు పడినబాధలు దైవ మెఱుఁగును. నడచుటకు శక్తిచాలక, తినుటకు దిండిలేక, త్రాగుటకు నీరమైనను చిక్కక, అసుకుమారులు పడిన బాధలు కేవలము వర్ణనాతీతములు. తలంచినంతమాత్రమున డెందము దహించికొని పోవును. హృదయము తుహినకణమువలెఁ గరగిపోవును ; కట్టతెగిన ప్రవాహమువలెఁ గన్నీరు మున్నీరై స్రవించును. పాపము ! దుర్భరమార్గాయాసమును భరింపఁజాలక దారాయొక్క పెద్దబేగము దిక్కులేని యనదవిధమున మరణించెను. ఆతని రసపుత్రభార్య మాత్రము మగని ప్రోద్బలముచేఁ దనపుట్టినింటికి బోయెను. దారాయొక్క సైన్యవిభాగము క్రమముగాఁ బలుచబడెను. తుదకా మందభాగ్యుఁడు తన చిన్నిప్రాయంపు గొమరుతోఁబాటు నొకానొక మిత్రునింటఁ దలదాచుకొనఁ గడంగెను. ఓయీ ! సార్వభౌమ కుమారా ! నీకెంత బేలవు ? మానవశబ్దము వ్యర్థమనియు, మానవుఁడు క్రూరుఁడు, కఠినుఁడు పాపాత్ముఁడు స్వార్థపరుఁడు, మిత్రఘాతకుఁ డనియు నెఱుంగవు ! ఆ నరాధముఁడు ధనాశాపరుఁడై దారాను ఔరంగజేబున కప్పగించెను.

ఔరంగజేబు ఎంతకఠినముగాఁ బ్రవర్తించెను ! దారాయొక్క సుందరహస్తయుగళమునకు నిష్ఠుర నిగళయుగళమును దగిలించి తన పసికూనమానునితో బాటు మదపుటేనుఁగుపై నగరమంతయు నూరే

గించెను. హృదయవిదారకంబగు నా దుస్సాహసకృత్యముఁగాంచి జనులు సహింపఁజాలకపోయిరి. దుర్భర విషాదాగ్రహములచే వారి హృదయము ప్రక్కలాయెను. ఏ నృశంసుఁ డను కంపారహితుండై దారాను బట్టి యౌరంగజేబున కప్పగించెనో, యాక్రూరుఁడా వృద్ధు నిశ్చలుఁడై యీ దృశ్యమును వీక్షించుచుండెను. ఆ యఘమాఘమునిఁ గాంచి నంతనే యున్మాదులవలె జనులు నాగ్రహోద్ధతమున హుమ్మని హుంకరించి, పండ్లు పటపట కొఱికి, వానిపై బడి ముక్క ముక్కలుగఁ జెక్కాడవలయునని ప్రయత్నించిరి. వానికట్టి దురవస్థ ప్రాప్తింపవలసినదే. అనివార్యమగు ప్రజాగ్రహదావానలమునఁబడి వాఁడు శలభమువలె బ్రుగ్గవలసినదే.

కాని. ఔరంగజేబు సైనికులు వానిని రక్షించిరి. వాఁడు రాజనగరునందుఁ దలదాచుకొనెను. వాని నట్లు పరిభవించిన జనానీకముపై నౌరంగజేబు కడుంగడు గుపితుండాయెను. ఎట్టికఠినహృదయుఁడునైనను నీరు చేయఁజాలు దారా దురవస్థనుగాంచి యట్లు ప్రవర్తించిన జనులు ఏనుఁగు పాదములచే మట్టింపఁబడిరి. మిగిలిన జనులందఱు భయవిహ్వలులై గజగజవడంకిరి. తమ నవీనసార్వభౌముని స్వభావ మప్పుడే వారికి వ్యక్తమాయెను. ఇఁకముందు దేనిమెట్టి యిక్కట్టులను గుడువవలసియుండునో యని వారు ప్రకంపిత హృదయులై విలపించిరి. షాజహాను పరిపాలించి నంతకాలము జనులు కష్టము లెఱుంగక, ఈతిబాధలను మఱచి, కఠిన పరిపాలన మెట్టిదో తలంపఁజాలక సుఖజీవన మొనరించిరి. ఆమహారాజు పరిపాలనముననే భారతకళా వైభవము సంపూర్ణత్వము గాంచెను. అట్టి రామరాజ్య మంతరించెనని జనులు గుర్తించిరి.

తన ప్రవర్తనము సమంజసముగా గాన్పింపవలయునని యెంచి, ఔరంగజేబు సింధునదర్శానుసందు దారాయొక్క నేరములను విమ

ర్శించెను. ఆ సభయందు నౌరంగజేబుయొక్క మంత్రులును, గంభీర స్వభావులగు మహాశ్వేలునుగూడ నుండిరి. మత భ్రష్టుండనియు, కాఫరు అనియు దారాపై నేర మారోపించి యాతనికి మరణశిక్ష విధించిరి. అమానుషమగు నా తీర్పును బ్రకటించు నవసరమున భ్రాతృహంతకుండగు నౌరంగజేబు సోదరవాత్సల్య ముట్టిపడునట్లు బాష్పపూరిత నయనములను, అమితానంగీకార భావమునుగూడ ప్రదర్శించెను.

హృదయవిచ్ఛేదన మొనరింపఁజాలు ననంతర వృత్తాంతమును వర్ణించి పాఠకులను దుర్భరవిచారసాగరనిర్మగ్నుల నొనరింపఁ జాలము. కావలివాండ్రు తనకు విషాన్న మొసంగెదరని వెఱచి దారాస్వయముగా వంటజేయుచుండెను. ఆతని కుమారుఁడు సాయ మొనరించుచుండెను. అట్టి సమయమున హంతకులు ఖడ్గపాణులై యమదూతలవలె నాతనిఁ బొలియింప నరుదెంచిరి. ఆ వికృతాకారులను గాంచినంతనే దారా వారి యభిప్రాయమును గుర్తించి, చెంతనున్న కృపాణమునుబూని తన ప్రాణమును రక్షించుకొనఁ బ్రయత్నించెను. అంతలో నా దురాత్ములు దారామస్తకమును ఖండించి, చేతఁబూని పరుగునఁబోయిరి. తనతండ్రి మొండిశరీరముపై నాడింభకుఁడు వ్రాలి రాలు కరఁగునట్లు గోలుగోలున నేడ్చెను. కాని, వాని నూరడించువారెవరు?

హంతకులు కేరుచుఁబోయి దారామస్తకమును దమ సార్వభౌముఁడగు నౌరంగజేబునకు సమర్పించిరి. దారావదనము రక్తసిక్తమై, ధూళీధూసరితమై, రూపు చెడియుండెను. రాజాజ్ఞ ననుసరించి యా మొండితలను శుభ్రపఱచిరి. అయ్యది దారాశిరస్సేయని గుర్తించి, లోలోన సంతసించి, మాయావియగు నౌరంగజేబు సావకాశముగా దనయన్నకై సంతత ధారాపాతముగా నేడ్చెను. దర్బారు

సలంకరించిన సభ్యుల నయనములనుండియును అశ్రుజలములు కాల్వలు కట్టి ప్రవహించెను.. కాని, వారి విషాదము క్రొత్తపాదుషావారి విషాదమువలెగాక సత్యమైనది.

పిడుగువంటి దారా దుర్మరణమువార్త నగరమంతయు వ్యాపించెను. ఆ సద్గుణగరిష్ఠునిఁ బ్రేమింపని వారులేరు: ఆ వార్తవిని విలపింపని వారులేరు: ఔరంగజేబును దిట్టనివారులేరు. భయంకరానలపర్వతమువలె నగరప్రజాహృదయ ముడికిపోయెను. సాంద్రతరకృష్ణమేఘావృత వాతావరణమువలె వారిడెంద మంధకారబంధురమాయెను: శూన్య గేహమువలె శూన్యమాయెను. ఐననేమి ? ఔరంగజేబునకు వెఱచి జనులు తమవిషాదమును వెలిబుచ్చుటకునైన నవకాశములేకపోయెను. జను లాప్రొద్దు నిరాహారులై యుండిరి.

మొగలాయీసామ్రాజ్యము దారాతోడనే యంతరించెనని గమనింపవలయును.

౨౧

లాల్జీదురవస్థ

దారాకుమారుని నామధేయము సులేమాను. ముద్దుమొగమొలంది జనులందఱు నాసర్వాంగసుందరమనోహరాంగుని "లాల్జీసాహెబు" అని పిలుచుచుండిరి.

సులేమాను సూజాను వారించుటకై వెడలియుండెనుగదా. దారాకుమారుఁడు విజయలక్ష్మీసమేతుఁడై, ఉత్సాహపూరితహృదయుఁడై రాజధానికి రయమునఁ బ్రయాణమాయెను. అంతలో ఫతేబాదు సమగరుయుద్ధముల సమాచారములు తెలియవచ్చెను. రెండురంగము లందును దారా పరాజితుఁ డాయెననియు; రసపుత్రనాయకులు తమ

తమ దేశములకుఁ బోయిరనియుఁగూడఁ దెలియవచ్చెను. తన జనకుని బంధించి ఔరంగజేబు పాదుషా యాయెననియును దెలియవచ్చెను. ఆయావిషయములగురించి చింతించి, దారాయదృష్టభానుఁడస్తమించెనని గ్రహించి, సులేమానుతోనుండి తాను సాధింపఁజాలునదేమియులేదని యెంచి, జయసింహుఁడు తన దేశమునకుఁ బ్రయాణమాయెను. దారా కుమారుఁ డెంతప్రతిమాలినను సరకుఁజేయక మొగలాయీసైనికులుగూడ నాతని విడనాడిరి. సేతుశీతనగమధ్యస్థవిశాలవసుంధరాతలమును వైభవముగఁ బాలింపవలసిన దారా కుమారుఁడు తుదకు దిక్కుమాలిన విధమున నేకాకి యాయెను.

ఒక్కక్షణకాలమున నాపాదుషా పౌత్రుఁడు బంధురహితుఁడు, మిత్రరహితుఁడు, సైన్యరహితుఁడు, మీఁదుమిక్కిలి యదృష్టరహితుఁడు నాయెను. అనుక్షణము వంగివంగి వందనసలాములొసరించు సైనికు లొక్క సలామైన నొసరింపక, చూడనైనఁజూడక నిర్లక్ష్యముగ బోవుట గాంచినంతనే, సులేమాను తన నయనములనుండి వెలువడు బాష్పస్రవంతిని వారింపనేరనివాఁడాయెను. "దైవమా! దయామయుండవు, కరుణాస్వరూపుండవు. నేఁడీతెలంగున మాపై విజృంభించుట న్యాయమా? ఆహా! నాపినతండ్రి యెంతటి క్రౌర్యమొనరించెను! వృద్ధుఁడు, పరమపూజ్యుఁడగు తనతండ్రినే బంధించెగా! ఎంతయమానుషము! ఎంతపాపము! అయ్యో! నాజనకుఁడేమాయె? రెండు రణరంగములం దోటువడిన మాతండ్రి యెందుఁగుందుచున్నవాఁడో గదా. తండ్రీ! నేనుండియు నీకు సహాయ్యమొనరింపఁ జాలనైతిని. విధీ! ఎంత నిర్దయురాలవైతివి! నేనేమి చేయఁగలను? ఏమిచేయఁగలను?..."

ఆ తెలంగున సులేమాను కాలకూటసన్నిభవిషాదానలతప్తచిత్తుఁడై, విలపించుచుండ నొక్క యాశ్వికుఁడు రయమున నరుదెంచి

యిట్టులనెను.—

"రాజకుమారా! వీరుఁడవు, నీవిట్లు వికలస్వాంతుఁడవై యుంట పాడియగునా?

దారాకుమారుఁడు దద్దరిల్లి, నయనదళములను దుడిచికొని యిట్టు లనెను.—

"మోతీ! నన్నెల్లరు విడనాడినను, నీవుమాత్రము విడనాడవని."—

"హృదయాధిరాజా! ఈ పరిచారికకుఁ గష్టసుఖములు సమానములు. నేను భవదీయ చరణదాసినిగానా?"

"ప్రాణేశ్వరీ! నీ యౌదార్యము కేవల మాదర్శప్రాయము. నిన్ను పాదుషాబీగము నొనరింపఁజాలుదునని యాసించియుంటిని. ఇంతలో నెంతటివిఘాతము.—"

"మనోహరా! అట్టియాశ నాకెన్నఁడు లేదని యెఱుంగవా? నీ చరణసాన్నిధ్యముననుండు నంతకాలము నేను సార్వభౌమపత్నినని యే సంతసింతును."

లాల్జీ నిట్టూర్పువిడిచి దైన్యముగ నిట్టులనెను.—

"హృదయేశ్వరీ! నీగుణము నేనెఱుంగుదును. కాని నీవు నాతోడనే యుందువేని, నీప్రాణమున కపాయము వాటిల్లునేమోయని విచారించుచున్నాఁడను."

"ప్రాణేశ్వరా! అంతకంటె భాగ్యమేముండును? నీతోడనే స్వర్గమును జేరఁగలను. ఆ దివ్యలోకమున, లక్షమంది యౌరంగజేబులైనను, మన సంబంధమును ఛేదింపఁజాలరు."

"మోతీ! నిర్ధనుఁడను. రేపు మనకాహార మెట్లు లభించునో తెలియకున్నది.

"ఆర్యా! ఆ విషయమై కలఁతజెందకుఁడు. నావద్ద గొంతధనమున్నది."

ఆ వెనుకనుండి యాకస్మికముగా నీ పలుకులు వెలువడెను.—

"మహారాజా! మీదయచే నేను ధనికుండనైతిని. నాధనమంతయు మీ యధీనము."

ఆ పలుకుల నాలించినంతనే, మోతియా లాల్జీలు ఉలికిపడి, వెను దిరిగి పరికించిరి. చిరపరిచితుఁడగు జయమల్లు వారికి గోచరించెను. మొదట నీతఁడు చిన్నదుకాణదారుఁడనియు, లాల్జీయొక్క హృదయము నాకర్షించి, యాతని సైన్యమునకు భోజనసామగ్రులు మొదలగు వానిని సరఫరాచేయు నుద్యోగమును సంపాదించెననియు పాఠకులెఱింగియే యుందురు. అదృష్టమట్లు కలసివచ్చుటచే, నాచిల్లర దుకాణదారుఁడు గొప్పవర్తకుఁడాయెను. లాల్జీ గద్గదకంఠుఁడై యిట్లు లనెను.—

"మల్లూ! నీవిశ్వాసము కడుశ్లాఘనీయము."

జయమల్లు కరములు జోడించి యిట్టులనెను.—

"మహారాజా! ఇదియంతయు మీసృష్టి. మీయుప్పుదిని ధనవంతుఁడనైతిని. నేను విశ్వాసఘాతకుఁడను గాను."

"ఓయీ! మాయుప్పు దినినవారికి లెక్కలేదు. వారి కెవరికైన విశ్వాసము కలదా?

మోతియా యిట్టులనెను.—

"రాజకుమారా! నీ వీపగిది తూలిపోరాదు. కష్టము లెవ్వరికి రాకుండును? అంతమాత్రమున పురుషుఁడు నిరుత్సాహమొందరాదు. మనము దైవమున కెగ్గుదలంచువారముకాము. కాన పరమాత్ముఁడు మన కేలతోడ్పడకుండును? క్రూరాత్ముఁడగు నౌరంగజేబునకుఁ దగునట్లు బుద్ధిచెప్పుటకునై మీ జనకుఁడు సముచిత ప్రయత్నములనొనరించుచుండును. కావున నీవు దారాను గలియవలయును."

"మోతీ! నీవుతక్క నాకు మిత్రులెవ్వరులేరు. నీ వేమిచెప్పిన

నట్లు చేయువాఁడను."

"ఆగ్రానగరమున మనకు మిత్రులుగలరు. పాదుషావారును జహానారాయును జీవించియున్నారుగదా. వారొకవేళ బంధింపఁబడి యుందురుగాక. వంగరాణియును, శాలీవరాయఁడును గలరు. వారలు నీకై తమ ప్రాణములనైన నర్పింపఁగలరు."

"కాని, ఆగ్రానగరమిప్పుడు శాత్రవాధీనమై యున్నదిగదా. నే నెట్లు పోఁజాలుదును?"

"నీవు పోనవసరములేదు. జయమల్లు రాజధానికిఁబోయి పరిస్థితులను బరికించి, వలయు సమాచారములు నరసి, ధనసంగ్రహమొనరించి మనలను గుజరాతు దేశమునందుఁ గలియఁగలఁడు. దారాయును దద్దేశాభిముఖుఁడాయెననియే వినియుంటిని."

"అట్టులే చేయుదను."

"మఱియు, నీ వీదుస్తులను వర్జించి, సామాన్యవస్త్రములను ధరింపవలయును. నీ వొకసాధారణపౌరునివలె బ్రయాణము చేయవలయును. మనమిఁక గాలహరణమొనరింపక ఈచెంతనున్న యరణ్యసీమకుఁ బోదమురమ్ము. నీ వచట వేషధారణమొనరింపవలయును. జయమల్లు ఆగ్రానగరమునకు వెంటనే ప్రయాణము కావలయును."

ఆ వర్తకుఁడు ముకుళితహస్తుఁడై యిట్టులనెను.—

"నేను మిమ్ము విడనాడవలసిన యవసరములేదు. వలయుధనము నాతోడనే యున్నది."

"మోతీయా సంభ్రమచకితచిత్తయై యిట్టులనెను.—

"అయ్యా! నీవే రాజకుమారునకు నిక్కపుమిత్రుఁడవు. ఈమహావిపత్సమయమున నీవొక్కఁడవే విడనాడకుంటివి. రాజకుమారుఁ డిపుడు నీమీఁదనేయాధారపడియున్నాఁడు. ఆగ్రానగరవృత్తాంతముల నవశ్యమెఱుంగవలయును. కావున, నీవు ప్రయాణము కావలయును."

"చిత్తము! అట్లనే నొనరించెదను."

అని పలికి జయమల్లు తన కక్షయందడగియున్న బంగారుకాసుల సంచిని వేసి, లాజ్జీపాదముల ముందుంచి, భక్తిపూర్వకముగా సాష్టాంగ మొనరించి, వినయపూర్వకముగా లెక్కకు మిక్కిలి సలాములాచరించి, యనంతర మశ్వారూఢుండై మాయమాయెను. వాని నిరుపమాన వినయాభిమాన విశ్వాసములను గాంచిన లాజ్జీ యువరాజ్ఞి ఆశ్రుధారార్ద్రనేత్రుండై, రుద్ధస్వరంబున నిట్లులనుకొనెను.—

"ప్రపంచమునం దింకను మానవులున్నారు. జనులందరును రక్కసులు గారు."

దుర్భరసంతాపము నడంపఁజాలక వెక్కి, మోతియా యిట్లులనెను.—

"ప్రాణప్రియా! ఇంక వనమునకుఁ బోవుదము రమ్ము. శీఘ్రముగా వేషములను మార్చి, జనకునిఁ గలసికొందము."

ప్రణయస్వరూపిణియగు నాయిందుముఖిని గాఢాలింగన మొనరించి యవిచ్ఛిన్నముగ ముద్దాడి లాజ్జీ యిట్లులనెను—

"ప్రేయసీ! నీవే నాహృదయ దివ్యమంగళ విగ్రహమవు!"

నిమీలితనయనయై యామె యిట్లులనెను—

"రాజకుమారా! నేను నీ చరణదాసిని."

అంత వారిరువురును మాటాడక నరణ్యమునకుఁ బోయిరి. అయ్యది వివిధవృక్షసంకీర్ణమై సాంద్రమై గభీరమైయుండెను. ఎట్లు పరికించినను, మానవనివాసము గోచరించుటలేదు. మానవుని జాడయైనను గానరాకుండెను. కావున, దారాషుమారుని గూఢదేశము నందు దపాయము వాటిల్లనేరదని మోతియా సంతసించెను. తన జనకునితోఁబాటు దననుగూడఁబట్టి బంధించి వధించుటకై యౌరంగజేబు బహుళప్రయత్నము లొనరించునని లాజ్జీ యెఱింగియుండెను.

కావున, దాను గడుజాగరూకతతో మెలంగవలయునని యాతఁడు గుర్తించెను. ఆ మహావిపత్సముద్రమునుండి దారాకుమారుని రక్షింపఁ జాలిన తెప్ప మోతియాయే.

లార్జిని దనప్రాణముకంటె నెక్కుడుగా మోతియా ప్రేమించి యుండెను. ఆమెకుఁగల మేధాశక్తి యద్వితీయము. ఆమె ధైర్యస్థైర్యములు అనంతములు, కేవలము నిరుపమానములు. అవసరసమయమున నందామె భయంకరసింగంబుపగిది నాక్రమించునని లార్జి యెఱుంగును. ఆతఁడును, అమేయబలపరాక్రమవంతుఁడు. కావున దమ్మెవ్వరు సమీపింపఁజాలరని యాతఁడు ధైర్యము వహించెను.

చల్లని వృక్షచ్ఛాయయందు వారిరువురు నాసీనులైరి. శీతలవాతపోతములు మేను సోకినంతనే లార్జి యొకింత సేదదేరెను. అనంతర మాతఁడు తన వస్త్రాలనువిడిచి, మోతియా కొసంగిన మోటువస్త్రములను దాల్చెను. ప్రసిద్ధవేషధారిణియగు మహారాణియొక్క శిష్యురాలగు మోతియా దారాకుమారు నొక్కత్రుటిలో వేఱుపురుషునిగ నొనరించెను. తన యాకృతిఁగాంచి లార్జియే విస్మయము నొందెను. మోతియా యిట్లనెను—

"రాజకుమారా! కడు బడలితివి. ఒకింత విశ్రమింపుము. నేనిచ్చెంత నున్న గ్రామమునకేగి యాహారమును గొనితెత్తును. రాత్రియగునంతనే, ప్రయాణ మొనరింతము."

మృదులహంసతూలికాతల్పమున శయనించు సార్వభౌమపుత్రుఁడు నేఁడు క్రూరవిధివశమున దిక్కుమాలిన తెరువరివిధమున తృణతల్పమున మేనుఁ జేర్పవలసినవాఁడాయెను. మోతియా విషణ్ణవదనయై తన యూరుతలంబు నారాకొమరునకు దిండుగ నమర్చెను. తన దురవస్థ యొకవంకను, ఆసుందరి స్వార్థత్యాగశీల మొకవంకను ఆతని హృదయమును బూర్తిగాఁ గలంచివైచెను—

"మోతీ! నీకింత శ్రమయేల? నీకు మిగుల బాధాకరము వలదు. లెమ్ము వలదు—"

అట్లు వారింపఁ బ్రయత్నించు నా రాజకుమారుని వారించి మోతీయా యిట్టులనెను—

"రాజా! పసితనమునుండియు దాసినై క్రయవిక్రయ సమీరము లచే నిందందుఁబడి యనేక గృహములం దూడిగ మొనరించు నాకు శ్రమయేమి? బాధయేమి? నివట్టులు వంత నొందకుము. అట్టుగాక ఇదియొక మహాభాగ్యమని సంతసింతును."

"ప్రేయసీ! నీ నిష్కలంక ప్రేమాభిమానములు నాచిత్తమునకుఁ దత్తరముఁ గలిగించుచున్నవి."

"రాజపత్నీ! నాకై విచారమా! నీయండనుండుటయే నాకుఁ బరమానందము. నీకుఁ బరిచర్య సలుపుటయే నాకుఁ బరమోల్లాసము. కాని, నూరు బేగములచేఁ బరివృతుఁడవై, సార్వభౌముఁడవై, మహా వైభవసమన్వితుఁడవై యుండవలసినవాఁడవుగదా. అట్టి మహానీయు నకు సేవఁజేయు భాగ్యము నాకుఁ బ్రత్యేకముగా లభించుట మహా భాగ్యము కాదా!"

౨౨

గ్వాలియరు దుర్గము

ఉన్నతపర్వతోపరిభాగమున నిర్మింపఁబడిన గ్వాలియరుదుర్గము శత్రుజనులకు దుస్సాధ్యము. లెక్కకు మీఱిన సైన్యము లాదుర్గ మును ముట్టడించినను, ఒక యల్పసైన్య విభాగ మద్దానిని రక్షింపఁ

గలదు. ఎవ్వఁడైనను, సార్వభౌముఁ డగునంతనే, యీదుర్గరాజమును దొలుదొల్త నాక్రమింపఁ గడంగును. తదాక్రమణమునకంతరాయము ఘటిల్లునేని, తద్రక్షకభటులకు లంచమొసంగి నైనను, ఆకోటను స్వాధీనపఱచికొనును. అట్టి దుర్గము క్రమముగా మొగలాయీ రాజకుమారుల బందిఖానాగాఁ బరిణమించెను. జహాంగీరు జ్యేష్ఠ కుమారుఁడగు ఖుస్రూ నిజజనకుని నెదిరించినపుడు, అందే బంధింపఁ బడెను.

కాని, షాజహాను మాత్ర మట్టులొనరింప లేదు. ఖుస్రూ కారాగృహవాసమున కాతఁడు బాధ్యుఁడు కాఁడుగదా. ఆతని రెండవ సోదరుఁడగు షార్యేషు ఎట్లు వధ్యుఁడాయెనో గమనించియే యుంటిమి*. నూర్జహాను యొక్క పుత్రికను వివాహమాడిన షరియారు జహాంగీరుయొక్క నాల్గవపుత్రుఁడు—కాశ్మీరు దేశమునందు వ్యాధిగ్రస్తుఁడై, లాహోరునగరమున మరణించెను. కావున, షాజహాను గ్వాలియరుదుర్గమును కారాగారముగానుపయోగింపలేదు. ఔరంగజేబు విజృంభించినంతనే, యీదుర్గము మఱల చెఱసాలయాయెను. అందుఁ జొచ్చిన మొదటి యతిథి మురాదు. తనకు మహావిజయము చేకూఱినంతనే వాని నౌరంగజేబు గ్వాలియరునకుఁ బంపివైచెను.

మందుఁడగు మురాదు తానట్టి దురవస్థకుఁ బాల్పడుదునని యెఱుంగఁడు. విషపూరితమగు సారాయి ద్రావినంతనే, యాతని స్మృతి తొలంగెను. ఏనుఁగు నెక్కుటయు, గ్వాలియరు జేరుటయును నాతఁ డెఱుంగఁడు. మత్తువదలి చుట్టును బరికించినంతనే, లోకమంతయు వేఱువిధముగ గోచరించెను. పాపమాహతభాగ్యుఁడు అయ్యది కలయో నిక్కమో యెఱుంగ నేరకుండెను. కొంత తడవయ్యది స్వప్న మనియే యాతఁడు భ్రమించెను. కాని, యాతఁ డొకశిలాసన్నిభమగు

* ద్వితీయ సంపుటము, 6 ప్రకరణము.

పాన్పుపై నుండెను. ఆ మందిరము నిర్జనమై, శూన్యమై, యొకచీఁకటి కోణమువలె నుండెను. అమరపురసమానవైభవ మేమాయెను? తొలకరి మెఱుపులవలె నృత్యము సలుపు సుందరవిలాసినీజనంబులు కానరేమి? మనోహరగానసుధారసధారలు వీనులకు విందొనరింప వేమి? కమ్మని సువాసన లేమాయెను?

మురాదు సంక్షుభితచిత్తుఁడై యిటునటు జూడ, వీవన బూని వీచుచుండిన యొక్కకాంత గోచరించెను. ఆమె చిరపరిచితయయ్యు, రాజకుమారుఁడు గుర్తింపనేరక, బీటువాఱిన కుత్తుకను సవరించి యతిప్రయాసమున నిట్లు లఱచెను.—

"దాహము! ప్రాణము పోవుచున్నది. ఓసీ! నీరము!"

నీడవలె నంటియున్న యాపరిచారికతోడనే యొక్కగిన్నెఁడు సారాయి నందికొని యామందభాగ్యమహీపాల నందనుని నోటి యందు మెల్లమెల్లగఁ బోసెను. తోడనే, పోయినప్రాణము మురాదునకు మఱల లేచి వచ్చెను. బల మొకింత యలవడెను. మస్తిష్కము నావరించిన మాంద్యముగూడ నొకింత తొలంగ, నాతఁడు మఱియొకపాత్ర నపేక్షించెను. అయ్యదియును గొంతు దిగినంతనే, మురాదు లేచి కూర్చుండఁ గలిగెను. తానున్న కోణము నవలోకించి యాతఁడు క్రోధవిస్మయాక్రాంతుఁడై యిట్లు గర్జించెను.—

"నీ వెవ్వతెవు?"

"స్వామీ! నీపరిచారికను, జూమేలా."

"నే నిపు డెందున్నాను?"

"రాజా! గ్వాలియరు దుర్గమునందు."

"గ్వాలియరు దుర్గమా? ఛీ!—" అట్లు అంకెవైచి, ఒక్కయుదుటున శయ్యనుండి నేలకు లంఘించెను. హృదయము ఢగ్గున మండెను. నయనములు గిఱ్ఱున దిరిగెను. సర్వ మగమ్య మాయెను. పట్ట

రాని యాగ్రహము కతన మతిచెడి యాతఁ డున్మాదునివలె హుంకరించి, వినమ్రమై కట్టెదుట గరముల ముకుళించియున్న బందీని పాదముతోఁ దన్ని, యిట్లు గర్జించెను.

"ఓసీ! పాపాత్మా! నాయెదుట నిల్చి యనృత మాడెదవా! పాముపానని యెఱుంగవా! ఇంత కండకావరమా!..."

ప్రేషితరవిశ్వాసబద్ధయగు నాపరిచారిక యాదెబ్బతో నేలఁ గూలెను. మురా దట్లు క్రుద్ధోన్మత్తస్వాంతంబున నడచుచు నావలకుఁ బోయెను. రెండుగదులను దాటినంతనే, యొకచిన్నయుద్యానవనము కాన్పించెను. తదారామముచుట్టు నాకసమునంటు గోడ లుండెను. ద్వార మొక్కటియే యుండెను. అచట ముష్కరుఁడగు నొక సిపాయి తుపాకి ధరించి మెలకువతోఁ గావలియుండెను. సమీపించుచున్న మురాదును వారించి వాఁ డిట్లనెను—

"రాజకుమారా! నా యవిధేయతను మన్నింపుము; నీవీవైపు రారాదు; వచ్చిన, నీ తుపాకితో నీప్రాణము హరింపవలయునని యాజ్ఞ."

ఒక సామాన్యసైనికుఁడు తన నట్లు లవమానించునని మురాదు కలనైనఁ దలంపలేదు. ఆగ్రహవిస్మయాధిక్యమున నాతఁడు చైతన్యవిహీనుఁడై యచ్చో నిలిచిపోయెను. గ్రహణముపట్టినదో యన జగమంతయు నంధకారబంధురముగ గోచరించెను. ఆషాజాదా యొకింత నిగ్రహించుకొని, గంభీరముగ నిట్లు ప్రశ్నించెను—

"ఓరీ! నే నెవ్వఁడనో యెఱుంగుదువా?"

"మురాదు రాజకుమారుఁడ వని యెఱుంగుదును."

పారావాఁడు సవినయముగనే పలికెను. మురాదు మాత్రము ఉగ్రజలధరమువలె నిట్లు ఉఱిమెను—

"ఓరీ! దురాత్మా! ఇంకను రాజకుమారుఁడనే? సంగరరంగ

మున గెలుపొంది సార్వభౌముఁడనై తినని యెఱుంగవో?"

"అయ్యా! మీరిపుడు పాదుషావారి బందాలు."

"బందా! యుద్ధమున దారాయే విజయుఁడాయెనా?"

"లేదు. దారా పరాజితుఁడై పలాయన మొనరించెను."

"ఐన, నన్ను బంధించుట కెవ్వఁడు సాహసించును?"

"మహాసామ్రాజ్యాధిపతులు ఔరంగజేబు పాదుషావారు నిన్ను బందెయందుఁ బడవైచిరి."

"ఏమేమీ! ఔరంగజేబు పాదుషా?"

"ఔను. షాజహాను సార్వభౌమత్వ మంతరించెను. ఔరంగజేబే యిపుడు పాదుషా. కాని, నీ సదుపాయములకాటంకము గల్గింపము నీ హద్దుమీఱుదేని, ఈ తుపాకిగుండు కాహుతి కాఁగలవు."

మురాదు స్థితి కడు దుర్భరముగఁ వర్ణనాతీతముగ నుండెను. యదార్థము తెల్లమాయెను. ఔరంగజేబు జేసిన మహామోసమపుడు వ్యక్తమాయెను. మోసపుఁడంతటిమాయాప్రవర్తకుఁడనియు, అంతటి ద్రోహియనియు, అంతటి విశ్వాసఘాతకుఁడనియు, అట్టి రక్కసుఁడనియు ఆ పాదుషాపుత్రుఁ డెన్నఁడుఁ దలంపలేదు. నిరంతరభోగా ర్ణవతరంగడోలికావిహారమేగాని, యాతఁడు మాయామర్మముల నెఱుంగఁడు. తన యన్న సత్యసంధుఁడనియు, స్వార్థరహితుఁడనియు నాఁటి డింతకాలము పూర్తిగ విశ్వసించియుండెను. కావున, నౌరంగ జేబుయొక్క క్రౌర్యకౌటిల్యప్రవర్తనము వెల్లడియైనంతనే యాతఁ డనిర్వాచ్యహృదయపరివేదనాపీడితుఁడై, డింభకునిభంగి డిల్లపడి, మాఱుమాటాడనేరక వెనుకకు మఱలెను.

పాదతాడనంబున నేలగూలిన పరిచారికవదనమునుండి రక్తము స్రవించుచుండెను. పాప మాపడఁతి యొకమూల నాసీనయై తనచీర చెఱఁగుతో నెత్తురు నద్దుకొనుచుండెను. ఆ దృశ్యముఁ గాంచినంతనే

మురాదు దుఃఖవివశుఁడై, కడుదైన్యముగ నిట్టులనెను.—

"సుందరీ! ఒడలెఱుంగక మహాపరాధమొనరించితిని. మన్నింపుము. లోకమంతయు నన్ను విడనాడినను, నీవుమాత్రము నన్నంటి యుంటివి."

పశ్చాత్తాప సంజనిత ప్రేమవిచారములచే మురాదును, తదాలోకనావసరభవమానసోద్రేకముచే జుమేలాయును వేడికన్నీరు నవిరళముగ విడిచిరి. గద్గదస్వరమున నాబందీ యిట్టులనెను.—

"రాజకుమారా! నామాటకేమి? నీకై నేనెంతయు విచారింతును. అఖండవైభవనగాగ్రమునుండి దుర్భరకారాగృహపంకమున ద్రోయబడిన వాఁడింకొకఁడైనచో, వెంటనే యున్మాదుఁడుగాఁడా?"

ఆతొయ్యలి యపూర్వవినయాభిమానముల కారాజకుమారుఁడలరి, తన దురవస్థనుమఱచి, ప్రేమార నాలింగనమొనరించి, చెక్కులను ముద్దాడెను. అంత నాతఁడాచేరువనున్న జలముఁగొని యామె గాయమును గడిగెను. జుమేలా సేదదేఱి, జరిగిన ఘోరవృత్తాంతమును సవిస్తరముగ తన స్వామికెఱిగించెను. మురాదిట్టులనెను.—

"నాయన్న యింతటి మాయావియని యెఱుంగను. ఆహా! దురాత్ముఁడెంతటి ద్రోహమొనరించెను? ఇట్టి మోసమునకు దొరకొను వాఁడెట్టి క్రౌర్యమునకునైన వెనుదీయఁడు. వాఁడు నాప్రాణమును గబళింపకమానఁడు. ఇందున్నచో, మరణముధ్రువము. కాని తప్పించుకొని బయటపడుట కవకాశములేదా?"

"అసాధ్యము. కావలివాండ్రు కడు నప్రమత్తులు: కడుకఠినులు."

ఒక్క క్షణకాల మాలోచించి మురాదిట్టులనెను—

"నీవు నన్ను ప్రేమింతువుగదా?"

"ఈ బందీ హృదయము నిశ్చలమైనదని దేవర యెఱింగియే యుందురు."

"క్షమింపుము. ఔను. పురుషులకంటె స్త్రీలు చతురమతులు. మీ సూక్ష్మజ్ఞానము మహత్తరమైనది. నే నీప్రదేశమును వీడుటకు వలయు నుపాయము నుపదేశింపుము."

మురాదు పలుకులు కఱకుటమ్ములవలె నా కోమలాంగి హృదయమును ఛేదించెను. ఆమె మురాదును త్రికరణశుద్ధిగాఁ బ్రేమించెను. ఆ మందభాగ్యుని విడనాడఁజాలక నేగదా, యామె వెంబడించెను. కాని, మురాదన్ననో! ఆమెను గుఱించి యించుకేనియుఁ దలంపక, కేవలము ఆత్మసంరక్షణోపాయమునకై తత్తరపడుచుండెను. ఆ కారణమున నామె హృదయము వ్రయ్యలాయెను. బాష్పవారితో నయనములు గిఱ్ఱున దిరిగెను. ఐనను, నిజహృదయపరితాపము నడంచికొని రుద్ధస్వరమున నిట్టులనెను.—

"రాజకుమారా! శక్తివంచనలేకుండ నేఁ జేయఁగల ప్రయత్నము నొనరింతును."

"సుందరీ! రాజ్యమును గాంక్షింపనుసుమా! ఈ మానవవేషధారునకు బుద్ధిచెప్పవలయు, లేదేని, చచ్చిన యనంతరము నాకుఁ జిత్తశాంతికలుగదు."

మురాదు మగుడ నిట్టులనెను.—

"మఱియు, నీప్రదేశమున నుండరాదు. ఈ దురాత్ములు నాకు విషాన్నమిడి నన్ను వధింతురు. కావున, ఈ రేయియే ఈ మృత్యునిలయమును వీడవలయును."

కాని, భాగ్యహీనుఁడగు మురాదు అట్లు ప్రయత్నించి, భగ్నమనోరథుఁడాయెను. నిశాసమయమున నాతఁడు పాఱిపోవఁ బ్రయత్నించెను. కాని, పట్టుపడి శృంఖలాబద్ధుఁడై రాజధానియగు ఢిల్లీ నగరమునకుఁ గొంపోఁబడెను.

మురాదు ప్రయత్నమునకు జుమేలా దోహదమాయెను. ఆతఁడు

భద్రముగ బయటపడునంతనే తానుగూడఁ దప్పించుకొనవలయునని ఆమె యోచించెను. కావున నాబందీమరణ శిక్షకుఁ బాత్రురాలాయెను. తెల్లవారునంతనే యామెను బహిరంగముగా వధింపవలయునని దుర్గాధిపతి నిశ్చయించెను.

సూర్యోదయ మైనంతనే మైదానము జనులతో నిండిపోయెను. సైనికులు తమ తమ స్థానములందు బారులు తీర్చియుండిరి. ఆ సైనిక నికాయవలయము నడుమ నొక తలవరి భయంకర నీలాంబరములఁ దాల్చి, తళతళ మెఱయు నిశితకుఠారమును ధరించి, మూర్తీభవించిన మృత్యువో యన వేచియుండెను. ఇఁక నఖిలజననయనోత్సవకరముగ నరవధ చేయుటకై జుమేలాను గొనితేర నొక సైనికుఁడు రయముగఁ బోయెను.

వధించుటకుఁ దలవరియును, తన యధికారబలము వ్యక్తము కావలయునని సైన్యాధిపతియును, ఆ దారుణకృత్యమును వీక్షింపవలయునని జనసమూహములును నిరీక్షించుచుండిరి. కాని, ఎంత నిరీక్షించినను, ఆ కాంత రాకుండెను. కారణమేమి?

మురాదు పట్టువడెను. అతఁడిఁక వధ్యుఁడగుట తథ్యము. నిశాకాంతుఁడులేని నిశవలె, అడవిఁగాచిన వెన్నెలవలె, జనశూన్యమగు గేహమువలె, మురాదులేని జీవము వ్యర్థము. మఱియు నామెయుఁ దప్పక వధింపఁబడును. కావున, నాస్వార్థత్యాగిని నిరంతరము దన చెంతనుండు విసము మెసవి నిశాసమయముననే మరణించెను.

తనయాజ్ఞ వృథాయాయెనని సైన్యాధిపతి క్రోధవివశుఁడాయెను. ప్రాణము పోయిననేమి? ప్రేతముమీఁద నైనను బగదీర్చికొనవలయునని నిశ్చయించి యారక్కసుఁ డిట్టు లాజ్ఞాపించెను.—

"ఈ దురాత్మను దుర్గమునుండి యావలకు విసరివేయుఁడు. కుక్కలకు నక్కలకు నాహారమై యంతరించుగాక."

ఆజ్ఞానువర్తులగు సైనికు లట్టులే యొనరించిరి. దాని, సైన్యాధిపుని క్రౌర్యమే వ్యక్తమాయెగాని, జుమేలాకుఁ గలుగు నష్టమేమి? ఏపురుషునకుఁ దన హృదయము నర్పించెనో, యాపురుషునకై తన ప్రాణమునుఁగూడ నర్పించిన యీ మగువజన్మమే సార్థకము. ఆమెయే ధన్యచరిత. ఆమెయే శీలవతి.

ఔరంగజేబొనరించిన దారుణకృత్యముల వర్ణింపఁజాలము. దారా వలెనే, మురాదుగూడ వధ్యుఁడాయెను. సోదరుని హస్తములకు సంకెలలువైచి, ఏనుఁగుపై నెక్కించి, ఔరంగజేబు ఊరేగించెను. లాంఛనమునకు లోటులేకుండ మురాదు నేరములుగూడ విమర్శింపఁబడెను. ఆతఁడు మరణశిక్షకుఁ బాత్రుఁడాయెనని వేఱుగఁ జెప్పవలయునా?

ధర్మస్వరూపుఁడగు దారా యీయధర్మ ప్రపంచమున వీడెను. తనయన్న తన్ను సామ్రాట్టు నొనరించునని విశ్వసించిన మురాదు భ్రాతృద్రోహానలమునఁబడి మ్రగ్గెను. సూజాకూడా మరణించెననియే చెప్పవలయును. భ్రాతృరుధిర పారావారము నట్టుదాటి, ఔరంగజేబు సింహాసనారూఢుఁడై సామ్రాజ్యమేల నారంభించెను. కాని, ఆమహాసీయునితోడనే మేటి మొగలాయీ సామ్రాజ్యమంతరించెను. సోదరరక్త సముద్రములో నా మహాసామ్రాజ్యము కొట్టుకొనిపోయెను.

౨౩

లాల్జీ దురదృష్టము

చల్లని చెట్లనీడయందు లాల్జీ మైమఱచి నిద్రించెను. నిద్రాదేవి నిజముగాఁ బరమపూజ్యురాలు. అమె ప్రత్యక్షదైవమని చెప్పిన

నతిశయోక్తి కానేరదు. మానవునకుఁ బ్రాణవాయు వెంతయావశ్యకమో నిద్రయు నంతయావశ్యకమే. నిద్రాసౌఖ్యము నెఱుంగని మనుజుఁడు శీఘ్రముగా మతిభ్రష్టుఁడగును. సర్వదుఃఖనివారిణియగు నిద్రాదేవి కరుణాతిశయమునుచే నా క్షాత్రకుమారుఁడు తాత్కాలికముగనైనను కఠినప్రపంచ విషయములను మఱచి హాయిగనుండెను.

ఆ వన్యప్రదేశము విశాలవృక్షసమృద్ధంబై యుండెను. ఉగ్రానలసన్నిభుఁడై లోకమును దహించివేయు లోకబాంధవుని వేఁడిమి భరింపఁజాలక గుజ్జుగాఁ బెరిగిన యాకులచాటున బక్షులు విశ్రమించెను. వ్యాఘ్రాది క్రూరమృగములుకూడ దమ తమ స్థలములకుఁ బోయి దాగికొనెను. ప్రదేశము కడు నిశ్శబ్దముగనుండెను.

లాల్జీ నిదురించియున్నను, మోతీయామాత్రి మప్రమత్తయై యుండెను. ఆమె హృదయము సుఖదుఃఖముల నడుమ విపరీతముగ నూగులాడుచుండెను. మానవతికి నిజహృదయాధినాథు పాదసేవాపరాయణత్వముకంటె సౌఖ్యమేముండును? కాని హంసతూలికాతల్పమునఁ బవ్వళింపవలసిన పాదుషాపుత్రుఁడు దిక్కుమాలిన పక్షివిధమున నిర్జరారణ్యసీమ వట్టిభూమిపై శయనించుటఁగాంచు కాంత యెట్లు సహింపఁగలదు?

లాల్జీ మొగలాయీరాజవంశమున జనింపక ఒకపేదకుటుంబమున నుదయించెనేని, అట్టి కష్టములు ననుభవింపకుండెడివాఁడు. కాని, విధివిధానము నెవ్వఁడు తప్పింపఁగలఁడు?

లాల్జీయొక్క దురవస్థకై వగచుచు నామె యాలోచనాసాగరమున మునిఁగి ప్రపంచమును మఱచియుండ, నడుగుల చప్పుడు మెల్లగ వినవచ్చెను. వెనుదిరిగి చూచినంతనే, నొకభయంకర వ్యాఘ్రము గోచరించెను! తన గ్రాసముఁ జొచ్చిన జీవులు తన కొఱకే యరుదెంచియుండుగను నిబ్బరముతోఁ గాఁబోలు, నాఘాతు

కమృగము తన విచిత్రదీర్ఘవాలమును సుందరముగనాడించుచు నల్ల నరుదెంచుచుండెను. మోతియాభయవిహ్వలయై గ్రమ్మఱపడెను. ఐనను, అసమాన ధైర్యస్థైర్యసమన్వితయగుటచే స్థిరచిత్తయై, రాజకుమారుని యుత్తమాంగమును భద్రముగ భూమికిఁ జేర్చి, చెంతనున్న చేతితుపాకిని జేఁబూని, సోఁకరించి, గుఱిచూచి, అరణ్యము ప్రతిధ్వనిచేయునట్లు లాగి ఫెళ్ళునఁ బ్రేల్చెను.

అనంతర మేమాయెనో మోతియా యెఱుంగదు. తుపాకి మ్రోఁగుటయు, వ్యాఘ్రము గర్జించుటయు, అరణ్యము ఘూర్ణిల్లుటయు, దెబ్బతిన్న బెబ్బులి వెనుకకుఁ దగ్గి యొక్క యుదుటన నావేటకత్తెపై లంఘించుటయు నొక్కముహూర్తమున సంభవించెను. ఒక్కవిసురున నాకాంత ధరాతలంబునం బొరలెను. ఆమె ధైర్యమూని కాళ్ళుచేతులను సవరించుకొని లేచి తిలకించునంతలో, నాదుష్టమృగము లాజ్జినిఁ జంపఁబోవుచుండెను. ధారాకుమారుఁ డాభయంకరసంక్షోభముచే మేల్కాంచెను. అతఁ డేమి చేయుచుండెనో పరికించుటకు మోతియాకవకాశము లేకపోయెను. తన ప్రాణకాంతుని దురవస్థ వీక్షించిన యాకాంత ఉన్మాదినివలెఁ జయ్యనఁబోయి, తన దీర్ఘకరవాలముతో నావ్యాఘ్రమును శక్తికొలఁది పొడిచెను. తోడనే బెబ్బులి యొక్కజుంకెవైచి గొబ్బున నేలపై వ్రాలెను. ఉద్రేకపూరితయైయున్న యావీరవనిత యామృగమును మఱియొకపోటు పొడిచి చంపెను. మోతియా దేహమంతయు రక్తసిక్తమాయెను.

“ఈవ్యాఘ్రమెంత భయంకరముగనున్నది! ఎట్లు లరుదెంచెను! నేను నిద్రించుచుంటిఁ గాఁబోలు!”

విస్మయపారవశ్యమున నట్లుపలుకు లాజ్జినిఁ గాంచి, రోఁజుచు

మోతియా తత్తరముగ నిట్లు ప్రశ్నించెను.—

"ఆర్యా! మీకు క్షేమమేగదా?"

"క్షేమమే, కాని, పరమాత్మునకు మనపై దయలేదు కాంబోలు. జనపదములను వీడినను, మనకుఁ గష్టములు దాపరించుచున్నవి."

"కాని, ఆ క్రూరజంతువిక జచ్చినదిగదా?"

"ఇపుడా! నాపైఁబడినప్పుడే చావఁబ్రతుకఁ దెల్లవారెను. కాదేని, నే నీసరికి మరణించియే యుందును."

"రాజకుమారా! ఈ తుపాకితో. ముందుఁ గొట్టితిని."

"కావుననేఁ బెబ్బులిబుట్టి వ్రయ్యలై యుండెను. కాని, నాయుత్సాహమును జంపివేసితివి. వ్యాఘ్ర మరుదెంచినంతనే నన్ను మేల్కొలుపలేకపోతివా? ఎన్నియో వ్యాఘ్రములను జంపియుంటిని—"

"ఆర్యా! ఏమి యీ బేలతనము! మృత్యువువలె సాక్షాత్కరించిన క్రూరమృగమును సంహరింపఁ గడంగవలయునా? లేక మైమఱచి నిద్రించునిన్ను లేపవలయునా?"

"సుందరీ! క్షమింపుము. స్త్రీప్రవర్తనము కడు శ్లాఘనీయము. ప్రేయసీ! నీవు ఢిల్లీసామ్రాజ్యాధిపత్యము వహింపఁ దగియున్నావు. నూర్జహానుకంటె మిన్నగ సామ్రాజ్యమును శాసింపఁగలవు. కాని దైవ మన్యథా తలంచెను."

"రాజకుమారా! నేను జక్రవర్తినిఁ గావలయునని యూసింపను. నీ చరణసేవయే నాకు సామ్రాజ్యము."

"నీ గుణశీలము లసమానములు. కాని, నీ యొడలంతయు రక్తముతో నిండియున్నది. నీవు శీఘ్రముగ స్నానమాచరింపవలయును."

ఆ సమీపమున నొక చిన్ననది ప్రవహించుచుండెను. కావున వారు తమ యశ్వములను నడిపించుకొని యాస్థలమునకుఁ బ్రయాణమైరి. లాజ్జీ మందహాసమొనరించి యిట్లులనెను.—

"ప్రేయసీ! నీ మృగయానైపుణ్యము నెవ్వరు వీక్షింపలేదని మిక్కిలి వగచువాఁడను. దీనిని వీడిపోవలయుఁగదాయని మఱియు విచారించెదను."

"నీవు నా దైవమవు, నీవు వీక్షించితివిగదా. మఱియొకరుచూచినను, చూడకున్నను నాకు లోటేమి?"

లాట్లీయాపలుకుల కెంతయునలరి, యానందరాంగినిదనయక్కునం జేర్చి, వెన్నెలజేనివలె గలకలలాడు నాముద్దియ నెమ్మోము ముద్దాడి, నిట్టూర్పువిడిచి యిట్టులనెను.—

"ప్రేయసీ! సాగరమువలె గభీరమై, యనంతమై, పూర్ణసుధాకరబింబమువలె నిర్మలమై నిష్కళంకమైన ప్రేమకు నేనర్హుఁడనుగాను."

నదీప్రవాహము కలకలారవంబు లొనరించుచు, సభాసమక్షమున నృత్యమునలుపు విలాసినిభాతి వింతవింత తెఱంగుల సుందరముగఁ జిందులాడుచు ప్రవహించుచుండెను. నీరమును గాంచినంతనే యశ్వములు మిగుల దత్తరపడఁజొచ్చెను. తోడనే యయ్యవి నీటదిగి దురంతమగు దాహబాధను నివారణజేసికొనఁగడంగెను.

యువతీయువకులిర్వురును దమతమ పుట్టంబులెగగట్టి, కరములను మోములను ప్రక్షాళనమొనరించిరి. ఆ యేకాంతప్రదేశము ఆమిథునమునకు సాటిలేని వింతయానందము నొడఁగూర్చెను. నిజమనోకాంత సుందరముఖేందుబింబమును కాంతుఁడును, నిజమనోకాంతుని పరిస్ఫుటభాసురవదనమును కాంతయును దుడిచి యనిర్వాచ్యానంద సాగరతరంగడోలిక లందు వారుయ్యేలలూగిరి. రాజధానియందలి రంగమహాలునందైన సంతటి యానందము కానరాదు.

సాయంకాలమాయెను. విహంగసంతానములు సందడిఁ గావించుచుఁ దమ తమ తావులకుఁ బోవుచుండెను. అరణ్యమంతయుఁ గలకలారవంబులతో నిండిపోయెను. జలాశయములను వెదకికొను

వ్యాఘ్రాది యరణ్యమృగముల భయంకరగర్జనలు దవ్వుదవ్వులనుండి బయల్వెడలుచుండెను. ఆకసమంతయుఁ గుంకుము చల్లినట్లు మనోహరముగ నెఱ్ఱవారి యుండెను.

స్నానమొనరించిన యనంతరము మోతియా యిట్లు పలికెను—

"రాజకుమారా! దేశమునందంతటను శత్రువులు విడిసియున్నారు. కావున, మనము రాత్రియందే ప్రయాణమొనరించి గుజరాతుఁ జేర వలయును."

"అట్టులే యొనరింతము."

"మన మీప్రదేశమున నిఁక నిలువరాదు. ఆలసింపక వెంటనే పోదము. ఆహారమును మార్గమధ్యమునఁ గైకొందము."

"తరుణీ నాకాహారమేల?"

"ఆర్యా! నిరుత్సాహము వలదు. ఆపదఘటిల్లునపుడే పురుషుఁడు కార్యదీక్షాపరతంత్రుఁడు కావలయును."

లాల్జీ మాటాడలేదు. వారంత నశ్వారూఢులై ప్రయాణము సలుపఁదొడంగిరి. రాత్రియగుటచే జగ మంధకారబంధురమాయెను. విశాలనీలాకాశమున నక్షత్రములు వజ్రములవలె రాజిల్లుచుండెను. ఉడుసంతతినుండి బయల్వెడలు సన్ననికాంతిలో నరణ్యప్రకృతి దృశ్యములు కడుమనోహరముగఁ గాన్పించుచుండెను. ఫుల్లకుసుమవ్రాత పరిమళచోరకుఁడగు వాయుడింభకుఁడు కమ్మనిమందమారుతమును బ్రసరింపఁజేయుచుండెను. లాల్జీ చిత్త మెంత సంక్షోభించియున్నను, ఆతఁడు తాత్కాలికసౌఖ్య మనుభవించెను. మోతియా చెంత నుండుటచేతనే యాతని దుర్భరదుఃఖభారము చాలతగ్గెను. ప్రేమస్వరూపిణియగు నాకాంతామణి కన్నతల్లివలె నా రాజకుమారుని నోముచు నాతనికి సర్వోపచారము లొనరించుచుండెను.

కొన్నిదినము లట్లు కడచెను. అదృష్టము ప్రతికూలించుటచే

భూమండలాధీశుండగు సార్వభౌమునిపుత్రుండు ఒక్క పరిచారికతో నొక దిగ్భాగమునుండి వేఱొక దిగ్భాగమునకు, నిలిచిన స్థలమున నిలువక, వడివడి ప్రయాణమొనరించుచుండెను. దిక్కుమాలిన బిచ్చగానివలె నాప్రసిద్ధసార్వభౌమవంశోద్భవుండు అంగడులచెంగట యశనము పేక్షించి వడివడి పోవలసినవాఁడాయెను. సూర్యుఁడుదయించు నంతనే నిర్జనారణ్యసీమయందుసడంగి దొంగవలె, హంతకునివలె నిశాచరునివలె భయంకర నిశీథసమయమున యాన మొనరింపవలసిన వాఁడాయెను. ఒక్కొక సమయమున విధి యిట్టు లత్యంత క్రూరముగఁ బరిణమించును. అల్పుఁడగుమానవుఁ డేమిచేయఁగలఁడు?

ఒకనాఁడు లాల్జీ యిట్లు ప్రశ్నించెను—

"నీవొక ఖరారు చేయవలయును. ఏమందువు?"

"రాజకుమారా! నీయాజ్ఞ నెన్నఁడు నతిక్రమించుదానఁగాను. నా ప్రాణమునైనఁ జీరికింగొనక కృతకృత్యనాయెదను. సెలవిమ్ము."

మోతీయా యిట్లు సవినయముగ బలుక, అధికవిషాదానలతప్త చిత్తుఁడై, వివర్ణుఁడై, రుద్ధస్వరంబున లాల్జీ యిట్లు దైన్యముగఁ బలికెను—

"ప్రేయసీ? ఏమి చెప్పుదును? చిత్తమునీరగుచున్నది. జనకుఁడు సజీవుఁడై యుండఁడని తోఁచుచున్నది. ఎంతచింతించినను, ఈదుష్ట తలంపు తొలంగకున్నది."

"రాజకుమారా! పౌరుషవంతుఁడవు నీవిట్లు కుందనగునా? పరమ పూజ్యుఁడగు నీజనకునకుభయములేదు. మనమచిరకాలమున గలియ గలము."

బెగడువడిన లాల్జీచిత్తమున కంతమాత్రమున శాంతి యలవడ దాయెను. ఉస్సురని నిట్టూర్పువిడిచి యాతఁడు దీనావనతవదనుఁడై యిట్టులనెను—

"మోతీ! నీ హితవచనములు నిరర్థకములు. పరమాత్ముఁడు మాయెడవిముఖుఁడాయెను. మాయదృష్టభానుఁడ స్తంగతుఁ డాయెను. జనకుని ప్రాణమున కపాయము వాటిల్లెనని నాయంతరాత్మయొక్క విధమున ఘోషించుచున్నది. నాకీపాటి స్వాతంత్ర్యమైనను నిలుచునని భావింపను. భయంకరగ్వాలియరు దుర్గద్వారము నాకై యెదురు చూచుచున్నది. నా చిన్న సోదరుఁడీసరికి అరక్కసిమందిరమున కంపఁ బడి యుండును. ప్రేయసీ! ఆస్థలమెట్టిదో నీనెఱుంగవు. అయ్యది కేవలము మృత్యునిలయము. అందుండు దురదృష్టవంతుఁ డే మగునో బాహ్యప్రపంచ మెఱుంగదు. విషప్రయోగమున నెందఱుమరణించిరో లెక్కలేదు.

మోతియా భయవిహ్వలయై, యిట్టులనెను——

"రాజకుమారా! ఇట్టి యనవసర యసంగత ప్రసంగమును దల పెట్టి నాకు భయముగల్గింపకుము. భూతదయాపరతంత్రుఁడవు. ధర్మ స్వరూపుఁడవు. నీకపాయమేల వాటిల్లును? ఈ బొందెలో జీవమున్నంత కాలము నిన్ను వీడుదాననుకాను. మన పరస్పరసంబంధ మాసృష్టి కారుఁడైనను ఛేదింపజాలఁడు."

౨౪

ఆ ఖ రు మా ట

లాల్జీనయనములు బాష్పజలపూరితములాయెను. ఆ హతభాగ్యుఁడు దుర్భరవిషాదభరమ్మున మోమెత్తఁజాలకపోయెను. ఆ సుకుమార రాకొమరుని యసామాన్య దైన్యావస్థఁగాంచిన మోతియా హృద యము చెక్కలాయెను. దారాకుమారుని యవస్థ నిక్కముగఁ గడు

ప్రమాదకరముగనే యుండెను. కాని, నిజహృదయాందోళనము నెంత యడంప ప్రయత్నించినను, నిరర్థకమాయెను. ఆ నెలంత సహజ ధైర్యస్థైర్యములా సమయమున వ్యర్థమాయెను. ఆమె యెంతటి సుస్థిరపరాక్రమసమన్వితయైనను, అబలయేగదా.

కొంత తడవైనపిమ్మట, తన దుఃఖమును దిగమ్రింగి ఆమె యిట్టులనెను——

“ఈ సమీపమున నొకచిన్న జమీందారుండున్నాఁడు. రేపు వాని రాజధానిం జేరఁగలము. ఈ భూపతికి నాతండ్రి యమితోపకారమొనరించెను. కాన, నాతఁడు మనకు సాదరణముగా, కృతజ్ఞతాపూర్వకముగా నాతిథ్యమొసంగునని విశ్వసింతును. కాన, నాతని నగరమునఁ దలదాచికొనవలయునని నిశ్చయించితిని.”

“రాజకుమారా! వలదు. నీవు శీఘ్రముగఁ బోయి నీజనకునిఁ జేరుటయే మిగుల క్షేమకరము. మఱియొక యాలోచనవలదు.”

లాల్జీ భగ్నహృదయుఁడై, పెద్ద నిట్టూర్పువిడిచి యిట్టులనెను——

“కలగంటిని——నోరాడకున్నది. పూజ్యుఁడగు నాజనకుఁ డీలోకమువాఁడుకాఁడు.”

“నాథా! ఏల నీవట్టు బెగడొందెదవు? స్వప్నగతవృత్తాంతము గుఱించి యింతగ గుందుట పాడికాదు. దైవము దారాను రక్షించుగాత.”

“వట్టిభ్రమ. నాపలుకు లసత్యములుకావు. నాతండ్రి యీ లోకమునలేఁడు. కాన, వృథాప్రయత్నము వలదు. ఈ జమీందారుఁడే మనకు శరణ్యుఁడు.”

“కాని, యాతఁడు విశ్వసనీయుఁడని యెట్లు విశ్వసింపనగును?”

“ఉపకారము నందినవాఁడు తప్పక ప్రత్యుపకార మొనరించును. ఇదియే నా నిబ్బరము. ప్రపంచమంత పాడువడెనని తలంపను. ఈతఁ

డును నన్ను వంచించునేని, ఈజగమున మానవజాతి యంతరించెనని తలంపవలయును: భూలోకమునాశ్రయించి జీవించునది మానవవర్గము కాదు, దానవవర్గము కావలయు. ఇట్టి హైన్యప్రపంచమున జీవించిన నేమి మరణించిననేమి? మరణమే వాంఛనీయముగదా.''

"రాజకుమారా! ఈకార్యము యుక్తముకాదు. ఒకని యధీన మగుట వివేకముకాదు. తీవ్రపడకుము."

"గత్యంతరములేదు. నే నెంతకాల మిందందు నిరంతరము సంచ రింపఁగలను? ఈదొంగబ్రతుకు దుర్భరము, దుస్సహము, నాశనకరము''

"కానిమ్ము. జగద్రక్షకుఁడే మనలను రక్షించుగాక."

"కాని, ఒకవేళ ఈతఁడు ద్రోహమొనరించుగాక; నన్ను బంధించి యారంగజేబు చెంతకుఁ గొంపోదురుగాక; నీవు మాత్రము నన్ను వీడవుగదా? వీడనని ప్రమాణమొనరింపుము."

"ప్రమాణమవసరమా? నా హృదయము నెఱుంగవా; నిన్ను వీడి యీనిర్భాగ్య రాలెందుండును?''

"కాని, నన్ను బంధింతురేని నిన్ను రానివ్వరే.''

"రాజకుమారా! నీ కావిచారముగలదు.. నన్నెవ్వరు వారింపఁ జాలరు.''

లాల్జీ పూర్ణముగ నిరుత్సాహపరుఁడై, విహ్వలహృదయుఁడై నయనములఁజిమ్ము బాష్పవారిని దుడిచికొని, గద్గదకంఠమున నిట్టులనెను.

"ప్రేయసీ! నాకట్టి దురవస్థ యెప్పుడైన వేళ పట్టునేని—పట్టవలయునని కాదుసుమా!—నీ వెట్టులైన నవకాశము చిక్కించుకొని నన్ను తాజ మహాలుచెంత నొక్కసారి కలిసికొనుము. బాసచేయుము. పరమ పావనచరితయుఁ సద్గుణస్వరూపిణియునగు నాపితామహి సమాధిచెంత జగన్నిర్మాత కొక్కసారి హృదయపూర్వక ప్రార్థన లర్పింతము."

దుస్సహవిషాదమేఘాచ్ఛాదితవదనబింబయై, మోతియా యట్టులే

బాసచేసెను. అనంతరము వారు మఱుడఁ బ్రయాణము సలిపిరి. అరు ణుఁడు నింగినుండి తొంగిచూచుచుండెను. ప్రత్యూషశీతలమందానిలము డస్సినశరీరమానసములకు హాయిఁ గలిగించుచుండెను. మోతియా దారాకుమారులు తమప్రయాణకష్టమును మఱచి, చిత్తమును దహించి వై చెడు చీకాకును మఱచి యరుణోదయావసరప్రకృతిసౌందర్యవైభవ ములను గాంచి యానందింపఁగలిగిరి. లాల్జీ హర్షప్రఫుల్లహృదయార విందుఁడై యిట్టులనెను.—

"మోతీ! నీ పలుకు లమోఘములు. నేను వృథావిహ్వలచిత్తుఁ డనై పరితపించితిని. సకలసద్గుణవిరాజమానుఁడగు నాతండ్రి కపాయ మేల వాటిల్లును? కావున, కొన్నిదినము లీజమీందారుని గృహమున విశ్రమించి, గుజరాతు దేశమునకుఁ బోదము."

మోతియా నిరుత్తరయాయెను. జనించినదాది పలుకష్టముల ననుభవించి విశేషలోకానుభవము గడించిన యాకాంత కాకాంతుని పలుకులు బాలకుని యవ్యక్తాలాపములవలె ననంబద్ధముగ నర్థరహిత ముగనుండెను. ఆసంపన్నుని విశ్వసించుట యవివేకమని యామె గుర్తించెను. మిగుల నపాయకరమని యెఱింగెను. ఎఱింగియు, నాతని మాట కెదురాడక మౌనమువహించి యాతనివెంట నరిగెను.

ఆసమీపమున నొక చిన్నకొండపై నొకచిన్న దుర్గముండెను. కొండదిగువనొక గ్రామముకూడగలదు. అయ్యదె జమీందారుని నిలయము. సూర్యోదయముతోఁ బాటు మనయువతీయువకులు గూడ నాదుర్గద్వారముచెంత నుదయించిరి. వారిహృదయ మెటులుండునో వర్ణింపనలవికాదు.

లాల్జీయవస్థ కడుదుర్భరముగ నుండెను. ఆ సుగుణవంతుని జీవిత మును గిట్టున మార్చివేయఁజాలు మహాముహూర్త మరుదెంచెను. ఆ ముహూర్తమున నాయల్పభూపాలుఁడే భువనైక సార్వభౌమ

పౌత్రున్ని భాగ్య నిర్మాతయై యుండెను. దారాకుమారున కాశ్రయ మొసంగి యాతఁడు యశోవంతుఁ డగునా? లేక, ఆ సుకుమార రాకుమారుని విశ్వాసఘాతకుఁడై యారంగ జేబున కప్పగించి యప యశము గడించునా? లాల్జీ హృదయము తటతటఁ గొట్టుకొనెను. మోతియా హృదయమున్ననో, నిరాశతోఁ బూర్తిగ క్షోభఁజెంది శరీరమున నుడుకునెత్తురు ప్రవహించెనోయన, భగ్నభగ్నమై దహించుకొనిపోవుచుండెను. తమకిఁక సౌఖ్యము సున్నయని ఆ యబలామణి యెఱింగియుండెను.

దారాకుమారునకు జమీందారుఁడు సుస్వాగత మొసంగి, అట్టి యపూర్వాతిధికి వలయు ప్రత్యేక సౌకర్యములను సముచితముగా నొనరించెను. లాల్జీ సంతుష్టాంతరంగుఁ డాయెను. మోతి కూడ సంతసించెను. ఐనను, ఆమె డెందము నావరించిన సందేహము వీడ లేదు. కాన నామె యొక్క క్షణమైనను వీడక, ఒక్క యంగుళ మైనను దవ్వునకుఁ దొలంగక దారాకుమారు నంటియుండెను.

రాత్రియాయెను. లాల్జీ మోతియాలు భోజన మారగించి శయ్యా గారమునకుఁబోయిరి. వారిరువురును వేర్వేరు మందిరములఁ బరుండఁ బెట్టవలయునని గృహాధిపతి సశేషియముగ, నభిమాన ముట్టిపడు నట్టుగాఁ బలికెను. కాని వారనుమతింపలేదు. జమీందారుఁడు విఫలమనోరథుఁడై వెడలెను.

మార్గమధ్యముననే బడరాని పాట్లుపడిన దారాకుమారున కా సామాన్యమందిరము స్వర్గమువలెఁ గాన్పించెను. పెన్నిధిఁగాంచిన పేదవలె నాతఁ డపరిమితానందభరితుఁడాయెను. అత్యల్పలోకాను భవముగల యా రాకుమారుఁడు వేఱు విచారమెఱుంగక తోడనే మైమఱచి నిద్రించెను. కాని మోతియా చిత్తమునకు శాంతిసున్న. ఏ క్షణమున నే యుపద్రవము సంభవించునోయని ఆకాంత విచ్చు

కత్తింజేతఁబూని, కిండ్లమూయక సప్రమత్తతతోఁ గావలియుండెను. కాని, కడు బడలియుండిన కారణమున నా మానిని క్రమముగా. నిద్రాపరవశయాయెను.

మోతియా యాకస్మికముగఁ దుల్లిపడి మేల్కాంచెను. కారణ మేమి? ఆకాంత మేల్కాంచి పరికించి చూచుసరికి సర్వము మారి పోయెను. ఆమె కఠినపాశబద్ధయై యుండెను. నిశితకరవాలము చెంతనే యుండెను కాని, నిరర్థకము. కాళ్ళేతులు స్వాధీనమున లేవు. లేచి కూర్చుండుటకేయవకాశము లేకుండెను. ఆక్షణముననే ఇరువదిమంది సాయుధులై బిలబిల నరుదెంచిరి. వారిచేతులందు దీపములు కూడ గలవు. హా! ఎంతవిపరీతము! లాల్జీసహితము. పాశబద్ధుఁడై, నిస్సహాయుఁడై, కటికనేలపైఁ బడియుండెను.

దండతాడితభుజంగమువలె మోతియా కడు గసలి, పాశములను ద్రెంపివైచి తనఖడ్గమును బట్టవలయునని ప్రయత్నించెను. కాని ఆమె యడిదమంతకుముం దేమాయెను: పాశవిచ్ఛేదమసాధ్యము. కావున, నామెపట్టువడిన పామువలె ఘూర్ణిల్లి మిన్నకుండవలసిన దాయెను. వివేకవంతురాలగుటచే నామెయాగ్రహము దిగమ్రింగి, తమకు సంభవించిన మహావిపత్తునుండి తప్పించుకొనజాలు నుపాయమును జింతింపఁదొడంగెను. అంత వారిని జుట్టిన వారిలో ప్రధాని లాల్జీనుద్దేశించి యిట్లులనెను—"

"రాజకుమారా! మాప్రభువు నిన్ను బంధింపవలసివచ్చెను—"

అంతటి మహాకష్టము ఘటిల్లినను, ఆమహారాజకుమారుఁ డావంతేనియు జలింపక, నిశ్చలస్వాంతుఁడై గభీరహృదయుఁడై యిట్లు ప్రశ్నించెను—

"కారణమేమి? ఓయీ! ఎవరియాజ్ఞ?"

నాయకుఁడిట్లు బదులాడెను—

"పాదుషావారి యాజ్ఞ. రాజకుమారా! ఎఱుంగవు కాఁబోలు. నీ తండ్రియు, పినతండ్రియును మరణశిక్షకుఁ బాత్రులై లోకాంతర గతులైరి. ఔరంగజేబు సార్వభౌముఁ డాయెను. రాజన్యులెల్లను నాతని సార్వభౌమత్వము నామోదించిరి. వృద్ధరాజు తన దుర్గమునఁ బంధితుఁడై యున్నవాఁడు. ఆర్యా! ఈదుర్గాధిపతి యల్పుఁడు: అనామధేయుఁడు. కావున, మీకాశ్రయమొసంగి పాదుషావారితోడి వైరము నపేక్షింపఁ జాలఁడు. ఔరంగజేబు ఆగ్రహించునేని, ఈదుర్గముతోఁ బాటు మాప్రభువును మే మందఱముగూడ నొక్కత్రుటిలో భస్మమై పోదుము. కాఁబట్టి, సార్వభౌమునాజ్ఞ శిరసులఁదాల్చి యిట్లాచరింపవలసి వచ్చెను."

"మిత్రమా! కానిమ్ము. ఇదియే మీస్వామి చూపఁగలకృతజ్ఞత. ఏమైనను, నాతండ్రియే మృత్యువునకాహుతియైనపుడు, నేను నాకై విచారించువాఁడఁగాను. పుట్టిన మనుజుఁ డెన్నఁడైన గిట్టకతప్పదు. నేను సంసిద్ధుఁడనై యున్నవాడను. ప్రసిద్ధమొగలాయీగర్భసంజాతునకు మరణము తృణప్రాయము. కాని, నాయనుచరుఁ డొనరించిన యపరాధమేమి? నేరస్థునివలె బంధింపనేల?"

"రాజకుమారా! వానితో మాకుఁబనిలేదు. కాని, క్రోధవివశుఁడై యొడలెఱుంగక తుంటరితన మొనరించునేమోయని యిట్లు లొనరించితిమి."

"అట్లయిన, దత్పాశములను సడలించి విడిచిపెట్టుఁడు. నన్నెచటకుఁ గొంపోయెదరు?"

"ఢిల్లీనగరమునకు; పాదుషావారి సముఖమునకు."

"అంతవఱకును మే మిఱువురము గలసియుందుము."

"వలదు. అతఁడు నీతో నుండుటకు వీలులేదు. వాని గుఱ్ఱమును వాని కిచ్చివేసెదము. ఏనుగు నెక్కించి నిన్నుఁ గొంపోయెదము.

ఈతఁడు తన యాశ్వాసము నారోహించి నీవెంటరావచ్చును."

మోతీయా కంఠధ్వానమానసయయ్యె, నిశ్చలస్వరమున నిట్లు లనెను.—

రాజకుమారా! నాకై తల్లడిల్లకుము. నిన్ను విడనాడను. భగవంతుఁడైనను మనలను వేఱుపఱుపఁజాలఁడు."

అంత సైనికుఁడు సవినయముగా నిట్లు పలికెను.—

"దేవా! క్షమింపుము. నిన్నుఁ గనిపట్టి యొకఅబల నీతోఁ బరిభ్రమించుచుండెనని యాలించితిమి. యదార్థమగునేని, పిల్లకి నాయుత్తపజుచెదము—"

వానిని జురచురజూచి, మోతీయా యిట్లులనెను.—

"నేనబలనైనను, సబలనైనను నీప్రవర్తనమునకు సంతసించితిని. కృతఘ్నుఁడు, విశ్వాసఘాతుకుఁడు, అతిథిఘాతుకుఁడు, నరాధముఁడు, అధమాధముఁడునగు నీస్వామిదయ నర్థింపనని యెఱింగింపుము."

కోపోద్విగ్నచిత్తయై మోతీయా యట్లు పలుక, నాయకుఁడు నిరుత్తరుఁడై దారాకుమారు నావలకుఁ గొంపోయెను. ఆతఁడా తెలుంగున నెడలునసమయమునఁ జహారుచేసిన సమయము మఱువ రాదని తన ప్రాణకాంతను హెచ్చరించెను. రుద్ధస్వరమున నామె యిట్లు బదులాడెను—

"రాజకుమారా! పరమాత్మునియందు నాకు నిండువిశ్వాసము కలదేని, మనము తప్పక తాజమహాలు సమక్షమునఁగలియఁగలము. నాకై బెగడొందకుము: ధైర్యమూనుము: పరమాత్ముని దేభారము."

తమ సమయము మఱువరాదనిలాజ్జీ మఱల దైన్యముగ హెచ్చరించెను. మోతీయా బాష్పపూరితనయననై యిట్టులనెను.—

"రాజకుమారా! ఈ ప్రపంచ మంతరించిన నంతరించుగాక,

మోతీ ఆడితప్పదు.”

లాల్జీ యామె దృష్టిపథమునుండి తొలంగెను. నీటిప్రవాహము నిలిచినిలిచి యాకస్మికముగ నొక్కనారి యానకట్టును దెగగొట్టి నిరాఘాటముగఁ బ్రవహించునట్లు, ఇంతవఱకును నాపడఁతి నయనము లందు నిలిచియుండిన బాష్పవారి ధారాపాతముగఁ బ్రవహించెను. ఆమె సహజమనోధైర్యము మంచువలెఁ గరఁగిపోయెను. ఉత్సాహము పూర్తిగ నంతరించెను. జీవరహితమగు మొఱ్ఱఁడువలె నామె చైతన్యవిహీనయై, నిశ్చేష్టితయై, దుర్భరవిషాదానలతప్తచిత్త యాయెను.

౨౮

ఔరంగజేబు కపటము

దారాకుమారుఁడు సులేమాను శృంఖలాబద్ధుఁడై, గజారూఢుఁడై, ప్రయాణ మొనరించుచుండెను. తనజనకునకు మరణశిక్ష విధించిన క్రూరాత్ముఁడు తన నూరక బోనీయఁడని లాల్జీ యెఱింగి యుండెను. జమీందారుఁడు విశ్వాసఘాతకుఁడై నిర్దయుఁడై దారుణముగఁ బ్రవర్తించినను, ఆతని సైనికులుమాత్రము పాదుషాపౌత్రుని కెట్టికొఱతయు రానీయక సవినయముగ నాతని సదుపాయముల నరయుచుండిరి.

మోతియు నతనివెనువెంట నేయుండెను. రక్షకజన మామెనువారింప లేదు. ఒక్కొక్కప్పుడామె తన ప్రాణకాంతునితోఁబాటు హౌదా యందే కూర్చుండి ప్రయాణ మొనరించుచుండెను. సార్వభౌముఁడు కావలసిన సార్వభౌమకుమారుఁ డొక పేరస్థునివలె కంటకునివలె, హంతకునివలె రక్షకజనపరివృతుఁడై దుర్భరనిగళపీడితహస్తుఁడై యుండెను. అట్టి దృశ్యము మోతియాకుఁ గడు దుస్సహముగానుండెను.

స్వాతంత్ర్య సంహరించినంతనే యాంగనీశ్వరి కుమారునకు జగమంధకారముగఁ దోఁచెను. అట్టిలాల్జీకి మోతీయాగమన భాగ్యోదయప్రాయముగా నుండెను. ఈ జగమునందు తనకిఁక సౌఖ్యము సున్నయని నాతఁడింక మరణమునకు సిద్ధముగ నుండెను. మోతీయా యిట్లు పలికెను.

“ప్రాణేశ్వరా! మన మాసులున్న దినములంతరించెను. ఐననేమి? మరణానంతరము స్వర్గమునకేఁగి సుస్థిరముగ నుండఁగలము. అచట మనల నెవ్వరు విడఁదీయఁజాలరు.”

“ప్రేయసీ! మరణమునకై వగచువాఁడనుగాను. పరాక్రమనిలయమగు మొగలాయీవంశమున జనించియు, వీరుఁడనయ్యు, వీరపురుషోచితముగ సాయుధుఁడనై రణరంగమున స్వైరవిహార మొనరించి వైరిజనమస్తకవిదారణ వ్యాపారపారంగతుఁడనై దివి కేఁగకుండ, క్షుద్ర జన శిరచ్ఛేదన క్రియాకళంకితమగు మోటుఖడ్గముచే వధ్యుఁడఁ గావలయునని మాత్రము మిక్కిలి విచారించెదను.”

మోతీయా హృదయము భగ్గునమండిపోయెను. ఐనను, డెందమున నెల్లుబుకు విషాదము నడంచి యా సతీమణి యిట్లు ధైర్యము కఱపెను.

“నాథా! సుగుణవంతుఁడవు. నీకట్టి గతియేల పట్టును? నీవెట్లైనను తాజమహాలున కరుదేఁగుము. మనము కేవల మసహాయులము కాము. మన కాగ్రానగరమున మిత్రులుకలరు. మనము వెఱవనవసరము లేదు.”

నిజమనోవ్యథాభారమును దెల్పఁజాలు పెద్ద నిట్టూర్పు విడిచి, లాల్జీ యిట్టులనెను.—

“ప్రేయసీ! యెఱుంగుదును. శాలీపరాయఁడు నాకై తనప్రాణము నైన నర్పింపఁగలఁడు. గుల్బహారు ఈ మానవప్రపంచమున నుండునేని శక్తికొలఁది ప్రయత్నించును. దులాలీ యాగ్రానగరమున నుండునేని, సాహాయ్యమునకు లోటులేదు.”

"మనకు మఱియొక మిత్రుఁడు కలఁడు. ధనవంతుఁడగు జయమల్లు మనకెంతయేని సహాయ్య మొనరింపఁగలఁడు. ధనముయొక్క మహిమ యనంతము."

రక్షకభటు లవకాశ మొసఁగునప్పుడెల్ల నాయకనాయికలు కలసి యాతెఱంగున సంభాషించుచుండిరి. వారి సంభాషణము బాష్పధారతో నారంభించి బాష్పధారతోడనే ముగియుచుండెను. అనుపమ కష్టసమయమున మోతియా సహవాసభాగ్యము లేకుండినచో, దారా కుమారుఁడు వికలస్వాంతుఁడై మతిచెడిపోయియుండువాఁడే. అమరదృష్టి వంతుని విచ్ఛిన్నహృదయ మా మధురవాణి ప్రేమసల్లాపసుధారస వృష్టిచే నిలువఁజాలెను.

ఆనారీరత్నము వ్యక్తపఱచిన యనంతప్రేమాభిమానములు రక్షకభటుల హృదయము గలంచివైచెను. ఆకోకిలవాణి మృదుమధుర సంభాషణముచే వారు మఱింత మిత్రులైరి. ఆకారణమున వారు లాల్జీకి సర్వోపచారము నొనరించుచుండిరి. మోతియా [illegible] వీడకుండ నాతని చెంతనే యుండుట కవకాశము కలిగెను.

భటులు వారిసంగతిఁ గనిపట్టియుండుట క్రమముగా మానివైచిరి. ఒకానొక సమయమున మోతియా రహస్యముగా దారాకుమారునితో నిట్లు పలికెను—

"రాజకుమారా! భటులందఱు దమతమ కార్యములలో నిమగ్నులై యేమరియున్నారు. పలాయన మొనరించి తప్పించుకొనుట కిదియే మంచి సమయము. ఏమందువు?"

"సుందరీ! అసంభవము. తప్పక పట్టుపడుదుము. అట్టి వ్యర్థప్రయత్న మొనరింతుమేని, ఇఁక నిన్ను నాచెంతకు రానీయరు. ఏకాకి నగుదునేని, ఢిల్లీనగరమును జేరువఱకు నైనను జీవింపఁజాలను. తండ్రి వధ్యుఁడాయెను. సోదరుఁ డేమాయెనో యెఱుంగరాదు. తల్లియు

నితర బంధుజనులను ఎట్టి దురవస్థకుఁ బాల్పడిగో తలంపఁజాలను. నేనేల జీవింపవలయును ? ”

“ రాజకుమారా ! అధైర్యమేల ? కష్టములు కల్గునపుడే ధైర్యస్థైర్యములను వహింపవలయును. దయామయుఁడగు పరమాత్ముఁడు నీకుఁ గ్రూరవిధి విధింపఁజాలఁడు. తాజమహాలుచెంత మాత్రము తప్పక కలసికొందము. అనంతర కర్తవ్యమపుడు విచారింతము.”

మోతీయా యట్లు రుద్ధస్వరమునఁ బలుక, లాల్జీ యవనతవదనుఁడై దైన్యముగ నిట్లు పలికెను—

“ ప్రేయసీ ! నాకు భయమేల ? కాని, మన సఖ్యమును మాత్రము మఱువకుము. ఔరంగజేబు నాకు మరణశిక్ష విధించిన విధించుగాక ; మత్పితామహి సమాధిచెంత నొక్కసారి ప్రార్థించుట కనుజ్ఞ నొసంగవలయునని వేడెదను. ఆతఁ డెంతటి కఠినాత్ముఁడైనను, నాకడసారి మనవిని నిరాకరింపఁడని విశ్వసింతును.”

“ ఆకలుషాత్ముఁడు దయారహితుఁడై నీమనవి నిరాకరించుగాక. ఐనను, నీకు సాహాయ్య మొనరింపఁగలను. పాదుషా నిన్ను గనిపట్టియుండఁడు గదా. ధనసాహాయ్యమున సాధ్యముకాని కార్యముండదు. రక్షకభటుల నెట్టులైన వశపరచికొని, మనము తాజమహాలు చెంత నొక్కసారి కలయుట కవకాశముఁ గల్పింతుము.”

“ అదియే నాజన్మాంతసౌఖ్యము.” అని హీనస్వరమున లాల్జీ బదులాడెను.

ప్రయాణము పూర్తి కావచ్చెను. ఒక్కదినములో వా రాగ్రానగరము చేరఁగలరు. మధ్యాహ్నసమయమునఁ బరివారజనము చల్లని చెట్ల నీడను విడిసి భోజన ప్రయత్నము లొనరించుకొనుచుండిరి. అట్టి సమయమున నౌరంగజే బంపిన మొగలాయీ సైనికు లరుదెంచిరి. లాల్జీ వారి వశమాయెను. జమీందారుని భటులు తమ

దేశమునకుఁ బోయిరి.

మొగలాయీ సైనికు లేతెంచినంతనే, లాల్జీ యవస్థ కఠినతరమై దుర్భరమై దుస్సహమాయెను. జమీందారుని సేవకులు వినయ విధేయతాభిమాన పూరితహృదయులై, యధికారపదచ్యుతుఁడైన సులేమానునకు సర్వోపచారము లొనరించుచుండిరి. మొగలు లన్ననో, మొఱకులై, కఠినులై, కేవలము పశుప్రాయులుగ మెలంగ జొచ్చిరి. నిన్నటివఱకును లాల్జీ పాదధూళి తమ మేను సోకిన గడు నదృష్టమని భావించు నాతులువలు నేఁ డామహాసీయుని నొక సాధారణపు ఖైదీవలెఁ గఠినముగాఁ జూడఁ దొడంగిరి. అట్టి వైపరీత్యము గడుంగడు దుస్సహమగుటచే నాతని హృదయము వ్రయ్యలాయెను.

ఔరంగజేబు ఢిల్లీనగరమును వీడి, ఆగ్రానగరము చెంత విడిసి యుండెననియు, నచిరకాలమున దక్షిణదేశమునకుఁ బ్రయాణమగు ననియు లాల్జీ తెలుసుకొనెను.

దారాకుమారుని చిత్త మొకింత సేద దేఱెను. ఢిల్లీనగరమున నాతని కెవ్వరు మిత్రులులేరు. మఱియు నంతఃపురమున నున్నచో, రాజమహాలున కరుదెంచుట దుర్లభమగును. కావున, నౌరంగజేబు ఆగ్రానగర సమీపమున నుండుట లాల్జీకి తృప్తికరముగ నుండెను.

కాని, యాతఁడు వేఱొక కారణముచే విహ్వలహృదయుఁ డాయెను. అంతలో నేమి సంభవించెను? ఆ నృపకుమారుని హృదయ సీమను వెల్లిగొల్పు పూర్ణసుధాకరబింబము—మోతీ బూ—కానరాదాయెను. ఎంతపరికించినను ఆమె గోచరింపలేదు. ఐనను, ఆమె స్వభావము నెఱింగిన వాఁడగుటచే నా కాంత తనను వీడదని యాతఁడు ధైర్యముగ నుండెను.

ఢిల్లీ పురజనులు తొల్లి దారాపై నమితాభిమానపరులై యుండిరి. కావున, దారాకుమారు నచటికి రప్పించినచో జనానీక మ్ముద్రేక

పూరితమై యల్లరిఁ గావించునని యౌరంగజే బనుమానించెను. ఆగ్రానగరమునకు రానిచ్చుట మఱియుఁ బ్రమాదకరము. కావున, నా రెండునగరములకు దూరముగ శిబిరము వైచి లాల్జీ గుఱించి విమర్శింపవలయునని ఉపాయశాలియగు నౌరంగజేబు నిశ్చయించెను.

లాల్జీ మొగలుసైనికజనపరివృతుఁడై మఱికొంత దవ్వరిగెను. దినకరుఁ డస్తమించినంతనే వా రుచితస్థలమున విడిసిరి. ప్రదేశమంతయు విహంగతతికలకలారవములతో నిండిపోయెను. చీఁకటి రాసులు క్రమముగాఁ జెలరేగి పృథ్వీతలమును వశపఱచుకొనెను. కాని, మోతీయా యింకను గానరాకుండెను. రాజకుమారుని చిత్తము తత్తరపడఁజొచ్చెను. ఆ నవమోహనాకారుని చరణదాసి, ప్రాణదాత్రి ప్రాణకాంత, తోడునీడ, మోతీయా యేమాయెను? ఆతనికై తన ప్రాణము నొక తృణముగ గణించు నాస్వార్థత్యాగిని ఆకస్మికముగా నేల మాయము కావలయును? ఆ ప్రణయస్వరూపిణి తన హృదయాధినాధుని మహాకష్టసమయమున దుర్భరదుఃఖసాగరనిర్మగ్ను నొనరించునా? ఆ కోమలాంగి యట్టి కఠినాత్మ కాదు. మాయావిని కాదు. ఐన నేమి ప్రయోజనము? ఆ పల్లవాధర తన చెంతనుండునంతకాలము దనకు ఘటిల్లిన ఘోరవిపత్తును రాజకుమారుఁడు లక్ష్యము చేయలేదు. కాని, ఆమె యదృశ్యమైనంతనే, తన దురవస్థ యాతనికి హృదయగోచరమాయెను. ఆతని ధైర్యమంతరించెను. అఖిలబంధుజనవివర్జితుఁడైన యా దురదృష్టవంతుఁడు దురంతపరితాపమును భరింపజాలక రేయియెల్ల జాగరమొనరించెను. తజ్జాగరోద్భూత వదనవైవర్ణ్యము చూచుట కెంతయో భయంకరముగ నుండెను. సర్వాంగసుందరాంగుఁడు, సర్వసుందరయువతీజనమన్మథుఁడును నగు నాతలిరుబ్రాయంపు రాకొమరుని వదనము సూర్యోదయావసర రజనీకాంతుని వలె జీవరహితమై, శోభాదరిద్రాణమై ఎంతటి కఠినచిత్తుని చిత్తము

న్నైనను నిరుజేసి యధికదుఃఖవివశు నొనరించఁజాలి యుండెను.

ఉదయమైనంతనే యాహతభాగ్యుఁడు మరల గజారోహణుఁ డాయెను. సైనికులు జయజయధ్వానములొనరించుచు ప్రయాణ మొనరించిరి. ఎనిమిదిగంటలగు నరికి వారికి పాదుషావారి శిబిరము నయన గోచరమాయెను. అది యొక చిన్నసగరమని చెప్పఁదగును. ఏఁబది వేలసైనికులు తమ తమ స్థలంబుల సముచితముగ విడిసియుండిరి. తెల్లని గుడారము లనేకము లచ్చటచట సుందరముగ నమరియుండెను. నక్షత్రసమూహమధ్యస్థుఁ డగు చంద్రునివలె నామధ్యభాగమున సార్వభౌముని గుడారము కడురమణీయముగ రాజిల్లుచుండెను. తన్మందిర బాహ్యప్రదేశమున మహమ్మదీయసాంప్రదాయసిద్ధమగు బాలశశాంకదీపితకేతన మాకసమున సగర్వముగ నెగురుచుండెను.

మొగలాయీవీరు లందందు దర్పమెప్పఁ బచారు చేయుచుండిరి. ఆమీరులు ఉమ్రావులును సార్వభౌమునిఁ బరివేష్టించియుండిరి. మాల్వీలు తమ పొడుగాటి గడ్డములను సవరించుకొనుచు సగర్వముగ నిటునటుఁ దిరుగుచుండిరి. వారి ప్రతిభ కడు నెక్కుడాయెను. వా రఖిలజనమస్తక ప్రదేశమున స్వైరవిహార మొనరించు గాల మరుదెంచెను. దర్బారునందు గూడ వారే సర్వమునై యుండిరి. వారి మాటకుఁ దిరుగు లేదు. మహమ్మదీయమతోద్రేకము, మాయాప్రవర్తనమును, మిన్నంటెను. రసపుత్రనాయకు లేకాభిప్రాయబద్ధులు కానేరక మొగలాయీ దర్బారునుండి తొలంగి తమ దేశమునకుఁబోయిరి. కాని, వారియవస్థ యెంత నికృష్టముగ, దారుణముగ, బీభత్సముగఁ బరిణమింప నుండెనో, యామందబుద్ధు లెఱుంగరైరి.

ఔరంగజేబు నౌదార్యము.

జగద్విఖ్యాతిఁ గాంచిన షాజహాను సార్వభౌముని ప్రియపౌత్రుఁడు కఠినశృంఖలాబద్ధుఁడై మొగలాయీ శిబిరములచుట్టును దొంగవలె, హంతకునివలెఁద్రిప్పఁబడెను. కాని అట్టి దురంతదురాచారముచే నౌరంగజేబుయొక్క దయారహితకఠినస్వభావము మాత్రమే వ్యక్తమాయెను గాని, ఆత్మగౌరవముగల మానవులెల్లరు లోలోన "ఛీ! ఛీ!!" యని యాతనిఁ బ్రస్తుతిదిట్టిరి. హృదయవిదారణ మొనరించునట్టి యమానుష దృశ్యమును వీక్షింపఁజాలక, అనేకులు మోములనుఁ ద్రిప్పుకొనిరి. మఱికొందఱు తమ హృదయప్రేరణము ననుసరించి బాష్పపూరితులై గౌరవాభివాదనపూర్వకముగా నేలను ముద్దాడి సలాము లొనరించిరి. ప్రదేశమంతయుఁ బ్రశాంతమాయెను. వాయువు సహితము విచారాధికముచేతనో యన వీవకుండెను. దారాయొక్క వైరులు మాత్రము జయజయధ్వను లొనరించిరి.

రాజకుమారుఁడు మాత్రము నిర్వికారుఁడై యుండెను. మృత్యువాసన్నమై యున్నను, ఆ ధీరవరుఁడు సహజగాంభీర్యమును వీడ లేదు. ఆ సుందరాంగుని వదన మెంత మనోహరముగనుండెనో యంత గంభీరముగనుండెను. ఆ కారణమున నాతఁడు ప్రజాహృదయమును మఱింత యాకర్షించెను. కాని, అట్టి యభిమానము కేవలము నిరర్థకముగదా. ఆ కుటిలసార్వభౌము నెవ్వఁడు ప్రశ్నింపసాహసింపఁ గలఁడు!

ఔరంగజేబు దర్బారు చేయుచుండెను. మంత్రులందఱుఁ దమ తమ స్థానములఁ గూర్చుండిరి. ఒక ప్రధానస్థలమున మహమ్మదీయ మతపారంగతులగు ముల్లాలు నిబ్బరముగా నుపవిష్టులై యుండిరి.

పాదుషావారి వెనుక మణిమయాంచితసువర్ణవేత్రములఁ బూనిన భటు లాడంబరముగ నలంకరించికొని నిలుచుండిరి. సార్వభౌముని యెదుట మొగలాయీ యోధవరులు విచ్చుకత్తులను బూనియుండిరి. ఆదృశ్యము గభీరమై, నిశ్చలమై, వర్ణనాతీతమై యుండెను.

ఔరంగజేబు తెల్లని సామాన్యవసనముల ధరించి యుండెను. అతఁడు కేవల మొక సన్యాసివలె నిరాడంబరముగ నిగర్వముగ నుండెను. ఆదర్బారునందలి మహావైభవమంతయు నెవ్వరిదో, యెవ్వరికో యను నట్లు లుండెను.

అట్టి సమయమున, శృంఖలాబద్ధుఁడగు దారాకుమారునిఁ బ్రవేశ పెట్టిరి. ఆ పాదుషా పౌత్రుని సుందరగంభీరాకృతిఁ దిలకించిన సభా సదులు దుఃఖవివశులై యవనతశిరస్కులైరి.

లాల్జీనిఁ గాంచినంతనే యౌరంగజేబు నిరవధికవిస్మయోద్రేకము నభినయించెను—

"ఏమిది! మాయనుంగుకుమారు నిట్టి హైన్యమున కెవ్వరు పాల్పేసిరి? ఎవరికంత కండకావరము?"

భటులు భయభ్రాంతులై యేమియు నొనరింపఁజాలక మిన్నకుండిరి. పాదుషా యిట్లు గర్జించెను—

"మట్టిబొమ్మలవలె మాటాడక చూచెద రేమి? సంకెలలను వెంటనే తీసివేయుఁడు."

దారా కుమారుఁడు తోడనే తద యోపాశములనుండి విముక్తుఁ డాయెను. అతనిఁ గాంచి, సార్వభౌముఁ డిట్లులనెను—

"కుమారా! నామంత్రులందఱుఁ గలసి విమర్శించి నీజనకుఁడు మతద్రోహియని నిరూపించిరి. ఆకారణమున నాతఁడు మరణశిక్షకుఁ బాత్రుఁడాయెను. నాచిత్తమెంత క్షోభఁజెందినను, చేయునది లేక నే నియ్యకొనవలసిన వాఁడనైతిని. నేనెంత దుఃఖించితినో యొల్ల

రెఱుంగుదురు. నాహృదయ మింకను భ్రాతృవియోగానలముచే దహించుకొని పోవుచున్నది.”

ఆపలుకులు సరకుఁ జేయక లాల్జీ యిట్లు గంభీరముగఁ బ్రశ్నించెను—

“నాకేశిక్ష విధించెదవో దయయుంచి సత్వర మెఱింగింపుము.”

పాదుషా మిక్కిలి విస్మయముఁ జెందెను—

“ఏమి నీప్రశ్న! నీవు బాలుఁడవు. నిన్నానరింపఁజాలు నేర మెద్ది? కుమారా! అట్టి తలంపులు వలదు. రాజ్యధనాగారమునుండి నీగౌరవమునకు వలయు విత్తము నేర్పఱచెదను. పూజ్యుఁడగు మదీయజనకుని ముద్దులమనమఁడవని యెఱుంగనా?”

“నేనెందు నివసింపవలయును?”

“కుమారా! రాజ్యపరిపాలనము మిగుల దుర్భరము. గృహచ్ఛిద్రములచే నేఁటి మొగలాయీ సామ్రాజ్యము సులువుగా విచ్ఛిన్నమగును. కుటుంబకలహములచేతనే గదా హైందవు లిట్టి దైన్యమునకుఁ బాల్పడిరి! మన సామ్రాజ్య మాచంద్రార్కము సుస్థిరముగ నిలువవలదా?”

“తప్పక నిలువవలయును.”

“మనవంశముపై సామ్రాజ్యముపై నీకుఁ గలయభిమానము శ్లాఘనీయము. కుమారా! కాఁబట్టి నీవు దర్బారునకు దవ్వుననున్నఁగాని, మనవంశకలహదావాగ్ని చల్లారనేరదు. కాన నీవు కొంతకాలము వేఱొక దూరదేశమున నుండవలయును.”

“నే నెచటికిఁ బోవలయునని యాజ్ఞాపింతువు?”

“కుమారా! నీసోదరుని సగౌరవముగా గ్వాలియరు దుర్గమున కంపితిని. వాఁడచట సుఖియై యున్నాఁడు. నీవుగూడ నచటనే హాయిగ నుండవచ్చును.”

"గ్వాలియరు దుర్గప్రవాసమెట్టిదో యెఱుంగనిదికాదు. ఆ భయానక గహ్వరమున బక్షి యేవిషమో తెలియక మెసవి మరణించుటకంటె శిరచ్ఛేదనమే వాంఛనీయము. కాన, దయయుంచి, అట్టులే యాజ్ఞాపింపుము."

ఔరంగజేబు చెవులుమూసికొని, యిట్లనెను.—

"కుమారా! ఎంతమాటాడితివి! నా వీనుల కట్టివచనములను జొరనీయకుము, సహింపఁజాలను. ఎవ్వఁడైనను నిన్న గౌరవింప సాహసించునేని, తత్క్షణము వధ్యుఁడగును. కుమారా! నిస్సంగుఁడ నగు సన్యాసిని; అట్టి పరుషభాషణములను సహింపఁ జాలను."

"ఆర్యా! నీయాజ్ఞ యమోఘము. ఉల్లంఘింపజాలను. కావున, నే నిదె గ్వాలియరు దుర్గమునకుఁబోయి, చచ్చువఱకును బందీనై యందుఁ గుందువాఁడను."

"ఛీ! ఛీ? అట్టి కఠినోక్తుల నాడకుము."

ఆ పలుకులను జీరికింగొనక, లాల్జీ యిట్లు ప్రశ్నించెను—

"తాతగారి నొక్కసారి సందర్శింపనగునా?"

"కుమారా! పూజ్యుఁడగు జనకున కెట్టి బాధయు, ఎట్టి శ్రమయు, ఎట్టి యిబ్బందియు రాకుండ నుండవలయునని నేను మిగులఁ దత్తరపడుచుందును. మహారాజు జరాభారపీడితుఁడై, వ్యాధిగ్రస్తుఁడై, కడుంగడు దుర్బలుఁడై, శయ్యాగతుఁడై యున్నవాఁడు. అట్టివానిని గఠినరాజకీయములచే మఱింత నొవ్వఁజేయుట తగదు. మిగులఁ బ్రమాదకరము. కాన, నీవు పోరాదని చెప్పుట కెంతయు వగచుచున్నాను."

"కానిమ్ము. గ్వాలియరున కీదినమే పోవలయునా?"

"కుమారా! ఒక్కదినమైన నీ విచటఁ దడయరాదు. నీ జనకుని విరోధు లనేకులున్నారు. వారి వలన నీకెట్టియపాయము వాటిల్లునో యెఱుంగరాదు. కాన, నీవు వెంటనే ప్రయాణమొనరింపవలయును."

"సార్వభౌమా! నాకడసారి ప్రార్థన—"

"ఏమిది; నీ గోరిక చెల్లించుట నాకు మిగుల నానంద దాయకము."

"గ్వాలియరు నుండి మగిడి రానేరనని యెఱుంగుదును. కావున నొకసారి మత్ప్రితామహిసమాధిచెంత మనసారఁ బ్రార్థింపవలయునని నాచిత్తమెంతయో తత్తరపడుచున్నది. అనుజ్ఞ దయచేయుము."

ఔరంగజేబు యొక్క నిర్వికారత్వము తోడనే యంతరించెను. ఆతఁడు తీవ్రాలోచనానిమగ్నుఁడై, రాజకుమారుని వదనముపై దీక్షణవీక్షణములను నిల్పెను. అతఁ డట్టికోరిక నేలకోరవలయును? కారణమేమైన నుండునా? ఆతఁడును, అతని జనకుఁడును నాగ్రానగరమునఁ జిరకాలమునుండి ప్రజాభిమానగౌరవముల కెంతయుఁ బాత్రులై యుండిరి. షాజహాను జహనారాలపై గూడ నాప్రజాళి కెక్కుడభిమానము. కావున, లాల్జీసి తాజమహాలుచెంతకుఁ బోనిచ్చినచో నేప్రమాదమైనను సంభవింపవచ్చును.

ఆ తెఱంగున నౌరంగజేబు చింతింపుచు మిన్నకుండుటచే, తదభిప్రాయమును గుర్తించి సులేమానిట్టులనెను—

"నీవింతగ, జింతింప నవసరములేదు. హృదయపూర్వకముగా నొక్కసారి యాభవ్యచరిత సమాధిచెంతఁ బ్రార్థించుటయే మదాశయము. అన్యథా తలంపకుము. మొగలాయీరాజవంశోద్భవునిపలుకులు సత్యదూరములుకావని యెఱింగియేయుందువు."

"కుమారా! ఎఱుంగ కేమి? కాని, ఆగ్రానగరప్రవేశమువలన నీ కపాయ మేమైన—"

"అయ్యో! నీభటులు, నన్నుఁ జుట్టియేయుందురు. జనులు నన్ను గాంచకుండ, నిశాసమయముననైనను నన్నుఁ బోనిమ్ము. దాన నే ప్రమాదము వాటిల్లనేరదుగదా."

“నీకోరికలఁ జెల్లించుటకును, జెల్లింపకుండుటకును గూడ నేను సమర్థుఁడఁగాను. నీవు తండ్రికి జేసినబిడ్డవు, కావున, నీ క్షేమమరయు బాధ్యత నాపైనున్నది. పరమపావని మా జననిసమాధి నొక్క-సారి వీక్షింపనుత్సహించుట సహజము. కాని, దాన నీ కపాయము కలుగునేమోయని భయపడుదును. కావున, నా మంత్రులతో ముచ్చటించి పిమ్మట నా యభిప్రాయ మెఱింగించెదను.”

“మఱియొక మనవి——”.

“కుమారా! ఉపోద్ఘాతమేల? సత్వరము తెల్పుము. నీ కోర్కె-లఁ జెల్లింపవలయునని నే నెంతయు గుతూహలపడుదును.”

“నీ సేవకులచేతి యాహారమును భుజింపను. విషమునకు లోటు లేదు——”

“కుమారా! ఇంత పేలతనమా? సిగ్గుచేటు, ఇట్టి పలుకులు వలదు. ఎవనిపై నీకు నమ్మకముకలదో, వాఁడే నీ కాహారమొసంగ గలఁడు.”

“జయమల్లు అనువాఁడు నా సైన్యమునకు సరఫరా చేయుచుండెను. వాఁడు నాకాహారమును దయారుచేయవలయును. వేఱొకనిని విశ్వసింపను. నీ వందులకు సమ్మతింపవేని, నిరాహారుఁడనై శుష్కి-ంచి మరణించెదను.”

ఔరంగజేబు బదులాడకముందే యొకమంత్రి యిట్లులనెను.——

“మహారాజా! జయమల్లిపుడు ఏలినవారి సేవకుఁడు. అతఁడే మన సైన్యమునకు ముఖ్యమైన సరఫరాదారుఁడు.”

మిగిలిన మంత్రులుగూడ జయమల్లునకు యోగ్యతాపత్రిక నొసంగిరి.

లాల్జీయొక్క- దయకుఁ బాత్రుఁడగుటచేతనే దరిద్రుఁడగు జయమల్లు ధనవంతుఁడాయెను. వాఁడు పాదుషావారి దయకుఁగూడఁ

పాత్రుఁడగుటచే నచిరకాలమునఁ గోటీశ్వరుఁ డాయెను. ప్రస్తుత మీతఁడు ఔరంగజేబుయొక్క సేవకుఁడైనను, తనను దారిద్ర్య పంకమునుండి లేవఁదీసిన లాల్జీయే వానిహృదయాధినాథుఁడై యుండెను. దారాకుమారున కిట్టులైన సహాయ్య మొసరింపవలయునని యాతఁడు సంకల్పించెను. లాల్జీని వీడిననాఁటినుండియు నాతఁడు తత్కార్యసాధనాయత్తచిత్తుఁడై యుండెను; వలయు నుపాయముల నన్వేషించుచునేయుండెను. ముల్లాలు వకాల్వీలు మంత్రులు మొదలగు ప్రధానపురుషులకుఁ జేతులునిండ లంచములొసంగి యాతఁడు సార్వభౌమసైన్యమునకు సరఫరాదారుఁడు గాఁగలిగెను. వానిపలుకుబడి క్రమముగా నధికమాయెను. వానికి సాధ్యముకాని కార్యమేదియు లేకుండెను. మొగలాయిదర్బారునందు లంచములకు వశులు కాని వారరుదు.

అంత నొక యమాత్యుఁడులేచి పాదుషావారితో నిట్లు విన్నవించెను.—

"సార్వభౌమా! సులేమాను పలాయన మొసరించిన యుదంతము నెఱింగించినవాఁ డీ జయమల్లే. ఈ రాజభక్తుఁడట్లు తోడ్పడకుండనిచో, దారా కుమారుఁడు మనకుఁ జిక్కువాఁడు గాఁడు."

ఆపలుకుల నాలించినంతనే లాల్జీ భ్రాంతుఁడాయెను. హృదయము భగ్గున మండిపోయెను. "జయమల్లు సహితము విశ్వాసఘాతుకుఁ డాయెనా? ఇఁక నీ జగమంతయు ద్రోహపూరితము. ఇఁక విశ్వాస మనెడు మాటనే మఱవవలయును. కాని, ధనాశాపరుఁడై వాఁడీ తెఱంగునఁబాడి తొలఁగినఁ దొలఁగుఁగాక, ఐనను, వాఁడు నన్ను విసము గుడిపించి చంపఁ గడంగు వాఁడుకాఁడు."

దారా కుమారుఁ డిట్టులాలోచనాపరుఁడై యుండ, నౌరంగజే బిట్టులనెను.—

"కుమారా! నీ యభిమత మెట్టిదో యట్లే యగుగాక. జయ మశ్లేసి కాహార మొసంగ గలదు. ఈ రేయి నీవు గ్వాలియరునకు ప్రయాణము కావలయును. అంతవరకు విశ్రాంతి నొందుము. కుమారా! పొమ్ము."

లాజ్జీ మాటాడక నిర్వికారుడై రక్షకభటపరివృతుడై యావలకుం బోయెను. ఔరంగజేబిట్లు చింతించెను—

"దారాకుమారుని విశ్వసింపరాదు. అనుకంపాయత్తచిత్తుడనై వీనిని తాజమహాలు చెంతకుం బోనిత్తునేని, ఏప్రమాదమైనను సంభవింపవచ్చును. నా ప్రభుత్వమింకను బాగుగ నెలకొనలేదు. మానధనులగు రాజపుత్రులింకను సఖర్వగర్వముతో నున్నారు. వారొక విప్లవమును రగుల గొల్పవచ్చును. కావున, సులేమానును జాగు సేయక సాగనంపవలయును."

౨౭

శత్రుమధ్యమున

లాజ్జీ చేతుల కిప్పుడు సంకెలలు లేవు. ఔరంగజేబా పాటిగౌరవమును బ్రదర్శించెను. సైనికులు సహోదర సూనుని సముచితముగా సగౌరవముగా జూచి తోడ్కొనిరి. ఏమైనను; అతడు ఖైదీయేగదా. ఆయుధపాణులైన పార్శ్వగాము సైనికులాతని జుట్టి యుండిరి.

సైనికులాతని జక్కని గుడారమునందు బ్రవేశపెట్టిరి. అందలి పరికరములు కూడ బాగుగనే యుండెను. కాని, యందు ఘోరా వాండ్రు పెక్కండ్రు అప్రమత్తతతో గస్తు తిరుగుచుండిరి. వారిని గన్నుగ్రామి పలాయనము నూహించుట యసాధ్యము. పలాయనమొన

రించినను, ప్రయోజనమేమి? మాయావియగు నౌరంగజేబు రాజ్యాముగా నైనను దారాకుమారుని గౌరవించుచుండెను. కాని కారాగృహము తప్పించుకొనఁ బ్రయత్నించునేని, నౌరంగజేబే యాతనిఁ బట్టి యేనుఁగుచే మట్టించి చంపించును. కావున, పలాయనమును గుఱించి తలంపనైనను దలంపరాదు.

లాహ్జీ సార్వభౌముని సమక్షమున నున్నంతకాలము నిస్సహాయపరివేదనము నడంచుకొని గంభీరముగ నుండెను. కారాగారముఁ బ్రవేశించినంతనే యాతని మనోధైర్యమంతయు సంచలించెను. అధీరస్వాంతుని హృదయము వ్రయ్యలాయెను. ఆతనియవస్థ నడుదుర్భరముగ నసహ్యముగ నుండెను. భయంకరభీకరనీలనాగదష్టుఁడైన మందభాగ్యునివలె నాతఁ డసహాయుఁడై ధైర్యరహితుఁడై నిరుత్సాహుఁడై దిక్కుమాలిన యనదవిధమున నుండెను. ఇఁక నే దేశాంగమున నేకాలము గడతేరునో యెఱుంగరాదు. ఆతఁడు పిచ్చి విహ్వలచిత్తుఁడై దుర్భరసంతాపానలతప్తుఁడై యుండ, నాదిరియా జ్ఞప్తికి వచ్చెను—

"ప్రేయసీ! ప్రాణధాత్రీ! నీవైనను గాఁ రావేమి? నీవు నాయందు నుండబట్టియే యింతవఱకు ప్రాణముతో నుండఁగలిగితిని."

దారాకుమారుఁడు కొంతతడవట్లు విలపించెను. ఔరంగజేబు యొక్క ప్రవర్తనమంతయు స్మరణకు వచ్చెను. ఆసార్వభౌముఁ డోలగమునఁ బ్రదర్శించిన ప్రేమాభిమానములను లాహ్జీ విశ్వసింపలేదు. ఆతఁడు వివేకవంతుఁడగు మాయావియగుటచేఁ దన కౌటిల్యమును మఱుగుపఱచి, లేనియౌదార్యము నభినయించెనని యాతఁడు గుర్తించెను. ఔరంగజేబు తనకు బహిరంగముగ మరణశిక్ష విధింపఁజాలఁ డనికూడ నాతఁ డెఱింగియుండెను. గ్వాలియరు దుర్గము మృత్యునిలయమనియు, దన జీవయాత్ర యందు ముగియుననియుఁ గూడ నాతఁ డెఱింగియుండెను. కాని నాతనియవస్థ నిక్కముగా నతీవముగ గడుదుర్భరముగ

సుండెను. అట్టి కష్టసమయమున నాయనకు ప్రియుఁడు గల[illegible] గలుగదిది మోతియాలోచనయేమో. కాని నా దుర్భాగ్యస్థితిని గూర్చి చింతించుచుండఁ నతనికి నిద్రపట్టెను. [illegible] ట్లైన హెచ్చరికఁ [illegible] డరుదెంచియున్న నాహారకుమారుఁడు దగ్గఱికిల్లి దిగ్గునలేచి ప్రకంపితహృదయుఁడై యటుబరికింప, నాహారపదార్థములను జేతఁబూనిన పరిచారకుఁడు గోచరించెను. వానివెనుక జయమల్లు సవినయముగా సలాములొనరించి యిట్టులనెను—

"రాజకుమారా! పాదుషావారి యాజ్ఞయగుటచే నీ ఫలాహారములఁ గొనితెచ్చితిని! ఈ సేవకుఁడు నావాఁడు, విశ్వాసపాత్రుఁడు. నేటినుండియు వీఁడు నీ పరిచారకుఁడు. ఇది పాదుషావారియాజ్ఞ."

అంత వాఁడు లాల్జీని నమస్కరించి [illegible] మెల్లగ నిట్టులనెను—

"ఈ సేవకుఁడు ద్రోహ మొనరించువాఁడుకాఁడు. పూర్తిగ విశ్వసింపవచ్చును."

"కాని, జయమల్లూ! ఇంతటిదారుణమా? నాజాడ నీవే యెఱింగించి నన్ను బంధింపఁజేసితివట?".

"వట్టిబూటకము! రాజకుమారా! కేవల మసత్యము. నీకై నా ప్రాణములనైన నర్పింపఁగలను. ధనమొసంగి దర్బారు సభ్యులను పెక్కండ్రను వశపఱచుకొంటివి. నీవు మిత్రరహితుఁడవనియు, అసహాయుఁడవనియు బెంగఁగొందకుము. ఇక్కడ విశేషము మాటలాడుటకు వీలులేదు, ఒరులేమన్నను విశ్వసింపకుము."

అంత జయమల్లు పరిచారకు నుద్దేశించి, బిగ్గరగ నిట్టులనెను.—

"రామదీనూ! భిస్తీ స్నానమునకై నిర్మలోదకము గొనితెచ్చును. ఈలోపున, నీవు వలయు సన్నాహము లొనరింపుము."

జయమల్లు వెడలెను. సేవకుఁడు ఫలాహారపుఁ బళ్ళెరమునుఁ

ప్రవేశించితిని. ఉత్తరదేశస్థునివలె వాఁడొక వేషధారిగా నుధరించితిని. ఈ పాగాయును, సవరించిన తెల్లని గడ్డమును గెలిసి వాని ముఖాకృతి నాకింత కప్పివైచెను. సార్వభౌమ శిబిరమున కట్టి కావలివాండ్రు వేనవేలుండురు. కావున, వానిగూర్చి విచారించుట యనవసరమని యెంచి, లాల్జీ యొక్క స్థలమునరసికొని పరికించుచుండ నా పరిచారిక యొకతె నా చెవిలో రహస్యముగ నిట్లు పలికెను.—

“ రాజకుమారా ! భయపడకుము—”

రాజకుమారుఁడు వెదకి చూచి, ఫలకమున లక్షించి, ఉద్విగ్నహృదయుఁడై దుఃఖకంఠమున “ మోతీ ! నీవా !—మోతీ ! ఏమిది . . .” యని సాశ్చర్యముగఁ బలికెను.—అతని వారించి మోతీబాయి యిట్లు పలికెను—

“ రాజకుమారా ! భద్రము. ఈ దాసి భవదీయపాదపద్మములను సేవింపఁజాలదు. ముందు స్నానమాచరించి, భోజన మొనరింపుము. అనంతరము సర్వము విశదీకరించెదను.”

“ సుందరీ ! నాకాహారమేల ? వలదు.”

దీనవదనుఁడై యశనమపేక్షింపని రాజకుమారునకు మోతీబాయి యిట్లు ధైర్యముఁ గఱపెను.—

“ రాజకుమారా ! ఇట్టి మాటలు వలదు. అధిక సంభాషణమునకిది ప్రదేశము తగదు. నా రహస్యము బయల్పడునేని, నన్నీ రక్కసులు ముక్కముక్కలుగ ఖండింతురు. నిన్నుద్ధరింప ప్రయత్నించుటకు నవకాశ ముండదు. కావున, దయయుంచి స్నానమొనరించి, క్షుద్బాధ నివారించుకొనుము. లెమ్ము.”

లాల్జీ మాటాడనేరక, కృతజ్ఞతాపూర్ణదృష్టిముగా నా స్వార్థరహిత సుందరాననముపై దృష్టి నిలుప నామె యాటల జిరకాలము గడచుట కవకాశము లేని కారణమునఁ దాఁ దెచ్చిన ఫలా... సుచిత స్థలంబున భద్రపఱచి, తామ్రని సుగంధవాసన వెదఁ

జల్లు చంపకతైలమును పూసి తన కోమల కరపల్లవములతో ప్రాణేశ్వరుని, విస్మయవిస్ఫారితలోచనయై వీక్షించు నిజహృదయాధినాథుని కోమల శరీరమున కలదంజొచ్చెను. పిమ్మట వారిరువురు స్నానమందిరము జొచ్చిరి. లాల్జీ యధికసంతోషభారమున బాష్పధారల నించుచు తన ప్రాణకాంతను ముద్దాడెను. మోతీయూ ప్రేమపులకిత యాయెను. ఆహా! వారి ప్రేమ యపూర్వమైనది; వారి యవస్థయు నపూర్వము. ప్రేమస్వరూపులగు నా యువతీయువకుల కీ క్రమము వర్ణ్యులగువారో రొమ్మింగరాదు. వారు సహించుచున్న మృత్యుయాతనలనేకము కదా.

మోతీయూ సాహాయ్యమున నాతఁడు కృతస్నాతుఁ డాయెను. తాను సాయంకాలము మరల వచ్చెదనని పలికి, లాల్జీని భుజింపఁ జేసి, యామె వెడలెను.

మోతీయూ సుందరవదనబింబ మదృశ్యమైనంతనే దారా కుమారుని మానసము మరల సంక్షోభబంధుర మాయెను. ఆ సతీమణి వదనసందర్శనముచే మొలకెత్తిన ధైర్యోత్సాహము లామె వెడలినంతనే యంతరించెను. అతఁడు మరల గభీరనిరుత్సాహసాగర నిమగ్నుఁ డాయెను.

అతని చిత్తము పరిపరివిధములఁ బరుగులిడుచుండెను. ఆ ప్రదేశమును వీడువఱకును దారా కుమారునకుఁ బ్రాణభయములేదు. ఔరంగజేబు చటునే వధింప నుద్దేశించెనేని, ఇంక నేల నుపేక్షించును? గ్వాలియరు దుర్గమన్న, మృత్యుమందిరము. అందు మరణించుట తథ్యము. కాని, అట్టి నికృష్టమరణము కంటె, తలారి కఠోరకుఠారముచే మరణించుటయే మేలు. కాని, మరణము తప్పునా? లాల్జీ యవస్థ అంత నిరాధారముగ నుండెనా? జయమల్లు తన శక్తివంచన లేకుండ బ్రయత్నించును. మోతీయూ యింకను నిరాశ చేసికొనలేదు. దులాలీ యింకను సజీవియై యున్నది. కావున,

నాకా సమూయఁ డింకను జీవించి యుండఁగలనేమో. ఛీ! ఎంత యాస? ఔరంగజేబునకుఁ జిక్కినవాఁడు తప్పించికొనఁగలఁడా? వ్యాఘ్రవదనగహ్వరమునఁ బడినవాఁడు జీవింపఁజాలుఁడేని, లాల్జీయును జీవింపఁగలఁడు.

ఆ తెఱంగున ఆశానిరాశాతరంగముల నడుమబడి లాల్జీ పడరాని పాట్లు పడుచుండెను. ఒకరిచేఁ జచ్చుటకంటె దానే విషముఁ దిని యీ మర్త్యజీవయాత్ర ముగించి నిజాంగనాసమేతుఁడై లోకాంతరమున హాయిగ నుండవలయునని యాతఁడు నిశ్చయించెను. ఆతఁడట్లు భావనాప్రపంచమున మునింగియుండ, సాయంకాలము రావచ్చెను. అంత నొక మహమ్మదీయసైన్యాధిపతి యరుదెంచి యిట్లు పలికెను—

“రాజకుమారా! నీవు తాజమహాలు నకుఁ బోరాదు. చీఁకటి యగునంతనే మనము గ్వాలియరు నగరాభిముఖులము గావలయును. ఇది పాదుషావారి యాజ్ఞ. గజేంద్రము నీకై వేచియుండును. నీగౌరవమున కనుగుణముగా వేయి యాశ్వికదళము నీవెంట నుండును. తత్సైన్యమునకు నేనే యధినాథుఁడను.”

“ఆర్యా! పాదుషావారి యాజ్ఞ యమోఘము. కాని, దయామయా! సేవకునొకనిఁ గొనిరావచ్చునా?”

“పాదుషావారి యాజ్ఞలేదు. ఐనను, నీ సేవకుఁ డెవఁడో యెఱింగింతువేని, పాదుషావారితో విన్నవించి, వారి యభిమత మరయువాఁడ.”

“సరఫరాదారుఁడు జయమల్లొక్కఁడే నమ్మఁదగినవాఁడు. ఆతఁడు తెచ్చిన సేవకుఁడే నాతో నుండవలయును.”

“అందుల కభ్యంతర ముండరాదు. ఐనను, పాదుషావారు ప్రభువులు: వారికి నివేదింతును. నీవు ప్రయాణమునకు సిద్ధముగా నుండుము.”

సేనాని వెడలెను. లాజ్జీ మఱల నాలోచనాపరుఁడాయెను. సాయంకాలమాయెను. మన్నికిక్షీణుఁడై వెలిఁగిన నాళీకమయూఖుఁడు పశ్చిమాంబుధిలోఁ బడెను. పక్షుల కలకలారవంబులు చెలఁగెను. మోతీయా యింకను రాలేదు. ఆ కాంతామణి యేల రాకుండెను? ప్రమాదము సంభవించి యుండదు గదా? పరిస్థితివశమున నామె మిథ్యాప్రవర్తనము పరిత్యజించియుండునా? పట్టుబడి, క్రూరముగ వధింపఁబడెనా? ఆ ప్రాణవ్యసనులగు రాజభటు లాక్రోశులైనని పర్వతసమున్నతమత్తేభముచే మట్టించి కాంబోలు. ఆహా! అట్టి దారుణమరణమునకు దానే కారకుఁడు గదా.

దారా కుమారుఁ డాతెఱంగున సముద్రమువలె వివిధములగు తీవ్రాలోచనలచే విహ్వలుఁ డాయెను. ఒక్కచోఁ గూర్చుండఁజాలక, బోనులోఁ బడ్డ మృగరాజువలె పడిపడి పచారుచేయఁ దొడంగెను. ఆహా! అఖండాఖండలసన్నిభవైభవోపేతుఁడగు షాజహాను సార్వభౌముని ప్రియపౌత్రుఁడిట్టి హైన్యావస్థకుఁ బాల్పడెను! ఆసన్నసద్గుణాలవాలుఁడు మొగలాయీ వంశమున కేల జనించెను? ఒక సేదకుటుంబమున నుదయించినచో స్వచ్ఛందముగ, హాయిగ నుండెడివాఁడే. కాని, విధివిధాన మనుల్లంఘనీయము.

జగమంధకారబంధురమాయెను. రాజకుమారుని హృదయావేదన శతాధికమాయెను. ఆక్షేత్రమున లక్షజనులు వడిసియుండిరి. వారందఱు విచారమెఱుంగక, తమతమ కార్యముల నొనరింపుచు సంతుష్టాంతరంగులై హాయిగ నుండిరి. లాజ్జీ యొక్కఁడే దుర్భరవిచారానలతప్తచిత్తుఁడై యుండెను. ఔరంగజేబునకుఁ జిక్కిన వెంటనే వధ్యుఁడైనచో నిట్టి దుర్భరాందోళనము లేకుండెడిది.

అంతలో మొగలాయీ సైన్యాధిపతి యరుదెంచి రయమున నిట్లు పలికెను.——

"రాజకుమారా! రమ్ము! గజము సిద్ధముగ నున్నదిలెమ్ము."

"జయమల్లు నొక్కసారి పంపుము. వానితో నొక్కసారి మాటాడవలయు. నేను సిద్ధముగా నున్నాఁడను."

"రాజకుమారా! రాజకార్యార్థియై జయమల్లు మధ్యాహ్నమే ఢిల్లీనగరమునకుఁ బ్రయాణమాయెను."

లాల్జీ వికతధైర్యుఁడై, విహ్వలచిత్తుఁడై "వానిసేవకుఁడేమాయె?" అని గద్గదస్వరమునఁ బ్రశ్నించెను.

"ఏ సేవకుఁడు?"

"నాకీ దినము పరిచర్యసలిపినవాఁడు."

"వాఁడా! వాఁడెవ్వఁడో తెలియదు. వాఁడు జయమల్లునెంటఁబోయెనేమో."

లాల్జీ మాటాడక యావలకుఁబోయి, తనకై వేచియున్న హస్తినిఁ గాంచెను. విచ్ఛిన్నహృదయముతో నారాకుమారుఁ డంబారీయం దాసీనుఁడాయెను. దుర్భరపరివేదనాదూయమానుఁడై, శూన్యమనస్కుఁడై యుండ, మృదుమధుర మందస్వరమున నీ పలుకులు వెలువడెను——

"రాజకుమారా! అరుదెంచితిని."

౨౭

ప్రోతివాదొరకట

ప్రపంచము మైమఱచి నిద్రించుచుండిన సమయమున లాల్జీ గ్వాలియరు యాత్రాపరుఁడైనపుడే, శాలీమరాయాదులు రోషనారాయారామమునఁ గన్యాన్వేషణాకార్యైకతత్పరులై యుండిరి.

దులాలీ యనుమానము యదార్థమాయెను. గుల్బహారును దన షీసుమహాలునందు రోషనారా దాచియుంచెను. ఈరహస్య మొక్క ఫతేమా మాత్ర మెఱింగియుండెను. కావున, దులాలీ రంగమహాలునం దుండుట సార్థకమాయెను. గుల్బహారుయొక్క ప్రవాసరహస్యమును మఱియిరువురుగూడ నెఱుంగుదురు. వారిలో నొకండు పండేజీ. రెండవవాఁడు మహారాజా యశవంతసింహుండు. వా రిరువురు నా సమయమున తాజమహాలు పరిసరమునందుండిరి. ఒక బాలిక నెవ్వరో ఖుస్రూబాగువైపు గొంపోవుచుండుట వారు కాంచిరి. ఆబాలిక యెవ్వతెయో, ఆచౌర్యక్రియాదక్షు లెవ్వరోమాత్రము వారెఱుంగరు. అట్టి కృత్యము సామాన్యమగుటచే, వా రాయనాథ బాలికను విడిపించుటకుఁ బ్రయత్నింపరైరి. పరామర్శింపనైన బరామర్శింపరైరి.

గుల్బహారును వివాహమాడవలయునని మందుఁడగు మురాదును రోషనారా పురికొల్పెనేగాని, ఆమె నిజాభిప్రాయము వేఱుగ నుండెనని పాఠకులెఱింగియే యున్నారు. సోదరి జహానారాను ప్రసన్నచిత్త నొనరింపవలయును. కామోద్రేకపూరితుఁడగు మురాదు నాకర్షించుట రోషనారా ప్రధానాశయము. తానాకాంతను వివాహమాడుదునని యాతఁడు మూర్ఖముగఁ బట్టువట్టెను. తన శాసనమున కయ్యది విరుద్ధముగ నుండుటచే వృద్ధరాజు క్రుద్ధుఁడాయెను. గుణోపేతుఁడగు లాల్జీకి భార్యగా నొసంగవలయునని యాసించిన జహానారా యాగ్రహముచే మండిపడెను. తన ప్రాణకాంత యేమాయెనో యని శాలీషరాయని హృదయము వ్రయ్యలాయెను. ఆతని క్షేమ మరయు దులాలీ తద్రహస్యభేదనాయత్తచిత్త యాయెను. లాల్జీ హృదయముకూడ మిక్కిలి సంక్షోభించెను.

మురాదు గతి యేమగునో రోషనారా యెఱింగియుండెను. ఔరంగ

జేబే సామ్రాజ్యాధిపతి యగుననియు నామె యెఱుంగును. కావున నాతని కుమారుఁడగు సుల్తాను మహమ్మదునకు గుల్బహారను బీబీను భార్యగా నొసంగవలయునని రోషనారా యాలోచించెను. అట్లు సంకల్పించి, యామె మురాదున కిట్లు వర్తమానమంపెను:—

“నీకాంత యీరేయి తోఁజనుమహలు చెంత కరుదెంచును. నీమనుష్యుల నచట గాపుంచి, యామెను వశపఱచికొనుము.”

రోషనారా యభిప్రాయమేమి? తనపై నేయనుమానము బడరాదని, యామె యట్లాలోచించెను. రోషనారా ధీశాలిని, ఉపాయశాలిని, మాయావిని. కాని, నామె సాధింపనెంచిన కార్యము లుండనేరదు. తన పరిచారిక ఫతేమా సాహాయ్యమునచే నామె యెట్టి మహోపాయమును ప్రయోగించి, గుల్బహారును దుర్గమునుండి తరలించెనో గమనించి యుంటిమి. అట్టు లాలోచించుటయే గాక మురాదు భటులను భంగపఱచి యాబాలికను దన యారామమునకు గొని తెచ్చుటకై తన భటులను నియోగించెను. ఆమె పన్నిన వ్యూహము కడు నిపుణముగ నుండెను. ఫతేమా తాఁ జేయవలసిన కార్యమును ప్రశంసనీయముగ నిర్వర్తించెను. కాని, నామె యెఱుంగఁజాలని విఘాతము లాకస్మికముగా నడ్డు తగులుటచే గన్యాపహారణము కష్టసాధ్యమాయెను.

గనీమొక్క మనుష్యులు, దులారీ శాలీవరాయులును వారిని వారింపఁ బ్రయత్నించిరి. జహనారా భటులు నిహతులైరి. మురాదు భటులు తొందరపాటున ఫతేమాను బంధించి కొంపోయిరి. ఆ భటులు దారా కుమారునిఁ గాంచి, పల్లకిని విడిచి పాఱిరి. తనకుఁ జిక్కినది యెవ్వతెయో యాతఁ డెఱుంగఁడు. ఆమెను దుర్గమునకు గొంపోవలయునని తన భటుల నాతఁ డాజ్ఞాపించుటయు, సమయము గనిపట్టి ఫతేమా మాయ మగుటయు మనకు విదితమే. ఆమె

తిన్నగా దన యేలికసాని యారామమునకుఁ బోయెను. అనంతర వృత్తాంతము గూడ మనకుఁ దెలిసియే యున్నది.

శమనకుఁ జిక్కిన ఫతేమాను లాల్జీ భటు లప్రమత్తతతో దుర్గమునకుఁ గొనిపోయి యుండిరేని, గుల్బహారు శాలీమరాయాదులకుఁ జిక్కి యట్టులే యుండెనేని, రోషనారా కుటిలప్రవర్తనము బయల్పడి యుండెడిది: గుల్బహారు సుళువుగా శత్రుఘాతినుండి తప్పించికొని యుండెడిది. కాని, విధివిధాన మెట్టులో యట్టులుజరుగవలయునుగదా. ఆ నిశీథసమయమునఁ దన మిత్రులను గుర్తింపఁజాలక, వారి వలన దనకెట్టి యుపాయము వాటిల్లునో యని వెఱచి, తప్పించుకొని గుల్బహారు తుదకు శత్రుయధీనమాయెను. అ చెంతఁ బొంచియుండిన ఆ రోషనారా భటు లామెను బట్టి వాగ్బంధనమొనరించి యతిరయమున ఖుస్రూబాగునకుఁ గొంపోయిరి.

ఈ చిత్రనాటకము పండేజీ యశవంతసింహుల కంటఁబడెను. నిశాచరుఁడగు పండేజీ కా రహస్య మెద్దియో యరయవలయునని కుతూహలము జనించెను. వాఁ డిట్లు చింతించెను.—"ఈ ముచ్చులెవ్వారో యొక బాలికను దొంగిలించిరి. వీ రెవ్వారై యుందురు? ఎవ్వారైనను గావచ్చును. మఱియొకరు వీరిని నియోగింపవచ్చును. ఎవరు, ఎవరిని ఎందులకుఁ గొంపోవుచున్నను, నాకేల? కాని, ఇట్టు లుపేక్షింపరాదు. ఈ సమాచార మొకప్పుడు లాభప్రదము కావచ్చును. ధనసంపాదన మొనరింపనగును." అట్లు తర్కించి పండేజీ వారిని రహస్యముగ వెంబడించెను. వాఁ డట్లు చూచుచుండగనే, దురాత్ము లా బాలికను ఖుస్రూబాగునకుఁ గొంపోయిరి. కావున, రోషనారాయే ఆ యకార్యమును జేయించెనని వాఁడు గ్రహించెను. కాని, ఆ బాలిక యెవ్వతెయో మాత్రము వాఁ డాసమయమున నెఱుంగఁడు. మఱునాఁడు, గుల్బహారు నెవ్వారో

యనహరించిరను వార్త నగరమంతయు వ్యాపించెను. తెలివితక్కువాఁడు గాని పండేజీ తాను రేయిని గాంచిన కానిని గుల్బహారు కావలయు నని సులువుగా గ్రహించెను. కావుననే నారంగజేబు రహస్యముగను మహా నారా కెఱింగించి ధనవంతుఁడు గావలయునని ప్రయత్నించెను.

కాని, పండేజీ దురదృష్టవశమున, వాని వచనములను కాశీమ రాయఁడు విశ్వసింపలేదు. ఆ సమాచారము నాతఁడు లాజ్జీ కెఱిం గించెను; అతఁడు మోతీయాతో నాలోచించెను. అంత నాము ప్రచ్ఛన్నవేషమున హింగనుతో గృహముజొచ్చి, యా మూర్ఖుని ద్రావించి గుల్బహారుజాడ నరయఁ బ్రయత్నించెను. ఆ చెంతనే లాజ్జీ సాయుధభటసహాయుఁడై యుండెను.

అనంతర చిత్రకథ పాఠకులకుఁ దెలిసియేయున్నది. హింగను గ్రహింపలేకపోయినను, ఒక గూఢచారిణి తన మిత్రునింటఁ బ్రవే శించెనని పండేజీగుర్తించి, తన బాకుతో మోతీయాను బొడువఁ బోయెను. కాని, ఆ వివేకవతి దీపము నార్పివైచి, ఆ ప్రదేశము నుండి మెఱపువలెఁ దొలంగెను. అంధకారమున తొందరపాటున పండేజీ ఖానును బొడిచెను. అంతలో లాజ్జీయొక్క భటు లరుదెంచి యా దురాత్ముల నిర్బంధించి కొంపోయి, దుర్గమునందలి కారాగృహముననుంచిరి. వారివలన గుల్బహారున్న రహస్యప్రదేశము నరయవలయునని లాజ్జీ యుద్దేశించెను. అంతలో నౌరంగజేబు విజయవార్త పెనుప్రళయమువలెఁ దెలియవచ్చెను. హింగను పండే జీలగుఱించి యరయుట కవకాశములేకపోయెను. దారాకుమారుఁడు యుద్ధసన్నద్ధుఁడై యతిరయమున నాగ్రానగరమును వీడవలసినవాఁ డాయెను. వారేల బంధింపబడిరో పారావాం డ్రెఱుంగరు. బంధితు లను రాజాజ్ఞలేకుండ విడువరాదు. కాన నా దురాత్ములకు స్వేచ్ఛా హారవిహారములు దూరమాయెను. వారి ప్రాణములు పోకుండ

మాత్రమును అశనమునకింతే రాజభటులు పడివేయుచుండిరి. అస్థిపంజర మాత్రశరీరులై నిను వికృతాకారులై నా చెట్టులెటులో సజీవులై యుండిరి. అంత నారంగజేబు సార్వభౌముడాయెను. దుర్గాధిపతి వేఱొకడు నియమింపబడెను. ఆతడు ఖైదీలనుగూర్చి ప్రశ్నించెను. హింగనుఖాను గోమనారా ముస్తాపనభ్యుడైన కారణమున జెఱనుండి విడువబడెను. కాని, వాడు సిక్షేమకాలము మనలేదు. దున్నపోతునంటి మహాభానుడు కారాగారమునుండి శల్యావశిష్టుడై తన యిల్లుజేరి వ్యాధిగ్రస్తుడై, శయ్యాగతుడై, తుదకు మరణగ్రస్తుడాయెను.

రెండవ దురాత్ముడు పండేజీశిక్షకు పాత్రుడాయెను. కొరడాలతో నూరుదెబ్బలు తినవలయునని ఆజ్ఞ ఆయెను. రాజభటాల్పాపాత్ముని రెక్కలు పట్టిబిగించి బహిరంగ ప్రదేశమునకు నడిపించిపోయిరి. ఆ ప్రదర్శనమును వీక్షించుటకై జనులనేకులు కౌతూహలాయత్తచిత్తులై యరుదెంచిరి. పాములనుబోలిన కొరడాలను బూని రాజభటులు యమకింకరులవలె దమకార్యమును నిర్వర్తించిరి. బాధకోర్వజాలక, పండేజీ గోలుగోలున నేడ్చెను. వాడు రోదనమొనరించుకొలది, ప్రేక్షకులు యుత్సాహమధికమాయెను. వాని దైన్యావస్థగాంచి యెవ్వరు గనికారమూనలేదు. మొట్టవలసిన సంఖ్యాన పూర్తిగ మొట్టకపిమ్మట, ముక్కముక్కలు తెగి రక్తముకారు శరీరముతో పండేజీ తనదారిబోయెను. అనంతరము వాడేమాయెనో యెవ్వరెఱుంగరు.

గుల్బహారు చిత్రకథను గాంచిన రెండవవాడు మార్వారు రాజ్యాధిపతియగు యశవంత సింహుడు. ఆగుహారాజారేయి యమునానదీజలంబున విహరించుచుండెను. కొందఱు ముష్కరులెవ్వరో. యొకబాలిక నెవ్వతెనో ఖుస్రూబాగునకు గొంపోవుట యాతనికంట

బడెను. ఆసమయమున నాతఁడావిషయమును బోధింపలేదు. కాని, గుల్బహారు మాయెమాయెనని మఱునాఁడు తెలిసినంతనే, యశవంతు నకు విషయము తెల్లమాయెను. రోషనారా యాబాలిక నపహరించి తన యారామమున దాచియుంచెనని యతఁడు గ్రహించెను. మురాదు కొఱకే యామె యట్టులొనరించిన చో, నాబాలిక నేల సిగూఢముగ దాచునని యశవంతుఁడు లెస్సగ వితర్కించెను. కావున, నామె వేఱొక కారణముచే నట్టులొనరించి యుండును:—

"అట్టులే నేను మాత్ర మాకన్యనేల నపహరింపరాదు. తన సోద రిసి వంచించి రోషనారా గుల్బహారును దొంగిలించెను. నేనేల రోష నారాను గన్నుగ్రాబాము, యాబాలికను నాయధీన మొనరించుకొన రాదు?"

గుల్బహారున్న రహస్యప్రదేశ మెఱింగి, ఆ బాలికను దన యధీన మొనరించు కొనవలయునని సంకల్పించి, యనంతర మాతఁడు మురా దునుజూడఁబోయెను. వారి సంభాషణమును గమనించియే యుంటిమి. నిజముగ నాతఁడు జహనారా పుత్రికను మురాదున కొసంగియుం డునో లేదో యెఱుంగరాదు. కాని, ఆ పాదుషాపుత్రుని తన రాజ ధానియందు బంధింపవలయునని యశవంతుఁడు యోచించెను. ఆతని మాయోపాయము భగ్నమగుటచే నాతఁడావిషయమును మఱచిపోయెను. మురాదౌరంగజేబులతో యుద్ధ మొనరించుటకై యాతఁడు రయమునఁ బోయెను. అనంతర వృత్తాంతము స్పష్టము.

"నీకు బుణ్యముండును, ఘతేమాను జంపకుము," అని పలుకులు శాలీవరాయుని వీనులఁ బడెనుగదా. తోడనే, యాతఁడాపరిచారిక కాళ్లేతులను దన పాగాగుడ్డతో బిగ్గఱగఁ గలియఁగట్టె, గుల్బహారుతో నిట్టులనెను—

"సుందరీ! ఒక్కక్షణమైనఁదడయరాదు. ఆలసించినచో, మన

ప్రాణములకు భంగము వాటిల్లును. లెమ్ము, రమ్ము."

వాయుగుప్తుడు శీఘ్రవేగమున నావలకుఁ బోయిరి. ద్వారము చెంత నున్నగోమలి ప్రత్యక్షమాయెను. ఆమె సంభ్రమ సంతోషపారవశ్యమున గద్గదస్వరముగ నిట్లులనెను—

"బాలా! యటు చెంచితివా! రమ్ము కుమారా! నాయూహ నిజమైనది. కాని, ఇందు మసలిన ప్రమాదము. పోదము రండు."

గోమలి హృదయమునకు గుబ్బహత్తి యిట్టులనెను—

"ఘటేసూరాబీ నన్ను మిక్కిలి యభిమానముతో జూచుచుండెను. నాకే యిబ్బందియు లేక హాయిగా నుంటిని. అట్టి యబలను కఠినముగ గట్టివైచితివి. నేను సహింపఁజాలను. పాపమామె బాధ సహింపఁ జాలక మరణించును. కాలీపరాయా! ఇంత కాఠిన్యమేల?"

"గోమలీ! నీబీబీకి భయములేదు, తలుపు తెఱచియే యున్నది. సూర్యోదయ మగుసంతనే తోఁటవాండ్రు విస్తృతద్వారమును గాంచి శంకించి లోనికిఁబోయి ఘటేసూరానుఁగాంచి కట్లను విప్పివేయుదురు. ఇంతలోఁ బ్రాణభయము లేదు. కావున, భీతిదక్కి యుండుము, రమ్ము."

అంతలో కొంతదవ్వున నాకస్మికముగఁ గేకలు వినవాయెను. బోడకీ ఘుమీరు నాయకాదులు భయభ్రాంతులై ముందు వెనుక లరయక వాయువేగమున బరుగిడిరి. ప్రదేశమంతయుఁ బ్రశాంతముగ నుండెను. ఖుస్రూబాగునుండి వెలువడినంతనే, డులాలి యిట్టులనెను—

"ఆ కోలాహలమేమియో యింకను సరిగ లేదు. ఉత్సవము కారణమున బయలుదేఱు నుత్సాహమా? కాదు. ఆసవ్వడి క్రమముగా నిటు సమీపించుచున్నది. తర్కించుట వలన లాభము లేదు. రండు, రండు; ఆలసింపరాదు."

సవ్వడి యంతకంతకు సమీపించెను. మనుష్యుల సందడియేగాక,

వడివడి బరువైన సర్పములు చెక్కలచప్పుడుగూడ దడదడ వినవచ్చెను. భయంకర శంఖధ్వానములుగూడ బయల్వెడలుచుండెను. శాలీప రామాదులు నదీతీరము జేరిరి. దులారీ యిట్లనెను—

"గొప్ప యుపద్రవమెద్దియో సంభవించి యుండును. పోరాటము జరుగుచుండుట స్పష్టము. మన రహస్యవ్యాపారమును రాజభటులు కనిపెట్టిరేమో యెఱుంగరాదు. రండు, రండు."

శక్తికొలఁది వారు పరుగులిడి, తెప్పనావను జేరిరి. వారందఱు ప్రవేశించినంతనే, పడవ విద్యుద్వేగమునఁ బోయెను. వారియవస్థ కడు ప్రమాదకరముగ నుండెను. వారి హృదయములు దడదడ గొట్టుకొనెను. మాటాడుటకుసైతము నవకాశము లేకపోయెను. కేవలము, నైశ్చల్యము దాల్చిన చిత్రములవలె నుండిరి.

ఆనావ క్రమముగా నదీతీరమును సమీపించెను. సైనికగుల్మములు [illegible] దడదడ నరుదెంచుచుండెను. ఆ వెనుక భయంకరజనసంక్షోభముగూడ వినవాయెను. లెక్కలేని ప్రజాసమూహ మేకారణముచేతనో భయముఁజెంది మతిచెడి హాహాకారరవంబు లొనరించుచుండిరి. కాఱుకలధరములనుండి వెలువడు నుఱుములంబోలిన ఉన్మత్తమదగజేంద్రభయంకరఘీంకారనినదంబులు రోదసీకుహరమదరు [illegible] శాలీపరామాదుల హృదయములు ప్రకంపించునట్లు వినవాయెను. ఏద్దియో యతిఘోరప్రమాదము సంభవించి యుండునని వారు గ్రహించిరి. కాని, ఏమి యావైపరీత్యము?

౨౬

పా త్ర గా మా ధ వి

సామాన్యస్త్రీసహజమగు లక్ష్మి యాలోచించిన సమస్త ... పరిసరిం
బోవుచుండెను. ఐదునెలల యాత్రికులు మూడుపేలను, ... మైన
పండలనుండియు ... గ్రమముగా నేగుచుండిరి. వారిని
దప్పించుకొని ... లక్ష్మికి సాధ్యము. బాలాంకురమారు ... వేళ
యుద్యాయు ... ... నెరదింప బ్రియ
గ్రీంచె నేసి, ... మరణించుట తథ్యము. నార్వ
షి "మోసిశా" నను మాట లుండెను. ఆహా! బాలాంకురమారుని కెంపటి
సిస్త్రా ఘటిల్లెను. స్వాతంత్ర్య స్వర్గము మృత్యునిలయము: అట్లు
బోయిన, మరణము: ... ... బూనినను,
మరణము. ఎట్లు బూనినను, భయంకర మృత్యుదేవత లక్ష్మికి గోచ
రించుచుండెను.

... ... హతాశుడై, విహ్వలచిత్తుడై, ... పెట్టి
... నిలిచి యాలోచనాపరుడై యుండ, నీ పలుకులు విన
వచ్చెను—

" ... !"

లక్ష్మి విస్మయాక్రాంతచిత్తుడాయెను. తానును మాధవియును
దప్ప నోరు లెవ్వరును లేరు. గజమును మొగలాయీసైనికు ...
మత్తతలో జుట్టి యుండిరి. కావున, నాపలుకు లెవ్వరివి? అవి కల
యగునా? లక్ష్మి వీనులార నాలించెను. కలయనియు, భ్రమయనియు
నెట్లు లనదగును?

అంతలో నా మొలుగు మాటల నట్లు వినవచ్చెను—

"రాజకుమారా! దగ్గరకు రమ్ము. భద్రము!"

మోహవతియే యట్లు పలికెనని లాల్జి యనుమానము గ్రహింపకపోలేదు. కాని, వాఁ డెవఁడు? తన నేల సంబోధించుచుండెను? తన పరిచారిక కింకరు లందఱు గణింపనుండ, నీ పలుకులు మనుష్యప్రాయ ముగ నుండనేల? దారాకుమారున కేమియు బోధపడకుండెను. అంతలో నా మోహవతియే మెల్లగ నాతని సమీపించుచుండెను. చీకటిగ నుండుటచే, సైనికు లా విషయమును గమనింపలేరి.

తన యంబారీని సమీపించిన స్త్రీనిగాంచి యాతఁడు, "నీ వెవరవు?" అని లాల్జి ప్రశ్నించెను. ఆస్త్రీ యాతని దగ్గరకు సమీ పించి, మధురమందస్వరంబున నిట్లు లనెను—

"నీ ప్రాణకాంత మోహవతియే."

లాల్జి విస్మయానందపరవశుఁ డాయెను. తాను జెప్పనేమున్నది? తదుద్రేకమున నాతఁడు నోరునిచ్చి బిగ్గరగ పలుకసాగలేదే. దేహ మున బొంగిపోవు నుత్సాహము నడంపఁజాలక, "మోహవతీ! మోహవతీ!" యని యఱవఁబోయెను. అప్పుడు యెంత ప్రమాదము! ఆ సత్సంగ వశమున, దారాకుమారుఁడు విస్మయానందమున మునిఁగిపోయెను. మోహవతి మెల్లగ నిట్లనెను—

"రాజకుమారా! ఎలుగెత్తకుము. సైనికు లాలించినచో, నా కిఁక గత్యంతరము లేదు."

రాజకుమారుని విస్మయము వర్ణనాతీతము. స్వర్గాంతరము వడసిన తన ప్రాణకాంత తనకింక గానరాదని భావించి యాతఁడు చింతాక్రాంతచిత్తుఁడై యుండెను. నిజహృదయాంధకారము సంతరింపఁజేసి సంతసమొడగూర్చు నాసుందరసుధాకరబింబము ముంగ నుదయింపఁజూ మెంచి యారాకొమరుఁడు దుఃఖవివశుఁ డాయెను. నిరాశాంధకార మున మునింగిన యా మహాభాగ్యుఁడు నూతనాశ పాదుకొని, ప్రాణదాత్రిని

గాంచినంతనే యనిర్వాచ్యానందపరవశుండ నైతిని. అనంతరమ్ము, యావా [illegible] నిష్కృతింగోరుచు, ననుసమాశ్వాసించుచున్న నా ప్రాణప్రియనుంగాంచి యానందము నాశ్చర్యచకితుండనైతిని. మోహినియా యక్కటి సాహసవంతురా లని యామె నెఱుంగుదుంగాని, యామె [illegible] యతిసాహసమొనరించు నని నా [illegible] నెఱుంగనైతిని. మందస్వరమున నామె నిట్లు ప్రశ్నించితిని.——

“కాంతా! నాచెంతకు నీ వెట్లురాఁగలిగితివి?”

“రాజకుమారా! ప్రచండయమునానదీప్రవాహము సాగరమును జేరకుండ నాపఁగలుగు నెవ్వరు, నన్నును నాపలేరు. నేనిచ్చటి [illegible] భవదీయదర్శనాభిలాషిణినై [illegible] సంతసించియుండును?”

నాంతరంగమున [illegible] నా రాజకుమారు నిట్లంటిని.——

“ప్రేయసీ! [illegible] మహా [illegible] ప్రవర్తనము [illegible] నన్ను [illegible]”

“ఆర్యా! నా [illegible] గాని, [illegible] నీకును నాకునుగూడ ముప్పు [illegible]”

“ప్రేయసీ! నా [illegible] గ్వాలియరు దుర్గమునందలి జీవనము ప్రాణముతోడి సమాధివంటిది. అట్టినిర్భాగ్యునకు భయమేల?”

“ఆర్యా! అట్టులాడకుము. నీతోఁబాటు నేనును గ్వాలియరు దుర్గమున నుండగోరెదను.”

“సీతా! వలదు, వలదు. నేనచటజీవింతునని భ్రమించుచున్నావు, కాబోలు. ఆరక్షకులు నన్ను విషాన్నమునుఁ దినిపించి విగతజీవు నొనరింతురు.”

“ఆర్యా! విషము నాచెంత నేగలదు. నేను నిత్యస్నానమొనరింపంగనా?”

"ప్రేయసీ! నీవు మనుష్యమాత్రవు కావు. నిష్కళంకసుగుణవిరాజిత యగు దేవతవు. నా పూర్వజన్మభాగ్యదేవతవు నా హృదయసామ్రాజ్యమునకు నీ ప్రపంచము నీవోటి పావనచరిత్రల విహారసౌభాగ్యమునకు తావు."

"రాజకుమారా! నా హృదయసామ్రాజ్యమునకు దేవుఁడవు నీవు, నీవు స్వప్నమునందైన నన్ను విడనాడనని నమ్మియున్నాను."

"ప్రాణేశ్వరీ! దుర్భరదుఃఖాగ్నిని దహించుచున్న విషాదము నీకు కలదుగదా. తపస్విధర్మమును నీ మనస్సునందుంచి, నిశ్చలచిత్తముతో భరించుచున్నావు. నాకు భయమేల?"

"నాథా! మన శత్రువులు బలవంతులై యున్నవారు గాన నాకు నా చింత కలదు. నావునను ఇంకను జీవించియున్నదానను. సముచితప్రయత్నమును సముచితముగ నొనరించుచుంటిని. సహాయము సమీకరించి నిశ్చయముగా బలాయమన మొనరింప వలయును."

"బాలా! ఇంత వేదన యేల? నేఁడు యవనులు రాజ్యమును హస్తగతము చేసికొనిన నాయకులు, మన కుటుంబము లేదా? సర్వ ప్రయత్నము లొనరించెదము."

"రాజకుమారా! భయపడకుము. నీ హృదయమునందలి యభాగ్యమైనను స్వీయసంరక్షణ యుక్తము సంకల్పించెను. కావున, నిరాశపడకుము. రాజపుత్రనాయకులు మీ శత్రువుల గృహంబులనందుండును, ఔరంగజేబువలన మన కిట్టి భయంబును వారయనేరదు. తోడ్పడి, దుర్వారమగు నిజజనకు నాగ్రహమును కోపగించి, రాజపుత్రను సార్వభౌముఁ డీవిధముననే సురక్షితముగ నుండఁ జాలెనని వినియుండుముగదా."

"కాని, నా కింతటి యదృష్టమా! స్వాతంత్ర్యవిరహితుఁడను;

[illegible] [illegible] చెప్పుము?”

“[illegible]! [illegible] ముగిసి, గమనింపుము పూర్వము [illegible] [illegible] [illegible], [illegible] వహించుకొని, సదుద్యోగభారము వహించితిని—”

“మోతీ! [illegible] [illegible] కూడ శిక్షింపఁ [illegible]?”

“[illegible]! [illegible] [illegible] [illegible], నా బాల్యకాలమున [illegible]. అట్టి నా [illegible] [illegible] [illegible]?”

“నీ [illegible] [illegible] [illegible]. కాని, మన [illegible] కర్తవ్య మెద్ది?”

“రాజకుమారా! ఈ గజమున కొక విధమగు విషము పెట్టితిని. మఱికొంత గంటకీకుంజరము మతిచెడి, ప్రపంచము నొక చీరికింగొనక, స్వైరవిహార మొనరించును. అప్పుడు వేయి యశ్వము లైనను సెంటడింపఁజాలవు. ఎదిరించిన హాహాకారము లగ్గ. ఎట్టులైనను అరణ్యమునందలి మన శిబిరదేవళంబుఁ జేరఁగలమేని, ఈ రక్కసు లేమి చేయఁగలరు?”

మోతీయా పలుకులు రాజకుమారునకు రుచింపలేదు. యుక్తాయుక్తముల నెఱుంగక భూమ్యాకాశములను బంధింప నూహించు బాలికవలె మోతీయా కాన్పించెను. ఐనను, నిజమనోభిప్రాయమును మాటుఁగుపఱచి లాజ్జీ యిట్టు లనెను—

“ప్రేయసీ! లెక్కలేని యీ మొగలాయీ సైనికులను వంచించి పలాయన మొనరించుట యసంభవము. ఒకవేళ నట్టు లాచరించినను, వెఱ్ఱియేనుఁగు నెవ్వఁడు నిరోధించి నడపఁగలఁడు? అట్టులైనను, మనకు మరణము తప్పదు.”

“బోఁగాక. సర్వము దైవాధీనము. ఎట్టులైనను, మరణము

ధ్రువముగదా. కావున, నిన్ను రక్షించుటకై నే నుత్సాహప్రయత్న మొనరింపరాదా ?"

లాజ్జీ సవిషాదముగా నిట్టూర్పు విడిచి, యిట్టు లనెను—

"సుందరీ! నీప్రేమ నిరుపమానము: నీధైర్య మనంతము. నా కావంతయు సందియములేదు. కాని, నీ ప్రయత్నము వ్యర్థమగు ననియే భావింతును ?"

"ఔఁగాక. నే నేల ప్రయత్నింపరాదు ?"

లాజ్జీ యొక్క క్షణము మౌనము వహించి, జయమల్లు గుఱించి ప్రశ్నించెను. మోతియా యిట్లు బదులాడెను—

"ఆర్యా! సర్వజనభయంకరుండగు ఔరంగజేబును వంచింపఁ బ్రయత్నించుచున్నదానను. సముహూర్తముననైనను, జయమల్లు అనుమానమునకు గుఱికావచ్చును. తత్ప్రమాదము వారయకుండ, వాఁడెద్దియో నెపముకల్పించి, ఢిల్లీనగరమునకుఁ బ్రయాణమాయెను. వాఁడెప్పుడును మనవాఁడే. మనకు దారివెచ్చమునిమిత్తము పెక్కు బంగారుకాసులనొసంగెను. ఇదిగో, ఈసంచియందు భద్రపఱచితిని."

ఆ కాంత యీ తెఱంగునఁ బలుకుచుండగనే, వారిమత్తేభ మాకస్మికముగా నిలిచిపోయెను. కారణమేమి ? నిశాసమయమగుటచే నా విషయమును మొగలు తెలియఁజాలకపోయిరి. దంతి వెనుకనడచు తొలివరుస గుఱ్ఱములు యథాప్రకారము నాలుగడుగులువైచి, యచలాకృతిఁబోలిన దంతావళమును దాఁకెను. కరీంద్రము సహింపఁజాలక, నిజపాదతాడనంబుల నాలుగు వారువములను రౌతులతోఁబాటు భూమిపైఁబడఁద్రోసెను. ఆశ్వికదళము కారణము తెలియకనే యటునిటు చెదరిపోయెను. గుఱ్ఱముపై గుఱ్ఱము, రౌతుపై గుఱ్ఱము,—ఈవిధముగ నాదళము చీకాకుపడి కలవరముపడు చీమలబాఱువలెవిరిసి, రయమున మాయమాయెను. ఆ దృశ్యము కేవలము వర్ణనాతీతముగనుండెను,

అనంతరాక సహాయస్త్రేభము భగ్గుమని యాసయస్లు భయంకర ఘీంకార మొనరించి, తొండమునెత్తి, తెగఁబడి, పరుగిడఁజొచ్చెను. ఇనుప కంబము బోలిన యామహాస్తిహస్త ప్రహారంబులచే ముందటి యాశ్వికులు కొందఱు భగ్నశరీరులై నారున మరణించిరి. తక్కుంగల వారు భయాతిరేకమున నిటునటు రయమునఁ బాఱిరి. ఈ తెలుంగుసదారాకుమారుని జుట్టియుండిన గుఱ్ఱపుదళము ప్రచండసమీరణోద్ధూత జలధరమువలె నొక నిమేషమాత్రకాలమునఁ జటాపంచలాయెను. ఇభము వాయువేగమున బరుగిడుచుండెను. లాల్జీ యవస్థ కడు ప్రమాదకరముగనుండెను. క్రిందకుబడకుండ సంబారీయందు గూర్చుండుట కడు కష్టసాధ్యముగనుండెను.

ఆ యున్మత్తమత్తేభము పాదములక్రిందబడి మరణించిన యశ్వములకును సైనికులకును లెక్కలేదు. ప్రపంచమంతయు నిద్రాసౌఖ్యము ననుభవించు నా నిశీథసమయమున, ఆ నిర్మానుష్య ప్రదేశమున నా మొగలాయీసైన్యమునకెంతటి ఘోరవిపత్తు సంభవించెను! వర్ణించుట యసాధ్యము. అందలిసైనికులు కొందఱు ధైర్యము వహించి యమ్ములను, గుండ్లను, ఆ యిభముపై వదలిరి. ఆకారణముగ నామత్తగజము మఱియు నుద్రేకించెను.

వారణ మా తెలుంగునవిజృంభించి, భయంకరముగ గర్జించుచు వాయువేగమున జిత్తమువచ్చిన మార్గముగ బరుగిడుచున్నను, మోతీయా యించుకేనియు వెఱగందలేదు. అదృష్టవశమున నామె చక్రవర్తినిదైయుండెనేని మూర్ఛపోను నీనడించి యుండెడిది. ఆమె నిరుపమాన సాహసమును, మానవాతీతములగు ధైర్యస్థైర్యములను గాంచి లాల్జీ విస్మయపరవశుండాయెను.

దంతావళము సరణ్యమార్గమునకుఁ గ్రొప్పవలయునని మోతీయా చాల ప్రయత్నించెను, కాని, ఆమె ప్రయత్నమును నిరర్థకమాయెను.

తా నారోహించిన యేనుఁగు ప్రభావమునఁ నా యంకుశప్రయోగ వశము తప్పిపోయెను. దాని గమనము నిరోధించి తన కనువగు మార్గమునఁ ద్రిప్పుట యసాధ్యమాయెను. పట్టుదలగల యువరాజు దానిని పట్టువీడక ప్రయత్నించుచునే యుండెను. మేనెల్ల ఘర్మవారిచే నిండి పోయెను. కాని, మదగజము మాత్రము లొంగకుండెను. తాను సమయమునందు చుక్కాని తెగిన నావచందమున, నావికుఁడు నూతన వాఁ డధికారము నిలుపుకొనఁజాలక, తా నెంచిన మార్గమునే ఒక్కి గూర్గాసగమునకుఁ బ్రయాణమాయెను. మసక్కలాన గ్రామేము ధ్వానములఁ గోలిన ఆ యున్మాదవారణ భయంకర ఘీంకార నినాదం బుల కారణమున, నిద్రించు పౌరులు దద్దరిల్లి మేల్కాంచి, ప్రళయకాల మప్పుడే యరుదెంచెనాయని యత్యంతభయవిహ్వలులై తమ తమ దైవములను సంస్మరింపఁ దొడఁగిరి.

అంతట నాయేనుఁగు మోతీమహాను బట్టుటకై తొండమును విసర నారంభించెను. ఆవిషయ మెఱింగినంతనే లాడ్లీ భయముఁ జెంది, స్థైర్యము వహించి, అతిధైర్యముగ వంగి చేయిచాచి తన ప్రియకాంత నంబారీలోనికి లాగి, యిట్లనెను.—

"ప్రేయసీ! ఎంతపనిఁ జేసితివి?"

"అయ్యో! ఏమి చేసితిని! అధములగు మొగలాయీసైనికులు కొంపముంచెచ్చిన ప్రమాదమేమి?"

"సుందరీ! నా యభిప్రాయము వేఱు. నీప్రయత్నమెట్లు పరిణా మించెనో చూచితివా? ఈ క్రోధోన్మత్త మత్తగజము బారినుండి తప్పించుకొననేరము."

"రాజకుమారా! నా ప్రయత్నమింకను విఫలము కాలేదు. తరుణ మింకను మించిపోలేదు."

"ఈ వేదండ మెటుపోవుచున్నది?"

"ఒగ్రానగరిమునంకఁ గావలయు."

దంతావళమింకను బరుగిడుచునేయుండెను. ఆ నగగౌండలొండము పై కెత్తి గుజ్జముకంటె శీఘ్రతరముగ బోవుచుండెను. [illegible] డలు మొగిలురాతులు పట్టి వీడక పెద్దగ [illegible] డించుచుండిరి. కాని, వారు చాల దవ్వుననుండిరి.

"మోతీ! ఇప్పుడు కర్తవ్యమేమి?" అని లాజ్జి ప్రశ్నింప, [illegible] యిట్లు బదులాడెను.

"కదలక మెదలక నిశ్చలముగ గూర్చుండుటయే కర్తవ్యము. క్రిందపడి పుడమికి లంఘించితిమేని, మరణము తప్పదు. ఈ దంతి మోచటన్నెనను నిలువకి తప్పదు."

"ఏమి సేయులాభము? ముసలను నేలకుబడద్రొబ్బి మట్టి చంపును."

"ఏనను మనము క్రిందపడరాదు."

"మన మెట్టులో ఈ యుపద్రవము గడచినను, రాజభటులకుఁ జిక్కెదము. ఔరంగజేబు మన కుత్తుకల నుత్తరించును."

"అంతకుముందే ప్రాణములను వీడుదము."

అట్టి గుణవంతురాలిని రాజకుమారుఁ డెన్నఁడు గాంచి యుండఁడు. ప్రేమాస్పదిరాలి తడవాతఁడు మాటాడనేరకపోయెను. అతని యవస్థ నిజము మిస్సహాయముగ నుండెను. అట్టి విపరీతపు దైన్యావస్థ కెవ్వరు బాల్పడియుండరు. అఖండ భూమండలాధీశప్రియ పుత్రుండా! నీ వెట్టి సంకటమునకుఁ బాల్పడితివి!

మదగజము విద్యుద్వేగముగఁ బరుగిడుచుండెను. అదృష్టవశమున మార్గమధ్యమున వృక్షాదులు లేవు. ఏ మహావృక్షమో యడ్డుగ నుండినచో నా యంబారీ తుత్తునియలు కావలసినదే. లాజ్జి మోతి యూలు భగ్నశరీరులు కావలసినదే. కాని, అట్టి యుపద్రవము సంభవింపలేదు.

అంతట నా గజేంద్రము రాజమార్గము వీడి, ఒక్కతోట సంపెంగములు జీన మైదానముఁబట్టెను. ఆ యంధకారమునందు నా గుఱ్ఱము పోవుచుండెను. ఆ యువతీయువకు లదియొక్కాలపు పోయిరి. మదపుటేనుఁగు ఝంఝా మారుతమువలె భయంకర ఘీంకారరవముల దిక్కులదరుచు ఘోరవ్యా ఘాతముల నీసడించుచుఁ బోవుచుండెను. అంతలో నా యువతియా సంతో షోద్రేకపూరితచిత్తయై యిట్లు పలికెను——

“రాజకుమారా! బ్రతికితిమి! గండము గడచినది!”

నా యువతియా యభిప్రాయమేమి?.

౩౦

నదియందున

యమునానది ముందఱ ప్రవహించుచుండెను. ఏనుఁగు సహించు కొనిపోవుచుండుటచే నా వేదండము నదీతీరమునకు వడివడిఁబోయెను. మొగలుసైనికులు కొంత జింకను వెంబడించుచునే యుండిరి. అప్పు డప్పుడు వారు తుపాకిగుండ్లను వదలుచుండిరి. కాని, ఏనుఁగు దవ్వుగ నుండుటచేతను, చీకటిగనుండుటచేతను ఆ గుండ్లు తప్పిపోయెను. భయంకరగజేంద్రబృంహితపరంపరచే జనులెల్లరు త్రుళ్ళిపడి మేల్కాంచిరి. తుపాకిశబ్దములచే వారి కలవరము మఱియు నధిక మాయెను. వైరు లాకస్మికముగ దుర్గముపైఁ బడుచుండిరేమోయను భయమొకటి యావహించెను. అట్టి సమయములందు మ్రోఁగెడు గంటలు ప్రజాహృదయము భగ్నమగునట్లు మ్రోఁగఁదొడంగెను. రిపుసైనికులే మహాశక్తముగ నరుదెంచి తమ ధనాదులను దోఁచెడి

చేసి కారింతురో యని పౌరులు భయవిహ్వలులై నగరము విడ్చి యుండిరి. కాని, యదార్థము నా కెఱుంగరు. ఆగ్రానగరమున కెద్దియో గొప్ప యాపద సంభవించెనని మాత్రము వారు విశ్వసించిరి.

యమునానది నయనగోచరమైనంతనే, మోతియా భయము నటించెను.—

"రాజకుమారా! మనకిది భయము లేదు. ఈ గజము నదివంకకుఁ బరుగెత్తుచున్నది. ఎట్టులైనను మనము క్రిందకు లంఘింపవలయును."

"కష్టము. ఈ జంతువు మనలఁ గాంచెనేని, నీటిలో ముంచి వేయును."

నిట్టూర్పువిడిచి మోతియా యిట్టులనెను—

"రాజకుమారా! ఉపాయాంతరము లేదు. అట్లే యాచరింప వలయును; నే నబలనయ్యు నావంతయు భీతిల్లను; నీవు మహావీరుఁడవు. సాహసము బ్రదర్శింపవలసిన సమయమున వెనుదీయుదువా?"

"మోతీ! నీవు మనుజకాంతవు కావు. నేనో? మనుష్య మాత్రుఁడను."

"ఆర్యా! ఆలసింపవలదు. వస్త్రములను సాధ్యమగునంతవఱకును విసర్జింపుము. ఈ మహానదీప్రవాహమునఁబడి యీది దరిఁజేరవల యును. ఈ సువర్ణనాణెములు మిక్కిలి భారముగనున్నవి. ఇట్టి భారముతో నీదుట మిగులఁగష్టము. కావున, వీనినిగూడ పారవేయు దును."

అట్లు పలుకుచు, విడనాడఁగల వసనములను మోతియా విడిచి యేకవస్త్రధారిణి యాయెను. లాల్జీ యంత సవిషాదముగా నిట్టులనెను—

"ప్రేయసీ! నీపలుకు లమోఘములు. ఈ యుపాయమునుబడి

తప్పించుకొనుట యసంభవము. నీ లోపమేమియులేదు. చేయఁగల ప్రయత్న మొనరించితివి. కాని, ఇఁక ప్రయత్న మేల? ఇఁక నేటి యాస? మనోహారిణీ! నీ చెంతనున్న విషమిమ్ము."

మోతియా పండ్లుకొఱికి, యధరపుటము లదర నిట్టులనెను——

"రాజకుమారా! సర్వము విడనాడి, కృపాణమును, విషమును మాత్రము భద్రపఱచితిని, చూడుము. ఈ పరికరములతోఁబాటు నాశయు నిలిచియున్నది. ఆశాభంగ మగునేని, ఈ కైదువు అక్కఱకు వచ్చును. అదియు నిరర్థకమగునేని, విషము గలదు."

అంతలో నా ద్వీపము నదీజలము సమీపించి, నెమొక్కకుత్తుకమట్టు నిలిచెను. ఆ ముహూర్తమున మోతియా వర్జనీయములగువస్త్రముల నేనుఁగుముందు బాఱవైచెను. హస్తి తన హస్తముచే నావసనముల నట్టిట్టు కదలింపఁదొడంగెను. లాల్జీ యాలోచనాపరుఁడై యుండెను. వేదండ మాఱెఱుంగున నేమఱియున్న సమయమున, మోతియా యంబారీనుండి యేనుఁగు మెడపైకి చంగున లంఘించెను. కరమున నిసితాసి తళతళ మెఱయుచుండెను. ఆ కాంత యట్లు లంఘించినంతనే సుస్థిరబలపరాక్రమసంపన్నయై యా ఖడ్గమును తన బలిమి గొలఁది యా హస్తిమస్తకమునఁ గ్రుచ్చెను. దుర్భర బాధాధిక్యముచే నా మదగజము మాకసము చిల్లివడునట్లు, పాతాళ మంతయు భయంకరముగ ఘూర్ణిల్లునట్లు అఱచి, నొక్క విసురున నదీగర్భము జొచ్చెను.

గజము నిలుచుటయు, మోతియా వస్త్రములను విసరుటయు, ద్విరదము వాని నట్టిట్టు త్రిప్పుటయు, అంబారీనుండి మోతియా యేనుఁగు మెడపై లంఘించుటయు, లంఘించి కృపాణముతోఁ బొడుచుటయు, వేదండ మఱచి నీట దుముకుటయు నొక్క తెప్పపాటు కాలమున సంభవించెను. ఏమియు నెఱుంగని రాకుమారుఁ

దృశ్యమును విస్మయపరవశులై యేనుఁగుఁజూచుచుండ, గత్తి పోటున మోతియా యిట్టులనెను—

"రాజకుమారా! ఆలసింపకుము. రయమున జలమునఁబడుము. నౌకల బలము కొలఁది యీదుము. సైనికులు లదియురు దెంచుచున్నారు. త్వరపడుము!"

సైన్యాధిపతి యాజ్ఞనుమన్నించు సైనికునివలె, లాల్జీ తోడనే నీటిలో దుమికెను, మోతియాయును నీటఁబడెను. రాజకుమారుఁ డేనుఁగు వెనుకనుండి దుముకుటచే నచట నంతలోతుగ లేదు. మోతియా లోతునీటనే బడెను. ఆమె లాఘవముగఁ బైకిలేచి, యీఁది, లాల్జీని జూసెను. అంత వారిరువురు రయమున గభీరనదీమధ్యభాగమును జేరిరి.

మొగలు సైనికులంతలో నదీతీరమున కేతెంచిరి. ప్రదేశ మంధకారబంధురమై యుండుటచే వారా యువతీయువకులను గాంచఁజాలక పోయిరి. ఒక్కొక్క నిమిషము గడచు కొలఁది వారా నదీ ప్రవాహమును బట్టి మఱింత దవ్వున కేగుచుండిరి.

ఏనుఁగుతోఁబాటు దారాకుమారుఁడును నదీతోయములఁబడి చచ్చియుండుననని సైనికులు సహజముగా భావించిరి. కాని, ఎంత విపరీతము! ఎవరు విశ్వసింతురు? చండశాసనుఁడగు సార్వభౌముఁ డేమనునోయని వారు భయవిహ్వలులైరి. ఔరంగజేబు కుపితుఁడై వారినిదప్పక వధించును. కావున, కర్తవ్యమేమి? తమ ప్రాణములనునిలిపికొనఁజాలునుపాయమెద్ది? కొంతతడవు వారువిచారించిరి. రాజకుమారుని మరణవృత్తాంతమును మఱుఁగుపఱచవలయుననియే వారు నిశ్చయించిరి. మదపుటేనుఁగు మతిచెడి యాగ్రానగరమువంక బరుగిడుచుండెననియు, ఆ కారణమున దారాకుమారుని అశ్వముపై నెక్కించి గ్వాలియరుదుర్గమునకుఁ గొంపోతిమనియు, పాదుషావారికి విన్నవింపవలయునని సైనికులు యోచించిరి.

ఔరంగజేబునకు సమర్పించెదమనియు, క్షేమకరమనియు, నిశ్చ సీయమనియు నెంచి వారు తొంటియట్లు మఱల గ్వాలియరుదుర్గమునకు బట్టిరి. వారొనరించిన మోసమును ఔరంగజేబెఱుంగఁడు. దారా కుమారుఁడగు సులేమాను గ్వాలియరుదుర్గముఁ జేరెననియే యాతఁడు విశ్వసించెను. తన దుష్టసంకల్పము నెఱవేఱెనని యాతఁడు సంతు ష్టాంతరంగుఁడాయెను. సార్వభౌముఁడన్యథా యెట్లు భావింపఁగలఁడు? ఈ కారణముచేఁ జరిత్రకారులు సహితము దారాకుమారుఁడు గ్వాలి యరుదుర్గమున మరణించెననియే వ్రాసిరి. కాని, అసమశౌర్య బలసాహసోత్సాహధురీణయగు మోతీయా సాహాయ్యముచే నాసుకు మారరాకొమరుఁ డౌరంగజేబు బారినుండి తప్పించుకొనఁజాలెనని మన మెఱుంగుదుము. కాని, నాఁటి రేయినుండియు దారాకుమారు నెవ్వరుఁ గాంచలేదు. చరిత్రయందు సులేమానుపాత్ర కానరాదు.

యమునానదీ తోయముల నుత్తరించుచు మోతీయా లాజ్లీలు తాజమహాలు సమీపించిరి. ప్రదేశమింకను గాఢాంధకారబంధు రమైయుండెను. తాజమహాలు చూచినంతనే, లాజ్లీ యిట్లనెను—

"ప్రేయసీ! దయామయుఁడగు పరమాత్ముఁడు మనలను మృత్యు ముఖమునుండి తప్పించెను. కాని, అనఘాత్మయగు మత్పితామహి సమాధిచెంతకుఁబోయి హృదయమారఁ బ్రార్థింతము, రమ్ము."

"ఆర్యా! ఆ యాశవీడుము. ఈదరిఁ జేరుట మిగుల ప్రమాద కరము. కాలయాపన మొనరింపక, ఆకూలముఁ జేరవలయును."

"మోతీ! మన మొనరించిన సమయము మఱువరాదు. కాదనకుము."

"రాజభటులకంటఁ బడుదుమేని, మనగతి యేమగునో యూహిం పుము. నాకై విచారించుదానఁగాను. యుక్తాయుక్తములను గమనిం పుము."

"సుందరీ! సర్వజనభయంకరమగు ఘోరంగ శేఖు వాగానుండియు భయంకర మృత్యుసన్నిభంబగు మస్తమత్త గజము బారినుండియు రక్షించిన రక్షకుఁ డిపుడేల ఉపేక్షించును? కాన, భయమువలదు, రమ్ము."

"ఆర్యా! నిజము. పదివేలమంది సైనికులైనను, మనలను విడదీయఁజాలరు. మానవుఁడే యననేల? దేవుఁడైనను మన సంబంధమును ఛేదింపఁజాలఁడు."

"దేవీ! నీవు నా దేవతవు. ఆహా! సర్వసద్గుణోపేతవగు నీకు ఢిల్లీసామ్రాజ్యాధిపత్య మొసంగఁజాలనైతి గదాయని విచారించువాఁడను."

"రాజకుమారా! ఇట్టి వాక్యపరంపరచే నిరంతరము నన్ను నొవ్వఁజేయుట న్యాయముకాదు. రాజ్యమునాసింపను: సామ్రాజ్యము గురించి తలంపనైనను దలంపను. క్షణభంగురములగు భోగ భాగ్యములతో మనకుఁ బనిలేదు? నిర్మానుష్యమగు సాంద్రారణ్య సీమకుఁజని ఫకీరులమై, నిశ్చలచిత్తముతో నిర్వికారముగ నిర్మల సౌఖ్యానందము ననుభవింతము."

ఆసుదతి గుణాతిశయమున కెంతయునలరి, పట్టఁజాలక, యమునా తరంగిణీ యుంగతలంబున జలదేవతవలెనొప్పు నా నీరజాక్షిని జేరదీసి, లాల్జీ యా నిద్దంపుఁజెక్కుటద్దముల నవిరళముగ ముద్దాడెను. మోతియా యనిర్వచనీయానందము ననుభవించి, గద్గదస్వరమున నిట్టులనెను——

"రాజకుమారా! సహస్ర ఢిల్లీసామ్రాజ్యాధిపత్యములకంటె నా కియ్యది యధికతరసౌఖ్యదాయకము."

ఆ ముహూర్తముననే ఘోటకశబ్దము వినవచ్చెను. ఆసవ్వడియేమి? తెడ్డుచప్పు డాకస్మికముగ నా సమీపమున బయల్వెడలెను. అంత

వారిరువురు నులికిపడి వెనుదిరిగి పరికించిరి. అంధకారమున నేమి యుఁగానరాకుండెను. అంతవఱకు వారి కేనావయు మార్గసాధ్యమును గోచరింపలేదు. ఈనౌక యేల రావలయును? ఆ కాలమున నీటి దొంగలు విస్తారముగనుండిరి. ఆ దురాత్ములకు వెఱచి నిశీథసమయమున నెవ్వరు నొంటరిగఁ బోఁజాలకుండిరి. ఒకవేళ నెవ్వరైనఁ దెలియక ప్రయాణమొనరించిరేని, నదీఘట్టములందు నిగూఢస్థలముల దాగియుండు ముచ్చులా నావలపైఁబడి, తత్ప్రయాణికులను బెదరించిరో, లేక వధించిరో, వారి యొక్క సర్వస్వమును నపహరించుచుండిరి. అట్టి చోరులు బయలుదేఱి యుందురా? [illegible] కుమారుతోండి మోహినియు యిట్లనెను—

"రాజకుమారా! అది యొక సామాగ్రిపడవ కావచ్చును."

"కాఁజాలదు. నిశాసమయమున ప్రయాణ మొనరించుట నానానిషిద్ధము."

"మనము శీఘ్రముగ దరిఁజేరి దాగియుందము."

"తీరము చాల దవ్వున నున్నది. మఱియు, చూడుము! ఆనౌక మనలను సమీపించినది."

"ఔను. మౌనమువహించి నిశ్శబ్దముగనుందము: దానఁ బ్రమాదము తొలంగును."

"ఇఁక నేటియాశ? సహస్రాక్షుఁడగు ఔరంగజేబు మనలఁ బట్టుటకై యంపిననావయది. మన ప్రయత్నములు నిరర్థకములు. ప్రేయసీ! ఇఁకఁ గాలయాపనము వలదు. ఔరంగజేబునకుఁజిక్కి చావనేల? విషమునిమ్ము, ఇమ్ము!"

"రాజకుమారా! తీవ్రపడకుము. అయ్యది రాజనౌక కాకపోవచ్చును. ఐనను, మనలను గుర్తింపకపోవచ్చును. ధైర్యస్థైర్యములను వీడరాదు."

"చూచితివా? నాక మనసునందుకే యేతెంచుచున్నది. ఇంకను సందేహమా? ఇంకను నాశయమా? నమ్ము, వినుము నమ్ము."

"ఇప్పుడను: కాని, నీ వొక బాస చేయవలయును."

"దయామయీ! పలుకుము తలాన హస్తమును [illegible] వలెను."

"నేను నీవము మ్రుంగునపుడు నీవు పరీక్షించుచుంటిని [illegible] మనము నిశ్చయముగ శత్రువులకు జిక్కుదుమని, నేను ముందుగ నీవను మొసవ వలయును, ఇప్పుడట నిన్ను."

"కానిమ్ము. నిన్ను గాపాడి యతనికి కృతజ్ఞతను నడపజాలను."

మోతీయా యపుడు నొక చిన్న భరణియందుంచి, తన నడుమున భద్రముగఁ బొందుపఱచెను. ఈదుచునే యా జిప్సి మూడదీసి, కడు ప్రయాసకరముగ నున్నను సహించికొని, ఆమె యద్దానిని దెఱచి అంగిలి యొక్క పాత్రను రాజకుమారున కొసంగెను. ఆ ముహూర్తముననే యా క్రొత్తనౌక మెఱుపువలె వారిని సమీపించెను. తోడనే, వారు ఊపరి బిగయఁబట్టి స్ఫూర్తిచేతఁ రములవలెఁ దేలిపోయిరి. ఆ యోడ వారి సమీపమునుండియే పోయెను. కాని, విద్యుత్త్వరిత గమనమునఁ బోయిన యా నౌకయందుండినవా రెవ్వరో మన యువతీయువకులు గుర్తింపఁజాలకపోయిరి. ఆ యంధకారమున గుర్తించుట యసాధ్యము.

పిదప, ఆ నౌకనుండి వనితాకంఠధ్వనిమాత్రము వెలువడెను. మోతీయా లాఱ్ఱీలు విస్మయాక్రాంతచిత్తులైరి. ఆ కాంత యెవ్వరు? అట్టి సమయమున నా తెఱంగున రాకగతం బేమి?

వారట్లు విస్మయపారవశ్యమున నాలోచనాపరులై యుండ, నా పడవ యా నిమిషముననే వెనుదిరిగి తటిల్లతవలె వారిని డాసెను. తోడనే మోతీయా విస్మయానందపరవశయై, విస్ఫారితవదనయై, యనిమిషనేత్రయై, రాజకుమారుని చేతియందలి చిమ్ము సత్యాతుర

ముతో లాక్కొని, సంతసోద్రేకముచే నిట్లు పలికెను—

“రాజకుమారా! ఇంక భయములేదు. [illegible] పరమేశ్వరుడు మన సాహాయ్యమునకై నను [illegible] పంపెను!”

౩౧

భయము లేదు

గుల్బహారును రోషనారా యారామమునుండి తప్పించి, యామెను పడవనెక్కించి దులాలీ కాలీపరాయలు వసించు [illegible] పోవుచుండెను. కాని, ఆ సమయముననే కీచుక్రకఫీంకారరవంబులు భయానకరముగ వెలువడెను: గుఱ్ఱపుడెక్కల చప్పుడు గుండెలవియునట్లు ఘనముగ వినవచ్చెను. దులాలీ భయభ్రాంతచిత్త యాయెను. రోషనారాభటులు వెన్నాడుచుండిరేమో యని యామె అనుమానించెను. ఐనను, ఆ మగువ స్థైర్యము వీడక, నౌక [illegible] తీరముకడ నిల్పి, వీక్షింపఁ బోడంగెను. ఆ కోలాహల మెచట నుద్భవించెనో, యట్లే యాకస్మికముగా సంతరించెను. దులాలీ కొంతవడివఱకు వేచి, యుపద్రవము తొలంగెనని యెంచి, మగుడఁ [illegible] సాగాయెను. ఆ యలుకుడు నాలించియే లాల్జీ మోతీయాలు భయాధిక్యముచే శవముల వలెఁ దేలిపోయిరి. దీర్ఘదర్శినియగు దులాలీ యంధకారమున నున్నను వారిని గుర్తించెను. కాని, మోతీయా లాల్జీలు మరణించిరని యెంచి, దుర్భరవిషాదాయత్తచిత్తయై యామె తన నౌకను వెనుకకు మఱలించెను. మోతీయా యపుడు దులాలీని గుర్తించి యమందానందాతిరేకమునఁ గెవ్వున నఱచెను.

మోతియా లాల్జీలు మిక్కిలి యలసిపోయిరి. అట్టి యాపదం గడచి, గట్టిరాజసంతోషజలధిలో సంతోషాలను పొందిన మిమ్ముల మానసశరీరములకు సత్వ మెట్లు లుండును? సైను సాహసములం జూచి వారు రా నౌకను బట్టుకొనిరి. శాలివాహనరాయఁడు మోతియాను ఓడలోనికిఁ జేర్పఁబోయెను. అతనిని వారించి, రాజకుమారుని ముందు జేర్పవలయునని యామె పలికెను. ఆ మానవతిశీలమున కెంతయు లోలోన సంతసించి రాయఁ డట్లు కావించెను. నౌకారూఢుఁడై నంతనే లాల్జీ తన ప్రాణకాంత కోమలకరాబ్జముఁ బట్టి యామెను నావపైఁ జేర్చెను. గుల్బహారును గాంచినంతనే మోతియా యమందానందపరవశ యాయెను. వా రిరువురు బరస్పర విరుద్ధమతములకుఁ జెందినవారలయ్యు, సోదరలవలె నన్యోన్యానురాగ పాశబద్ధలై రంగమహలునందు బ్రవర్తిల్లిరి. కావున, డెందమునఁ బొంగి పొరలు సంతోషమును బట్టఁజాలక మోతియా యా బాలికను గాఢాలింగన మొనరించి తనివిదీర ముద్దాడెను.

గులాబీని గాంచి లాల్జీ యిట్లు లనెను:

"దయారహితుఁడగు నౌరంగజేబు బారినుండి మోతియా నన్ను రక్షించెను. కాని, ఇంతమాత్రమున నుపద్రవము తొలంగెనని తలంపరాదు. ఔరంగజేబు సామాన్యుఁడు గాఁడు. నన్నుద్ధరించు భారము నీయది. నేను నీపైఁ బూర్తిగ నాధారపడి యున్నవాఁడను. నీవు తక్క వేఱొకరు నన్ను రక్షింపఁజాలరు."

"రాజకుమారా! ఔరంగజేబు సహస్రసైన్యసమేతుఁడై యరుదెంచినను, నిన్నేమియుఁ జేయఁజాలఁడు. భీతి దక్కియుండుము."

"రాజకుమారా! అవసరమగునేని, నీకై యీ ప్రాణము నర్పింపఁ గలను" అని శాలివాహనరాయఁ డభిమానోద్రేకపూరితహృదయుఁడై పలికెను. దారా కుమారుఁడు సంతుష్టాంతరంగుఁడై తన కృతజ్ఞతను

సముచితభాషణంబుల వెలిబుచ్చి, గుప్తచారు వృత్తాంతము నరయఁ గోరెను. ఆ విషయము నెఱుకపఱచి దులారీ యిట్లు లనెను.—

"ఫతేఖా హోళీమహలాయందు గుర్తించి యుండును. అంతటి మరా ఠ్ఠురాలు నారాయణప్రసంగమున నింకొకతె కానరాదు. ఏగతు మహాలునందు నే నుండేది స్వల్పకాలమే, కాని, అనుమానమాత్మ్ర ముణఁచి నాపై గ్రుక్కించుకొనెను. రాయుడు ప్రచ్ఛన్నవేషమున నున్నను, నతఁడు గ్రహింపఁగలడు. ఈ వాఁడింత ముక్కంటినంతనే, ఇయ్యది నూ ప్రభావమేమో ఫకీరా వెన్నైన ననుసరించును."

లాజ్జీ ప్రసంగానాంత్యమున డాటెను—

"నేను; మనము ఇట్లుండుటకై నానాను నాకు యథోచితముల కొలు నోపినారా సంభ్రమను."

"ఆ రాత్రి ప్రమాదము సంభవింపరాదు. ఫతేఖాయును లాజ్జీ యును పాళెములోనే గట్టుపడియున్నారుగదా. దర్బాను ఉదయమునకు వఱకు నేడ కట్టుబడియుండును."

"కాని, సూర్యోదయమగునంతనే రహస్యము వెల్లడియగును. అప్పుడు ఏకరిగాని సాయము లేదు?"

"అయ్యదే చింతించుచున్నాను. ప్రచ్ఛన్నవేషమున మనకష్టములు చాల క్షేమకరముగా నుండును. మోతీయు నన్నుపు గుర్తింపఁజాలరు. దుర్గమునందలి యావు పరిచయస్థులైనను అరయఁజాలరు. ప్రస్తుతము మన గృహమునకుఁ బోవుదము. అచట కర్తవ్యము నిర్ణయింతము."

మార్గమధ్యమున లాజ్జీ మోతీయు నొనరించిన సాహసకృత్యముల నభివర్ణించెను. దులారీ యదరిపడి యిట్లు లనెను—

"మోతీ! ఎంతసాహసము! నాకుసహితము మిక్కిలి యాశ్చర్యముఁ గొలుపుచున్నదే. కాని, ఇంత సాహసమా! ఇంత బేలతనమా!"

"తల్లీ! నే నన్యథా ప్రవర్తించినచో, రాజకుమారుని గతి

యేమగును ?"

"నీవు ప్రదర్శించిన సాహస మద్వితీయము. దైవ మనుకూలించుట చే, నసాధ్యమగు కార్యమును నీవు సాధింపఁజాలితివి. కాని, ఆ మాతంగ మేమాయెను !"

"శిరముపైఁ దగిలిన గాయము బలిమిచేఁ జాలమట్టుకు వచ్చి యుండును. అల్లదె! ఆ మహాకాయ మిట్లే ఘనమ నేతెంచుచున్నది."

సులాలీ యధికతర విస్మయ పరవశమాయెను—

"ఎంత సాహసము! ఎంత బలము! ఎంత స్థైర్యము!"

సూరిమహా స్మేరాననయై యిట్టు లనెను—

"మెదడుపై వ్రేటు పడెనేని, విశేషబల మవసరములేదు."

అంతలో నొక ఘట్టమునఁ జేరెను. తోడనే నారందఱును నౌకను డిగ్గిరి. సులాలీ పడవవానిని గాంచి యిట్టులనెను—

"ఓరీ! నీవు కాశీనగరమునకుఁ బోయి యచట మాకొఱకు నిరీక్షింపుము. మే మేతెంచువఱకు నచటనే యుండుము. పొమ్ము."

ఆమెను వారించి మోతియా యిట్టులనెను—

"ఈ యోడ యిచట నుండుటయే వాంఛనీయము. అవసరమగు నేని, మన మిందు రయంబునఁ బలాయన మొనరింపనగును."

"అట్లు కాదు. ఈ నౌకను గాంచిన మన వైరు లనుమానింతురు. గృహమునఁ జొచ్చి యీ విషయము విచారింతము, రండు."

వా రంతట నా మందిరమునఁ బ్రవేశించి సుఖోపవిష్టులైరి. సులాలీ యిట్టు లనెను—

"మనము కడు జాగరూకతతో మెలఁగవలయును. ఔరంగజేబు భటులో, రోషనారా భటులో మసలను వెన్నాడకుందు రని యెట్లు భావింపనగును!"

రాజకుమారుఁడు వీరరసోద్రేకపూరితుఁడై యిట్టులనెను—

"ఎవ్వరరుదెంచినను సరె, లెక్కసేయను. ఇచ్చట నాయుధములు కలవుగదా. శస్త్రములం దాల్చి సింహగుణోచితముగా మరణింప వచ్చును."

శాలీవరాయఁడుగూడ నట్టులే పలికెను. దులారీ యంత తిరస్కారసూచకముగా నిట్టులనెను.

"బ్రతికియుండుట కష్టము, కాని, మరణించుట యంతకష్టము కాదు. బుద్ధిమంతు లెల్లప్పుడు మరణమును బహిష్కరింపఁ బ్రయత్నింతురు. ఇప్పుడు ప్రధాన కర్తవ్యమొద్దియన, మీ సాహసములు మానవలయును; లేదేని, ఆదురాత్ములు మనలను గుర్తించి బంధింపఁగలరు."

"నీవు చెప్పిన చొప్పున మేమెల్లరము ప్రవర్తింతుము."

లాల్జీ యట్లుపలుక, దులారీ యిట్టులనెను.—

"ఆపత్కాలమున మనసు విధిప్రేరితమని యెంచి ప్రయత్నము వీడరాదు. మఱియు, నెక్కువ తక్కువ యని యభిమానమూనక సమయానుకూలముగ మెలంగవలయును. రాజకుమారా! ప్రకృతము నీవు నావల్లకి మోయువాని వేషము ధరింపవలయును. అభ్యంతరము చెప్పకుము."

దారా కుమారుఁడు ఖిన్నమనస్కుఁడై యిట్టులనెను.

"నేను పలుకష్టముల ననుభవించితిని. ఇఁక నెంతటి శ్రమనైనను నెనుదీయను. చాలకాలము జీవితముపై రోసి, మరణము నాహ్వానించుచుంటిని. ఇప్పుడో! తదవస్థ మాఱిపోయినది. మృత్యువదన గహ్వరముఁ జొచ్చియు, నీవలఁబడి, మిమ్ముఁగాంచు భాగ్యముఁగాంచితిని. ఎన్నటికైనను, పూజ్యుఁడగు మజ్జనకుని వధించిన ఆ యధమాత్మునిపై, కసితీర్చుకొనవలయును."

"రాజకుమారా! నీవేల మరణింపవలయును? వీరుఁడు మరణ

మును దలంపఁడు: ఆశాపూరితుండై సదా కార్యసాధనమునే యరయు చుండును? నిన్ను దూరదేశమున కంపవలయునని యొకప్పుడు యోచించితిని. కాని, నీవు నన్ను వీడియుండుట క్షేమకరము కాదు."

ఆతురమ్ముచే స్వరము కంపింప లాల్జీ యిట్లు లనెను.

"నేను నిన్ను వీడుట కిచ్చగింపను."

"నేనిది యంతయు చాల విచారించితిని. నీవు నాచెంతనుండుటయే మేలు. నీ కీర్తి యాస్మృతిఁ దాల్చిన పిన్నలు నెవ్వరు గుర్తింపఁ జాలరు."

"అన్యజన దుస్సాధ్యమై, మిగుల నాశ్చర్యకరమై, అత్యంత శ్లాఘనీయమై యొప్పు నీ ప్రభావము నేనెఱుంగనిది కాదు. కాని, ఈ ప్రదేశమునఁ దడయుటకంటె నీ నావ నారోహించి పలాయన మొనరించుటచే క్షేమకరమని భావింతును."

"అట్లె ప్రభూ. ఔరంగజేబు నాగ్రహమునకుఁ బాత్రులమై యెంత దూరము పోఁగలము? ఎందుడాగి యుండఁగలము? ఎచటనున్నను, రాజభటులు కనిపట్టి బంధింపఁగలరు. మఱియు, నేఁదలపెట్టిన కార్యమింకను బూర్తికాలేదు. పాదుషా వారిని మఱియొకసారి చూడవలయును."

"దర్శన మొసంగునా?"

"అర్థించెదను."

నారందఱు విస్మయాక్రాంతచిత్తులై యొక్కపెట్టున, "నీవు నిక్కముగా సార్వభౌముని జూడఁబోయెదవా?" యని ప్రశ్నించిరి.

దులాలీ గంభీరముగా నిట్లు పలికెను—

"సార్వభౌముని యనుమాన మంతరించినగాని, మనకు క్షేమము సున్న. కాన నే నాతని సమక్షమునకుఁ బోవలయును."

"కోరి యపాయము(దెచ్చనేల!" అని లాజ్లీ పలుక, దులారీ యిట్లు బదులాడెను—

"తప్పదు; ఉపాయాంతరములేదు. అపాయమునతిక్రమించుటకై యపాయమునం జొరవలయును. మాంత్రికుండగు నవరంగజేబు చెంత కేగుట ప్రమాదభూయిష్ఠమని యెఱుంగుదును. ఏమైనను, నచటికిం బోవలయును."

లాజ్లీ భీతచేతస్కుండై యిట్లు ప్రశ్నించెను—

"మేముకూడ రావలయునా?"

"వచ్చుటయే కడుంగడు క్షేమకరము. నీవు నా పల్లకిబోయీలలో నొకడవై యుందువేని, నిన్నెవ్వ రనుమానింపంజాలరు."

"మే మెచట నుండవలయును?" అని మోతీ కూడ ప్రశ్నింప, "మీరును ఏతేరవలయు," నని దులారీ బదులాడెను. లాజ్లీవిస్మయము ద్విగుణీకృతమాయెను—

"వారినిగూడ నెట్లు కొంపోయెదవు?"

"వారు నా పరిచారికలు. నా పరిచారికల నెవ్వరనుమానింతురు? మన మీరేయియే బయలుదేఱవలయును. ఉదయమున నవరంగజేబును గాంచవలయును. ఇంతలో నాతని కేమియుం దెలియంజాలదు. కావున, నా చండశాసనుం డనుమానించుట కవకాశముండదు."

దుల్లారీ కడు సాహసకార్య మొనరింప సమకట్టెను. ఎంత యపాయకరము! ఐనను, ఆమె యభిప్రాయముతో సందఱు నేకీభవించిరి. ప్రచ్ఛన్న వేషధారణమునం దత్యంత నిపుణుండని పేరుగాంచిన బెహారీయొక్క పుత్రిక యగు దులారీ తన్ననూన పాండిత్యమును గడించెను. ఆ మహనీయురాలి ప్రభావముచే, లాజ్లీశాలీషరాయ లొక్కట్టిటిలోం బల్లకి బోయీలై పోయిరి. ఆ వేషము లెంతయునువు గానుండెనన, జనకుండగు దారాషుకైనను దన పుత్రుండగు లాజ్లీని

గుర్తించుట దుర్లభము. వారి యాకృతి వారికే విస్మయజనకముగా నుండెను.

ఆ యువకుల వింతరూపముల గాంచి మోతీయాగుల్బహారులు పక పక నవ్విరి. గట్టిగ నవ్వుట మర్యాదకాదని యెంచి, వెసను, పట్టుచేలకొంగుల, తమ కోమలకరపద్మములతో నోటిదాపున మూలను మూఁకగుముకొని మఱియు నవ్వుచు నుండఁజొచ్చిరి. లోకైకసౌందర్యధాముఁడగు షాజహాను ప్రియపుత్రుఁడు లాల్జీయా, యాతఁడు!

అక్షణమునందే, ములాజీ మోతీయాగుల్బహారులను వంగదేశపు సుందరులుగ మార్చివైచెను. చింతనున్న యాస్వామునఁదన యాపుఁ గాంచి మోతీయా యదరిపడెను. "దైవమా! ఇదియేమి? సుందర సుధాకరబింబమువంటి మోతీయా వదనము ఘోరవికారాకారము దాల్చెను.

వేషధారణము ముగిసిన పిమ్మట ములాజీ యిట్లు పలికెను—

"ఇంక మిమ్మెవ్వరును గుర్తింపఁజాలరు. ఎవ్వరును సందేహింపఁజాలరు. అంతఃపురస్త్రీలను నా ప్రభువు తోడంగూడ సందేహింపఁజాలరు. మనము వ్యాఘ్రమందిరము ప్రవేశింపనున్నారము. కనుక జాగరూకతతో నుండవలయును. మీరెన్నఁడు మాటాడరాదు. మూఁగవానికి వైరులుండరను నాశక్తి తెలియునుగదా. కాన, మౌనము వహించి భద్రముగ నుండవలయును."

అంతలో సేవకుఁడరుదెంచి, పల్లకియును, డోలీలును సిద్ధముగ నున్నవని విజ్ఞాపించెను. తోడనే, వారందఱు నావలకుఁబోయిరి. ములాజీ పల్లకి యందును, మోతీయా గుల్బహారులు డోలీల యందును నాసీనులైరి. లాల్జీ నాలీసురాయలు బోయిలలోఁ గలసిపోయిరి. వారందఱు బాకులను విషమును భద్రపఱచుకొని యుండిరి. దురదృష్టవశమునఁ బట్టుపడినచో నాత్మహత్య యొనరింప వలయునని

వారందఱు కృతనిశ్చయులై యుండిరి. దులాలీ కాని గాలయాపన మొనరింపక, తన పరివారముతో రయమున బ్రయాణ మొనరించెను.

రాజకుమారుని హృదయానందోత్సవము నేమని వర్ణింపగలము? నవరత్నదీపిత కిరీటము ధరించి మహాసామ్రాజ్యము ననుభవించుచు వైభవముతో బాలింపవలసిన ఆ యువజనకలశార్థి సుప్తచంద్రుడు ఇట్టి యధమావస్థకు బాల్పడెను. పాప మాభాగ్యహీనుడు తాను అనుభవించిన కష్టములను స్మరించుకొని, దుఃఖసాగరమున మునిగినవాడై, ఖిన్నమనస్కుడై పల్లకివెంబడి నడచుచుండెను. పగ విధానమట్టిది.

౩౨

సామ్రాజ్యాధికార ప్రవేశము

మహాసామ్రాజ్య సంపాదన మొనరించినను, ఔరంగజేబు ఢిల్లీను ఆగ్రానగరము బ్రవేశింపలేదు. మార్గము జొచ్చి తండ్రినిగాంచుటకు సాహసము చాలకపోయెను. మహారాజాధిరాజుడై జనకుని రాజ్యసింహాసన భ్రష్టు నొనరించి, యా దురదృష్టవంతుని స్వాతంత్ర్యస్వేచ్ఛాత్యములు నరికట్టిన మహానీయునకు మోమెట్లు చెల్లును? సింహాసనమున కధికారుండగు దారాను ఆతడు నిర్దయుడై వధించెను. ద్వితీయ సోదరుడగు సుజాను ఆతడే తఱిమితఱిమి చంపించెను. మురాదును కరచేత స్వర్గమును బ్రదర్శించి, అనవసరము ఇతరనిషేధమ్ముగా, నా తెలుంగున హింసించెను. అట్టి యత్యాచారముల నొనరించిన ఔరంగజేబు జనకుని సముఖమున కెట్లుపోగలడు? పిమ్మట, ప్రత్యక్ష జనసమూహములు

కానీ దెబ్బతో లోపము కలుగనీయలేదు. షాజహాను గౌరవమునకు కెట్టి భంగము వాటిల్లలేదు. రాజు ఖర్చువెచ్చములనెల్లను ఔరంగ జేబే భారాశముగా భరించుచుండెను. కాని, దుర్గము, వీడుటకు మాత్రము షాజహానునకు స్వాతంత్ర్యము లేకపోయెను. విశాలధరణీ సామ్రాజ్యమును శాసించిన మహాపురుషుండు స్వాతంత్ర్యరహితుం డై యెట్లు మనంగలండు ?

తండ్రి యుల్లము రంజింపంజేసి, కొంత కార్యములను సాధింపవల యునని ఔరంగజేబు ప్రయత్నించెను. కాని, యాతండు భగ్న మనోరథుండాయెను. దారాయొక్క పుత్రిక దుర్గమునం దుండెను. ఆ బాలికను దన పుత్రునకు వివాహ మొనరింపవలయునని ఔరంగ జేబు వాంఛించెను: కాని, షాజహాను తిరస్కరించెను.

షాజహానుచెంత నమూల్యములగు నవరత్నములు పెక్కులుండె ను. తనకు గొన్ని మణుల నిమ్మని ఔరంగజేబు కోరెను. ఈ విషయముగా తండ్రికిని కుమారునకు ననేక ప్రత్యుత్తరములు చాలనాళ్లు జరిగెను. ఔరంగజేబు చాల ప్రయత్నించెను. కాని, యాతండిందును విఫలమనోరథుండాయెను. షాజహాను విస్పష్టముగా నిరాకరిం చెను. ఆ తెలంగాణ, నగరములనుండియు, సంచితమైన యనంతధన రాసియంతయు నాతని యధీనమున నే యుండెను. జహానారా రంగ మహాలునందుండి వృద్ధజనకుని సర్వవిధములు నోముచుండెను. రోషు నారా బీగముమహాలు వీడునప్పుడు తన తండ్రిని దర్శించి యాతని పాదధూళి తన యౌదల ధరింపవలయునని ప్రయత్నించెను. గాని, షాజహాను దర్శన మొసంగలేదు. కాని, అచట నిలుచుట కిచ్చగింపక ఆ కాంత జనకునిం జూడకయే నిర్గమించెను.

ఔరంగజేబుయొక్క యనుజ్ఞవడయకుండ, దుర్గప్రవేశ మొనరించు టకుగాని, దుర్గమువిడుటకుగాని ఎవ్వరికి స్వాతంత్ర్యములేదు. దుర్గము

చుట్టును సార్వభౌముని సైన్యములు కాపుండెను. పురమునకు సనతి దూరమున నాతఁడు శత సహస్రసైన్య పరివృతుఁడై గొప్ప శిబిరమును వైచికొనియుండెను. సమరోత్సాహపూరితులగు సైనికు లెవ్వరిపై దండెత్తెదమా, ఏరాజ్య మాక్రమించెదమా యని చర్చించుచుండిరి.

సూర్యోదయ మైనంతనే జులేఖా సహసాహసముగా సార్వభౌముని శిబిరము సమీపించెను. తాఁ జేయవలసిన విజ్ఞాపనమును లిఖించి యామె తోడ తెచ్చెను. సార్వభౌముని పరిచారకు నొకనిఁ జేరి, ఎన్నియో బహుమానములు నొసంగి వానిద్వారా యా పత్రము నందించెను. పాదుషా యద్దానిం గాంచి, తత్తరపాటున నిట్లు ప్రశ్నించెను——

“ఆమెతో మఱి యెవ్వరున్నారు?”

“బోయిలును, డోలీలయందు నిద్దరు పరిచారికలును గలరు.”

ఔరంగజేబు కొంతసేపు విచారించి, యిట్లనెను.

“ఆమెను గొనిరమ్ము. కాని, ఆ కాంత పటమందునే నిలుపవలయును. ఒక నౌకరు మాత్రమే యామెతో నుండవలయును. ఆ స్త్రీ యెవ్వరితోను నిషిద్ధముగా ప్రవర్తించినను, సిపాయి వేషములు వేసికొని తలలఁ ద్రుంపవలయును. మఱి యెవ్వరినిఁ బ్రవేశపెట్టవలదు. పొమ్ము.”

ఔరంగజేబు సామాన్యవస్త్రములను ధరించి సాధారణ నివాసముపై నాసీనుఁడై జపమాలఁ ద్రిప్పుచుండెను. జులేఖా యంతటఁ బ్రవేశించెను. తన వెనుక రాజభటుఁడు ఖడ్గహస్తుఁడై యుండుట యామె కాంచెను. వాఁడు మూర్తీభవించిన మృత్యువువలె నుండెను. ఏక్షణమునైన నా కృపాణము తన కంఠమును దెగనఱకవచ్చునని యామె గ్రహించెను. మొగలాయీదర్బారునందుఁ జాలకాలము సంచరించిన యా మగువ యించుకేనియుఁ జలింపక, పాదుషాను గాంచి సంతసనే సవినయముగఁ బ్రణమిల్లి, కరములు జోడించి నిలుచుండెను.

పాదుషావారి యనుజ్ఞ గైకొనక మాటాడరాదు. ఆ సాంప్రదాయము నెఱింగినదగుటచే, దులారీ మౌనము దాల్చి, యట్టె నిలుచుండెను. ఔరంగజేబిట్టులనెను—

"నీ పూర్వవృత్తాంతమంతయు వినియుంటిని. మా జనకునకు నీ వొనరించిన సాహాయ్యమునంతయునిదియు, నన్ను నాశీర్వదించినదియు నెఱుంగుదును. అందులకు నే నెంతయుఁ గృతజ్ఞుఁడను. నా యదృష్టముచే నిన్నుఁ గాంచితిని. కాని, ఈ వింతమర్యాద లేల? విజ్ఞాపనము లిఖించియుంచనేల? నీవు ధారాళముగా నను దేరవచ్చును: నాకు సాధ్యమగునంతవఱకు నీ కోరికలఁ జెల్లింపఁ గడంగెదను."

ఆహా! ఎంత వినయము! ఎంత యభిమానము! ఎంత యౌదార్యము! నిజ సోదరులను గడతేర్చి సామ్రాజ్య మాక్రమించిన దుష్టాత్ముఁడేనా యీ యౌరంగజేబు?

"సార్వభౌమా!—"

అట్లు సగౌరవముగా బోధించిన దులారీని వారించి, ఔరంగజేబు తత్తరముతో నిట్లనెను—

"ఈ దీనాత్ముఁడు రాజకుమారుఁడేగాని సార్వభౌముఁడు గాఁడు. జరాభారపీడితుఁడగు జనకుఁడు కఠినములగు రాజకీయములఁ జూడఁ జాలఁడని యెంచి, తత్ప్రభుత్వాధికారభారము నేను వహించితిని. మా తండ్రి శాంతచిత్తుఁడై సుఖియై కాలహరణ మొనరింపవచ్చును. ఎప్పుడైనను, ఆ పరమపూజ్యుఁడే సార్వభౌముఁడు."

"ఆ మహనీయుఁడు సదా నాపై దయగలిగియుండుఁ."

"మత్ప్రియసోదరి రోషనారా నీ యుదంతమంతయు మా కెఱింగించెను."

'రోషనారా' యనినంతనే, దులారీ హృదయము కంపించెను. ఆమె జహానారాపక్షము వహించెగదా. కావున రోషనారా తనపై

నెన్నియైన నేరముల నౌరంగజేబుతోఁ జెప్పియుండునని షులాలీ గ్రహించెను. కోరి యపాయసాగరమున నుఱికితి నని యామె చింతించెను. ఐనను, స్వహృదయాందోళనము నడంచికొని, యామె సవినయము నిట్టులనెను—

"సార్వభౌమా! బేగముమహాలునం దుండినంతకాలము నీ యింగి మెల్లరి యభిమానమునకుఁ బాత్రురాలనై హాయిగానుండెను."

అంత నామెపైఁ గినుకగ దృష్టి నిల్పి, యౌరంగజేబు అల్లన నిట్లు ప్రశ్నించెను—

"అంతటి సౌఖ్యము నాకస్మికముగా నేల విడనాడితివి?"

"కుటుంబకలహ ముత్పన్నమైనంతనే, యందు నిలువఁజాలక, ఈవల కేతెంచితిని. తొల్లి, నీ తండ్రియు, తాతయును బరస్పరయుద్ధ సన్నద్ధులైన దారుణవిషయము నాకనుభవైకవేద్యము. నాఁటితో నాకు రోఁత జనించెను. కావున, నీ సమయమున వెంటనే రంగ మహాలునుండి వెడలితిని."

"ఓహో! ఇట్టి సంఘటనము నీవు చక్కఁగా నెఱింగిన దేగదా?" అని యౌరంగజేబు మందహాస మొనరించి పలుక, షులాలీ యిట్టులనెను.—

"నేఁ గాంచిన పోరాటము తండ్రికుమారులకు సంబంధించినది. ఇయ్యది యన్నదమ్ముల సంగరము."

"ఔను, లెస్సగాఁ బలికితివి. కాని, నీ దేశస్థుఁ డెందున్నవాఁడో యెఱుంగుదువా?"

"ఎఱుంగను. కాని, సులేమాను రాకొమరునితో నుండెనని విని యుంటిని."

దారాకుమారునివెంట నొక యువతుఁ డుండెనని యౌరంగజేబు చారులవలనఁ దెలిసికొనెను. ఆతఁడు శాలీషరాయుఁడే కావలయునని

పాదుషా యుత్తరువు సహజముగా గ్రహించెను. అనంతర మాతడు గులాబీని గాంచి, యామె రాకకు గతం బెద్ది యని యడిగెను. ఆమె యిట్లు విన్నవించెను—

"సార్వభౌమా! ఈ విశాలహిందూసామ్రాజ్యము నీ యధీనమున నున్నది. నీ జనకుడు నాస్నేహగుణము వహించి నా మగనిం దూర్పు బంగాళాదేశమునకు సుబేదారుగ నొసరించెను. నా భర్త పరమపదించెను. రాష్ట్రపరిపాలనమునకు నాకుమారుని నియోగించి, యే నింత కాలము తీర్థయాత్రలం గ్రుమ్మరితిని. దయామయుడవగు నీవు నా యేకపుత్రునకు, దదున్నతాధికారము నొసంగి, యొక ఫర్మానా దయచేయవలయునని ప్రార్థించుచున్నాను."

"అవశ్య మొసంగెదను. నీయెడల నేను మిక్కిలి కృతజ్ఞుడను. మఱియు, మా జనకుండొసంగిన యుద్యోగాదులను దప్పక మన్నింతుము. నీ కుమారుని రాష్ట్రాధిపత్యమునకు భంగము కలుగదు. నాతుఫర్మానులు దగ్గఱనుండి వ్రాయఁగలడు. నీవు కోరునది మఱియేమి?"

"సార్వభౌమా! మఱియొక మనవి కలదు. ఇంక నా దేశమునకుం బోయెదను. కావున, నొక్కసారి షాజహాను సార్వభౌముని దర్శించి, యా మహాత్ముని పవిత్రపాదములు సేవింపవలయునని నా చిత్తము తత్తరపడుచున్నది. కరుణించి యనుజ్ఞ దయచేయుము. ఇది నా కడసారి ప్రార్థన."

గులాబీ యదృష్టము బాగుండెను. లాల్జీ తప్పించికొనెననిగాని, గుల్బహారు గోసనారాయణాశ్రమమునుండి పారిపోయెననిగాని యౌరంగజే బెఱుంగడు. దారా, సూజా, మురాదులు మరణించిరి. వారి పుత్రులును వధ్యులైరి. హతశేషులు గ్వాలియరు దుర్గమున బంధితులై యుండిరి. కావున, ఈ వృద్ధకాలమున, ఈ యబలను సార్వభౌముని

చెంతకుం బోనిచ్చిన, ప్రమాదమేమి? దులాలీ యపారమేధావంతు రాలగుగాక; సాహాయ్య విరహితయగు నా వనిత కేమి సాధ్యము కాంగలదు? సార్వభౌమునితోం గలసి కుట్రసలుపుట యసంభావము, కేవల మసంబద్ధము. ఒకవేళ, తీవ్రసహసనేని, తత్ఫలము గుడుచును. మఱియు, విశేషలోకానుభవముగల దులాలీ అంతటి యనౌచిత్య మొనసగింపం బ్రయత్నింపదు.

ఆ తెలంగుస లోలోనం జింతించి, యారంగజే బిట్టులనెను—

"పాదుషానారి చిత్తశాంతికి భంగము వాటిల్లునని యెంచి, యెవ్వరినింబోనీయము. కాని, నీ విషయ మసాధారణము. నీవు, యుక్తాయుక్తముల నెఱుంగుదువు. కావున, నీ కనుజ్ఞ నొసంగితి."

దులాలీకిం బట్టరాని యానంద మొదవెను. హృదయమునం బొంగు సంతోషము నెట్టులో యడంచి, యామె యిట్టులనెను—

"బాల్యకాలమున రాజకీయములందుం జేయిం జేసికొని, చాల యనుభవము గడించితిని. సార్వభౌమా! నిక్కము దాపనేల? అంతటితో నాకు సంపూర్ణవిముఖత కలిగెను. వృద్ధసార్వభౌము నొకసారి దర్శించి, తోడనే నా దేశమునకుం బోయెదను."

"మంచిది. నీ కనుజ్ఞ నొసంగితి. అంతటి పారావాంఛను నిగోధింప కుండ, నొక పెద్ద యుద్యోగిని నీవెంట నంపెదను."

దులాలీ సవినయముగాం బ్రణమిల్లి, కరములు ముకుళించి దైన్య ముట్టిపడ నిట్టులనెను—

"సార్వభౌమా! నీవు సద్గుణాగరిష్ఠుండవు; కేవలము ధర్మస్వరూపుండవు. నీ యౌదార్యము కడుంగడు శ్లాఘాపాత్రము. నా కృతజ్ఞత వెలిబుచ్చుటకీ జిహ్వచాలదు."

సార్వభౌముని కనుసన్నంగాంచి, దులాలీ వెఱుందనుండిన రాజభటుండు వెడలెను. అంత దులాలీ వినయగౌరవపూర్వకముగాం బ్రణా

ముందు ప్రకాశించుచున్న నారంగి జేబు సముద్రమునుండి తొలంగెను. ఆ కాలమున మచ్చటిల చిత్తము లెట్లుండెనో వర్ణింప నలవికాదు. సర్వ సమర్థయోధులు రుడగు నట్టి సాహసభీముని యెదుటకు బోయిన మహారాష్ట్ర యోధుల మది ఘట్టములనో యను భయము మొలకెత్తెను, తమవారిని రాజభటులు లెవ్వరైన నగ్రింతురేమో యను సందేహ మొకటి వారి చిత్తమును గలఁప సంక్షోభింపఁజేయుచుండెను. అదృష్టవశమున దాను తను కార్యములలో నిమగ్నులై యున్న రాజసేవకులు వారిని పరిశీలింపలేదు. కోటవంకకుఁ గొంతదవ్వుపోయిలు నందవాయకమగు ధూమమహా నలువరించుచుండెను. శివాజీ తానాజీరాయలువారి కోకంతో సమానముగాఁ గూర్చుండి, యప్రమత్తతతో ముచ్చటించుచుండిరి. సునిశిత కరవాలములు వారి వస్త్రముల నడంగియుండెను. అవసరము కలుగునేని తద్దస్త్రములను సమయోచితముగాఁ బ్రయోగించుటకు వారు సంసిద్ధులైయుండిరి. వారి హృదయాందోళనము వదనములఁ గాన్పింపకుండు మనేకుండెను. వారి వెన్నవ్వు సంగాంచినచో సులభముగా ననుమానించియుండును. అదృష్టవశమున నట్టి యవస్థను సంభవింప లేదు. మహారాజా ప్రాకట్టై వారు తత్తరపాటుతో సిగ్గుపడుచుండిరి.

మహారాష్ట్ర వృద్ధపుత్రుల యవస్థయును గడు దుస్సహముగా నుండెను. దొంగల తెరల సహించుటకున్నను వారికి సాహసము చాలకపోయెను. ఆచాటునుండియే యా కాంతను బిట్టుగా పరికింపఁ దొడంగిరి. వారి యవస్థ క్రొత్తగ పంజరమున బంధింపఁబడిన పక్షుల యవస్థవలెఁ గడు దుర్భరముగా నుండెను.

అట్టి సమయమున మహారాణి యనుచుండి "వెంటనే యాగ్రాసనగరము నకుఁ బోవలయు! లెండు, లెండు!" అని ప్రకంపిత స్వరముతోఁ బలికెను. అట్లు పలుకుచునే యా కాంత తన పల్లకి నారోహించెను. వారాసుమహాత్ములు విస్మయ విభ్రాంతచిత్తులై యేమియో ప్రశ్నింపఁ

పోయెను. కాని, యది యదనుకాదనియెంచి, [illegible] వారేమి పరుగిడుచుఁ బోయెను.

దారాశుకుమారుఁడే కాదు: [illegible] యొక్క తీక్ష్ణచిత్తుఁడై యుండెను. [illegible] నాలించుటకు వారిచిత్తమెంతయుఁ దత్తరపడుచుండెను. కాని, నిలిచి ప్రశ్నించుట కవకాశము లేకపోయెను. [illegible] సాగిపోవు ననిమాత్రము వారు గ్రహింపఁగలిగిరి.

తుదకు దులాలీ ఔరంగజేబును సంధించెను!

33

[illegible]

పిల్లకిఁ జోటీలు వేయుచును నాగ్రానగరియందుఁ బ్రవేశించెను. తాను యున్నదమ్ములయెడల నెంత క్రూరముగా [illegible], ఔరంగజేబు కేవలము గుణరహితుఁడనియు, కేవలము [illegible]స్వార్థపరుఁడనియు దలంపరాదు. తన జనకునివలనఁ దనకెట్టి యపాయము సంభవింపదని యెంచి, యాతని దుర్గమునుండి నెడలనీయలేదు. కాని, ఔరంగజేబాతని గౌరవమునకు [illegible] లోపముఁ గలిగింపలేదు. వికలస్వాంతుఁడైన తన వృద్ధజనకుఁ [illegible]నియోగించుటకు యాతఁడు దులాలీని [illegible]. ఔరంగజేబు నమ్మించుటకు మఱియొక కారణము కలదు. దులాలీ కొన్ని సమయముల క్రిందట నరుదెంచి యనుజ్ఞ నపేక్షించెనని, యాతఁడు నిరాకరించియుండెను. ఔరంగజేబు మార్గము క్రమముగా నిష్కంటకమాయెను. సామ్రాజ్యసంపాదన కాంక్షాదీక్షాపరుఁడైన యౌరంగజేబును వారింప

పలసిన దారా ముదలగువారలు [illegible]. [illegible]
[illegible] వ్యాపించిన మహాసామ్రాజ్య [illegible] యాధిపత్యము [illegible].
[illegible] పలంచి [illegible] యనునపు [illegible] యెను. [illegible]
[illegible] గ్రామనగరము [illegible] సింహాసనము [illegible]
నాసరించెను. ఆతని ప్రభుత్వము [illegible].

తత్పూర్వము, ఔరంగజేబు [illegible]
నియమమును బోలు, [illegible] గ్రామనగర [illegible]
మతము నెలకొల్పించెను. కావున, [illegible]
[illegible] ఘోరాటముగా ప్రవేశపెట్టబడెను. [illegible] మహా[illegible]
[illegible] కొజ్జాగిరి యుండెను. వారిని గాంచి, [illegible]
లనెను—

"పాదుషా ఔరంగజేబు [illegible], [illegible]
రాను జూచి సరుదెంచితిని. నాతో [illegible]
మన్నారు."

మిగిలిన కొజ్జాలు పల్లకిం గాంచినంతనే యత్యంత [illegible]
నొందిరి. చిరకాలమునుండి యన్యులందు సరుదెంచుట లేదు. [illegible]
వారి [illegible] గారణము. నాయిక తమ కార్యములను మఱచి
తదాలోకనాధీన మనస్కులై యుండ, గని యిట్లు పలికెను—

"తల్లీ! నీ కభ్యంతరమేమి? ఏలను, ఈమధ్య [illegible]
పరివర్తనములు జరిగియుండుటచే, నీ రాకగూర్చి పాదుషాకి ముం
దుగ నెఱింగించెదను."

గని వెడలినంతనే యితర కొజ్జాలం గాంచి [illegible] యిట్లు పలికెను—

"ఒక్కసారి మీ రాబలకుండు[illegible]. నా [illegible] మాటాడ
వలయును."

ఆమె [illegible] నపరిచిత కాదు. పాదుషాకును, పాదుషా పుత్రి

నీకును ఆమెపైఁ గల గౌరవాభిమానముల నెరింగియుంటిని. కావున, వారు మాజాడకై వెంటనే పోయిరి.

అనంతరము దులారీ లక్ష్మీరాయలను పిలిచెను. వారు ప్రశాంత హృదయులై పల్లకీ దాయ, నాకిట్టులనెను——

"కుమారులారా! భయంకర వ్యాఘ్రదంష్ట్రలనుండి తప్పించుకొంటిమి. వాస్తవముకాని, మనకింకను క్షేమములేదు. ఈ దేశమును విడిచినంగాని సంతోషింపరాదు. మన కెక్కడ శత్రువులు లేకపోయినను, ఏమి ప్రమాదము సంభవించునో యెఱుంగరాదు. కావునఁ గడు నప్రమత్తులై యుండవలయును."

అంతలో గనీ యరుదెంచి, సవినయముగ నిట్లు పల్కెను——

"అమిత గౌరవముతో నిన్నుఁ బ్రవేశపెట్టవలయునని షాజాదీ యాజ్ఞాపించినది. దయచేయుము."

"గనీ! నాతో నలువురు పరిచారికలున్నారు."

"అమ్మా! వారును రావచ్చును."

"నా పరిచారికలో?"

"వారిని సగౌరవముగాఁ గనిపెట్టుచుందుము."

డోలీ కాంతుర్గతులగు. మోతియా గుల్బహారులు వెంట నడువఁగ, దులారీ రంగమహాలు వడివడిఁ బ్రవేశించెను. ఆ కాంతాళిద్వారా నా దివ్యభవనమునుండి వెడలిన నాఁటి యవస్థ యెటులుండెను! ప్రస్తుతావస్థ యెటులున్నది? నాఁడింకను ఔరంగజేబు విజృంభించి సామ్రాజ్యభార ధురంధరుండు గాలేదు. కుత్సితమతియగు రోషనారా యింకను లోలోపలనే మంత్రసంబు లాచరించుచుండెను. పరమ ధార్మికుండగు దారా యింకను సామ్రాజ్యయంత్రమును త్రిప్పుచుండెను. ఇప్పుడన్ననో! పరిస్థితులు పూర్తిగ మాఱిపోయెను. ఒక యుగ మంతరించి వేఱొక యుగ ముదయించినటులుండెను. సామ్రాజ్య

మున భారతదేశమున నట్టి వింతపూవ్పు లుప్పతిల్లెనో యెఱుంగ రాదు. అదృష్టవశమున నీగండము భయంకరమగునట్లు పరిణమించి తెలుపడెను. ఐనను, వారి స్థితి క్షేమకరముగా లేదు. అపాయ మేమియును లేకనున్నను జట్టియేయుండెను. కాని, వారిప్రాణములకు ప్రమాదము ఖేదముగ నుండెను.

కాని, దులారీ రెుంతోపని నొనరించెను! లాల్జీ శాలీషరాయలం గూడ నేల గొనిరావలయును? రాయలకు సురక్షితముగా దన దేశము నకు బోగలేదు. వానికి దారాకుమారులతో బోయిన భాగం బెడిది. అదియే వాంఛనీయము. అట్లుగాక, సురక్షితప్రదేశమున స్వైరవిహార మొనరింపజాలు సుందరతరశుకరాజముం దెచ్చి మార్జాలము చెంగట బడద్రోయుకరణి, వారిని గరాళ మృత్యుమం దిరము నేల మెట్టింపవలయును? వారి కేమియుపాయము నాటిల్లునో యని వారి ప్రియకాంత లధికముగ బెగడొందిరి. కాని, గసీ ప్రవర్త నముం గాంచి వారు వెఱపుం దొఱంగిరి.

జహానారా విస్మయసంభ్రమ వ్యాకులితచిత్తయై దులారీకొఱకు నిరీక్షించుచుండెను? ఆమె నయనగోచర మైనంతనే యా షాజాదీ యెదురేగి, యమందానంద ప్రకంపిత కోమల కరపద్మముం జాచి, యభిమానముట్టిపడ నిట్టులనెను—

"సోదరీ, దయచేయుము. నీరాక నా కెంతయు నానందదాయకము. కాని, నీ వీదుర్గప్రవేశ మొనరించుట కడు నాశ్చర్యకరము. ఔరంగజేబు నీ కనుజ్ఞ నొసంగెనటగదా! నాటినుండియు నిందున్న వారిందుండుటయేగాని, యన్యు లేతెంచుట కవకాశము లేదు. క్రొత్తవారు వచ్చుట కిదియే ప్రారంభము."

"షాజాదా యౌరంగజేబునకు వందనము లొసరింపవలయును. కాని, ఇట్లు సమ్మతించునని కలనైనం దలంపలేదు. ఆతని శిబిరమ్ము

నశ్రేఁ బోయి, పాదుషావారిని దర్శించుట కనుజ్ఞ దయచేయవలయు నని ప్రార్థించితిని."

"షాజాదా! ఇంకను షాజాదా యనుటేల! తన సార్వభౌమత్వము నౌరంగజేబు ప్రకటించికొననే. పాదుషావారు జీవించియుండగనే యిట్లు గావించెను. మేమిందు ఖైదీలవలె నున్నారము: కాని పోనిమ్ము! ఈ యాగమనమేమిటి?"

"నా పరిచారికలు నీతో రహస్యముగాఁ గొంచెము సంభాషింపవలయును."

"రమ్మా. పాదుషావారుగూడ నిన్నుఁ గాంచి మిక్కిలి యానందింతురు."

తోడనే వారొకమందిరముఁ బ్రవేశించిరి. షాజాదీ చెవిలో దులారీ యేమియో గుసగుసలాడెను? జహానారా యులికిపడి చుట్టుం బరికించెను. అపారవిస్మయ సంభ్రమ పారవశ్యమున ననిమిషలోచనయై, ప్రచ్ఛన్నరూపమునున్న మోతియా బ్రోతివాలపై దృష్టి నిల్పి, తన పరిచారికల నుద్దేశించి జహానారా యిట్టులనెను—

"దులారీతో రహస్యముగా మాటాడవలయు: మీ రావలకుఁ బోండు."

ఆ బందీలు తొలంగినంతనే, యా షాజాదీ స్వయముగాఁ దలుపు గడియవైచి, ఇంతవఱకు నడంగియుండిన విస్మయమును వెలిబుచ్చెను—

"ఏమి మహిమ! అతీతము! అభూతము! విశ్వసింపఁజాలను."

అంత దులారీ తన చేతనున్న మందసముఁ దెఱచి, యిట్టులనెను—

"ఈ పరికరముల సాహాయ్యముచే నీ కార్యము సుసాధ్యము."

"నీ ప్రభావ మద్వితీయము, వర్ణనాతీతము. ఎవ్వరు గుర్తింపఁజాలరే!"

కాని, మోతియా ప్రోతివాల హృదయావస్థ యెటులుండెను?

జహనారాయొక్క పరిచర్యకొఱకు త్రి[illegible] రంగమహాలును విడిచి గదా. ఈ [illegible] షాజాదీ రోషనునూరో యని తెల్లబిల్లుచు నా [illegible] చెప్పలుడిగి నుండగనేగ [illegible] నటిచిపోయెగి.

[illegible]లనుబాసి, యభిమాన పురస్సరముగా [illegible] కెంపులు వా[illegible]గించి, మనుగమంగ హాసవిరాజితాననయై షాజాదీ యిట్లనెను.——

“[illegible]! కొంతలు బాలికలారా, యగు [illegible]?”

[illegible] కాంతలు దుర్భర హృదయావేగము నడంపఁ జాలక, జహనారా నాలింగన మొనరించి భాసురవదన సరోజములు రమణీయ సంధ్యారుణరాగము నందము వహింప, నేడ్చిరి. ఆదృశ్య మత్యద్భుతముగ నుండెను.

ఆ కోమలాంగులు కాంచుట కెంతయు ననహ్యాకరముగా నున్నను, వారిని షాజాదీ ముద్దాడెను. ఆ బాలికల నామె తన పుత్రి కలవలె ప్రేమించెగదా! అంతనామె దులారీ నుద్దేశించి యిట్టు లనెను.——

“సోదరీ! ఈ వికారాకారములఁ జూడఁ జాలను. ఈ యిందువదన లకు సహజసౌందర్యము నలవడఁ జేయుము. నీశక్తినైపుణ్యములు నన్నాశ్చర్య సాగరమున ముంచివేయుచున్నవి. కాని, నామోతియా ప్రోతివాలను నాకొసంగుము.“

“ప్రమాదకరమేమో! నీపరిచారికలను విశ్వసింపఁ జాలను. ఔరంగజేబునకుఁ దెలియునేని, మావని సరి.”

“నీయనుమానము సమంజసము. కాని, భయములేదు.”

“ఈదేశము వీడినగాని, మాకుఁ గుశలములేదు.”

“సోదరీ! నీ దేశమునకు నీవు పోవచ్చును. అచట నీ బంధుగు లున్నారు. కాన, నేను గాదనుదానగాను. కాని, వీరుఁగూడఁ

ప్రయోజనము గానేల! ఈయనుంగు బిడ్డలను పిడచెదను.”

మలాలీ యంతట నాబాలికల యుదంతము సవిస్తరముగా నెఱిం గించెను. జహనారా గంభీరవదనయై యిట్లనెను.—

“ఔరంగజేబు యిట్లే చేయుచుండును. దాదా పుత్రికను దన వ్యామోహతరంగిణి వివాహమొనరింప వలయునని యనుకొనలేదా? నేనంత సాధించితిని! కాని, వాని ప్రయత్నము వ్యర్థమాయెను. నాపుత్త్రికలను గాని నాపరిచారికలను గాని తాకబిలిచినచో నే సహించును!”

షాజాదీ ముగించినంతనే, యామె చెవిలో మలాలీ యేదియో చెప్పెను. తోడనే, యాకాంతారత్న మదరిపడి, లంఘించి, యపార విస్మయభరవ్యగ్రాంతరంగయై రుద్ధకంఠస్వనమున నిట్లనెను.

“సమీరా! వాస్తవమే? మా కన్నతండ్రి లాలీ!”

“భద్రము! గోడకుఁ జెవులుండును.”

తన్నారీజనపరివృతయై యాగదినుండి వెడలి కక్ష్యాంతరంబులు గడచి, యొక చిన్నగదిజొచ్చి జహనారా యిట్లనెను.

“సాదకీ! కవాటమ్ములు మూయుము. పిల్లలారా! ఈ యాసనములఁ గూర్చుండుఁడు. ఈ మందిరమతి నిగూఢము. మన మిచట నిర్భయముగా ముచ్చటింపవచ్చును. ఇఁక రహస్యకథా క్రమ మెఱింగింపుము.”

వారందఱు సుఖాసీనలైన పిమ్మట మలాలీ ప్రాణగుప్తిచ్చిన విధమున నావిషయమును విపులతరముగ విశదపఱచెను. ఆ యువతీ యువకుల ప్రణయ పరిణామముం గూడ నామె విస్పష్టముగాఁ దెలియఁ జెప్పెను. పాదుషావారి యభిమతము ననుసరించి దారా కుమారునిఁ బరిణయమాడవలసిన ప్రోతివా షాలీమరాయకుమారునిఁ ప్రేమించుటయు, రంగమహాలునందు నిరంతరము సంచరించు లెక్కలేని పరిచారికలలో నొక్కతెయగు ఘోటియాను పాదుషావారి

ప్రియపుత్రుఁడు ప్రతిఘటనయును గూడ నుగ్గలో యొనరించెను. ఔరంగజేబు దుర్వారదురాగ్రహావానలమున భస్మీపటలముకానున్న లాల్జీని రక్షించుటకై మోతీయాం వ్యక్తిత్వముచేతను జహనారాసహాయ్య సాహసాదులతోను బలపరాక్రమములు గూడ నాతఁడు ప్రదర్శించెను. అటుపిమ్మట సులు సూర్యాస్తమయానంతర పద్మద్వయము వలెను సవితోదయ లక్ష్మీవిరహమున్న యనసతీవదనమ్మై, సాగరసముద్రాభిముఖమై యుండెను. జహనారాం గంభీరాలోచనాపరయై యున్న సుహాని యిట్టులనెను——

“ సోదరీ! మన యనుంగుకుమారశ్రేష్ఠుని సహాయము నొందియు కుంటి నెట్టులైనను గాపాడవలయును. లాల్జీ యిందుండరాదు. ఈపరిహాస్య మెట్టులైనఁ దెలియునేని, యూరకుండఁ డిక్కుమారుసిం దప్పక జెక్కాడును.”

“ పరిస్థితులను బట్టి కంటె, దారాకుమారుఁడు ఔరంగజేబును జాఱద్రోలి సింహాసనము నలంకరించు నవకాశములేదనియే నూహించుచున్నాను.”

“ ఆయాశ యింక లేదు.”

“ కావున, ఈతఁడు నాతో పాటు రేపే దేశమువిడుటయే క్షేమకరము, యోచనీయము. దూరదేశమున రాజకుమారుఁడు తన ప్రేమాంగన మోతీయాతో హాయిగ సురక్షితముగా నుండఁగలఁడు, ఎందైనను నేనధారిణియై యుందునేని, ఎన్నటికైన సామ్రాజ్యాధిపత్యములభింపవచ్చును. వంశమున్నచో వస్తువుండగుట తథ్యముగదా.”

ఆలోచనాపరతంత్రయై యుండిన జహనారా మాటాడలేదు. పులాలీ మగుడ నిట్టులనెను——

“ ప్రాతినాసహితం మిమునుండ రాను. షాజాను రోషనారా యెఱుంగునేని, మోసము సంభవించును.”

జహనారా యంతట దిగ్గున లేచి యిట్టులనెను——

“మీ చెల్లెలు నిండియుండును. నేను సత్వరముగా నాయనగారి సమక్షమునకుం బోయి, సర్వము క్షమింపుమని యడుగుచుంటిని.”

ఆ కాంతాలలామ తోడనే యా మందిరమునుండి, చని తన పాదుషాను రాణియంత తాళము వైచి, నడచిపోయెను.

౩౮

సమాప్తి

మనము కాంచు దృశ్యము కేవలము నవీనమైనది. మందిర మంత హంసచంద్రకాంత శిలావినిర్మితంబై, వివిధ వర్ణ సుమసృష్టుల తోడ నలంకరింపబడి విహంగతతి విరాజితంబై, మనోహరంబై యుండెను. మందిరోపరి భాగము సువర్ణమయమై, నానా మణిగణ రాగ ప్రభా దీపితంబై, వర్ణనాతీతమై కండ్లు మిరుమిట్లుగొలుపుచుండెను. సంతత వికసిత కాంతులీను సహస్రశాఖాయుత నిర్ఝరాజము లుదధిస్థానంబందు సుందరముగ ప్రేలాడుచు, కమ్మని సువాసనల వెదజల్లుచుండెను. సంపూర్ణ ధవళ మల్లికా కుసుమ గుళుచ్ఛములు దీపస్తంభములకంటి సుమనోహర తోరణములు గట్టియుండెను. బంగరు పట్టుబద్ధములగు నిలువుటద్దములును, రవకళ లుట్టిపడు చిత్రపటములును కుడ్యభాగముల నలంకరించెను. ప్రసిద్ధ మొగలాయి సార్వభౌములు—, బాబరు, హుమయూను, అక్బరు, జహాంగీరు, షాజహానుల చిత్తరువులు ఆయా సార్వభౌములందఱు నొక్కసారి యచట దర్బారొనర్చినట్లు దర్శనీయములై యుండెను. నేలభాగమంతయు ప్రసిద్ధములగు పారసీక మొగముఖమలుతో గప్పబడియుండెను. నడిమి భాగమున సుందరవస్త్ర

సింహాసనమ్మున్ గూర్చుండి దర్బారు మహామండపమును స్వర్గముగను ధగధగలాడు
మహా వైభవముతో నలరారుచుండెను.

సముచితస్థలంబున సింహాసనాసీనుడగు సార్వభౌముని సుప్రసిద్ధ మయూ
రాసనముండెను. తదపూర్వసింహాసన సౌందర్యవైభవంబుల నెట్లు
వర్ణింపగలము? కోట్లకొలది ద్రవ్యము వెచ్చించి యద్దానిని షాజ
హాను నిర్మించెను. ఆ మయూరాసనమునకు సుందరమగు పింఛము
మూల్యమణిగణఖచితమై యత్యంత శోభాయుతమై యుండెను.
ప్రేక్షకజన నయనములను మిరుమిట్లు గొల్పునట్టి యఖండవైభవో
పేతమగు సింహాసనము భూమండలమున నేదేశమునందును, ఏకాల
మునందును గానరాదు.

ఆ సింహాసనమున క్షీరసాగరముంబోలిన తెల్లనిపాన్పుపై నమరి
యున్న మెత్తని దిండులపై వృద్ధసార్వభౌముడు ప్రాలియుండెను.
అప్పుడర్ధరాత్రి యగుటచే గడు నిశ్శబ్దముగా నుండెను. రంగమహాలు
సందేగాక దుర్గమునందు నెచ్చోట మేశబ్దము వినరాకుండెను. ప్రపంచ
మంతయు శాంతి యధీనమై నటులుండెను. తదవస్థ గంభీరముగ,
భయజనకముగ నుండెను.

సింహద్వారంగులగు బందీలిర్వురాడంబరముగా నలంకరించికొని,
సువర్ణచామరంబులబూని యిరుప్రక్కలనుండి వీచుచుండిరి. సార్వ
భౌముని ప్రియపుత్రిక జహనారా, యాప్రక్కనే యాసీనయై
యుండెను.

సులేమాను రాజకుమారుడు సార్వభౌమునికెదుట మోక
రించెను. మోతియా కాంచనాంబరధారిణియై, యమూల్యాభరణా
లంకృతయై యాప్రక్కనే యుండెను. వారల సౌందర్య లావణ్యప్రభ
లచే నామందిరవైభవము శతాధికమాయెను. వారివెనుక ఖాలీష
ద్యాయకుమారుడు ప్రతీహారసమేతుడై యుండెను. వారును సముచిత

సింహాసనంబు నలంకరించి ప్రశంసనీయముగ నుండెను.

అట్టి యపూర్వ ప్రదర్శనము నిరుపమానముగ నా!

వృద్ధసార్వభౌముని గాంచినంతనే హృదయము గగుర్పొడుచును. నిష్ప్రియోగి నావిధయోగాసనదంష్ట్ర్యామానమానసుండై, ... భార కీర్తితుండై, యఖండసామ్రాజ్యపరిపాలితుండై, విరచితసర్వలోకహిత పరిహితుండై, కల్యాణశీలుండై మందభాగ్యము కాంచలుని సర్వ్వ రమావస్థగాంచి యెవ్వరు సహింపగలరు? ఆతని భోగభాగ్యముల కింతరాయము లేకుండుట సత్యము. కాని నేమిప్రయోజనము? పాప మాతడు మూర్తీభవించిన దుఃఖమునలె, దౌర్భాగ్యమునలె నుండెను.

వృద్ధులమందస్వరంబున భానునా యిట్లనెను—

"కుమారా! నాయనసానకాలమున నిన్నుగాంచు భాగ్యము లబ్బెను. మానీయశీలహృదయముప సమ్మోదము కురిసికొనుచున్నది. నాయుద్ధాంగము మొఘాలజము పాలు సన్నిడబాసినతోడనే ప్రపంచము మైరోగము జనించెను. లోకమునందుండియు లోకమునకు నిస్సారమైతిని. సర్వస్వము గోల్పోయితిని: సర్వసంహారాభాగ్యాంధకారాస్సను నిర్మగ్నుడనైతిని. నా కటకటా గోలె, కష్టసుఖముల నెఱుంగని ముసలి ముదుసలివలె బడియున్నవాడ. కుమారా! నీవలనునంపరాదు. బంగాళాదేశమునకు బోవుము. ఆనంగనో నలన్... ముగిలా యూనందుకే జాడు సింహాసనాసీనుడగునంతనే సౌఖ్యము గోల్పోపును. రాజ్యము నకై యెన్నడు ప్రయత్నింపకుము: కల్లనైన దలంపకుము. నిల్వ గల కర్మనిర్మిసిట్టి యానుమాల్యహితోపదేశముగ గ్రహింపుము."

సార్వభౌముని హితోపదేశము ముగిసెను. హృదయవిదారణా మొనరించు నా మహానీయు నాలాపముగాలించినంత నే, నాయనమ్మ్రుకణము లశ్రుజలపూరములాయెను. అధిక విషాదావరుద్ధకంఠుండై మూకుడు

భోగములయు, లాల్జీ మాటాడనేరకపోయెను. పాదుషా సహితము కంట నడిపెట్టి, యతిప్రయాసముచే నిగ్రహించుకొని, యిట్లనియెను.—

"ప్రియకుమారా! లాల్జీ! నీ ప్రాణదాత్రి మోతియాను నీవు వివాహమాడుటకనుజ్ఞనొసంగితి. ఈ బాలిక కారణముననే నీ సేవ సఫలముగా జరిగినవి. మోతియా! నీవు ప్రశంసనీయురాలవు."

వారలు నతశిరస్కులై మ్రొక్కిరి. పాదుషా మరల నిట్లనెను.—

"ఈ వృద్ధవానిని జవసత్త్వములు చాలకాలమునుండియు నుడిగెను. నా జీవితేశ్వరిని గోల్పోయి, యాధారహీనుఁడనై, జీవరహితుఁడనై యున్న నా దురవస్థ ద్వారా కారణమున, కుమారా! నీకారణమునఁ గొంతకొంత తొలంగెను. దైవ మీసౌఖ్యమునకుఁగూడ భంగము కలిగించెను. కుమారా, అనుజ్ఞనొసంగితి బొమ్ము."

పాదుషా యవస్థ కడుదుర్భరముగానుండెను. మాటాడుకొలఁది నా దురదృష్టసార్వభౌముని శిథిలహృదయము వ్రక్కలగుచుండెనని వారందఱు గుర్తించిరి. జహనారా నయనోత్పలములనుండి కన్నీరు మున్నీరై ప్రవహింపఁజొచ్చెను. తక్కుంగలవారందఱుగూడ బాష్పవారి వారింపజాలకపోయిరి. అవిరళాశ్రుజలార్ద్రశరీరములతో లాల్జీ మోతియాలు మెల్లగలేచి, యారాజపుంగవుని పవిత్రపదకంజాతములఁ దాఁకిరి. జహనారా నుద్దేశించి షాజహా నిట్లులనెను.—

"తల్లీ! విచారింపకుము. నీవు నాయండనుండి నన్ను సహస్ర నయనములతోఁ గనిపెట్టుటచేతనే, శరీరధారణ మొనరించియుంటి. ఈవధూవరుల యౌదలలపై నాహస్తములనుంచుము: మత్ప్రియకుమారుని మనసార నాశీర్వదింపవలయు."

ఆహా! సహస్రరణరంగభీముఁడెంతటి దైన్యమునకుఁ బాల్పడెను. రారాజు నిజపుత్రికాసాహాయ్యమునఁ దన జీవరహితకరపత్రముల లాల్జీ మోతియాల శిరములపై నిడి "దీర్ఘాయురారోగ్యసౌఖ్యముల

ననుభవింపుఁడు'' అని యాశీర్వదించెను. దారాకుమారుఁడు సుర్క దుఃఖివశుఁడై, సింహాసనారూఢుఁడగు [illegible] యుండెను. [illegible] మహాపవిత్రమగు [illegible] గద్గదస్వరమున నిట్లనెను.—

"సార్వభౌమా! నిన్ను విడిచిపోఁజాలను, పోఁజాలను. ఇచటనుండుటకు సెలవు దయచేయుము."

బాద్షా యింక మాటాడనేరక, దీనానను లై, యనిమిషలోచనుఁడై పాదుషా వదనముపై దృష్టి నిల్పెను. సార్వభౌముఁడు చాల సేపు నిశ్చేష్టుఁడై, దుస్సహమనోవ్యథాసూచకముగా నిట్టూర్పు విడిచెను. అత్యంతమృదులములగు నా యొక్కయంబులే యాతనికి దుస్సహములాయెను. ఆమహనీయుని దురవస్థ చూపరులకుఁ గడు దుర్భరమాయెను. దుఃఖాతిరేకమున వారినయనములు మంచుముత్యాలవలెఁ గరగుచుండ, పాదుషా యిట్లనెను.—

"కుమారా! అసహాయుఁడను: శత్రుహస్తమునుండి నిన్ను రక్షింపఁ జాలను."

దారా కుమారుఁడు వెక్కి వెక్కి యిట్లనెను.—

"పోఁజాలను: ఇచటనే మరణించెదను."

"తనూజా! వలదు, వలదు, ఈబొందె నాశ్రయించియున్న జీవము తోడనే యంతరించును. నీవు సజీవుఁడవై యున్న వైనము విన్నగాని నిశ్చింతతో మరణింపఁజాలను. పుత్రకా! బంగాళా దేశమునకుఁ బొమ్ము. నా మాటజవదాటకుము. నేఁడు నిన్ను పవిత్రవివాహపాశబద్ధుఁడ నొనరించితి. దూరదేశమున సుఖివై యుండుము. ప్రియతమమగు మయూరసింహాసనారోహణము నాకు నేఁటితోసరి. ఇదియే కడసారి."

పూర్ణకలశలవలె వారి నయనములు కన్నీటితో నిండిపోయెను.